అనర్ఘరాఘవము

(అయిదు అంకములు.)

భట్టమురారి

సంస్కృతనాటకమునకనువాదము.

[సమూలము.]

కిర్లమపూడి సంస్థానకవిశ్వరులు

సత్యవోలు కామేశ్వరరాయకవి

కృతము.

CHECKED 1963

1/702

మొదటి కూర్పు.

1,000 ప్రతులు.

కాకినాడ:

రంగా అండ్ కో., ముద్రాక్షరశాల.

1937.

సర్వస్వామ్యసంకలితము.]

[రు. 1-0-0.



శ్రీ రాజా రావు శ్రీ రామకృష్ణ రంగారావు బహద్దరుగారు,

జమీందారు, కిర్లంపూడివగైరా యెస్టేట్లు.

కృతిసమర్పణము.

కం. సర్వజ్ఞ నృపతి కేవల
సర్వజ్ఞుం డనెడు బిరుదె సర్వజగములన్
బర్వ లిడి చాటు నేవిభు
పూర్వుల సుప్రతిభ నట్టి పున్నెపు గనికిన్!. 1

ఉ. "నిబ్బరగాఁడుఁడైన ధరణీపతి రావుకులీనుఁడేలు నా
బొబ్బిలికోటపై నెవరి పోరఁగ రాను కిరీటి" కన్న మున్
గబ్బములన్ ప్రసిద్ధిఁగొను గాఢపరాక్రమశాలు లొప్పు న
య్యబ్బురపున్న వంశపు టనర్ఘ మహామణియైన తేనికిన్. 2

చ. అడిగినతో నెయిచ్చుటయు, నాడిన మాటను దాటకుంటయున్
విడువక పేదసాదలను వేడ్కను బ్రోచుట, చక్కనౌకృతుల్
వడయుచుఁ బ్రోడలౌ సుకవివర్యుల నేలుట, యిట్టివేని వం
గడమునఁ గట్టినట్టిపుఁడుఁ గన్పడుచుండునో యట్టి దిట్టకున్. 3

తే. గీ. వేఁడుకొను నర్థిజనులకు వేల్పుటావు
భవ్యతరమైన శ్రీరామభక్తిప్రోవు
వినయ శాంతాదు లెంతయు వెలయు తావు
రావుకులకీర్తి తావగు రాజమణికి!. 4

తే. గీ. పూర్వనృపులుండు కిర్లంపూడి పురము
నందె బాలురవిద్యకు ననువులేకఁ
గష్టపడుచుండు ప్రజలకుఁ గలవు దీఱ
పాఠశాలను స్థాపించి వఱలు కృతికి !. 5

తే. గీ. శ్రీయుతునకు సీతారామకృష్ణ పూర్వ
రాయడప్ప రంగారాయ రాజవర్య
పౌత్రునకు, మఱియును సార్వభౌమువలన
విదితముగ 'జి. సి. ఐ. ఇ.' బిరుదము గనిన, 6

కం. శ్వేతాచలకీర్తిజిత
శ్వేతాచలపతియు శేముషీశతధృతియగా
శ్వేతాచలపతి రంగ
జ్యాతలవిభు పుత్రునకు సుజనమిత్రునకున్ !. 7

తే. గీ. అంకితమొనర్తు నాకృతి, నాకృతిజిత
రతిపతి కహార్యధృతి కతిరమ్యగుణ వ
సతికిఁ గిర్లంపురాది సంస్థాన విభుత
నలరు శ్రీరామకృష్ణ రంగాధిపతికి !. 8

ఆశీర్వాదము.

సీ. శ్రీసతి సత మురస్సీమ నిల్పెఁగ నెల
విచ్చువాఁడాపదల్ విచ్చువాఁడు
నార్తరక్షణ కన్న నన్నింటికన్న ము
దరుగువాఁడ సురాళిఁ దఱుఁగువాఁడు
వదలకెప్పుడు గొల్చు భక్తుల మిగులఁ బ్రే
మించువాఁడెదఁ గృప మించువాఁడు
ఘనకృపామతి నెప్డు మునిమనోవీథుల
నడచువాఁ డఘపాళినడఁచువాఁడు

తే. గీ. నైన నారాయణుం డధికాయువమిత
భవ్యసుఖములితోధికైశ్వర్య మిచ్చి
కృతిపతిని రావు శ్రీరామకృష్ణ రంగ
రాయనృపు నేలుఁగాత! నిరంతరంబు!.

తే. గీ నై మెలంగెడు రావు శ్రీరామకృష్ణ
రంగరాయ మహీపాలు రమ్యశీలు
నర్థిసుగపాలుఁ గవివిద్వదవనలోలు
భూరిగుణజాలు శ్రీనేత బ్రోచుఁగాత!. 12



సత్యవోలు కామేశ్వరరాయకవిగారు

"HAVAMAHAL"
BEACH ROAD,
VIZAGAPATAM.
28-1-1936.

ఆశయము.

కిళ్లాంపూడి యాస్థానకవీశ్వరులు, 'ఋతుసంహార' 'రతిమన్మథ నాటకా' నువాదులు, 'శ్రుతికంఠోపాఖ్యా' నాది గ్రంథరచయితలు, నగు శ్రీయుత సత్యవోలు కామేశ్వరరాయకవిగారిచేఁ దెలిఁగింపఁబడిన "అనర్ఘరాఘవనాటకము" నందలి కొంతభాగము వింటిని. ఆ నాటకము నింతకుమున్నె కీర్తిశేషులైన ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రులుగారు తెలిఁగించియుండిరి. శాస్త్రిగారి కవిత్వము నిర్దుష్టమైనను, శైలినిబట్టి వారి యనువాదము 'మూలోఽపి టీకాయతే' యనునట్లున్నది. అందుమూలమున మురారినాటకము తెలుఁగులోనికిఁ వచ్చిన దనుటకు వీలులేదు. శ్రీకామేశ్వరరాయకవిగారి కవిత్వము మృదుమధురపదభరితమై సుబోధమై మూలమునకు వన్నెపెట్టినట్లున్నది. వార్ధక్యము కతమున నాటకమంతయు వీరు తెలిఁగింపలేకుండుట శోచనీయము. గ్రంథము సమూలముగా ముద్రింపఁబడుట ప్రశంసనీయము.

శ్రీ విక్రమదేవవర్మ.
సాహిత్యసమ్రాట్టు, డీ. లిట్టు;
శ్రీ శ్రీ శ్రీ జయపురమహారాజు.

ప్రకాశకుని విజ్ఞప్తి.

మా నాయనగారు మొదట నీగ్రంథము నాలుగంకములవఱకు మాత్రమే ప్రచురింపదలఁచి, విశేషకాలము ముద్రణలోనున్న సమయమున పంచమాంకమునుగూడ ననువదించి యిందు జేర్చు నుద్దేశ్యముతో గ్రంథారంభమున తాము చేసిన 'విజ్ఞప్తి' యందుఁ చివర నటులనే వ్రాసియుండిరి. కాని యందువలన గ్రంథము ప్రచురించుట మఱింత జాలమగునేమోయని నేను మిగుల సంశయించితిని. 1936 సెప్టెంబరు నెలలో వారికి దేహస్వస్థతచెడి క్రమముగా ననారోగ్యస్థితి హెచ్చగుటచే నెటులయినను మొదటియభిప్రాయము ననుసరించియే నాలుగంకములవఱకు మాత్రము పూర్తిచేసి ప్రచురింపదలఁచి యెంత ప్రయత్నించినను నదియు మాయదృష్టవశమున సాధ్యమయినది కాదు.

ఆంధ్రీకరించిన పంచమాంకమును సమూలముగా ముద్రణమునకు స్వయముగా తామే వ్రాసి సిద్ధపఱచి ఆరోగ్యములేని సమయమందుఁ గూడఁ తదేకదృష్టితో శ్రమపడుటవలన దేహస్థితి బొత్తిగాఁ జెడి తుదకు అక్టోబరు నెల 8వ తేదిని మమ్ములను దుఃఖమున ముంచి వారు పరలోకగతులైరి. వారు వయోవృద్ధులైనను నీగ్రంథమాంధ్రలోకమున వెల్లడియగువఱకును, కృతిపతులగు రంగరాట్ప్రభువులకు తాము స్వయముగా కృతిని సమర్పించువఱకును, మఱి కొన్నిమాసములైనను వారు జీవించియుండినచో మిక్కిలి సంతోషదాయకముగా నుండెడిది. కాని విధినిర్ణయ మటులలేదు! ఆయన స్వర్గతులైన పిదప ప్రూఫులు దిద్దుట మొదలగు పనుల నేనే చూడవలసి వచ్చిన తరి కన్నుల నశ్రువులనింపుచు తరువాతి గ్రంథము నెటులనో యచ్చు పూర్తి చేయించితిని.

కామేశ్వరరాయకవిగారి జీవితచరిత్ర సంగ్రహముగా నైన నిందు జేర్చి ప్రకటింపఁదగునని మిత్రులనేకులు కోరినను నిప్పటి గ్రంథవిస్తరమును కాలవిలంబనమును యగుటం జేసియు, కవిగారిచే రచింపబడిన 'కుచేలాభ్యుదయ' నాటకమునకు విద్వాన్ శ్రీ కా చయనులుగారు వ్రాసిన పీఠికయం దది కొంత వ్రాయఁ బడియుండు చేతను, స్థలాంతరమున వారి జీవితచరిత్ర కొంచెము విపులముగా వ్రాయించి ప్రకటింపఁదలంచి, యిందుఁ జేర్పకయే యీగ్రంథము ప్రకటింపఁబడినది. కవికృతమైన యితరగ్రంథములనామములు మాత్రము టైటిల్ పేజీలో వెనుకవైపునఁ బేర్కొనబడినవి.

ఎచటను గఠోరముగ గురుకులక్లేశము నందకపోయినను వీరు విశేషముగా స్వయం కృషి చేసి బాల్యమునుండి యామరణాంతము సారస్వతగోష్ఠియందును నుత్తమకావ్యపరిశీలనమునందును కాలము బుచ్చుచు తాము కూడ తమ సామర్థ్యము ననుసరించి కావ్య నాటకాదుల రచించి వాఙ్మయమునకు యథాశక్తిని సేవయొనరించి తుదకు 'మురారి' పండితునియుద్గ్రంథమున కాంధ్రలోకమున వ్యాప్తి కలుగుటకై మిక్కిలి యుత్కంఠితులైన కృతికర్తయొక్క శ్రమయుఁ దత్ఫలమును సహృదయులు పరిశీలించి నిర్ణయింతురు గాక.

4-3-37,
కాకినాడ.

సత్యవోలు లక్ష్మీనారాయణరావు.
బి. ఏ., బి. ఎల్.

విజ్ఞప్తి

"శ్రీ భట్టమురారి" కవిప్రణీత మగునీ "యనర్ఘరాఘవ" నాటకమునకు నాయొనర్చిన యనువాదమును గూర్చి ప్రసిద్ధ మహాకవి శిఖామణులు "బాలసరస్వతి" "కింకవీంద్ర ఘటా పంచాన" నేత్యాది బిరుదాంకితులు (శతావధాని) బ్రా॥ శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు వ్రాసిన యుపోద్ఘాతము వలనను శ్రీ మురారి మహాకవియొక్క స్థలకాల నిర్ణయాదులను గూర్చి కాకినాడ శ్రీపిఠాపురం మహారాజావారి కళాశాలలో నాంధ్రగీర్వాణ భాషోపన్యాసకులగు శ్రీమాన్ యీయుణ్ణి వెంకట వీరరాఘవాచార్యులు యం., ఏ., గారువ్రాసిన పీఠికవలనను వెల్లడియగును. గాన నేనిం క వానినిగూర్చి వ్రాయునది లేదు.

ఈ గ్రంథమును నేనెందును గురుముఖమునం జదివియుండ లేదు. వ్యాఖ్యానసాహాయ్యమున స్వయముగనే చదివికొని మిక్కిలి ప్రౌఢమగు దానియందలి యాసక్తి విశేషముచే నెట్లయిన దీని నాంధ్రమున ననువదింతమను కుతూహలము కలిగి యథాశక్తిగా భార్గవవిజయము వఱకుం గల నాలుగంకములు మాత్రము రచియించి యంతటదృష్టి పాటవము కొంత తక్కువయైకనులకు శస్త్రచికిత్స చేయించుకొనుటచేత వెంటనేమరల గ్రంథావలోకనమున నలయించినచోం గన్నులకు మఱింత దృష్టిలోపము కలుగునను భీతిచేత

నస్వతః వార్ధకమునంగలిగిన దార్ఢ్యహీనతవలనను బ్రస్తుతము ప్రథమభాగముగా నంతటితో నిలిపివేయఁబడినది.

దీని నస్మత్పోషకులగు శ్రీరాజా రావు శ్రీరామకృష్ణ రంగారావు బహద్దరువారి కంకితమొనర్చితిని. వా రెంతయు నాదరముతో విని సంతసించుటయే గాక వెంటనే దీనిని ముద్రింపించి ప్రచురణ చేయించవలసిన దని సెలవిచ్చి ముద్రణమున కగు ధనమొసంగి తమకుఁ గల కవిపండితాదరమును భాషాభిమానమును వెల్లడించిరి; చిరకాలమునుండి బాలుర విద్యాభివృద్ధి కొఱతపడియున్న కిర్లంపూడి గ్రామమున, బహుధనసాధ్యమగు పాఠశాలను నెలకొల్పించి జనులవిద్యాభివృద్ధి కెంతయుఁ దోడ్పడి మహౌదార్యమును బ్రకటించి ప్రజల సన్నుతులను బడయుచున్న వీరియౌదార్యమునకిది క్రొత్తదికాదు.

ఈనాటకము నిదివఱలో రాజమహేంద్రవరవాస్తవ్యులును సచ్చరిత్రులు ట్రైనింగుకాలేజీ సంస్కృతోపాధ్యాయులు నగు కీ॥ శే॥ బ్రహ్మశ్రీ పుదండి వ్యాసమూర్తిశాస్త్రులవారు చాల కాలముక్రిందనే ఆంధ్రీకరించియుండిరి; వారి యనువాదము యథామూలముగాను మిగులఁ బ్రౌఢముగాను నున్నదనుట నిర్వివాదాంశమే. అయినను మఱల నేను నద్దానినే యనువదింపఁబూనుట నా కా మురారి గ్రంథమునందలి యభిరుచియే ముఖ్యకారణము.

ఇఁక నియ్యనువాదసందర్భమునఁ గొన్నియంశములు దెలుపవలసియున్నవి.

1 నాందీశ్లోకములలో "నిష్ప్రత్యూహ" మను మొదటి దాని కొక్క పద్యముతోఁ దృప్తిఁబడక వేలువేలు విధముల వేఱ్వేఱువృత్తముల నాంధ్రీకరించిన నెట్లుండునో యని పెక్కు పద్యములు రచియించియు విస్తరభీతిచే నందయిదింటిని మాత్రమే ప్రచురించితిని.

2 రెండవదగు "విరమతి" యనుదానికిఁ గలదని పెద్దలవలన వినిన పాఠభేదమును గూడ నిందుఁజేర్చి దానిని గూడ ననువదించినాను. బాగుగ విమర్శించినచో నీపాఠమే మిక్కిలి సమంజసముగా నుండినట్లు కన్పట్టుటచేతఁ గవియభిప్రాయ మిదియ కావచ్చునని తోఁచుచున్నది; విద్వాంసులు విమర్శింపఁ బ్రార్థితులు.

3 ఇటీవల నాకు లభించిన నాగరీప్రతిలోని రుచిపతివ్యాఖ్యానమువలనఁ దెలిసిన విశేషములను వ్యక్తపఱచుటకు గాను ప్ర॥ అం॥ 19 శ్లో॥ "ఉన్మదప్రియతి" తృ॥ అం॥ 56 శ్లో॥ పౌరాణీభిః" అను రెంటికిని రెండేసివిధముల రెండేసిపద్యములు వ్రాసినాను. మఱియు దానియందే యధికముగా నుండిన ప్ర॥ అం॥ 34. శ్లో॥

శ్లో॥ ఏతాభిస్తవ కౌతుకోక్తిభిరపి త్రైవిద్యమూర్తేరివ
త్వష్టస్యాసురశిల్పినా దినకృతోఽవచ్ఛేద వేదాత్మకైః
పూతాః స్మోవయ మద్య యద్యపిశదప్యాజ్ఞామపి స్యామహాం
వోఢుం విష్టిరనర్ఘతారఘుకులే కల్పాంత మున్మీలతు॥
అనునది "అనర్ఘరాఘవ" మను దీనినామమున కనుబంధము

గానుండి చాల ముఖ్యమయినదియే యగుటచే దానిని గూడ నిందు జేర్చి యదియు ననువదించితిని.

4 ఇందొకటి రెండుచోట్ల సంస్కృతమునం గొంతగూఢముగా నున్నను దెనుఁగున గూడ వ్రాయుట యిక్కాలమునకనను కూలమనితోఁచు సీతావయవ వర్ణనాదులు గల శ్లోకములను గొన్నిటి ననువదించియుఁ నిందుఁ జేర్చలేదు. కాని ఇటీవలఁ గొందఱు రసజ్ఞులు "స్వమతము ననుసరించి మూలశ్లోకములను విడచుట యంత సముచితముగా లే" దని అనుటచే దాని కంగీకరించినను నచ్చుపూర్తియగుటచే ననువాదము నవిచేర్పవలను పడక చివరననుబంధముగాఁ జేర్చడమయినది. ద్వితీయముద్రణమున యథాస్థానములందుఁ జేర్పఁబడును.

5 విశ్వామిత్రుని శిష్యులపేర్లు బాత్రిక నీతిబాహ్యముగ నుండుటచే వేఱువిధముగ మార్చినాఁడను. బ్ర॥శ్రీ॥ వ్యాసమూర్తి శాస్త్రులుగారు కూడ నీహేతువుచేతనే కాఁబోలును మార్చియుండిరి; కవి యట్లేల వ్రాసియుండునో యెవ్వరే నెఱింగినఁ దెలుపఁ బ్రార్థితులు.

6 ఇందచ్చు తప్పు లెన్నియో యున్నవి; అందును గురులఘు రేఫలు, తవర్గద్వితీయ చతుర్థవర్ణములు ముఖ్యముగ వ్యత్యస్తములై యుండును పాఠకులు దయతో సవరించుకొని చదువుకొందురు గాక, యని ప్రార్థించుచున్నాను.

7 మఱియు నిందు మూలగ్రంథములోని ద్వితీయాంకము 18 వ గద్యమునందుఁ సహస్రనయనస్య యనియుఁ దృతీ

యాంకము 60 వ గద్యమునందు " ధూలీచక్షుషః " అనియు గౌతమ శాపబదతికలుగక ముందే యింద్రునికి సహస్రాక్షత్వమారోపింపఁబడినది. ఇట్టివ్యత్యయములు పండితరాజ ప్రణీత " రతిమన్మథ " నాట కాములయం దక్కడక్కడ నుండినను స్వభావ విరుద్ధమగుటచే స్వతంత్రించి యావిశేషములను విడువవడమయినది.

ఈగ్రంథమును మిగులదయతో నాలకించి యెంతయు సంతసించి నాయందత్యాదరమును జూపుటయే గాక వెంటనే దీని ముద్రాపితముఁ గావించి ప్రచురితముఁ జేయించి తద్వారమున శ్రీశ్రీ జయపుర సంస్థానాధిపతులు " సాహిత్య సమ్రాట్ " డిలిట్ " ఇత్యాది బిరుదాంకితులు కవి పండిత ప్రభు శిఖామణులు నగు శ్రీ విక్రమదేవ వర్మ మహీపాలు నంతటివారి మెప్పునకుఁగూడఁ బాత్రమగు భాగ్యమును గల్గించి యీగ్రంథమును సార్థకపఱచిన మస్మత్ప్రభువులు ఏతత్కృతిపతులును నగు శ్రీ రాజారావు శ్రీరామకృష్ణ రంగారావు బహద్దరువారికి సర్వేశ్వరుఁ డాయురారోగ్యాది సర్వశ్రేయములు నిత్యోద్ధికైశ్వర్యంబును నొసంగి రక్షించును గాక.

ఈగ్రంథమును మిగుల శ్రద్ధతోఁ బరిశీలించి దీనికి విపులముగు నుపోద్ఘాతమును వ్రాసినా యందలి ప్రేమాతిశయమును వెల్లడించిన " శతావధాని " బ్ర॥ శ్రీ చళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి నెంతయుఁ గొనియాడుచున్నాఁడను.

మిగుల శ్రమఁజెంది ప్రాచ్యపాశ్చాత్య మహాకవుల ప్రాచీనగ్రంథములనెన్నిటినో పరిశోధించి యీమురారికవియొక్క జన్మస్థల కాలపాండితీవిశేషాదులను వెల్లడించుచు దీనికి వేఱొక పీఠికను వ్రాసి నాకుఁ దోడ్పడిన శ్రీమాన్ యీయుణ్ణి వేంకట వీరరఘవాచార్యులు "యెం, యే" గారికి మిగులఁ గృతజ్ఞుఁడను.

మఱియు నాకీనాటకానువాదవిషయమునఁ దమగ్రంథములనుఁ గొంతవఱకు మార్గదర్శకులయిన శ్రీ ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రులవారి నెంతయు గౌరవపూర్వకముగా స్మరింపుచున్నాఁడను.

ఇందుఁ "బంచమాంకము" నిటీవల ననువదింపఁగలిగితిని.

కాకినాడ,
దీ 1 జూలయి 1936.

ఇట్లు బుధజన విధేయుఁడు,
సత్యవోలు కామేశ్వరరావు,
కిర్లంపూడి సంస్థానకవి.

శ్రీ మత్స్వరదేవతాయైనమః.

ఉపోద్ఘాతము.

“ సారం తు సారస్వతం, జానీతే నితరామసౌ గురుకులక్లిష్టో మురారిః కవిః ” అని సమకాలికులగు కవివరులచేఁ బొగడ్తగన్న మురారికవినిగూర్చి నాబోంట్లిక్కడ విస్తరించుట యనావశ్యకము. అమ్మహాకవినాటకమును ఆంధ్రీకరించుట కెవ్వరును నేఁటికాలపు వారు సాహసింపలేదు కాని సర్వవిధముల మరల నమ్మురారి కవిని జ్ఞప్తికిఁ దేఁదగు పాండితీబలముగల శ్రీమదాకుండి వ్యాసమూర్తి శాస్త్రులవారు సుమారిప్పటికి ముప్పది యేండ్లనాఁడు తెలిఁగించి ముద్రింపించి ప్రకటించియున్నారు. ఇప్పుడు కాదు గాని మావిద్యార్థిదశనాఁటికి నీ నాటకమును పాఠము చెప్పఁదగినవారు పండితులలో లెక్కకుఁ గొందఱు మాత్రమే యుండెడువారు. ప్రస్తుతమీ యనర్ఘ రాఘవ నాటకమునే యాంధ్రీకరించి ప్రకటించుచు గ్రంథకర్త కామేశ్వరరాయకవిగారు నాపేర నిట్లు వ్రాయుచున్నారు.

18-1-1936,

కాకినాడ.

......చిరమిత్రమా ! సుకవిసత్తమా !

శ్రీ భట్టమురారి యనర్ఘరాఘవ నాటకమును, చిరకాలము క్రిందటనే ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రులవారాంధ్రీకరించియున్నారు.

నాకు ఆగ్రంథమందలి వేడుకచేతను, కొందఱు మిత్రుల ప్రోత్సాహముచేతను నేనుగూడ మరల నాంధ్రీకరించినాను. అది మన కీర్లమపూడి సంస్థాన వర్తమాన ప్రభువులగు శ్రీరాజా రావు శ్రీరామకృష్ణ రంగారావు బహద్దరువారు విని సంతసించి ఆదరముతో నచ్చువేయించుచున్నారు. అచ్చయినంతమట్టుకు ఇందుతో తమవద్దికిఁ బంపించినాఁడను. దీనికిఁ బీఠిక వ్రాయవలసి యున్నది. సర్వవిధములను దానికిఁ దగు సామర్థ్యము గలవారును, మొదటినుండియు మాయన్నగారి (సోమసుందరకవి) వలెనే నాయందును నాకవిత్వమందును నెక్కుడభిమానము గలవారును తామే యగుటచేత, ప్రస్తుతము నావలెనే వార్ధకమునఁ గొంచెము దార్ఢ్యము తక్కువగా నుండియుండురని యనుకొనియు, మిమ్మే శ్రమపెట్టవలసి వచ్చినందులకు క్షమించి యెట్లో కొంచె మోపికవహించి దీనికి విపులమైన పీఠిక వ్రాయించి నాయందుఁ దమకుఁగల ప్రేమాతిశయమును వెల్లడించి నన్నానందింపఁ జేయుదురని నమ్ముచున్నాను. × ×

(సం.) సత్యవోలు కామేశ్వరరావు.

పైయుత్తరమువల్ల మహాపండితకవి యగు వ్యాసమూర్తి శాస్త్రులవారి యాంధ్రీకరణమును ఈయన చూచియే యున్నారను నంశమేకాక కవివంశములో నీయనమాత్రమే కాక అన్న సోమసుందరకవిగారు నయితము కవులను నంశముకూడ మనకుఁ దెలియుచున్నది. ఆ సోమసుందరకవిగారు గానమందుఁగూడ మంచి ప్రవేశము కలవారు. పైఁగా రసవత్కవిత్వము విన్నప్పుడు ఆయనకు తన్మయత్వము కన్పట్టి మూర్ఛకూడఁ గలుగునేమోయని భయపడవలసి

వచ్చెడిది. ఈలాంటి విషయములు కొన్నిటిలోఁదప్పఁ బ్రస్తుత గ్రంథకర్త సర్వవిధముల నన్నగారికిఁ దీసిపోవువారు కారు. అన్నగారి కుమాళ్లు రాధామాధవరావు లోనైనవారును కవులేగాక గాయకులుఁగూడ __ యున్నారు. గుసుగుసీసములను పేరితోఁ బ్రసిద్ధి చెందినట్టియు బ్రాహ్మణ సంతర్పణములలోఁ దఱచు భోజనకాలమందు గోవిందనామస్మరణకు వాడఁబడుచున్నట్టియు "రక్షణపరాయణుండ! నారాయణుఁడ!" అనెడి మకుటముగల దశావతార వర్ణన పద్యములతోనొప్పు రుక్మిణీపరిణయములోనగు కొన్ని ప్రబంధములు సైతము రచించిన శ్రీ సత్యవోలు భగవత్కవి (ఇంచుమించు కూచిమంచి సోదరులకు సమకాలికుఁడు జొన్నాడగ్రామనివాసి) వీరి వంశవృక్షములోనివాఁడే కాక దగ్గఱవాఁడు కూడనని సోమసుందర కవిగారు నాతోఁ జెప్పినట్లు జ్ఞాపకమున్నది. ఆ యీసందర్భముల వలన వీరి వంశము కవితావంశమని తేలినది. గ్రంథకర్త అన్న సోమసుందరకవిగారు బహుగ్రంథములను రచించి యావజ్జీవమును కవితారచనకే వినియోగించిరని నేనెఱుఁగుదును. ఆయనకు వసుచరిత్ర యనినఁ బ్రాణమే. ప్రస్తుతముగామిఁజేసి స్పృశించి యాయనను వదలుచున్నాను.

ఈ గ్రంథకర్త కామేశ్వరరావుగారును బహుగ్రంథములు తెలుఁగులో వ్రాసియున్నారు. పూర్వకవులవలె సంప్రదాయసిద్ధమైన కవిగాని సామాన్యకవి కాఁడనుట నిర్వివాదాంశము. మురారి మహాకవికృతమైన నాటకము నాంధ్రీకరించుటకు సంపూర్ణమైన సంస్కృతభాషాసాహిత్య ముండినఁగాని యెవ్వరును బూనరనుట స్పష్టమగుటచే గ్రంథకర్తగారి సాహితినిగూర్చి వేఱుగఁ బ్రస్తావిం

చుట చర్వితచర్వణము. ఇఁక నాంధ్రీకరణ మెట్లున్నది? యని విచారింపవలెను. పీఠిక వ్రాయుచున్న నాయుద్దేశమునుబట్టి కావ్య నాటకాదులకన్న ఆంధ్రీకరణమునకుఁ బురాణములే తగినవని చాల కాలమునాఁడే అన్యత్ర వ్రాసియున్నాను.

ఉ॥ కావ్యముగాని నాటకముగాని మఱొక్కటిగాని తెల్గునన్
శ్రావ్యముగా నెసంగదు, పురాణము తెల్గొనరించినన్ గడున్
శ్రావ్యతగాంచి యొప్పఁగ సంస్కృతముంగని గేలిసేయు నీ
కావ్యము శబ్దముఖ్యమటుగానఁ దెలుంగొనరింప శక్యమే! ॥

ఉ॥ అందుఁ బురాణముల్ మిగుల నందమై పొలుపొందుఁ గావ్యమా
చందముగా మనంబునకు సంతసమీయదు నాటకంబులున్
విందులుగావు తెల్గునఁ గవిప్రవరుల్ పొసగించుపట్ల నే
యందము దేనియందొదవు నయ్యది దానవె యుంచఁ దొప్పగున్॥

ఉ॥ తెనుగునఁ గొన్ని సంగతులు తీయనివై యలరారు, సంస్కృతం
బున మఱికొన్ని సంగతులు ముద్దులుమూటలుగట్టఁజాలు, నిం
దును మఱియందునుం సొబగుతోఁ దులఁదూఁగునుగొన్ని సంగతుల్
పనిగొని చెప్పనేల? యిది పండితవేద్యముగాక యుండునే?॥

ఇత్యాదిగా మా శ్రీనివాసవిలాసపీఠికలో నా యభిప్రాయమును ప్రకటించియున్నాను. కాని స్వేచ్ఛవలనఁ గాకున్నను పరేచ్ఛవల్ల నైనను మేమును గొన్నినాటకము లాంధ్రీకరించియే యున్నాము. రఘువంశాదులును, శాకుంతలాదులును ప్రాచీను లాంధ్రీకరించుట కంతగా సాహసింపలేదు గాని ప్రస్తుతకాలములో పలువురు సాహసించి యాంధ్రీకరించిరి. కొంతె యశస్సునుగూడఁ గొందఱు దాని వలనఁ జేకొనిరి. శ్రీనాథుఁడు కుమారసంభవములోని కొన్ని శ్లోకము

లను యథామాతృకముగాఁ గాకున్నను ఛాయా మాత్రముగాఁ గైకొని హారవిలాసమునఁ దెలిఁగించెను. ఈయన నైషధాంధ్రీకరణమును నిట్టిదియేయని యెఱుఁగఁదగు. పేరు ప్రతిష్ఠలమాట దేవుఁడెఱుఁగునుగాని యీ మురారి నాటకము దెలిఁగింపఁ బూనుటకే తొలుదొలుత భయము గలుగునుగదా? ఈమహాకవికి తఱచుగా సమాసములయందే తన భావముల నిముడ్చుట యలవాటు. అట్టి దీర్ఘసమాసములు తెలుఁగులో వాడుదమన్న లేనేలేవుగదా! సిద్ధసమాసములకుఁ బోతిమేని—

"గమికర్మీకృతనైకనీవృతః"

"గమికర్మీకృతనైకనీవృతుఁడనై కంటిన్॥"

అన్నమాదిరి యగును. అట్లు పరివర్తనచేసినచో "నిదియేమి తెలిగింప" ని యాక్షేపించువారి కాక్షేపింప నందుగలుగును. కాని బాగుగ యోజించినచో నట్టిచోటులట్లే అనువదింపవలెను గాని గత్యంతరము లేదు. గత్యంతరమే యున్నచో శ్రీనాథాదులు దానిని గమనింపకుందురా? ఈరహస్యము సర్వసామాన్యముగా గోచరించునది కాదు. ఈగ్రంథకర్త, స్థూలదృష్టిని విమర్శించువారటు లాక్షేపింతురనియే కాఁబోలును వీలైనంతవఱకు, దీర్ఘసమాసములను దీర్ఘసమాసములుగానే డు, ము, వు, లు, చేర్చి కూర్పక వేఱు వేఱు మాటలతోఁ దత్తదర్థస్ఫురణ కలుగునట్లు యత్నించెను, మచ్చునకొకటిమాత్ర ముదాహరింతును—

శ్లో॥ నమన్నృపతిమండలీ ముకుటచంద్రికా మర్దిన
స్ఫురచ్చరణ పల్లవప్రతిపదోక్తదోస్సంపదా
అనేన ససృజేతరాం తురగమేధముక్తభ్రమ
త్తురంగ ఖురచంద్రక ప్రకరదంతురా మేదినీ॥ I-23

లయగ్రాహి॥

ప్రొక్కుడు నృపాలకుల చొక్కపుఁ గిరీటములఁ
జెక్కినమణిద్యుతులఁ బిక్కటిలు జ్యోత్స్నన్
జెక్కఁగ వహించి తళుకెక్కు పదపల్లవమె
నిక్కపు భుజాబలము నెక్కుడుగఁ దెల్పన్
మిక్కిలి జగద్వినుతి కెక్కు హయమేధతతు
లక్కజపులీలఁగను మక్కువ నొనర్పన్
బెక్కులు గుణాలు తమ డెక్క గుఱుతుల్వలుల
నొక్కి యిల యంతయును ద్రొక్కి యిడి యుంటన్॥

అనెడి పద్యములో విడివిడి పదములతోడనే పరివర్తింపఁ జేసినట్లు గమనింపఁదగు. మఱియు నీశ్లోకము నాంధ్రీకరించినప్పు డీసమాసము నే పుచ్చుకొని, డు, ము, వు, లు. చేర్చినచోఁ బూర్వోక్తమైన యాక్షేపణ తగులునను శంకకలిగియే కాఁబోలును వ్యాసమూర్తిశాస్త్రులవారు మూలమునందలి సమాసార్థమును సమాసాంతరముచే వచ్చునట్లాంధ్రీకరించిరి—

మహాస్రగ్ధర॥

ప్రణమత్సర్వంసహాధీశ్వరమకుట మణీపాళిరుక్చంద్రికా మి
శ్రణశుంభత్పత్కిసాల ప్రతిపదకథిత ప్రాణదోర్దండుఁడీ రా
ణ్మణి నిర్మాణించె విశ్వంభర బహుసవ బంభ్రమ్యమాణాశ్వరింఖా
ర్ణ రాజచ్చంద్ర కౌఘూర్ణ్వాణ విషమగనర్హప్రభావప్రశస్తిన్॥

(వ్యాసమూర్తి శాస్త్రులవారు I-23)

సర్వత్ర గ్రంథకర్త సమాసస్థలములందెల్ల నిట్లే వర్తించెనన వలను పడదు. ఎక్కడదాఁకనో యెందులకు ? ఇక్కడనే—

శ్లో॥ చిరాదక్ష్ణోర్జాడ్యం శమయతి సమస్తాసురవధూ
కచాకృష్టిక్రీడా ప్రసభసుభగం భావుకభుజః
త్రిలోకీ జంఘాలోజ్జ్వల సహజతేజా మనుకుల
ప్రసూతి స్సత్రాణ్ణోవిజయ సహాకృత్వా దశరథః।

అను శ్లోకమును వేఱొక సమాసపదములతోడనే అనువదించి యుండెను—

మ॥ సురవైరి ప్రమదా కచగ్రహకళా శుంభన్మహా బాహుఁడ
తుర కీర్త్యంచితుఁడుజ్జ్వల త్రిజగతీ జంఘాల తేజుండు ని
ర్జరలోకేడ్జయమిత్రకుండు మనువంశప్రోద్భవుండైన పం
క్తిరథుండద్దిరె! పెద్దకాలమునకున్ దృగ్జాడ్యమున్మాన్పెడున్॥
(I-24)

వ్యాసమూర్తిశాస్త్రులవారును సమాసాంతరముచేతనే మూలార్థము ననువదించిరి —

మ॥ ప్రసభేంద్రారివధూ కచగ్రహ విహారప్రౌఢ బాహాఢ్యుఁడిం
ద్రునహాయుండని బంతితేర్లదోర భూమ్యవ్యాళ లోకమ్ముల
న్వెస లంఘించెడి తేజువాఁడు మనుపృథ్వీనాథ వంశాంబు రా
శి సుధాంశుండు చిరాక్షిమంది మము విచ్ఛిన్నమ్ముగావించెడిన్॥
(వ్యాసమూర్తిశాస్త్రులుగారు I-24 ౭వ పేజి)

ప్రస్తుతగ్రంథకర్తగారు మాత్ర మచ్చటచ్చట మూలార్థమును వేఱొక సమాసముచే ననువదించినను వీలైనంతవఱకు విడివిడి పదములతోడనే అనువదించినట్లు పొడకట్టెడిని. చూడుఁడు—

శ్లో॥ ఉద్దామద్యుమణిద్యుతివ్యతికరప్రక్రీడదర్కోపల
జ్వాలాజాల జటాల జాంగలతటీ నిష్కూజకోయష్టయః ।
భౌమోష్ణప్లవమాన సూరకిరణ క్రూరప్రకారా దృశో
రాయుష్కర్మ సమాపయంతి ధగమూర్మధ్యాహ్న శూన్యాదిశః॥

పేజీ 86 (II..30)

అను శ్లోకమును విడివిడి పదములతో నొక సీసపద్యముచే ననువదించి యున్నారు. కొందఱు విమర్శకులు చిన్న శ్లోకమునకుఁ బెద్దపద్యమును కర్చుపెట్టిరి యని పరిహాసించుటయుఁ గలదు. అది ప్రాజ్ఞేతర విషయము. శ్లోకార్థము చక్కఁగా ననువదింపఁ బడెనా? లేదా ? అన్నదే విచార్యముగాని "చిన్న" "పెద్ద" విచారముతోఁ బనిలేదు. పై శ్లోకమును వ్యాసమూర్తి శాస్త్రులవారు చిన్నచిన్న తెనుగుమాటలతో నాంధ్రీకరించి యున్నారు. వీరు చంపకమునందే కూడ నిమిడ్చియున్నారు. చదువరుల కొఱకు వీరి యుభయపద్యములను నిట నుదాహరించి నాకుఁ దోఁచిన మాటలు వ్రాయుదును.

సీ॥ కడుఁదీక్ష్ణకరము లై యుడుకుఁజూపుచునుండు
చండభానునిదీప్తిమండలముల ।
గాటమౌ కూటమి నాటి యెంతయు మండి
పడుచుండు రవిశిలాపటలివలన !
గలిగి యార్పఁగరాని బలుమంటలం బగ్గు
మనుచుండు పెనుపట్టులంబడస్సి ।
తీతువుల్ నోళ్లెండి కూఁతలువీడఁగా
విలఁగల్గు నావిరి యునకరాళి ।

తే॥ గీ॥ మిళితమై కన్నులకు మిఱుమిట్లుఁగొలిపి
గట్టు పుట్టల వివరంబు గాననీక
చూపుమాపు నిసీ ! కడు శూన్యములగు
దిక్కుమాలిన దిక్కులు దినమునడుమ.

(సత్యవోలు వారిది II-30)

చ॥ బలుమినుమానికంబు జిగిపర్వట, 'బగ్గు' న మండు ప్రొద్దురా
వెలుఁగుల గుంపుగ్రమ్మ నటవీతటిఁ గొంతలు వీడఁదీతువుల్
వెంగులతేని వెల్గులిలవేఁమి మీఁదనుదేల హింస్ర భా
నలు పవలింటి నడ్మ విజనంపు దెసల్ గనుజంట యేర్చు నీ!॥

(ఆకొండివారిది II-30 పే 25)

ఇరువురును చక్కఁగానే అనువదించినారు. శాస్త్రులవారి రచనలో నిమిడికతో గూడిన జిగిబిగి యెక్కువగను, రావుగారి రచనలోఁ బ్రసాదగుణ మెక్కువగను బొడకట్టెడిని. అక్కడే కాదు. ఈయంశము సర్వత్ర గోచరించెడిని. శాస్త్రులవారు మన మొదర్చెడిది యాంధ్రీకరణముగదా ! యను (కాంబోలు) నెక్కుడుగా నచ్చతెలుఁగు పదములు వాడియున్నారు. మచ్చునకొకపద్య ముదాహరించి యీ యంశమునుగూర్చి చర్చింతుము—

కం॥ ఎనగానక వెలయు కకు
స్థుని కొలమున సంపుఁదావి సొబగొందు మురా
ర నోడువులు గాడి పగిదిం
దనరును వాల్మీకి వాక్సుధాకూపమునన్॥

(శాస్త్రులవారిది I-12. 4 పే)

ఇందు విస్తరించి తెలుఁగుపదములు వాడఁబడినను తత్సమపదభూయిష్ఠముగనున్న నాల్గవచరణమునం దున్నంత ప్రసాదగుణము తక్కిన

చరణములందున్నట్లు లేదు. దీనికే రావుగారి తెలుఁగుం గూడఁ జూపుదును—

కం॥ నిరుపమ కాకుత్స్థ యశ
స్సురభిళములు, ప్రథమసుకవి శుభవాగమృతా
కిరకూప నిపానమ్ములు
సురుచిరములహో! మురారి సొబగుం బలుకుల్॥

ఇందు సర్వత్ర తత్సమ సమాసములనే వాడినను అర్థసౌకర్యమెక్కుడుగ నుంటచే ప్రసాదగుణ మధికమని చెప్పనక్కఱలేదు. సంస్కృతమున మురారి పాకమెట్టిదో ఆంధ్రీకరణమున శాస్త్రులవారి పాకమును నట్టిదిగనే యున్నను వారు గొప్ప విద్వాంసులగుటచేఁ గొన్ని విషయములలో రావుగారికన్నఁ బై చేయిగ నుందురనుటకు సందియము లేదు—శాస్త్రులవారు మఱల మురారి యంతటివారని మొదటనే వ్రాసితిని. ఇందుకు రావుగారును సమ్మతింతురు. నిజ మొప్పుకొనుటయే సహృదయ లక్షణముకదా! అట్టిది మచ్చునకొకటిమాత్రము చూపుదును—

సీ॥ మనువంగసమున నీ మానిసి మొలకలు
కైదువుకతచెప్పఁ గలరయేని
యాకృతివిజ్ఞేయ మయ్యెనే బ్రాహ్మణ
గణమందు నీకిట్టి గలదయేని

(వ్యాసమూర్తిశాస్త్రులుగారు)

సీ॥ మనజన్మలైన యీమానిసి నిసువులే
శస్త్రప్రశంస జేఁజాలిరేని
యీబ్రహ్మవర్గ మాకృతిగణంబగునేని
యడియ నీమదికిట్టు మగునయేని

(రావుగారిది)

ఆయా యాంధ్రీకరణము లేశ్లోకమునకో ఆశ్లోకభాగముగూడ నుదాహరించి చర్చింతముగాక—

శ్లో॥ కుర్యుశ్శస్త్రకథా మమీ యది మనోర్వ్యం శే మనుష్యాంకురాః
స్యాచ్చేద్బ్రహ్మగణోయ మాకృతి గణస్తత్రేష్యతే చేద్భవాన్॥

ఈవాక్యము పరశురామునిది. "మా బ్రహ్మతేజమునకుఁ గూడ నీవు జంకకున్నావు ?" అని శతానందుఁడు వల్కినమీఁద నీవొక బ్రాహ్మణుఁడవేనా ? అని ప్రాంతఱుంకుల నుద్ఘాటించుచు గంభీరముగా శతానందుని పరశురాముఁ డెత్తిపొడుచుచు నుపాలంభించు సందర్భములోనిది. ఇందు రెండవచరణమే మనకుఁ బ్రస్తుతము కావలసినది. కాన దానికి సంప్రదాయార్థము వ్రాయుదును. బ్రాహ్మణగణము ఆకృతిగణ మయ్యెనేని అనగా ఆకారమాత్రముచే (శిఖా యజ్ఞోపవీతాది బాహ్యవేషధారణముచే) సంప్రాప్తింపఁదగినదే అగునేని- తత్ర - ఆబ్రాహ్మణగణమందు - భవాన్ - నీవు ఇష్యతేచేత్ - భాష్యకారాదులచేఁ గొన్నికొన్నిశబ్దములకు గణప్రవేశమెట్లో అట్లే యెవఁడేని మహాశయులచే నీవు బ్రాహ్మణులలోఁ జేర్పఁబడితివేని అని తాత్పర్యము. ఇయ్యెడ వ్యాఖ్యాత "వ్యాకరణ ప్రసిద్ధః" అని కూడ వ్రాసియున్నాఁడు. కాని రావుగారు వ్యాసమూర్తిశాస్త్రుల వారివలె గురుశుశ్రూషాపూర్వకముగా వ్యాకరణము నభ్యసించి అందు నిరంతర వ్యాసంగము కలిగినవారు కాకపోవుటచే సంప్రదాయార్థము వారికి స్ఫురింపలేదు—అందుచేత—"అదియ నీమది కిష్ట మయ్యెనేని" అని యాంధ్రీకరించి యున్నారు వ్యాసులవారో ! మురారికవియుంబోలె "గురుకుల క్లిష్టు" లగుటచే సంప్రదాయానుసారముగా "అందు నీకిష్టి గలదయేని" అని తెలిఁగించిరి—అందు

ఆబ్రాహ్మణ గణమందు నీకున్ (శతానందున కన్నమాట) ఇష్టి-సమ్మతి-కలదయేని-ఉన్నదేని-అని సరిపోయినది—రావుగారి తెలిఁగింపులోనో—"అదియ నీమది క్లిష్టమయ్యె నేని" అని యుండుటచే సంప్రదాయార్థము లోపించినది-మక్కికి మక్కి తెలుగు గాదుగదా! యిది యనుకొందమన్నను మార్పు కొంతవఱకేని అవసరమే అని తోఁచినచో ఆరీతిని సరిపెట్టుకోవచ్చునుగాని యిది యట్టిదికాదు. కాన నిండె త్తికొని కొంత వ్రాయవలసి వచ్చినది. గాని రావుగారి నధఃకరించు తలఁపుతోఁగాదు. ఇంత మాత్రమునఁగలిగిన పెద్ద లోపమేమియు నుండదు. ఇది సవరణగాని స్థలముకాదు, అదియె నీమది క్లిష్ట మగునయేని" యనుచో "అందు నీకుఁ బ్రవేశమబ్బునేని" అన్నచో రావుగారి తెలిఁగింపునకును సంప్రదాయము సరిపడును.

ఈసంప్రదాయ విషయమింకను గొంత వ్రాసినఁగాని తేలదు. ఒక్కొక్క శాస్త్రమునకుఁ గొన్ని కొన్ని సంకేతములుండును. ఆ యా సంకేతములు ఆయా శాస్త్రములలోఁ బరిపూర్ణులు కానివారికిఁ గూడఁ తత్తద్గురు శుశ్రూషామాత్రముచే సాధ్యము గావచ్చును. ప్రస్తుత మేమిటనఁగా మురారిమహాకవి అనేకస్థలములలో వ్యాకరణ సంప్రదాయములను జొప్పించియున్నాఁడు. ఈమధ్య నొక విమర్శకాభానుఁడు బయలుదేరి శాస్త్ర సంప్రదాయములు నాటకములందు బొత్తిగా నుండరాదని వ్రాసి మాచే గాఢముగా ఖండింపఁబడి యున్నాఁడు. దాని నటులుంతము. మురారి కెంతవఱకును వ్యాకరణ శాస్త్ర మర్యాదలను దన నాటకమునఁ జొప్పింపవలయునని యే కుతూహలము. ఇందులకు "స్థానివద్భావము" లోనగా నెన్నో యుదాహరణములు కలవు. విస్తరభీతిచే నుదాహరించలేము. ప్రస్తుత

ము గణపాఠ విషయమును పురస్కరించుకొని శతానందు నెత్తిపొడిచి నాఁడు. గణములు రెండు విధములు. పఠితగణములనియు, ఆకృతిగణములనియు, అందు పఠితగణములు ఆగణమందు మొట్టమొదట నాచార్యులు పఠించిన శబ్దములకు మాత్రమే ఆయా కార్యమును సంపాదించునవిగా నుండును, ఆకృతిగణములో, సజాతీయములుగా నుండు మఱి కొన్ని శబ్దములకుఁ గూడ ఆగణకార్యమును సంపాదింపఁగలవుగాని అక్కడ నొక విశేషమున్నది అందు లేనిశబ్దములకు ఆయా కార్య సంపాదనము విషయమునఁ గ్వాచిత్కముగా భాష్యకారాది మహామహుల యిష్టికూడ (ఇష్టము లేక అంగీకారము) ఉండవలసి యుండును. ప్రస్తుతము బ్రాహ్మణులనఁగా గాంశ ఇయత్త కలిగియున్న సముదాయమా? లేక ఆకృతిగణమా? అనఁగాఁ దాదృశమైన వేష భాషలచే నొప్పువారుకూడ వారిలోఁ జేరుట కవకాశ మేమేని యున్నదా? ఉన్నచో నీకాగణమం దేమహామహుల యంగీకారమేని యుండి యుండెనా? అనుచున్నాఁడు. పరశురాముఁడు. ఇట్లేల యనవలసి వచ్చెనందురా? శతానందుఁడు గౌతముని కొడుకు, గౌతముని భార్య కళంకితురాలగుటచే శతానందుఁడు పరిశుద్ధ బ్రాహ్మణుఁడు కాఁజాలఁడను కారణమును గంభీరముగా నుద్ఘాటించు చున్నాఁడన్న మాట.

కవులకు రసారసములు శాస్త్రాభ్యాసమువలనఁ గలుగవు. కాని యిట్టి సంప్రదాయములు శాస్త్రాభ్యాసమువలనఁ గాని అవగతములు కావు. ఇవి యవగతములుకాని యంత్రమాత్రమున స్వతంత్ర రచనకు లేశమును జిక్కు లేదు. ఇట్టిపట్టు లాంధ్రీకరించుపట్టునఁ గొంత కొఱతయున్నట్లు తోఁచుచుండును. ఈలోటు వ్యాఖ్యానము తీర్చవచ్చును గాని ఆవ్యాఖ్యానము గూడ గురుశుశ్రూషాలబ్ధముగు

ననుభవము గలవారికిఁ జేసినంతసాయమును దదన్యులకుఁ జేయఁజాలదు. నాయనుభవము నొకదాని నిక్కడ నుదాహరించుచున్నాను.

శ్లో॥ యదాచర్మ వదాకాశం । వేష్టయిష్యంతి మానవాః ।
తదా శివ మవిజ్ఞాయ । దుఃఖస్యాంతో భవిష్యతి ॥

ఈశ్లోకము దేవీభాగవతములోనిది. శ్వేతాశ్వతరోపనిషత్తు నుండి కైకొనఁబడినది. దీనియర్థము సుగమముగానే యుండినను ముప్పదినలుబది యేండ్లనుండి తాత్పర్యము నాకు గోచరించినదికాదు. వ్యాఖ్యానముకూడఁ జూచినాను. తాత్పర్యము తేలినదేకాదు. ఆంధ్రీకరణములో గోడమీఁది పిల్లివాటముగా సరిపెట్టఁబడినది. తుదకు నిన్నమొన్న కాఁబోలును సంప్రదాయజ్ఞులవలనఁ దెలిసికొంటిని. ఇట్టివెన్నో కవికవసరమని తెల్పుటకే యొందఱినో ఆశ్రయించి యెన్నో తెలిసికోవలసి యున్నట్లును అందుఁ గొన్నిమాత్రమే తెలిసికొని యున్నట్లును ఒకచో వ్యక్తీకరించి యుంటిమి—

ఉ॥ ఒక్కొకచోట నొక్కొకనియొద్ద నొకొక్కొకమాట చొప్పునన్
జక్కఁగ సంగ్రహించితిమి చాతురిమీఱఁగఁ జెప్పఁప్రజ్ఞ......

అని శ్రీ విజయనగరపు మహారాజావారిని గూర్చిన పద్యములతో వ్రాసికొని యుంటిమి. కాని తెలుసుకొన్న సంప్రదాయములెన్నో లేవనియును తెలిసికోఁదగినవే చాల నున్నవనియు నేఁడు గడచిన కొలఁది తోఁచుచున్నది. తదభ్యాసమునకు జన్మాంతరమపేక్షణీయము.

ప్రస్తుతము రావుగారి తెలిఁగింపునందు—“ తత్రేష్య తే చేత్ భవాన్ ” అన్నచోట వ్యత్యాసము కలదనియు శాస్త్రులవారి తెలిఁగింపులో నయ్యది లేదనియుఁ దేలినది. కవికి సర్వశాస్త్రములయందును ప్రవేశము కలిగియుండవలయునని లక్షణశాసకులు—

"ప్రహరో భారో గురుః కవేః!"

అ ... రికామూలమున నుద్ఘోషించుచున్నారు. దానిని కాదనఁజాల ము ... అట్టి కవులు చాల నరుదుగా నుండురనునది పూర్వకాలమం ద... ; నేఁడో చెప్పనే యక్కఱ లేదు. నా యభిప్రాయమును నేఁటివా రెంతవఱ కామోదింతురో? కాని వ్రాయవలసి వ్రాయుచు న ... సర్వజ్ఞులయిన కవులుండిన నుందురుగాక. ఏమైనను—

"సర్వజ్ఞత్వము సాంబమూర్తిది, మనుష్యప్రజ్ఞ యల్పంబె,"

క... ! భవతు. అట్టివారి కవిత్వమేమైనను నీరసమైనచో నయ్యది సంప్రదాయబద్ధమే యైనను లోకాదరమునకు మిగుల దూరమగు న...ను, పూర్వపుణ్యవశమునఁ గేవల కవితమాత్రమే యలవడిన వా... కవిత్వమేయయ్యు నయ్యది రసవత్తరమైనదగుచో శాస్త్రజ్ఞుల క... ముకన్నను లోకాదరపాత్రమై చిరకాలస్థాయి యగునని యు నేన... దును.

"లోకులరసనలె యాకులుగా నుండునట్టి యవియో కవితల్!"

గదా! ఇందులకుఁ బ్రథమోదాహరణము పోతరాజుగారి భాగవత ము. నేఁటి కవులలో శ్రీదాసు శ్రీరాములుగారి కవనము. ఆదిపూడి ప్రభాకరరావుగారి కవనము. చిలకమర్తివారి కవనము. ప్రస్తుత గ్రంథకర్తగారి కవనము లోనైనవి.

ఇఁక మురారినాటకపుఁ దెలిగింపు "మక్కికి, మక్కి" తెలుఁగు కాదన్నందుల కొక యుదాహరణము చూపుచున్నాను.

శ్లో॥ ప్రజ్ఞాత బ్రహ్మతత్త్వోపి స్వర్గిమైరేష ఖేలతి
గృహస్థ సమయాచార ప్రక్రాంతై స్సప్త తంతుభిః ॥

ఆ॥ వె॥ బ్రహ్మవేత్తయయ్యు స్వర్గకాముకులై గృ
హస్థవిధులనందు నందఱట్లు
లితఁడు నశ్వరములనిటు పూని విహరించు
నింతేకాని స్వర్గమితనికేల ! ॥ (II-35)

ఈయాంధ్రీకరణము మిక్కిలి చక్కఁగా నున్నది. స్థూలదృష్టిని శంకించువారికి చతుర్థచరణము పద్యపూరణమునకై యుపయోగింపఁబడిన దని తోఁచవచ్చును. కాని ఆంధ్రీకరణమనఁగా భావమునకుఁగాని శ్లోకనిష్ఠపదముల కెన్నఁడునుగాదు. భావము నేపట్టుచో స్వర్గమునకుఁ బ్రతిస్వర్గమును సృష్టించు విశ్వామిత్రునకు స్వర్గముతోఁ బనియుం డుననుకొనువా రుందురా ? ఇదియునుగాక బ్రహ్మతత్త్వవేత్త యెన్నఁడేని స్వర్గము నపేక్షించునా ? " క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి " కదా !

ఈయన కొన్ని శ్లోకముల నాంధ్రీకరించుపట్టున మూఁడు నాలుగు వఱుసను పాఠాంతరములను జూపియున్నారు. అందలి విశేషములను చదువరులను గమనింపఁగోరుదును.

ఇప్పటికి మనకుఁ దెలిసినంతలో నీ యనర్ఘరాఘవ నాటకము నాంధ్రీకరించిన కవులిర్వురు మాత్రమే. ఈయిర్వురిలోఁ బ్రథములు వ్యాసమూర్తి శాస్త్రులవారు. రెండవవారు వీరు. వెనుక నప్పయ్య దీక్షితులవారు కాఁబోలును—

" పిల్లః కవి రహం విద్వాన్ "

అని వేదాంతదేశికులవారిం గూర్చియన్నట్లు విందుము. ప్రస్తుత విూ యుభయులపట్లను ఆశ్లోకార్థము నుపయోగింపఁ దగునని నేననుకొందును. శాస్త్రులవారి రచనలో నెక్కుడుగ నాంధ్రపదము లున్నను ప్రసాదగుణము రావుగారి రచనయందే యున్నట్లు నే నభిప్రాయ

పడితిని. అదియే ముఖ్యముగ కావలసినది. అది లేనిచో మొల్ల చెప్పినట్లు—

"మూఁగ చెవిటివారి ముచ్చట" కావలసివచ్చును గదా! వీరిరువురియొక్క శైలిలోని భేదమును పాఠకులు గమనించుటకుఁ గొన్ని పద్యము లుదాహరించుచున్నాను.

1- శ్లో॥ I-18.

ఉ॥ మమ్ము నరుంధతీపతియుమన్నిం దనంతన యింతమట్టు; నేఁ
డిమ్మహిరుండు మాకుల మహిష్టుడు సర్వసురాదిముండు; జ
న్నమ్ములు నేఁడొనర్చితిమి; నాఁడెపురాజు గలట్టిదయ్యె నేఁ
డిమ్మహి; తన్ను మెచ్చుకొను నింద్రుఁడు మేము సహాయులౌటచేన్

(వ్యాసమూర్తిశాస్త్రులుగారు)

చ॥ ఇపుడుగదా, మదన్వయమహిష్టుఁడు సూర్యుఁడు దేవముఖ్యుఁడౌ
టిపుడుగదా, ముదంబుగొనుటింద్రుఁడు మాచెలిమిందలంచి; మే
మిపుడుగదా, సమున్నతి వహించి రహించుట యజ్ఞులందు; దా
నిపుడుగదా, యుదారవిభుని యిలకుంటు, గురుండిటుంటచేన్॥

(సత్యవోలు వారిది)

2. శ్లో॥ I-21.

గీ॥ ఎతని యానతిమీఱుట కతమునం ద్రి
శంకు భూపాలునకు గాధిసంభవుండు
పట్టి పల్లార్చినను ననుభవపదంబు
గాకపోయెను దేవలోకంబు భువియు॥

(వ్యాసమూర్తిగారిది)

కం॥ ఆకౌశికమునిఘనకృప
కాకరమైనను త్రిశంకునకుభవమునకా
నాకము, నీలోకమునుం
గాకుండుట యితనియానఁ గడచుట నెగడా ! ॥

(23 పే. కామేశ్వరరావుగారిది)

3. శ్లో॥ I-53.

శా॥ ఈరైదంగములొప్పు బుక్కులుతలం; తీవగ్నులానున్మదం
బారన్నీకుహవిస్సు యజ్వలిడ స్వాహాకార పూర్వంబుగా
క్షీరాంభోనిధినుండి భూమికిడిగన్ జేసెన్సురశ్రేణిని;
న్వీరా ! చంపుదు రావణప్రముఖ దుర్వృత్తాళి నీవిపయిన్॥

(శాస్త్రిలవారిది)

సీ॥ నీవేకదా ! వేడ్కనెగడనీరైదంగ
ములనొప్పుచుండు ఋక్కులదలంతు
నీకై కదా ! యజ్వలోకంబు మోదంబు
దగవేల్పు హవ్యముల్ దాల్పునగ్ని
నిన్నేకదా ! పాలమున్నీటిలోనుండి
యిలకుడిగ్గఁజేసి రెల్లసురలు
నీచేఁగదా ! యింక నిగ్రహింపంబడఁ
గలరు రావణముఖ్య ఖలసురాయు

తే॥ గీ॥ లకట ! నిను మానవునిగాఁగ ననుదినమ్ము
దలఁచుచుందు తెలుంగక ధరణి నరులు
మహితగుణముల ప్రోవ ! సేమములతావ !
మాననీయప్రభావ ! మహానుభావ ! ॥

(రావుగారిది)

4. శ్లో॥ III-15.

సీ॥ కాయికమానస కలుషంబు లడఁగించు
సామాఘములు సమస్య యిదియొక్క
బుక్కులకు సమార్థమెఱిఁగించుకృతియు యు
జుస్సుల మొదలెదో సామ్మసీకు
దీవన బహుకార్య దృష్టఫలంబు నా
కన్నెకు పరుఁ బురోగతునిఁబోలెఁ
దెలుపుచున్నది—*

విశ్వా—(సాభిప్రాయముగ నించుకనగుచు) మిత్ర ! హాలకేతన !
యిదిల్లు కలదె యనతి చిరకాలభగ్న

(వ్యాస...)

---

* యిక్కడ శ్లోకమునకు సరిపోయినది. తరువాయి శ్లోకము యొక్క
అనువాదమునకు మిగిలినభాగము దీసికొనఁబడినది.

ఉ॥ సామపు సీమయో, యకలుషంబగు బుక్కులనిక్కమో యజు
స్తోమము ధామమో, యనఁగ శోభిలుచున్నిజమై, ఫలంబుల
న్వేమును బెక్కుచోట్లనిడు నీ ఘనవాక్యము నాకుమూర్తి కి
ష్టోముని చంద్ర మా యెదుటనుండినవానిగఁ దెల్పెడున్ వకున్ ॥

(143 పే. కామేశ్వరరావుగారిది)

5, శ్లో॥ II।-21.

కం॥ ఈ యూ, డీయతిసుందర
కాయము, వీరాద్భుతములు కార్యములివి, నీ
యీయర్భకులను గనుఁగొఁ
జేయున్నామది యభీష్టసిద్ధి నటనమున్ ॥

(వ్యాస...)

చ॥ వయసన నిద్ది యెంతొ యభివాంఛిత, మాకృతియన్న నిద్ది యెం
తయును మనోహరంబు, చరితంబన నిద్ది యపారవీరవి
స్మయరసపూరితం, బన నయోంద ముదంబున నిక్కుమారక
ద్వయమునుఁ జూచి యాడు, మది తద్దయు సార్థకమైనయట్లొన్
(149 పేజీ. కామేశ్వర...)

6 శ్లో॥ IV-62.

తే॥ గీ॥ పూర్వమొప్పినవే వరమ్ము లవి రెండు,
వేడుకొనెదను భరతుఁడు పృథ్వినేది
యేలు రాముఁడు పదునాలుగేండ్లు దండ
కనువసించుతఁ దమ్ముతోఁ గాంతతోడ ॥

(వ్యాస...)

చ॥ "వరయుగమిచ్చి యుంటిరి కృపామతితో నలనాడు మీరు; త
ద్వరముల నిష్ట కోరుదును; దాన నయోధ్యకు రాజుగావలె
న్భరతుడు; రాఘవుండు పదునాలుగు వత్సరముల్ స్థిరంబుగా
ధరణిజతోడ లక్ష్మణయుతంబుగ దండక నుండ గావలెన్ ! ॥"
(243 పేజీ. కామేశ్వర...)

ఇంకొకటి రావుగారు గమనింపవలసి యున్నది. ముద్రణము లో చాల వ్యత్యాసములు పడినవి. వీని నుపేక్షించినచో మునుపెట్టులయినను నేఁడు మిక్కిలి చిక్కు. నేటి విమర్శకులు వీనిం బురస్కరించుకొని పెనఁగులాడుదురు. వారేమి చేయుదురు ? వారి జ్ఞానము తావన్మాత్రమందే పర్యాప్తము. ఇది నాకనుభూతమైన విషయము. మేమొకచో "మూఁగురు" అని, దానిని "నల్వురు" అనునట్లు సవరించుకోఁదగునని సవరణ నుపపాదించియుంటిమి. అట్లు తెల్పినను మరల నెదురుతిరిగి కొన్నిచోట్లఁ గురురదని శంకించెను. నాయనా !

నీవేది కుదురదంటివో దానిసికూడఁ గుదిర్చి ముద్రించిన ప్రతిగలదు. చూచుకొమ్మంటిమి. చూచుకొని మరల నీక నొకపద్యములో దిద్ద లేదేమి ? అని యడుగ మొదలిడెను. ఆయీ విమర్శకబుధుఁడు, ప్రస్తుతము కాకపుర నివాసియే. కావునఁ గొంచెము విస్తరించి శుద్ధపత్రిక గూడ ముద్రింపక తప్పదు ! లేదా యితనిబాధ తప్పదు ! పైఁగా నితఁడనాలోచనగా నందందుఁ బొరఁబడి "క్రిందఁబడ్డను మీఁదివాఁడనే" అని పరాక్రమింపఁ జొచ్చును. కావున జాగ్రత్తయని రావు గారిని హెచ్చరించుచున్నాఁడను.

శ్లో॥ యథాస్త్రీణాం తథావాచాం సాధుత్వే దుర్జనోజనః ॥

అనికదా భవభూతి మహాకవి పలికియున్నాఁడు. మఱియు వార్ధక్యమువలనఁగాఁబోలును రావుగారిట్లు వ్రాయుచున్నారు.

"అచ్చుతప్పులను గూర్చి పడుశ్రమ ఆంధ్రీకరణముకన్నను నెక్కుడుగాఁ గన్పట్టుచున్నది. మఱికొంత శ్రద్ధచేయుదును"

వృద్ధులకే కాదు. ఈవిషయము యువకులకును దురవగాహమే. అందులో స్వకీయగ్రంథమును ముద్రింపించుపట్టునఁ గొన్ని సందర్భములకు సొంతముగా ప్రూఫు చూచుకొనుట యుపకరించును గాని అక్షరలోపములకు లేశము నుపకరింపదు సరికదా ! పైఁగా నపకరించును. అందులో నక్కరములున్నను లేకపోయినను గవనము సొంతమే యగుటచే నున్నయక్షరములతోడనే లేనివికూడ నున్నటులే పద్యమో వచనమో చక్కఁగా నడచును. అందువలన లోపించిన భాగములన్యులకుఁ గన్పట్టవలసి వచ్చును. అచ్చులోపములన్నవి శతవిధాల నిట్టివిమాత్రమే. కొన్ని యితరులు ప్రూఫు దిద్దుపట్టున వారివారి యూహను బురస్కరించుకొని చేసినవిగూడ నం

డును. ఏమైనను గొండఱు "రాముఁడు" అనుటకు "కృష్ణుఁడు" అను పదము ప్రయోగించి దానినిగూడ ముద్రాప్రమాదముల క్రిందికి లాగఁజూతురు. అట్టివారొకరు ప్రస్తుతము నన్ను రంగానకవత రింపఁజేసి పెనఁగులాడుచున్నారు. కావున నేనింతగా రావుగారిని బ్రస్తుతవిషయమునఁ బనిగట్టికొని హెచ్చరింపవలసి వచ్చినది.

మఱికొన్ని విషయములకుఁ గూడ గ్రంథకర్తగారి యుత్తరమునుండియే కొన్నిమాట లుదాహరింతును—

"రేఫవిషయములో నేనంతగాఁ బాటించనిమాట వాస్తవమే. ఇప్పుడయినను యికెరత్ర సవరింతును గాని ప్రాసయందు మాత్రము మతాంతరానుసారముగా నట్లే యుండనిందు"

ఇక్కడఁ గొంచెము వ్రాయుదును. భారతకవు లేమి పాటించిరో కాని రేఫశకట రేఫమైత్రి నిషేధమును గూర్చి తదితరులు లేశము బాటింపనేలేదని యెల్లరు నెఱిఁగినదే. అప్పకవి బోలెడు దీనికై కష్టించినాఁడు కాని తుదకుఁ దన కవనమునందే తన్మైత్రి నంగీకరించినాఁడు. అంతమాత్రమున నతని కిష్టమున వలనుపడదు. ఏమందురా, నేనును పొరఁబడి యట్లు వాడితినని యతఁడు జవాబు చెప్పవలెను గదా? మామట్టుకొక నన్నయ్యగారు తప్ప తక్కిన భారత కవులు గూడ రేఫశకటరేఫమైత్రిని పూర్తిగా నంగీకరించిరనియు, అప్పకవి వారివారి ప్రయోగములలో బాధించుచోట్ల నుభయ రేఫల పట్టికలోఁ జేర్చియుండుననియే తోఁచినది. కావున నే—

ఉ॥ ఆకును రేఫకుం జెలిమిరాదని పెద్దవివాద పెంచెఁ దా
నేకళనుండి వ్రాసెనో? కవీంద్రుఁడు నన్నయ కల్పమాని నా
రే? కవులొక్కరే నుభయరేఫల యవ్వి నణల్ లడల్ శసల్
కాకయభేద మీయొకటికా? తగకుండుట! మేలు మేల్ బళీ!॥"

అని పాణిగృహీంత పీఠికలో వ్రాసికొనియుంటిమి. ఏమైనను అసలు లోలేని కొన్ని గవర్నమెంటు శాసనములవలెనే శాస్త్రప్రవర్తకుల కొన్ని యను శాసనములును పాటింపరానివని నే నభిప్రాయపడు దును అట్టివానిలో నాంధ్రమున రేఫశకట రేఫమైత్రిని గూర్చిన నిషేధమొకటి, సంస్కృతమున ఉభయపదులగు ధాతువుల ప్రయోగవిషయమున నాత్మగామిత్వ పరగామిత్వములను గణింపకుండుట యొకటియని నే ననుకొనుచుందును. ఆ యీ సందర్భములను బట్టి యేమి మఱికొన్ని విషయములయందలి యనుభూతింబట్టి యేమి లక్షణము నిమిత్తమాత్రమనియు సర్వత్ర లక్ష్యమునకే యెక్కుడు ప్రాధాన్యమనియు నేను స్థిరపఱచుకొని వాదించుచున్నాను. భాష్యకారాదుల పోకడలుకూడ దీనికే బలము కలిగించునని నాయాశయము. కాని యవి యిందెత్తి చూపకపోవుటకుఁ గారణ మిక్కడ నది ప్రస్తుతము కాదనియే.

ఇంకొక విషయమునకుఁగూడ రావుగారి యుత్తరమే యుదాహరింతును. 'ఒక్కేతఱి' యుండరానిదేయైనచో—"అబ్బంబుగ" అని సవరింపనగును.

ఇయ్యెడ నాశంక యేమందురేని వినుఁడు. ఒక + తఱి. అనుచో సమాసము చేసితిమేని 'ఒకతఱి' అని కావలయు. వ్యస్తపదములైనచో 'ఒకటే తఱి' అని యుండును. విభక్తికి లోపమే యుండదు. కావున నిది సమాసమే, అగుచో మధ్య ఏవకారార్థకమగు 'ఏ' కారమునకుఁ బ్రవేశమెట్లు? అని. వ్యస్తమగుచో "ఒకటే తఱి" అని యుండుట సహృదయ సమ్మతము. ఒకేతఱి లోనైనవి తఱచు అఱవవారి తెలుఁగునందుపలబ్ధమగుటయు నెఱుఁగుదును.

దీనిని బట్టియే మా బాలరామాయణ నాటకమున నొకచోట 'ఒకే' ప్రయోగము పడినది. అది నాకిష్టములేక నిన్న మొన్న నచ్చయిన షష్టిపూర్తి ముద్రణమున సవరింపఁబడినది. ఈకారణముచే నేను శంకించితిని. మఱి యెక్కడేని మాకవనమున "నొకే" పదమున్నను అది ప్రమాద ప్రయుక్తమేగాని మాకు సమ్మతము కాదని చదువరులు గమనింతురు గాక! నిన్న మొన్న మా గురువులలో నొకరు నన్నుగూర్చి వ్రాయు వ్యాసములలో 'ఒకే' వ్రాసియున్నారు. వారి తాత్పర్యమేమో!

రావుగారి యాంధ్రీకరణము మిక్కిలి చక్కగా నున్నదని వ్రాయుటకు నాకు *సాహసము చాలదుగాని యింతకన్న నెక్కుడుగ వేఱొకరేని యీ మురారి పాకమును తేలికపఱతురని మాత్రము నాకు నమ్మికలేదని చెప్పఁగలను. ఈమురారికవిత్వము నాంధ్రీకరించు విషయమున నిప్పటికి సుమారు ముప్పది సంవత్సరములనాఁడు పల్లెపాలెం గ్రామములో నాగురుపరంపరలో నొకరును బంధుగులును నాయెడల మిక్కిలి యభిమానులును నగు శ్రీ మధునాపంతుల సూరయ్యతాతగారు—"తాతా! మన వ్యాసమూర్తిశాస్త్రులవారు మురారి నాటక మాంధ్రీకరించినారు గదా! దానింగూర్చి నీ యభిప్రాయమేమ" ని ప్రస్తావించిరి. ఆవిషయము నిర్ణయించి యిదమిత్థమని వక్కాణించుటకు నేనెంతవాఁడనని కొంతసేపు లోకముతోఁ బాటు వినయోక్తుల నుపయోగించితిని. కాని వారు గట్టిగాఁ బట్టుపట్టిరి. అప్పుడు నేనున్నస్థితి "అహమేవ" అను నవస్థ నింకను పూర్తిగా నతిక్రమించనిది కావున తదనుసారముగనే జవాబు చెప్పితిని, దానిమీఁద వారు—

"శ్లో॥ క్వైకే కేనివసంతి తే భుజభృతః" అను సప్తమాంకములోని శ్లోకము నిచ్చి పరీక్షగా నన్నాంధ్రీకరింపుమనిరి. వారి యాజ్ఞ నుల్లంఘింపఁజాలక వెంటనే నే నిట్లాంధ్రీకరించితిని. వారు మిక్కిలి సంతసించిరి. దాని నిక్కడఁ జూపుచున్నాఁడను.

చ॥ ఒకరొకరుంద్రు వీరవరు లొక్కరికొక్కరు తీసిపోరు, భూ
మికి యశమబ్బె రావణుని మెచ్చునటంచనుకొందు మేని వా
లికి నతఁడింతజంకె లవలేశము లొక్కటడించి కన్నులుం
టకుఁగని వీనులుంటకు వినందగు నల్పులమేమిచెప్పఁగన్ ॥

ఆపద్యములోనున్న యేపదమునకు లేక యేవాక్యమునకు ఆంధ్రీకరణములో నేది వాడఁబడినదో యేది సొంతముగాఁ జేర్చఁబడినదో, యేది వదలఁబడినదో యిద్యోడ విడఁదీసి చూపి వ్యాఖ్యానము చేయవలసి యున్నను గ్రంథవిస్తరభీతిచే నది యుపేక్షింపఁ బడినది. అదిగాక ఉభయభాషావిదులగువారికిఁ గాని ఆవ్రాత యుపకరింపదు. ఆశ్లోకమునకు శ్రీ వ్యాసమూర్తిశాస్త్రులవారి యాంధ్రీకరణమునుగూడఁ జూపుట అంతయుప్రస్తుతము గాదని దానింగూడఁ జూపుచున్నాను.

ఆ॥ వె॥ ఉందు రొకరికంటె నొక్కరు భుజశాలు
లెవని సమరభీరు నెన్నవచ్చుఁ
గాని లంకఁ జేవిఁబూనెడు నీవసుం
ధరయొ ? వీరభూమి పరిగణింప ॥ ౧

తే॥ గీ॥ వాలియో ? పిల్చువీనినిఁబట్టి యేమి
సేసెనో ? యది దృక్కులస్పృష్టిగనుఁగొ
నుచును వీనులకలిమి వినుచును మనెద
మనదలము నాకొనఁగనది మనతలంబె ॥ ౨

ఇక్కడ మఱికొంత వ్రాయవలయును. వీరు రెండు పద్యములలో నెందు కాంధ్రీకరింపవలసి వచ్చినదనిన, అంతకు మున్నొక శార్దూల శ్లోకమును సీసములో నాంధ్రీకరింపఁ దొరఁకొనిరి. అందున్న సరుకు సీసము నాలుగు చరణములకు మాత్రమే సరిపడినది. కావున నందు మిగిలిన ఆటవెలఁదిలో ప్రస్తుతశ్లోక మాంధ్రీకరింప మొదలిడిరి. ఆట వెలఁదిలో శార్దూలమునందలి సరుకెప్పుడో గాని యిముడదుగదా ? అందుచేఁ దరువాయికై తేటగీతి నవలంబించవలసి వచ్చినది. ఆ యీ చిక్కులు రెండుపాత్రములును నెదుటఁ బెట్టుకొని విమర్శించు వారికిఁ గాని బోధపడవు. ఏమైననేమి నేను వ్యాసమూర్తిశాస్త్రుల వారి యాంధ్రీకరణము నభినందించలేదన్నది ముఖ్యాంశము. ఏదో యొక శ్లోకానికి మాత్రము వారికన్న మిన్నగాఁ దెలిఁగించుట చూపి నంతలో ప్రస్తుతవిషయము తేలదుగాని అప్పటి వాదోపవాదాలలో

కం॥ తెనిగించిరి దేవరవా
రనర్ఘ రాఘవము దానినారసియే వా
రనిరిశబాసని దీనిం
గనియనుటకు నెందుకింత కష్టము దేవా ?॥

అని వారి ప్రబోధచంద్రోదయములోని దేసినో విమర్శించుచుఁ గూడ నన్నట్లు జ్ఞాపకము. ఇంతేకాదు——

మ॥ "తమపాకంబు స్వహస్తపాకగతి శుద్ధంబైనఁగానిందు సా
జము గామిన్ శ్రవణంబులందను ప, దచ్ఛమ్మైన యల్లంతనే
రమణీయంబగునే ? కవిత్వము రసారామంబు గాకున్న, మీ
శ్రమకున్ లేదుఫలంబు; మీ తెలుఁగు గీర్వాణమ్ము లంఘించెడిన్ !"

అని కూడ నన్నట్లు జ్ఞాపకము. అందువలన వారి బంధువులకును నభిమానులకును మిక్కిలి యాగ్రహపాత్రుఁడనైతిని—

ఎంతటెన్ని విధాల బంధుత్వాదికారణములనుఁ బురస్కరించుకొని యభిమానించినను, అసలు పసలేనియెడల నట్టి కవిత పయికి రాదు. కవనమునకు నితరసౌందర్యమునకన్న రససౌందర్య మెక్కుడు ముఖ్యము. అందుచేతనే— " సాధ్యో హిం గసో యథా తథం కవిభిః " అన్నారు వాగనుశాసనులు. రసస్ఫురణకుఁ బ్రసాదగుణ మెక్కుడుగాఁ దోడ్పడును. వీలైనంతవఱకు రావుగారు తమ యాంధ్రీకరణమునందు రసస్ఫూర్తికై పాటుపడిరి. ఎంతవఱకు కృతార్థులైనారో నిర్ణయింపఁదగువారు సహృదయులు కావున నాభారము వారికే వదలుచున్నాను. నేనుమాత్రము చాలవఱకు రసస్ఫూర్తిని గలిగింపఁజాలిరనియే యభిప్రాయపడుచున్నాను.

రావుగారు మాతృకనుగూడఁజేర్చి ముద్రించుటచేఁ జదువరుల కెక్కుడు వీలుచేసినట్లయినది. ఇక్కడికే కొంత విస్తరించినట్లగుటచే నిఁక ముగించుచున్నాను. రావు గారిపుడు ప్రచురించుచున్నది నాలుగంకములవఱకే. తక్కిన మూఁడంకములును గూడ నచిరకాలముననే యాంధ్రీకరించి ప్రచురించి పాఠకలోకము మెప్పును బడయుదురుగాక యనియు నట్టియోపికను వార్ధక్యములోనున్న రావుగారికి భగవంతుఁడిచ్చి యారోగ్యమును గాపాడుఁగాక యనియు నాశీర్వదించుచున్నాఁడను. ఈగ్రంథమును విని సంతోషమును వెలువరించుటయేకాక దీనిని వెంటనే ముద్రాపితము గావించి తమభాషాభిమానమును సహజౌదార్యమును బ్రకటించిన ఏతత్కృతి పతులు

శ్రీ శ్రీ బొబ్బిలి రావుకులీనులు, కిర్లంపూడి వగయిరా యెస్టేట్ల జమీందారులు, శ్రీ శ్రీ రావు శ్రీరామకృష్ణ రంగారావు బహద్దరు వారు మిక్కిలిగా నభినందనీయులు. వీరికీ నాటక ప్రతిపాద్యమానుం డగు శ్రీమహావిష్ణువు సర్వశ్రేయములను కలిగించి కవివరశ్లాఘ్య మగు కీర్తినొసఁగి రక్షించుఁగాక యని కూడ నాశీర్వదించుచు ముగించుచున్నాఁడను.

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి,

శతవధాని.

మురారిమహాకవి.

1 అవతారిక.

"నాటకాన్తం హి సాహిత్యమ్"—అని లోకోక్తి. సారస్వతమున దృఢవ్యుత్పత్తి రూపకవ్యాసంగమువలనఁ గలుగునని దీనిభావము. అంతియే కాక కవియొక్క కావ్యనిర్మాణనైపుణికి నాటకరచనము నికషోపల మనఁదగును. వైదికవాఙ్మయముకంటె విలక్షణమగు లౌకికసంస్కృతసాహిత్యమునఁ బ్రౌఢపాండిత్యమువలయుననిన మహాకావ్యములలో హర్షనైషధమును, గద్యకావ్యములలోఁ గాదంబరిని, దృశ్యకావ్యములలో "అనర్ఘరాఘవము"ను గూలంకషముగా వ్యాసంగముచేయవలయును. అందు "మిల్టన్" (అను నాంగ్లకవిశేఖరుని) కృతులయందలి సారస్యము నాస్వాదింపఁగలుగుట పాండితీపాటవసూచకమగునట్లు, * మురారినాటకమును సమన్వయింపఁజాలుట ప్రౌఢవైదుష్యమునకు గీటురాయివంటిది. బహుశాస్త్రసంప్రదాయపరిచయమగు నీనాటకము నన్యభాషలోనికిఁ జక్కఁగాఁ బరివర్తించుట గూడ ననువాదకుని కవితాపాటవమును జాటును. భారతీయసంస్కృతపండితులు మురారికృతిని దలఁదాల్చెదరు. వీరికంటె నభిరుచులలో విలక్షణులగు పాశ్చాత్యసంస్కృతవిద్వాంసులు భాస, మాఘ, శ్రీహర్షుల కృతులవలెనే మురారికృతిని గూడ సామాన్యముగా నెంచెదరు.

---

* 'An appreciation of Milton is the final criterion of consummate scholarship.'

2 జన్మాదికము.

భట్టమురారి మౌద్గల్యగోత్రుఁడు. మహాకవి భట్టశ్రీవర్ధమానుఁ డీతనితండ్రి; తల్లి తంతుమతి. ఈసంగతు లనర్ఘరాఘవప్రస్తావనలో నిట్లు చెప్పఁబడియున్నవి.

"అస్తి మౌద్గల్యగోత్రసంభవస్య మహాకవేర్భట్ట శ్రీవర్ధమానతనూజన్మన స్తన్తుమతీనందనస్య మురారేః కృతి రభినవ మనర్ఘరాఘవం నామ నాటకమ్." [15 పు]

"అస్య హి మౌద్గల్యానాం (మౌద్గల్యాయనానామ్-ఇతిపాఠః) బ్రహ్మర్షీణా మన్వయమూర్ధన్యస్య మురారి నామధేయస్య బాలవాల్మీకేర్వాఙ్మయ మమృతబిన్దు నిష్యన్ది కన్దలయతి కౌతుకం మే." [19 పు.]

ఈప్రమాణములవలన ముద్గలగోత్రము బ్రహ్మర్షు లనేకు లవతరించిన పవిత్రవంశమని తెలియుచున్నది. మురారి పండితవంశాంకురము. ఈతని తండ్రి రచించిన కృతులేవియో తెలియుటలేదు.*

ఈనడుమఁ బ్రకటింపఁబడిన యొకానొకవ్యాసములో † మురారి బ్రాహ్మణేతరుఁడని వ్రాయఁబడియున్నది. ఇందులకా వ్యాసకర్త చూపిన యుపపత్తులు:— IV అం. 43 శ్లో. క్రిందను.

[ఈప్రతిలో-220 పుట] 'నేపథ్యే ఆః పాప క్షత్రియాయాః పుత్ర! క్షత్రియభ్రూణహత్యాపాతకిన్!' అని పరశురాముని శతానందుఁడు తిట్టెను.

---

* జల్హణుని 'సూక్తిముక్తావళి' లో— 'సమర్పితాస్తేన సకస్యదోషాః'- అను శ్లోకమును, శ్రీధరదాసుని 'సదుక్తికర్ణామృతము' న [1 ప్ర. 54 వీచి, 3 శ్లో. 40 పుట] 'వత్సశ్వ్యం' అను శ్లోకమును వర్ధమానుని పేర లభించుచున్నవి. వీరిరువురు నొకరో భిన్నులో తెలియదు.

† 'అనర్ఘరాఘవము'—చేబోలు సుబ్రహ్మణ్యముగారు [ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక —21 సంపు 2 సంచిక-56 పు—ఆంగీరస, జ్యేష్ఠాషాఢములు]

‘జామదగ్న్యః — [సరోషపహాసమ్] అరే బ్రహ్మబన్ధో! బాన్ధకినేయ! గౌతమగోత్ర పాంసన!’

అని శతానందుని జామదగ్న్యుఁడు తిట్టెను. తత్త్వతపోవేదియు, సత్త్వగుణపరిధానుఁడు నగు పరశురాముని చేతను, యాజ్ఞవల్క్యునితో సమానుఁడగు జనకుని పురోహితుఁడైన శతానందుని చేతను నిట్టి మాటలాడించుటచేఁ గవి బ్రాహ్మణులయందు హీనత్వమును జూపెనని తెలియుచున్నది. ఇట్లు బ్రాహ్మణులయందు హీనత్వమును జూపుట చేతను, నిక్కవికి భట్టుమూర్తి యనుపేరును, తండ్రికి భట్టవర్ధనుఁడను పేరును నుండుటచేతను నితని భట్టశబ్దము భట్టరాజు లనుశాఖను సూచించును గాన నితఁడు బ్రాహ్మణేతరుఁడని చెప్పవచ్చునని తోఁచుచున్నది”

ఈవ్రాఁత కేవలమసంగతము, నవిమృశ్యమూలకము.

“భట్టుమూర్తి” యందలి “భట్ట” శబ్దమునకు “భట్టరాజ”ని యర్థము గాదు. “భట్ట” పదమునకుఁ బూజ్యుఁడు, పండితుఁడు—అని యర్థము. భట్ట, భట్టార, భట్టారక, భట్టాచార్య శబ్దములు పూజ్య వాచకములు. ఆచార్య వామనశివరాము-ఆప్టే-తన సంస్కృతాంగ్లేయకోశమున నిట్లు వ్రాసియున్నాఁడు.

భట్టః-1. A title used with the names of learned Brahmanas. ఉదా. ‘భట్టగోపాలస్య పౌత్రః’ మాలతీమా I. So కుమారిలభట్టః etc.

2. Any learned man or philosopher.

భట్టారః-1. Revered, worshipful.

2. A title of respect or distinction used with proper names: as in ‘భట్టారహరిచంద్రస్య పద్య (గద్య?) బన్ధో నృపాయతే’ - హర్షచ.

భట్టారకః—Venerable, worshipful.

భట్టారకః is an epithet applied to great and learned men.

భట్టాచార్యః—1. A title given to a learned man or any celebrated teacher. 2. A great doctor.

"భట్టారకో భట్టరకో భట్టస్తత్రభవానితి—వైజయంతీ" అని యిష్టార్థకల్పవల్లి (47 పు.)

"భట్టశబ్దః-పూజ్యవాచీ"—అని పంచికావ్యాఖ్య (56 పు)

"భట్టః—చతుర్దశశాస్త్రాభిజ్ఞః. మాలతీమాధవటీకాయాం సర్వరక్షితేన వ్యాఖ్యాతత్వాత్. దేశభాషా చేయమ్"-అని రుచిపతి వ్యాఖ్య (15 పు.)

ఇదియుంగాక-"అస్యహి మౌద్గల్యానాం బ్రహ్మర్షీణా మన్వయమూర్ధన్యస్య మురారినామధేయస్య" అను ప్రస్తావనా వాక్యమువలన మౌద్గల్యవంశము బ్రహ్మర్షులనేకు లవతరించిన పవిత్ర వంశమని తెలియుచున్నది. బ్రహ్మర్షులనఁగా—"ఋషయ ఇవ బ్రాహ్మణా బ్రహ్మర్షయః"-అని రుచిపతి (19 పు.) A Brahmanical sage '-అని ఆప్టేనిఘంటువు.

మఱియు మురారి తాను శ్రోత్రియపుత్త్రుఁడనని కూడఁ జెప్పుకొనియున్నాఁడు:-"అయంతు ప్రాచేతసీయం కథావస్తుబహుభిః ప్రణీతమపి ప్రయుఞ్జానో నాపరాధ్యతి శ్రోత్రియపుత్త్రః"(17 పుట)

దీనివలన మురారిజనకుఁడు శ్రోత్రియుఁడని తెలియుచున్నది. శ్రోత్రియుఁడనఁగా వేదవేత్త.

మఱియొకప్రమాణమువలన-జన్మచే బ్రాహ్మణుఁడు, సంస్కారముచే ద్విజుఁడు, విద్యచే విప్రుఁడు, ఈమూటిచేతను శ్రోత్రియుఁడనగునని తెలియుచున్నది.

" శ్రోత్రియశ్ఛన్దోఽధ్యేతా. జన్మసంస్కారవిద్యావాన్ వా. శ్రోత్రియ ఇతి—' శ్రోత్రియం ఛ్ఛన్దోఽధీతే ' ఇతివ్యాకరణే సాధు. లక్షణాన్తరం చ—
శ్లో॥ జన్మనా బ్రాహ్మణో జ్ఞేయః సంస్కారై ర్ద్విజ ఉచ్యతే। విద్యయా యాతి విప్రత్వం త్రిభిః శ్రోత్రియ ఉచ్యతే " —రుచిపతివ్యాఖ్య. [17 పు.]

భట్ట, భట్టారపదములు నామములు గాఁ గల సంస్కృతకవులు, పండితులు ననేకులు గలరు:—

1. అనంతభట్టు; 2. భట్టాపరాజితుఁడు; 3. భట్టేందురాజు; 4. భట్టోద్భటుఁడు; 5. భట్టకర్ణాటకుఁడు; 6. కుమారిలభట్టు; 7. భట్టగోపాలుఁడు; 8 దామోదరభట్టు; 9. భట్టనారాయణుఁడు; 10. భట్టప్రభాకరుఁడు; 11. భట్టబాణుఁడు; 12. మమ్మటభట్టు; 13. భట్టవాసుదేవుఁడు; 14. భట్టవృద్ధి; 15. భట్టశ్రీశివస్వామి; 16 భట్టశ్రీదత్తుఁడు; 17. భట్టసునందనుఁడు; 18. హరిభట్టు 19. భట్టారహరిచంద్రుఁడు. 20. భట్టహలాయుధుఁడు.

ఆంధ్రకవులలోఁ గూడ నన్నయభట్టు; హరిభట్టు మొదలగువారు కలరుగదా! కావున భట్టమురారిభట్టరాజనుట యసమంజసమని యెఱుఁగునది.

3. మురారి నివాసస్థలము

మురారి నివాసస్థలమేది యను నంశము సందేహాస్పదముగా నున్నది. ఇతఁడు కాశ్మీరవాసియనియు, నర్మదాతీరవాసియనియు, నాంధ్రదేశీయుఁడనియు నిట్లు ప్రాచ్యవిద్యావిచక్షణులు వివదించుకొనుచున్నారు ఆవాదముల నించుక సూచించెదను. నిర్ణయసాగర ప్రచురణమును బహిష్కరించిన మహామహోపాధ్యాయ పండిత దుర్గాప్రసాదాదులు—"ఈ కవి దేశకాలములు సరిగఁ దెలియవు. కాని కాశ్మీరమున నీనాటకమునకుఁ బ్రచురప్రచారము కలదు."— అని వ్రాసియున్నారు. అందువలన నీ కవి కాశ్మీరవాసియేమోయని కొందఱు తలంచిరి. కాశ్మీరవాసులగు రత్నాకరుఁడును,* మంఖుఁ

---

*. హరవిజయము, 38 సర్గ. 68 శ్లో. ఈశ్లోకమునందలి ' కవి, మురారి ' పదములు మురారికవి సూచకములుగావని కొందఱిమతము.

భట్టారకః is an epithet applied to great and learned men.

భట్టాచార్యః—1. A title given to a learned man or any celebrated teacher. 2. A great doctor.

"భట్టారకో భట్టరకో భట్టస్తత్రిభవానితి.—వైజయంతీ" అని యుక్తార్థకల్పవల్లి (47 పు.)

"భట్టశబ్దః-పూజ్యవాచీ"—అని పంచికావ్యాఖ్య (56 పు)

"భట్టః—చతుర్దశశాస్త్రాభిజ్ఞః. మాలతీమాధవటీకాయాం సర్వరక్షితేన వ్యాఖ్యాతత్వాత్. దేశభాషా చేయమ్"-అని రుచిపతి వ్యాఖ్య (15 పు.)

ఇదియుంగాక-"అస్యహి మౌద్గల్యానాం బ్రహ్మర్షీణా మన్వయమూర్ధన్యస్య మురారినామధేయస్య" అను ప్రస్తావనా వాక్యమువలన మౌద్గల్యవంశము బ్రహ్మర్షులనేకు లవతరించిన పవిత్ర వంశమని తెలియుచున్నది. బ్రహ్మర్షులనఁగా—"ఋషయ ఇవ బ్రాహ్మణా బ్రహ్మర్షయః"-అని రుచిపతి (19 పు.)A Brahmanical sage'-అని ఆప్టేనిఘంటువు.

మఱియు మురారి తాను శ్రోత్రియపుత్త్రుఁడనని కూడఁ జెప్పుకొనియున్నాఁడు:-"అయంతు ప్రాచేతసీయం కథావస్తుబహుభిః ప్రణీతమపి ప్రయుఞ్జానో నాపరాధ్యతి శ్రోత్రియపుత్త్రః"(17 పుట)

దీనివలన మురారిజనకుఁడు శ్రోత్రియుఁడని తెలియుచున్నది. శ్రోత్రియుఁ డనఁగా వేదవేత్త.

మఱియొకప్రమాణమువలన-జన్మచే బ్రాహ్మణుఁడు, సంస్కారముచే ద్విజుఁడు, విద్యచే విప్రుఁడు, నీమూఁటిచేతను శ్రోత్రియుఁడునగునని తెలియుచున్నది.

" శ్రోత్రియశ్ఛన్దోఽధ్యేతా. జన్మసంస్కారవిద్యావాన్ వా శ్రోత్రియ ఇతి—'శ్రోత్రియం ఛన్దోఽధీతే' ఇతివ్యాకరణే సాధు. లక్షణాన్తరం చ—
శ్లో॥ జన్మనా బ్రాహ్మణో జ్ఞేయః సంస్కారై ర్ద్విజ ఉచ్యతే। విద్యయా యాతి విప్రత్వం త్రిభిః శ్రోత్రియ ఉచ్యతే " —రుచిపతివ్యాఖ్య. [17 పు.]

భట్ట, భట్టారపదములు నామములు గాఁ గల సంస్కృతకవులు, పండితులు ననేకులు గలరు:—

1. అనంతభట్టు; 2. భట్టాపరాజితుఁడు; 3. భట్టేందురాజు; 4. భట్టోద్భటుఁడు; 5. భట్టకర్ణాటకుఁడు; 6. కుమారిలభట్టు; 7. భట్టగోపాలుఁడు; 8 దామోదర భట్టు; 9. భట్టనారాయణుఁడు; 10. భట్టప్రభాకరుఁడు; 11. భట్టబాణుఁడు; 12. మమ్మటభట్టు; 13. భట్టవాసుదేవుఁడు; 14. భట్టవృద్ధి; 15. భట్టశ్రీశివస్వామి; 16 భట్టశ్రీదత్తుఁడు; 17. భట్టసునందనుఁడు; 18. హరిభట్టు 19. భట్టారహరిచంద్రుఁడు. 20. భట్టహలాయుధుఁడు.

ఆంధ్రకవులలోఁ గూడ- నన్నయభట్టు; హరిభట్టు మొదలగువారు కలరుగదా! కావున భట్టమురారిభట్టరాజనుట యసమర్థ్యంభవ మని యెఱుఁగునది.

3. మురారి నివాసస్థలము

మురారి నివాసస్థలమేది యను సంశయము సందేహాస్పదముగా నున్నది. ఇతఁడు కాశ్మీరవాసియనియు, నర్మదాతీరవాసియనియు, నాంధ్రదేశీయుఁడనియు నిట్లు ప్రాచ్యవిద్యావిచక్షణులు వివదించు చున్నారు ఆవాదముల నింక సూచించెదను. నిర్ణయసాగర ప్రచురణమును బరిష్కరించిన మహామహోపాధ్యాయ పండిత దుర్గాప్రసాదాదులు—" ఈ కవి దేశకాలములు సరిగాఁ దెలియవు. కాని కాశ్మీరమున నీనాటకమునకుఁ బ్రచురప్రచారము కలదు. "— అని వ్రాసియున్నారు. అందువలన నీ కవి కాశ్మీరవాసియేమో యని కొందఱు తలంచిరి. కాశ్మీరవాసులగు రత్నాకరుఁడును,* మంఖుఁ

*. హరవిజయము. 38 సర్గ. 68 శ్లో. ఈశ్లోకమునందలి 'కవి, మురారి' పదములు మురారికవి సూచకములుగావని కొందఱమతము.

మును[1] దమకావ్యములలో మురారిని బేర్కొనుటయు, భారతవర్ష మున నితరప్రాంతములందలి కవులకావ్యములలో నితని ప్రశంస లేకపోవుటయు నీవాదమునకుఁ గొంత సాధకము. కాని ప్రమాణాంతరములుండినఁ గాని యీవాదము నిలువదు.

ఇఁక నర్మదాతీరవాదము— ఈనాటకమునఁ గవి చేదిమండలమున కలంకారమును, "కలచురి" కులనరేంద్రులకుఁ బ్రధానపట్టణమునగు మహిష్మతీనగరమును బేర్కొనుటచే నితఁడు "కలచురి" ప్రభువుల నాశ్రితుఁడై యుండు ననియు, నేఁడు మాంధాతనగర మనఁబడు నర్మదానదీప్రాంతములందున్న మాహిష్మతీనగరమే యీతని వాసస్థానమనియు "బెరిడేల్ కీత్"[2] మొదలగు పాశ్చాత్యసంస్కృత పండితులూహించుచున్నారు. కాని ప్రమాణాంతరములు లేకపోవుటచేఁ గాశ్మీర, నర్మదాతీరవాదములు రెండును దుర్బలములని నిరసింపవలెను. మురారి సప్తమాంకమున ననేకనగరములను వర్ణించుచు మహారాష్ట్రమండలైకమండనమగు కుండినగరమును గూడ వర్ణించెను. అంతమాత్రముననే యితఁడు కుండిననగరవాసి యనఁ జెల్లునా ?

---

1. శ్రీకంఠచరితము. 25-74. ఈశ్లోకములు రెండును కాలనిర్ణయ ప్రకరణమున వివరింపఁబడును.

2. 'Of his place of activity we know nothing definite. He mentions, however, Mahishmati as the seat of the Kalacuris, and it has been suggested that this indicates that he lived under the patronage of a prince of that dynasty at Mahismati, now Mandhata on the Narmada.'—

—Dr. A. B. Keith: 'The Sanskrit Drama'—P. 226.

ఇఁక నాంధ్రదేశవాదము:—కీ॥ శే॥ కొమఱ్ఱాజు వేంకట లక్ష్మణరావుగారు "ఆంధ్రవిజ్ఞానసర్వస్వము"న[1] అనర్ఘరాఘవ మును గుఱించి యొక చక్కని వ్యాసమును బ్రచురించి, యందీవాద మునకుఁ గల యుపపత్తులను వివరించియుండిరి. వారి వాక్యముల నుదాహరించి, పిమ్మట నాకుఁ దోఁచిన విశేషాంశములఁ బేర్కొం దును. "నాకుఁ జూడ నీ కవి యాంధ్రదేశము వాఁడేమోయని సంశయము తోఁచుచున్నది. ఎందుకనఁగా, ఈనాటకమునందు ఏడవ యంకములో, శ్రీరామాదులు రావణసంహారానంతరము పుష్పక విమానమెక్కి అయోధ్యకు వెళ్లుచుండఁగాఁ గ్రిందఁ గానవచ్చిన కొన్ని దేశములను, పట్టణములను క్షేత్రములను వర్ణించునట్టి సందర్భ మునఁ గని ఆంధ్రదేశమందలి భీమేశ్వరుని నిట్లు వర్ణించియున్నాఁడు:-

'విభీషణః:—[దక్షిణతో దర్శయన్] దేవ! ప్రణమ్యతామయ మన్ధ్ర విషయలక్ష్మ్యాః సప్తగోదావరీహారకలాపైకనాయకో భగవాన్ భీమేశ్వరః"

(అర్థము:—విభీషణుఁడు— దక్షిణమువైపు చూపి) దేవా! ఆంధ్రదేశలక్ష్మికిఁ గల యేడుగోదావరులను హారసమూహములకు నొక్కనాయకమణియగు ఈభగవంతుఁడైన భీమేశ్వరునకుఁ బ్రణామము చేయుఁడి)

దీని తరువాత విభీషణుని నోట [2]నొకపద్యమును, శ్రీరా

---

1. 'ఆం. వి. స.' ద్వితీయసంపుటము (పునర్ముద్రణము-1934)-25-26 పు.

2. "అయం హి-శ్లో॥ తత్కాలోద్భటీ విజృమ్భణ పరిత్రాసాదివ భ్రశ్యతా
వామార్ధేన తదేక శేషచరణం బిభ్రద్వపుర్భైరవమ్
తుల్యం చాస్తి భుజఙ్గభూషణమసౌ భోగీన్ద్రకణ్ఠాలకై
ర్బిభ్రాణః పరమేశ్వరో విజయతే కల్పాన్త కర్మాన్తికః.
7 అ. 108 శ్లో.

మునినోట *రెండుపద్యములును భీమేశ్వరస్తుతిపరములు కలవు. వానితో మనకుఁ బనిలేదు. కాని పైని ఈయఁబడిన 'అన్ధ్రవిషయము,' 'సప్తగోదావరి,' 'భీమేశ్వరుఁడు,' అనుపదములును, హిందూదేశమునందు విశేషఖ్యాతిలేని భీమేశ్వరక్షేత్రమును (దాక్షారామము) వర్ణించుటయుఁ జూడ నీ కవి యాంధ్రుఁడనియు, ఆదేశమందలి యభిమానముచే శ్రీరామునిచే దండము పెట్టించెననియు నూహింపవలసియున్నది. కాని కవి ఈప్రకరణమునందే భీమేశ్వరునకుఁ బూర్వము మహారాష్ట్రాంతర్గతమైన విదర్భలోని కుండినపురమును, తరువాత ద్రవిడదేశమందలి కాంచీనగరమును వర్ణించియున్నాఁడు, కావున– 'ఈ కవి ఆయాదేశములవాఁడని కూడఁ జెప్పవలసియుండును' అని కొందఱాక్షేపింపవచ్చును. కాని అట్లనుట సరికాదు. కుండినపురము, కాంచీనగరము భరతఖండఖ్యాతి గల పట్టణములు. కవియెచ్చటివాఁడైనను ఆపట్టణనామములను ఎఱిఁగియుండును. దాక్షారామము అట్టి భరతఖండఖ్యాతి గల క్షేత్రముకాదు. దానికి తెలుఁగు

---

* 'రామః—[కృతాఞ్జలిః]

శ్లో॥ నృత్యారమ్భ పరిత్రసద్గిరిసుతారిక్తార్థ సంపూర్తయే
నిర్వ్యాఘభ్రమి విభ్రమాయ జగతామీశాయ తుభ్యం నమః
యశ్చాణ్డాభుజగేశ్వరప్రభృతిభిస్తా దృగ్భ్రమన్తీర్దిశః
పశ్యద్భి ర్భ్రమఘూర్ణమానసయుతైః శాన్తోఽపి న శ్రద్ధధే.

అపిచ—శ్లో॥ క్రీడానటస్య ప్రలయాన్ధకారైః
కణ్ఠే నిపీతే తవ నీలకణ్ఠ
పృథక్కబన్ధం పృథగుత్తమాఙ్గమ్
నృత్యద్భయాదైక్షత కాలరాత్రిః. —7 104; 105 శ్లో.

దేశమందు మాత్రము ఖ్యాతి గలదు. ఆఖ్యాతికిని రెండుమూఁడు జిల్లాలకంటె నెక్కుడు వ్యాప్తిలేదు. తెలుఁగువాఁడైనఁగాని సాధారణముగ నీక్షేత్రమును ఎఱిఁగియుండఁడు. ఒకవేళ నెవరివలన నైన విన్నను, కాంచీపట్టణమందలి మీనకేతనునితో సమానముగ నీ భీమేశ్వరుని నాటకమునందుఁ బేర్కొనవలయునని యాతని కేల బుద్ధి పుట్టును ?" శ్రీలక్ష్మణరావుగారు చూపిన యీయుపపత్తులు సమంజసములుగానే నూపట్టుచున్నవి. ఆంధ్రదేశమునఁ బండిత లోకమున నీనాటకమునకు విశేషప్రచారముండుట యీవాదమునకు సాధకము. మురారినాటకవ్యాఖ్యాతలలో ముగ్గురు దక్షిణ భారతవర్షమునకుఁ జెందినవారు; వీరిలో నిద్దఱు తెలుఁగునాఁటి వారు—హరిహరదీక్షితులు, రామానందాశ్రమముని. ఈవిషయ మీవాదమునకు మఱింత సాధకముగానున్నది.

4. మురారికాలము.

రత్నాకరుఁడు (క్రీ. 855-84) మంఖుఁడు (క్రీ. 1135 45) మొదలగు సంస్కృతకవులకంటె మురారి చాల నవీనుఁడని కొందఱి యభిప్రాయము. రత్నాకర, రాజశేఖరాదులకంటెఁ బ్రాచీనుఁడని మఱికొందఱనుమతము. మొదట నవీనత్వవాదుల యుపపత్తులం జూపి, వానిని విమర్శింతము:-హేమచంద్రుని శిష్యుఁడును, కావ్యనాటకాలంకారాదిబహుళకృతినిర్మాతయు నగు రామచంద్రసూరిచే (క్రీ. 1173-76) రచియింపఁబడిన 'కౌముదీమిత్రానందము' అను నాటకములోని మూఁడవశ్లోకమును బట్టి, యీకవియు మురారియు సమకాలీనులని 'హుల్ట్ష్' (Dr. Hultzsch) పండితుఁడు సిద్ధాం

తీకరించి యున్నాఁడు.[1] కాని యీతఁడు చూపిన యుపపత్తి చాల దుర్బలమైనది. పై శ్లోకమును బట్టి నాఁటికి మురారి కీర్తిశేషుఁడయ్యెనని యే తేలుచున్నది. ఇతరకవులకాలమును బట్టి చూచినను నీవాదము నిలువ నేరదు. ఏలన క్రీ. శ. 1176 ప్రాంతమున జీవించియుండిన రామచంద్రుని సమకాలికుఁడగు మురారిని, క్రీ. 1135 ప్రాంతముల విలసిల్లిన మంఖుఁడు తనకావ్యమునఁ బేర్కొనుట యెట్లు పొసఁగును?

క్రీ. శ. 1135-45 నడుమ రచింపఁబడిన మంఖుని 'శ్రీకంఠ చరితము'న జయసింహునకు (క్రీ. 1129-50) మంత్రియు, మంఖుని సోదరుఁడునగు అలంకారుఁడు సమావేశమొనర్చిన విద్వత్సభ వర్ణింపఁబడి యున్నది. అందు ప్రకృతములగు రెండు శ్లోకములను జూపెదను.

"శ్లో. పథా చరతి వక్త్రేణ వాగ్యస్య చతురైః పదైః
సరస్వత్యై వినిర్మాతు ముద్యతేవ ప్రదక్షిణమ్.
శ్లో. ప్రిక్రిమై ర్హరవక్రిణ్మో మురారి మనుధావతః
శ్రీరాజశేఖరగిరో నీవీ యస్యోక్తిసంపదామ్."
—శ్రీకంఠచరితమ్. 25 స. 73-74 శ్లో.

---

1. "A further effort to place him late is that of Dr. Hultzsch [Z. D. M. G, Vol. 75, no. 63] who infers from verse 3 of the 'Kaumudi- mitrananda' of Ramacandra, pupil of Hemacandra, that that dramatist was a contemporary of Murari. But the evidence is clearly inadequate; the words used are perfectly compatible with the fact that Murari was dead, and there are grave chronological difficulties in the way of the theory. It is practically impossible that a contemporary of Ramacandra could have been cited by Mankha at the date of the 'Srikantha-carita'. Moreover Murari seems to have been imitated by Jayadeva in the 'Prasanna-Raghava, [II. 34, as Compared with VII. 83] "—Keith: 'Sanskrit Drama' Pp 225-6.

ఈ ప్రమాణములవలన మురారి క్రీ. శ. 1135 కంటెం బూర్వుండనియే కాక, 12 వ శతాబ్దికే రాజశేఖరునికంటె మురారి ప్రాక్తనత్వ మంగీకరింపంబడినట్లును దెలియుచున్నది. ఈవిషయము స్థలాంతరమున మురారిరాజశేఖరుల పౌర్వాపర్యవిచారణ సందర్భమున విస్తరింపంబడును.

ఇంక రాజానక రత్నాకరుని యుల్లేఖనముం గూర్చి యాలోచింతము. కాశ్మీరము నేలిన యవంతివర్మ (క్రీ. శ. 855-84) యాస్థానమున ముక్తాకణుండు, శివస్వామి, ఆనందవర్ధనుండు, రత్నాకరుండును విలసిల్లియుండినట్లు 'రాజతరంగిణి' యందలి యొకానొక శ్లోకమువలనం దెలియుచున్నది.[1] రత్నాకరుండు తన 'హరవిజయ మహాకావ్యము' న

'శ్లో. అఙ్కేఽథ[2] [అఙ్కేఽస్థ] నాటక ఇవోత్తమనాయకస్య
నాశం కవిర్వ్యధిత యస్య మురారిరిత్థమ్
ఆక్రాన్తకృత్స్నభువనః క్వ గతః స దైత్య
నాథో హిరణ్యకశిపుః సహబన్ధుభిస్స్వైః[3]'—38 స. 68 శ్లో.

అనుశ్లోకమును రచించెను ఇట— "అఙ్కే=ఉత్సఙ్గే; మురారిః విష్ణుః," అని ప్రకృతార్థమైనను, గవి యుద్దేశపూర్వకముగా— అఙ్క, నాటక, కవి, మురారి పదములం బ్రయోగించి, నాటకనిర్మాతయగు మన మురారికవినే సూచించియున్నాండని, మ. మ. దుర్గా

1. 'శ్లో. ముక్తాకణః శివస్వామీ కవిరానందవర్ధనః । ప్రథాం రత్నాకర శ్చాగాత్ సామ్రాజ్యేఽవన్తివర్మణః'— రాజత. 5 త. 39 శ్లో.

2. 'అఙ్కేషు' అని పాఠాంతరము. 3. 'బన్ధువర్గైః' అని పా.

ప్రిసాదపండితులు వ్రాసియున్నారు.[1] ఈసిద్ధాంతము సరిగాదనియు పైపదములు మురారికవి నెంతమాత్రమును సూచింపవని 'కొనో' [Prof. Sten Konow][2] అను పాశ్చాత్యపండితుడును, పండిత పరవస్తు భట్టనాథస్వామి,[3] కే. యస్. రామస్వామిశాస్త్రి శిరోమణి[4] అనుభారతీయపండితులును వ్రాసియున్నారు. 'హరవిజయ వ్యాఖ్యాత యగు అలకుడీశ్లోకవ్యాఖ్యానములో మురారి కవిపేరైనను దల పెట్టలేదు. 'బెరిడేల్‌కీత్' [5] మొదలగు పండితు లీశ్లోకముతప్పక మురారికవిని సూచించు ననియు, నందువలన మురారి క్రి. శ. 855 కంటెం బ్రాక్తనుడనియు వ్రాసియున్నారు.

ఈశ్లోకము మురారికవిని సూచింపదను విమర్శకుల యుప పత్తు లేమన :—స్థూలదృష్టి కీశ్లోకమునందలి-అజ్ఞ, నాటక, కవి, మురారి-పదములు మురారికవి నుద్దేశించినట్లే కానంబడును. ఈ శ్లోకమునం జెప్పంబడినట్లు అనర్ఘరాఘవమున చెప్పటకు నుత్తమ నాయకుడగు రాముని పతనము కానరాదు. కావున నప్రకృతము గా నైనప్పటికి నీశ్లోకము కవిమురారిని సూచింపంజాలదు. ఇంక నీశ్లోకము ను—"కవిః కునాటకే అజ్ఞే ఉత్తమనాయకస్య నాశమివ మురారిః ఇత్థం యస్యనాశం వ్యధిత సః ఆకాశ్రిన్తకృత్స్నభువనః దైత్యనాథః హిరణ్యకశిపుః సహాబన్ధువర్గైః క్వ గతః"—అని సమన్వయింపవలెను.

1. 'అనర్ఘరాఘవము'-1 పు. అధోజ్ఞాపిక [నిర్ణయసాగరప్రకటనము, 1908.]
2. 'The Indian Drama'—Berlin, 1920.
3. 'Indian Antiquary'—Vol. XLI, No. 141.
4. Notes to Rajasekhara's 'Kavya-mimamsa'-Pp. 234-5. [G. O. Series—No. 1. 3rd ed. 1934]
5. 'The Sanskrit Drama,—P. 225.

ఈయుభయమతముల వాదముల నసూలోచింపక రాజశేఖరుఁడు మురారి క్రీ. శ. 850-880 నడుమ జీవించియుండెనని ప్రమాణాంతరములచే నిరూపింపనగును. మొదట నీతనిజీవితకాలమునకుఁ బూర్వావధి (క్రీ. శ. 850) ని గూర్చి విచారింతము :—

రావణసంహారానంతరము రామాదులు విమానముపై నయోధ్యకు వెళ్ళుచుండునవసరమున శ్రీరాముఁడు జానకితో- కలచురికులనరేంద్రులకు రాజధానియు, చేదిమండలమునకు శిరో- లంకారమునగు మాహిష్మతీనగరమును జేర్కొని, యచ్చటి యువ జనుల క్రీడావిలాసముల వర్ణించినట్లు—అనర్ఘరాఘవమునఁ గలదు.

" రామః—[అన్యతో దర్శయన్] ఇయం చ కలచురికులనరేన్ద్రసాధారణాగ్ర మహిషీ మాహిష్మతీనామ చేదిమణ్డలముణ్డమాలా నగరీ. ఇహ హి.

శ్లో. ఆశ్లేషచుంబనరతోత్సవకౌతుకాది
క్రీడాదురోదరపణప్రతిభూ రనంగః
భోగస్య యద్యపి జయే చ పరాజయే చ
యూనోర్మనస్తదపి వాంఛతి జేతుమేవ. —7, అ. 114 శ్లో.

కలచురివంశము[1] భారతవర్షమునందలి సుప్రసిద్ధరాజవంశములలో నగ్రగణ్యము. కలచురిప్రభువులు చేదిమండలమును జిరకాలము—అనఁగా- క్రీ. 14 వ శతాబ్దివఱకుఁ బాలించిరి.[2] ఈవంశ ప్రతిష్ఠాకారకుఁడు ' కొక్కల్లదేవుఁడు ' అను ప్రభుపుంగవుఁడు.

---

1 మఱియొకస్థలమునఁ గూడ- ' కల (కర)చురి ' నామము పేర్కొనఁ బడినది: ' యః కశ్చిద్వ్యక్రమోయం సఖలు కరచులికతత్రి సాధారణత్వాత్' 5 అ. 50 శ్లో. (213 పు).

2. C. V. Vaidya: ' History of Mediaeval Hindu India'— Vol. II (1924);Ch. VIII-The Kalachuris of Chedi-Pp. 134-37.

ఇతఁడు-క్రీ. శ. 850 ప్రాంతముల రాజ్యపాలన మొనరించినట్లు దేశ చరిత్రలవలనఁ దెలియుచున్నది. మురారి చేసిన చేదిమండలప్రశంస యీతని రాజ్యపాలనకాలమునకుఁ జెందవచ్చును. కావున మురారి క్రీ. శ. 850 కంటె నర్వాచీనుఁ డనఁదగును.

ఇఁక మురారిజీవితకాలమున కుత్తరావధి నరయవలెను. రాజశేఖరుఁడు 'కావ్యమీమాంస' లో— స్వర్గ్యపాతాళీయకవిరహస్యస్థాపన మను పదునాఱవ యధ్యాయమునందు[1]

'శ్లో. యదిన్దో రన్వేతి వ్యసన ముదయం వా నిధి రపా
ముపాధి స్తత్రాయం జయతి జనికర్తుః ప్రకృతితా
అయం క స్సంబన్ధో యదనుహరతే తస్య కుముదః
విశుద్ధాః శుద్ధానాం ధ్రువ మనభిసన్ధి ప్రణయినః. "

అను శ్లోకమును మురారినాటకమునుండి (1 అ. ౫౮ శ్లో.). కవిపేరు గాని, కృతిపేరు గాని పేర్కొనకయే యుదాహరించుకొని యున్నాఁడు.

ఈశ్లోకము కావ్యమీమాంసయొక్క వ్రాఁతప్రతులలోఁ గన్పట్టలేదఁట. కాని హేమచంద్రుని "కావ్యానుశాసనవివేకమునఁ" గలదు.[2] దీనిని బ్రమాణముగాఁ గైకొని దీని నిందుఁ బరిష్కర్తలు చేర్చిరి. కావ్యమీమాంస నుండి యనేకభాగములను హేమచంద్రుఁడు కావ్యానుశాసనమునకుఁ దాను నిర్మించిన 'వివేకము' లో నుదాహరించుకొని యున్నాఁడు. అందీ పదునాఱవయధ్యాయములోని మూఁడుశ్లోకములను దప్ప తక్కిన యధ్యాయము నంతయు హేమచంద్రుఁడు స్వీకరించియున్నాఁడు.

1. కా. మీమాంస, 87 పు.
2. హేమచంద్రుని 'కావ్యానుశాసనవివేకము'—[17 పు.]

'అతిప్రేతప్రసముద్భోత్పన్నచన్ద్రియో రైక్యమ్ '—అను కావ్యమీమాంసలోని (XVI. అ. 87. పు.) కారికకు 'వన్ద్యా విశ్వసృజః '-అను శ్లోక మతిప్రేతోత్పన్నుఁడగు చంద్రుని కుదాహరణము; 'యదిన్దోరస్వేతి ' అను శ్లోకమే యిట నుదాహరింపఁబడనిచో సముద్రోత్పన్న చంద్రుని కుదాహరణమే లేదు. ఈ రెండు శ్లోకములును గలిసి పై కవిసమయమున కుదాహరణమగును. లేఖక ప్రమాదమునఁ గావ్యమీమాంసయొక్క లిఖితపుస్తకములలో నీ రెండవశ్లోకము లోపించి యుండఁ బోలును. కావున నీశ్లోక మీఁదుఁ బ్రక్షిప్తము కాదనియు, రాజశేఖరుఁడే చేర్చియుండుననియు సిద్ధాంతీకరింపనగును. మురారిరాజశేఖరుల కాలమును బట్టి చూచినను నిది సుసంగతముగానే కన్పట్టుచున్నది. మురారికవితను రాజశేఖరుఁ డనుసరించెనను శ్రీకంఠచరితములోని శ్లోకము నిదివఱకే చూపియున్నాము. మురారి రాజశేఖరున కించుక ప్రాక్తనుఁడు కావచ్చును; లేదా వారిరువురు సమకాలికులైనను గావచ్చును; అట్లేయగుచో మురారి వృద్ధుఁడును, రాజశేఖరుఁడు చిన్నవాఁడును కానోపును.

పూర్వకవిక్షుణ్ణమగు రామకథనే మఱలఁ దాను నాటకరూపముగా వ్రాయుటకు హేతువు నిట్లు మురారి వచించి యున్నాఁడు:—

'శ్లో. యదిక్షుణ్ణం పూర్వైరితి జహతి రామస్యచరితమ్
గుణైరేతావద్భిర్జగతి పునరన్యో జయతి కః
స్వమాత్మానం తత్తద్గుణగరిమగంభీరమధుర
స్ఫురద్వాగ్బ్రహ్మాణః కథ ముపకరిష్యన్తి కవయః " 1 అ. 9 శ్లో.

దీనివలన మురారికిఁ బూర్వమే రామాయణమును శ్రవ్యకావ్యముగానో, దృశ్యకావ్యముగానో యనేకులు రచించినట్లు తెలియు

చున్నది. రామకథాశ్రయములగు శ్రవ్యకావ్యములపరిసంగము మన కిట నప్రస్తుతము గావున, దృశ్యకావ్యముల విషయమై యాలోచింపఁదగును. మురారికంటెఁ బ్రాక్కాలికములగు రామ నాటకములు—

I. భాసుఁడు:—1. ప్రతిమానాటకము.
2. అభిషేకనాటకము.

II. దిఙ్నాగుఁడు:—3. కుందమాల.

III. భవభూతి:—4. మహావీరచరితము.
5. ఉత్తరరామచరితము.

IV. యశోవర్మ:—6 రామాభ్యుదయము.

V. మాయురాజు:—7. ఉదాత్తరాఘవము.

VI. ? :—8. ఛలితరామము.

VII. శక్తిభద్రుఁడు:—9. ఆశ్చర్యచూడామణి.

ఇందుఁ గొందఱకవుల కాలము నిశ్చయముగాఁ దెలియుచున్నది. కొన్ని నాటకములలోని కవితాచ్ఛాయలు మురారినాటకమునఁ గానఁబడుచున్నవి. ఇట్టి కవితాసామ్యములు తరువాతి ప్రకరణములలో వివరింపఁబడును. ఈప్రమాణములఁ బట్టి చూచినను ముందు సిద్ధాంతీకరింపఁబడిన మురారికాలము సరియని దృఢమగుచున్నది.

ఇఁక, వాఙ్మయపరిశోధకుల యుపయోగముకొఱకు మురారి సమకాలికులగు సంస్కృతవాఙ్మయనిర్మాతల నామములఁ గొన్నిటిఁ బేర్కొనెదను:—

1. అభినందుఁడు (880-920 క్రీ. శ.):—కాదంబరీకథాసారము.
2. ఆనందవర్ధనుఁడు (855-84):—ధ్వన్యాలోకము.
3. త్రివిక్రమకవి (915):—నలచంపూ మదాలసచంపువులు.

4. భల్లటుఁడు (883-902):—భల్లటశతకము.
5. ముక్తాకణుఁడు (855-84)
6. రత్నాకరుఁడు ,, :—హరవిజయము.
7. రాజశేఖరుఁడు (880-920) కావ్యమీమాంస, బాలరామాయణము మొ.
8. రుద్రభట్టు (900-1000) శృంగారతిలకము.
9. వాచస్పతిమిశ్రుఁడు (850):—భామతి, న్యాయకణిక.
10. శాకటాయనుఁడు (814-77):—శాకటాయనవ్యాకరణము.
11. శివస్వామి (855-84):—కప్ఫణాభ్యుదయము.

5. మురారిబిరుదములు-కవిపండితామోదము.

మురారి తనకు 'బాలవాల్మీకి' యని బిరుద మున్నట్లు— 'మురారినామధేయస్య బాలవాల్మీకేర్వాఙ్మయ మమృతబిన్దునిష్యన్ది' అని ప్రస్తావనలోఁ జెప్పికొనియున్నాఁడు. వాల్మీకివాగమృతకూపమునకు నిపానమువంటి యనర్ఘరాఘవమును రచించి, యితఁడు కవిపండితుల యామోదమును బడసి, 'బాలవాల్మీకి'యను బిరుదము నంది యుండును. ఇట్లే మురారికృతి ననేకవిధములఁ బోలియున్న 'ప్రసన్నరాఘవము'ను రచించిన జయదేవునకు 'పిల్ల (బాల) మురారి' యను బిరుదము గలదు. సుధాసదృశమైనను వాల్మీకికవిత కూపము నందలి జలమువలె సుగమము గాదనియు, నందుచే వాల్మీకి కవితామృతమును నిపానము (గాడీ) వంటి తన యనర్ఘరాఘవమున నించి, సర్వజనసులభముగఁ దా నొనరింపఁదలఁచినట్లు మురారి యీశ్లోకమునఁ జెప్పికొని యున్నాఁడు:

'శ్లో. తత్తాదృగుజ్జ్వలకకుత్స్థకులప్రశస్తి
సౌరభ్యనిర్భరగభీరమనోహరాణి
వాల్మీకివాగమృతకూపనిపానలక్ష్మీ
మేతాని బిభ్రతి మురారికవేర్వచాంసి'—అనర్ఘ. I అ. 12 శ్లో.

కాని నిజ మారయుచో 'నారికేళఫలపాకమునం జనిమైన' భట్టమురారి 'కవితానుగుంఫముల' కంటె 'మాధ్వీరఘురీతిధురీణ'ము లగు వాల్మీకివాక్కులే సుగ్రాహ్యములుగా నుండును. మురారి కట్టుపెట్టెలోని వస్తువును యయఃపేటికయందుం బెట్టె ననవచ్చును. సంస్కృతమున సామాన్యసంస్కారము గలవారిని గూడం దలలూపం జేయు వాల్మీకికవిత యెక్కడ, పండితాగ్రణులకుం గూడం గొఱుకంబడని క్లిష్టగ్రంథులు గల మురారికవన మెక్కడ! అయినను విద్వత్కవిరచన మగుటచే మురారికృతి పండితలోకమునం బ్రఖ్యాతి నందియుండును.

హృదయావర్జకములగు కొన్నికొన్ని వర్ణనలను బట్టి సంస్కృత కవీంద్రుల కాయాబిరుదములు రసికచూడామణులచే నొసంగంబడి నవి. ఇట్లు బిరుదముల నందినవారిలో మురారి యొకఁడు. 'అనర్ఘ రాఘవము'న (II అ. 81 శ్లో.)

'శ్లో. భూయస్తరాణి యదమూని తమస్వినీషు
జ్యోత్స్నీషు చ ప్రవిరళాని తతః ప్రతీమః
సంధ్యానలేన భృశ మంబరమూషికాయా
మావర్తితై రుడుభిరేవ కృతోఽయ మిందుః'.

అనుశ్లోకమున- కాలమనెడి శిల్పి సంధ్యయను నగ్నిహోత్రి మున నాకాశమను మూసయందు నక్షత్రములనెడు వెండిముక్క లను గరంగించి చంద్రుఁడనెడు వెండిదిమ్మను బోయుటచేం గావల యుం, జీకటిరాత్రులయందు నక్షత్రములు హెచ్చుగానుండి వెన్నెల రాత్రులయందు స్వల్పముగా నున్నవని యుత్ప్రేక్షించుట వలన నీకవికి 'ఇందు మురారి' యను బిరుదము లభించెనంట.

కొందఱుకవులకు వారివారి గ్రంథములను బట్టి బిరుదములు వచ్చినవి. ఉదా: రఘువంశమును రచించుటచేఁ గాళిదాసునకు రఘుకారుఁడు; కృష్ణకర్ణామృతరచనముచే లీలాశుకునకుఁ గర్ణామృతకవి. చమత్కారజనకములగు పదములఁ బ్రయోగించుటచే మఱికొందఱకు వాని ననుసరించి బిరుదములు లభించినవి. ఉదా: జఘనచపల; ఘటకర్పరుఁడు; కర్ణోత్పలకవి; ఝలజ్ఝలవాసుదేవుఁడు; పికనికరుఁడు, క్రీడాచంద్రుఁడు—మొదలగువారు. చిరకాలము క్రిందటనే నేను సంస్కృతమహాకవుల సార్థకబిరుదములను గూర్చి యొకవ్యాసమును బ్రచురింపనుండ నీవిషయమును గుఱించియే యొకరు 'ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక'[1] లో నొకవ్యాసమును బ్రచురించియుండిరి. ఇందు వారు పదునొకండు సంస్కృతకవులను గూర్చి మాత్రము చర్చించియుండిరి. ఈనడుమ 'భారతి'[2] లో 'లాంఛనములు' అను శీర్షికతో నీవిషయమును గూర్చియే వేఱొకరు మఱియొక వ్యాసమును బ్రకటించియుండిరి. ఇందు వీరు పేర్కొనినకవులు పదునేడుగురు మాత్రమే. ఇట్లు చమత్కారహేతువులగు బిరుదముల నందిన సంస్కృతకవిచంద్రుల నామములు నాకు నలువది వఱకు లభించినవి. వానింగూర్చిన చర్చ కాలాంతరమునకు విడచి కౌతుకోద్దీపకములగు వారినామములను మాత్రము నిటఁ బేర్కొనెదను.

---

1. XIII సంపు. 3-4 సంచి, 215-22 పు. (1925) అల్లమరాజు సత్యనారాయణశాస్త్రిగారు: 'సంస్కృతమహాకవులు, బిరుదములు'.
2. X సంపు. 8 సంఖ్య. 308-310 పు. (ఆగష్టు, 1933; శ్రీముఖ-శ్రావణము)-మల్లాది రామకృష్ణశాస్త్రిగారు: 'లాంఛనములు'.

(1) అకాలజలదుఁడు. (2) ఆరనాళకవి. (3) 'ఇందు' మురారి. (4) ఉంఛవృత్తికవి (హరిగోపకవి). (5) కర్ణామృతకవి (లీలాశుకుఁడు). (6) 'కర్ణికార' మంఖుఁడు. (7) కర్ణోత్పలకవి. (8) కలమకవి. (9) క్రీడాచంద్రుఁడు. (10) కౌపీనకవి. (11) 'ఘంటా' మాఘుఁడు. (12) ఘటకర్పరుఁడు. (13) చండాలచంద్రుఁడు. (14) చంద్రోదయకవి. (15) 'ఛత్ర' భారవి. (16) 'ఛమచ్ఛమికా' రత్నకవి. (17) జఘనచపల. (18) జానుదఘ్నకవి. (19) 'ఝలజ్ఝల' వాసుదేవుఁడు. (20) 'తాళ' రత్నాకరుఁడు. (21) 'తురంగ' బాణుఁడు. (22) దగ్ధమరణుఁడు. (23) 'దీపశిఖా' కాళిదాసుఁడు (రఘుకారుఁడు). (24) 'దోర్లతికా' భీముఁడు. (25) నగ్నాచార్యుఁడు. (26) నిచులుఁడు. (27) నిద్రాదరిద్రుఁడు. (28) 'నిశా' నారాయణుఁడు. (29) పికనికరకవి. (30) భవభూతి [శ్రీకంఠుఁడు]. (31) మార్జారకవి. (32) 'యమునా' త్రివిక్రముఁడు. (33) రండానందకవి. (34) రత్నఖేటదీక్షితుఁడు. (35) వక్షస్థలాచార్యుఁడు. (36) వాగ్వీణాకవి. (37) వికటనితంబ. (38) 'వీణా' కవి. (39) వేణీకృపాణామరచంద్రకవి. (40) సీత్కారరత్నకవి.

మైసూరునగరమునఁ దెలుఁగులిపిలో ముద్రింపఁబడిన 'అనర్ఘరాఘవము'న మురారికి 'సకలతంత్రస్వతంత్రుఁడు, సంగీతసాహిత్య పారదర్శి, విద్వత్కవిసార్వభౌముఁడు'[1] అను విశేషణములు గానవచ్చుచున్నవి. ఈబిరుదములు మురారి కేపండితప్రభువైన నొసఁగినవో, లేక ముద్రాపకప్రసాదితములో తెలియుటలేదు. సకలతంత్రస్వతంత్రుఁ డనఁగా నన్ని శాస్త్రములయందును నిరంకుశ ప్రజ్ఞకలవాఁడని యర్థము. అనఁగా నాఁటికి శాస్త్రత్వగౌరవమునం దిన యన్నివిద్యలలోఁ నీతఁ డఖండపాండిత్యము గలవాఁడని

1. 'తత్రభవతా సకలతంత్రస్వతంత్రేణ సంగీతసాహిత్యసరతాపారదృశ్వనా విద్వత్కవిసార్వభౌమేన శ్రీభట్టమురారిణా విరచితమనర్ఘరాఘవాభిధం నాటకమ్'.

భావము. ఈతనికి శబ్దతర్కమీమాంసాదివివిధశాస్త్రములయందుఁ గల వైదుష్య మన్యప్రకరణమునఁ గననగును. భవభూతి, మాఘుఁడు, శ్రీహర్షుఁడు, వేదాంతదేశికులు, అప్పయదీక్షితులు, వేంకటాధ్వరి మొదలగు సంస్కృతకవీంద్రు లిట్టి పాండితీపాటవము గలవారే.

ఈతని సంగీతసాహిత్యపారదృశ్వత్వము: సాహిత్య మనఁగా సారస్వతము (వాఙ్మయము, *Literature*,) సాహిత్యశాస్త్రము (అలంకారశాస్త్రము, *Poetics*) అని యర్థము. ఈ రెండిటియందు నీతని దండెవేసినచేయి యని వేఱె చెప్పనక్కఱలేదు. ఈతఁడు సంగీతశాస్త్రనిష్ణాత యనుటకు బ్రమాణములు లభింపలేదు.

ఈతని విద్వత్కవిసార్వభౌమపదము: ఈతఁడు మహా విద్వాంసుఁడు, కవిచంద్రుఁడు ననుటకు సంశయము లేదు. నాఁటి కవులలో నీతఁడు సార్వభౌముఁడుగా నెంచఁబడుచుండె ననుకొందును.

పిమ్మట మురారికవి పండితప్రపంచమున నెట్టి యామోదము నందెనో యరయఁదగును.

౧. 'శ్లో. దేవీం వాచ ముపాసతే హి బహవః సారం తు సారస్వతమ్
జానీతే నితరా మసౌ గురుకులక్లిష్టో మురారిః కవిః
అబ్ధి ర్లఙ్ఘిత ఏవ వానరభటైః కిం త్వస్య గమ్భీరతా
మాపాతాళనిమగ్నపీవరతను ర్జానాతి మన్థాచలః'.

ఈశ్లోకము 'సదుక్తికర్ణామృతము'[1]న మురారికృతముగాఁ గన్పట్టుచున్నది. 'రసికజీవనము[2]' నఁ గూడ మురారికే యారోపింపఁబడియున్నది. 'అలంకారకౌస్తుభము'[3]నఁ గవినామరహితముగా నుదాహరింపఁబడియున్నది. ఇట్లే 'కువలయానందము[4]'న 'సూక్తిరత్నావళి[5]' యందును 'సారసంగ్రహము' [III-90] న

(1.) 296 పు. (2.) 222 పు. (3.) 290 పు. (4.) 55 పు. (5.) 78. పు.

నుదాహరింపఁబడి యున్నది. 'అబ్ధిర్లఙ్ఘిత ఏవ' అను నది మొదటిచరణముగా 'సుభాషితరత్నకోశము' నందును [II. 31.] 'సుభాషితహారావళి' యందును [32 ఆ-18], 'అలంకారశేఖరము' (75పు)నందును 'రసగంగాధరము' నందును (338 పు) నుల్లేఖింపఁబడియున్నది. దీనిని మురారి రచించినట్లే పండితలోకమునఁ బ్రసిద్ధి. నిర్ణయసాగరప్రకటితమగు 'అనర్ఘరాఘవము' నఁ బీఠికలో నీశ్లోకము కర్తృనామరహితముగ నుదాహరింపఁబడియున్నది. క్రీ. 13 వ శతాబ్దిప్రారంభమున రచింపఁబడిన 'సదుక్తికర్ణామృతము' నందే యీశ్లోకము మురారి కారోపింపఁబడుటచే నిది మురారి దనియే నమ్మఁదగును.

ఇందు మురారిపాండిత్యప్రౌఢి ప్రశంసింపఁబడి యున్నది. వాగ్దేవి ననేకు లుపాసన మొనర్చినను గురుకులవాసమునఁ గఠోరవ్యాసంగ మొనర్చిన మురారికవికే సారస్వతతత్త్వము తెలియును. వానరభటు లనేకులచే సముద్రము దాఁటఁబడినది; కాని సాగరముయొక్క గాంభీర్యము పాతాళమువఱకు వ్యాపించిన పీవరతనువుగల మంథాచలమునకే తెలియును గాని వానరభటులకేమి తెలియునని దీనిభావము. ఇట్లాత్మస్తవమునకు మురారి పాల్పడునా యని శంకింపఁజనదు. భవభూతి, బిల్హణుడు, వేదాంతదేశికులు, జగన్నాథపండితరాయలు, వేంకటాధ్వరి మొదలగు సంస్కృతకవీంద్రు లనేకులు స్వప్రతిభావిష్కారము నొనర్చుకొనిరి.

౨. 'శ్లో. మురారిపదచిన్తాయాం భవభూతేస్తు కా కథా
భవభూతిం పరిత్యజ్య మురారి మురరీకురు.'

3. 'శ్లో. భవభూతి మనాదృత్య నిర్వాణమతినా మయా
మురారిపదచిన్తాయా మిద మాధీయతే మనః'.

ఇట భవభూతికంటె మురారియాధిక్యము వర్ణింపఁబడినది. భవభూతి: అనఁగా భవభూతికవి యనియు, ఐహికైశ్వర్య మనియు

నర్థము. మురారిపదచిన్తా: అనఁగా విష్ణుపాదధ్యానమనియు, మురారి కవివాక్యాలసమాలోచన మనియు నర్థము.

౮. ' శ్లో. మురారిపదచిన్తా చేత్తదా మాఘే మతిం కురు
మురారిపదచిన్తాచేత్తదా మాఘే మతిం కురు. '

మాఘే=మాఘకవి 'శిశుపాలవధ' యందు, మతిం కురు=మనస్సు నుంచుము-మతిమ్,అఘే=పాపమునందు, మతిం మా కురు=మనస్సును బోనీకుము.

విష్ణుపాదధ్యానము వలయుచోఁ బాపమున బుద్ధిపోనీకుము; మురారికవిశబ్దచమత్కృతి నెఱుఁగఁదలఁచినచో మొదట మాఘకావ్యమును బఠింపుము—అని భావము. ఇక్కడ నొకవిశేషము: మురారి మహాశాబ్దికుఁడు; వ్యాకరణసంప్రదాయములను, వ్యాకరణచమత్కారములను దనకృతియం దనేకముల సూచించెను. ఈ వ్యాకరణప్రయోగచమత్కారమును జక్కఁగ నెఱుఁగఁదలఁచినచో వ్యాకరణచమత్కారప్రచురమగు మాఘకృతిని మొదటఁ బఠింపవలెనని తాత్పర్యము.

మురారి తనకృతియందు విశేషపదజాలమును బ్రయోగించెను. బహునిఘంటుపరిశీలనమునఁ గాని యీతనికృతి బోధపడదు. ఈ విషయమున గూడ మురారికిని మాఘునకును సామ్యము గలదు. మాఘమును దొమ్మిదిసర్గములవఱకుఁ బఠించుచో నిఁకఁ గ్రొత్త పద ముండఁబోదని సూక్తి.' నవసర్గగతే మాఘే నవశబ్దో న విద్యతే'.

ఇందువలనఁ గూడ ననర్ఘరాఘవమును జదువఁదలఁచినచో మొదట మాఘమును జదువవలె నందురు. కవితాప్రౌఢినిబట్టి చూచినను మాఘమును బఠించి, పిమ్మట మురారికృతిని బఠింపవలె నందురు.

౫. 'శ్లో. యైర్బోధాయనసూక్తిపుష్పకలికాః కర్ణావతంసీకృతాః
యేషాం బిల్హణసూక్తిమౌక్తికసరాః కణ్ఠే నలంకుర్వతే
మాధుర్యైకభువాం మురారివచసా మాస్వాద యైః స్వాదిమా
సంతుష్యన్తి త యేవ నూతనసుధావేణీషు వాణీషు నః'.

అని సుకుమారకవి 'రఘువీరచరితనాటకము' నఁ బ్రస్తావనలో నుడివియున్నాఁడు [1] దీనిని బట్టి మురారికవిత మధురమధురమైనట్లు సుకుమారకవి యభిప్రాయముగాఁ దెలియుచున్నది.

౬. శ్లో. సుకవిహితమురారిబోధముద్రః
విలసదగస్త్యమహావికాసిబాణః
విలసతిభువి శారదావతారో
విహితమయూరవిజృమ్భణో విచిత్రమ్.'

అని రాజచూడామణిదీక్షితులు తన 'కమలినీకలహంస' నాటికలో మురారిని బేర్కొనియున్నాఁడు.

౭. 'శ్లో. హృదయాకలితాశేషశబ్దశాసనసంపదః
మురారే రిహ శబ్దార్థతత్త్వం కో వేద తద్వద.'

అని హరిహరపండితుఁడు 'అనర్ఘరాఘవ' వ్యాఖ్యలో [II అ. 312 పు] నుడివియున్నాఁడు.

ఆంధ్రకవులు గూడ ననేకులు మురారిని బ్రస్తుతించియుండిరి. వారి ప్రశంసలలో నొండు రెండు—

౧. కాకమాని మూర్తి: 'రాజవాహనవిజయము' 1 ఆ.

'ఉ. చోరు నలంక్రియా విహృతిసొంపు, మయూరుని సౌకుమార్యమున్
భారవి కాంతిసంపదయు, బాణు గుణాఢ్యతరప్రయోగ మా
దారి మురారి కోమలపదంబు ప్రసాదముఁ, గల్గునట్లుగా
భారతి యిచ్చుఁగాతఁ బ్రతిభారతి మత్కృతికిం జమత్కృతిన్.'

---

1. బోధాయనుని 'భగవదజ్జుకము'ను దెలిఁగించి తాము వ్రాసిన పీఠిక [4 పు] లో శ్రీయుతులు వేటూరి ప్రభాకరశాస్త్రి చరణులు.

ఇట మురారికోమలపదప్రయోగము, ప్రసాదగుణమును చేరొ్కనఁబడినవి. (విష్ణువువిషయమున నైనచోఁ బైపదములకు మృగుపదములు, ననుగ్రహము నని యర్థాంతరము.) మురారికవిత మాధుర్యగుణాన్వితమను సుకుమారకవివాక్యము నిదివఱకే చూపి యున్నాము. రుచిపతి 'నిమ్న్నత్యూహ', 'విరమతి' (౭ అ. 1-2.) అను శ్లోకములకు వ్యాఖ్య వ్రాయుచు వీనిలోఁ బ్రసాదమను వాక్యార్థగుణము కలదని యిట్లు వ్రాసియున్నాఁడు:

'అనయోః పద్యయోః ప్రసాదనామా వాక్యార్థగుణః. తథా చ సరస్వతీ కంఠాభరణే- యత్తు ప్రాకట్య మర్థస్య ప్రసాదః సోఽభిధీయతే.'

ప్రసాదమనఁ బద్యమైనను గద్యమైనను జదివినవెంటనే యర్థస్ఫురణమగుట. ఇది యుత్తమకవితాలక్షణములలోఁ బ్రధానమైనది.

'శ్లో. సా కవితా సా వనితా । యస్యాః శ్రవణేన దర్శనే నాపి
కవిహృదయం యువహృదయమ్ । సరళం తరళం చ సత్వరం భవతి'.

దేనిని వినినమాత్రముననే కవిహృదయము సరళమగునో యదియే కవిత్వము. కాని మురారికవనము బహుశాస్త్రసంప్రదాయప్రచుర మగుటచేఁ బెక్కుస్థలముల దుర్బోధముగా నుండునని చెప్పకతీరదు.

౨. అయ్యలరాజు నారాయణకవి: 'హంసవింశతి', I. ఆ.

'తే. * * ధ్యానబద్ధమురారి మురారి గాత్రి
పటువిభారవి భారవిఁ బ్రస్తుతింతు । సర్వశబ్దార్థవిజ్ఞానసరణి కొఱకు.'

3. చెళ్ళపిళ్ళ నరసకవి: 'యామినీపూర్ణతిలకావిలాసము.'

'తే. దండి భవభూతి భవభూతి పండితాచి । రప్రసన్నమురారి మురారి'

ఇందు మురారికవిత పండితబోధ్యమని చెప్పఁబడియున్నది.

౪. రామరాజభూషణుఁడు: 'నరసభూపాలీయము' I ఆ. 15 ప.

'మురారి శయ్యనేర్పు'-అనియితని శయ్యాకౌశలముఁ బేరొ్కనెను.

6. మురారి—సుభాషితగ్రంథములు.

మురారిశ్లోకము లనేకములు సుభాషితగ్రంథములలో నుల్లేఖింపఁబడియున్నవి. దీనివలన నాయాగ్రంథములు రచింపఁబడు కాలమున ఈతనికవన మనినఁ బండితలోకమున నెంతయాదరము గలదో తెలియఁగలదు. వీనియం దుదాహృతములగు శ్లోకములఁ జూపినచోఁ బాఠభేదము లెట్లున్నవో తెలియును. వారెంచిన శ్లోకములఁబట్టి నాఁడు పండితలోకమున నభిరుచు లెట్లున్నవో విశదమగును. కాని గ్రంథగౌరవభీతిచే మురారినాటకమున లేక, సుభాషితగ్రంథములఁ గన్పట్టు శ్లోకముల నుదాహరించి, తక్కినవానిసంఖ్య మాత్రము చూపెదను.

(అ). క్రీ. శ. 12 వ శతాబ్దికంటె నవీనము కాని 'కవీంద్రవచనసముచ్చయము' నందు మురారిశ్లోకములు 9 యుదాహరింపఁబడియున్నవి.

IV అ. 3,6 శ్లో. V అ. 6. శ్లో. VII అ. 80,81,82,90,107 శ్లో.

'శ్లో. వన్దే భుజభ్రమితమన్దరమథ్యమాన । దుగ్ధాబ్ధిదుగ్ధకణవిచ్ఛురితచ్ఛవీకమ్
నక్షత్రకర్బురవియత్ప్రతిరోధినిద్ర । మున్నిద్రకైరవతడాగముఖో మురారేః' 29. శ్లో.

ఇట మురారి తనపేరు నిముడ్చుకొనెను

(ఆ). లక్ష్మణభట్టాంకోలకరుని 'పద్యరచన' యందు 3 శ్లోకములు మురారికృతములుగా నున్నవి:

౧. అనర్ఘ. V అ. 20 శ్లో. ౨ 'శ్యామాకతణ్డులవిలోపే'.

3. 'శ్లో. కించిత్కోపకలాకలాపకలనాహంకారబిభ్రత్స్ఫురో
ర్విక్షేపా దశరో దశా రఘుపతి ర్లజ్జాపతేః పత్తనమ్
కృన్దత్స్ఫార రటత్కరేటు వికటద్ద్వార స్ఫుటద్గుగ్గులు
ప్రక్రీడత్కపి నిఃశ్వసత్ఫణి రణజ్ఝిల్లి భ్రమద్ద్వీపిచ'.

—పద్యర. XIII. 21. [శా. ప. 4070]

(ఇ). వేణీదత్తుని 'పద్యవేణి' లో 1 శ్లోకము.

సంగ్రామాఙ్గణ మాగతే దశముఖే' (VII తరంగము, 1 శ్లో.) ఇది 'పద్యరచన' యందు భానుకరున కారోపితము.

(ఈ). గదాధరభట్టు: 'రసికజీవనము' న 30 శ్లోకములు.

అనర్ఘ: I అ. 2,11,29,54 శ్లో. II అ. 2,3,5,30,51. ['ఆః సర్వతః' అను శ్లోకము మైసూరుప్రతియందు (264 పు.) అధికముగాఁగలదు.]

III అ. 5 శ్లో. IV అ. 1,2,20,32,33,35,37,52 శ్లో. V అ. 49 శ్లో, VI అ. 43 శ్లో. VII అ. 39,79,81,115. (నిర్ణయసాగరప్రచురణమున 79 వ శ్లోకమునకుఁ బిమ్మట నధికపాఠములుగా నొసంగఁబడిన రెండింటిలో 'గీయస్తే యది' అనునది కూడ నిందుఁగలదు.)

మురారికారోపితములగు నీక్రిందిశ్లోకము లనర్ఘరాఘవమునఁ గానరావు.

౧. 'కాళిన్ది బ్రూహి' (20 పు.) ఇది 'సదుక్తికర్ణామృతము'న (III. 1,2. 187 పు.) ఛిత్తపున కారోపితము.

౨. 'దేవం వాచమ్' (222 పు.)

3. 'శ్లో. తాత త్వం నిజకర్మణైవ గమితః స్వర్గం యది స్వస్తి తే
బ్రూమస్త్వేకమిదం వధూహృది కథాం తాతాన్తికే మాకృథాః
రామో౽హం యది తద్దినైః కతిపయై ర్వ్రీడానమత్కన్ధరః
సార్ధం బన్ధుజనైః సురేన్ద్రవిజయీ వక్తా స్వయం రావణః' (205 పు.)

౪. 'శ్లో. వీరో౽సౌ కిమువర్ణ్యతే' - ఇది 'శార్ఙ్గధరపద్ధతి' యందు బిల్హణున కారోపింపఁబడియున్నది.

(ఉ). శార్ఙ్గధరుని 'శార్ఙ్గధరపద్ధతి' యందు 12 శ్లోకములు.

అనర్ఘ. III అ. 5,41 శ్లో. IV అ. 18,37,52 శ్లో. VII అ. 74, 80,81, 115 శ్లో. మురారికృతియందుఁ గానరానివి 3 శ్లోకము లిందున్నవి.

(ఊ). శ్రీధరదాసుని 'సదుక్తికర్ణామృతమున' 21 శ్లోకములు.

అనర్ఘ. II అ. 29, 78 శ్లో. III అ. 1,54 శ్లో. V అ. 20 శ్లో. VII. అ. 38, 43, 61, 79. 114, 115 [నిర్ణయసాగరప్రచురణమున 79 వ శ్లోకమునకుఁ దరువాత నధికపాఠములుగా నున్న 'అద్య స్వర్గి', 'గీయన్తే యది'-అను రెండు శ్లోకములును గూడ నిందుదాహృతములు.]

(ఋ). భట్టగోవిందజిత్తు : 'సభ్యాలంకరణసంతోషాగశృంగారము' లేక 'సారసంగ్రహసుధార్ణవము'- 6 శ్లోకములు.

అనర్ఘ. II అ. 1,5,52,75 శ్లో. III. అ. 7 శ్లో. VII. అ. 115 శ్లో.

(ౠ). హరికవి : 'సుభాషితహారావళి'-7 శ్లోకములు.

అనర్ఘ III అ. 5 శ్లో. VII అ. 49, 53, 80, 114శ్లో.

(ఌ). వల్లభదేవుఁడు : 'సుభాషితావళి'-5 శ్లోకములు.

అనర్ఘ. II. అ. 2 శ్లో. IV. అ. 12 శ్లో. V. అ. 23 శ్లో. VI. అ. 6 శ్లో. VII. అ. 79 శ్లో.

(ఎ). జల్హణుఁడు : 'సూక్తిముక్తావళి'-68 శ్లోకములు.

"అనర్ఘరాఘవము" న లేని శ్లోకములఁగూడ నాటింటి నీతఁడుదాహరించియున్నాఁడు. అందొకటి-

శ్లో. పురా ప్రాలేయశైలేన్ద్రే యస్మిన్ స్మరకరశేషవే ।
మృతసంజీవనీ దుర్గా మహౌషధి రజాయత ॥

7. మురారి - సాహిత్యవాఙ్మయము.

జయరథుఁడు : 'అలంకారవిమర్శిని'[1] లోను, హేమచంద్రుఁడు 'కావ్యానుశాసనవివేకము'[2] నను, రామచంద్రసూరి 'నాట్యదర్పణము'[3] నను, శారదాతనయుఁడు 'భావప్రకాశము'[4] నను

1. (75. పు=II. 9; 76 పు.=IV. 6.) 2. (17పు=I. 58; 174 పు=I. 400.) 3. (193 పు.) 4. (233 పు.)

పండితరాయలు 'రసగంగాధరము'[1]న, భానుదత్తుఁడు 'రసతరంగిణి'[2]లోను, సర్వజ్ఞసింగభూపాలుఁడు 'రసార్ణవసుధాకరము'[3] నను, విశ్వనాథకవిరాజు 'సాహిత్యదర్పణము'[4] నను, అచ్యుతరాయలు, 'సాహిత్యసారము'[5] నను మురారినాటకము నందలి శ్లోకముల నుదాహరించుకొని యున్నారు.‡

8. శబ్దశాస్త్రము, నిఘంటువాఙ్మయము

మురారి వ్యాకరణశాస్త్రమును కూలంకషముగ వ్యాపగము చేసెను. ఈతని నాటకమును జదివిన, శబ్దశాస్త్రమర్మము లనేకములు విశదమగును. ఇట్టి మర్మము లనేకములకు వ్యాకరణశాస్త్రకారులు మురారిప్రయోగముల నుదాహరణములుగాఁ జూపిరి.

ఉజ్జ్వలదత్తుఁడు 'ఉణాదిసూత్రము*'న మురారిప్రయోగములఁ గొన్నిటిఁ జూపెను. భట్టోజీదీక్షితులుకూడ సిద్ధాంతకౌముదిలో వ్యాకరణచమత్కారములకు మురారికృతినుండి యనేకప్రయోగముల నుల్లేఖించి యున్నాఁడు. శబ్దశాస్త్రపరిమళము నాఘ్రాణింపక, వ్యాకరణమర్మభూయిష్ఠమును గంభీరమును నగు తన కృతియందు గుణదోషవిచారము నొనర్పఁదగదని మురారి యిట్లు చెప్పుకొనియున్నాఁడు:

---

1. (388 పు.) 2. (44 పు.) 3. (72 పు.=V. 44, 45; 83 పు.=V. 7 261-62 పు.=I. 25, 26; 266 పు.=I. 1; 274 పు.=I. 21.)
4. (278 పు.=I. 1.) 5. (183 పు.=IV. 32; 184 పు.=IV 36; 329 పు.=I. 23; 437 పు. 'దేవీం వాచ ముపాసతే' అను శ్లోక మనర్ఘరాఘవము లోని దని పేర్కొనఁబడెను.)

‡ సాహిత్యప్రపంచమున సార్వభౌముఁడగు మురారి యేలకో యాలంకారికుల చే విశేషముగాఁ బ్రమాణీకరించుకొనఁబడలేదు. భోజుఁడు మొదలగు సుప్రసిద్ధ సాహిత్యవేత్తలు మురారి శ్లోకములఁ బేర్కొని యుండలేదు.

* (1) IV. 171.= IV. అం. 69 శ్లో. (2) V. 19=II. అం. 83

" శ్లో. సమునీన్మీలత్సూక్తస్తబకమకరన్దైః శ్రవణయో
రవిశ్రమ్యద్ధారాసవన ముపచిన్వన్తు కవయః
న శబ్దబ్రహ్మోత్థం పరిమళ మనాఘ్రాయ చ జనః
కవీనాం గమ్భీరే వచసి గుణదోషౌ రచయతు.' (VII అ. 151.)

' శ్లో. యే శబ్దశాస్త్రనిష్ణాతాః యే శీలితనిఘంటవః
తేషా మే వాధికారోఽస్తి మురారికృతినాటకే. '

అను సూక్తి యించుకమార్పుతో హరిహరదీక్షితుని వ్యాఖ్యావసానమునఁ (IV అ. 526 పు.) గలదు. శబ్దశాస్త్రమున జితశ్రములై, నిఘంటువులు జిహ్వాగ్రమునఁ గలవారికే మురారికృతిని బఠించుట కధికారము గలదని భావము. ' హాతా దాక్షృష్టానాం కతిపయపదానాం రచయితా ' అనునట్లు ప్రయోగభ్రష్టములై, నిఘంటువులయందే లభించు మాఱుమూలపదముల నీతఁడు ప్రయోగించె ననఁజనదు. అపారమగు సంస్కృతపదజాలము నధిగమించిన వశ్యవాక్కగుటచేఁ దాను ప్రయోగించు నేపదమును నీతనికి దుర్బోధమైనట్లు తోఁచదు. మఱియు విద్వత్కవులకు స్వకృతుల యందుఁ దమ పాండితీప్రౌఢిని జూపవలెనని కుతూహలము మెండుగా నుండును.*

9. మురారి వైదుష్యము.

మురారి వ్యాకరణ సాహిత్య మీమాంసా మంత్రశాస్త్రాదుల య్మెందుఁ బ్రవీణుడని యీతనికృతివలననే విశదమగుచున్నది.

---

*సర్వానందుఁడు, లింగాభట్టును ' అమరకోశమునకు ' దాము రచించిన వ్యాఖ్యలలో మురారిప్రయోగముల నుదాహరించుకొనియున్నారు. రాయముకుటుఁడు గూడ ' అమరకోశవ్యాఖ్య ' (II.8-38) లో ' ఐషీకమస్త్ర మధికృత్య తదా తమస్మై ' అను మురారిశ్లోకపాదము (II. అ- 83) నుదాహరించుకొనెను.

కాళిదాసు, భవభూతి, శ్రీహర్షుఁడు, వేదాంతదేశికులు, వేంకటాధ్వరి, మొదలగు సంస్కృతసాహిత్యనిర్మాతలు కావ్యనిర్మాణముననేఁ గాక, వివిధశాస్త్రపరిజ్ఞానమునఁ గూడ నిరంకుశప్రచారము గలవారు.

ఈతని వ్యాకరణశాస్త్ర పరిజ్ఞానము: వ్యాకరణసంప్రదాయములఁ జమత్కారముగఁ గావ్యముల నిముడ్చుట కాళిదాసు నుండియుఁ గన్పట్టుచున్నది.

'శ్లో. రామాదేశా దనుగతా సేనా తస్యార్థసిద్ధయే ।
పశ్చా దధ్యయనార్థస్య ధాతోరధి రివాభవత్' (రఘు. XV. 9.)
ఇట్లే రఘు. XII. 58; XI. 56; కుమార. II. 27;
కిరాతార్జునీయము, XIII. 19; మాఘము. X. 15.

మురారియుఁ బాణినిసూత్రములఁ దనకృతియందు జమత్కారముగఁ గూర్చియుండెను

'జని కర్తుః ప్రకృతిః' అను సూత్రమును 'జయతి జనికర్తుః ప్రకృతితా.'[I అ. 58.] అనుచోటఁ బ్రయోగించెను. ఇట్లే 'శ్లో. ప్రికృష్టకర్త్రభిప్రాయక్రియా ఫలవతో విధీన్ ప్రయుఞ్జానాః', [II. 86] అనుచోట 'స్వరిత ఞితః కర్త్రభిప్రాయే క్రియాఫలే, అను సూత్రమును, 'స్థానివద్భావేన క్షత్త్రి కార్యం నజహాతి' [IV. 151 పు.] అనుచోట వ్యాకరణశాస్త్రసంకేతమగు స్థానివద్భావమును. 'శ్లో. కుర్యుశ్శస్త్రకథా మమీ యది మనోర్వంశే' [IV. 44.] అనుశ్లోకమున వైయాకరణప్రసిద్ధమగు నాకృతిగణమును, జొప్పింపఁబడినవి.

'తద్ధితమూఢో వైయాకరణ స్తద్ధితమూఢోఽవైయాకరణః' అనునట్లు శాబ్దికులకుఁ దద్ధితప్రయోగమునందు వ్యామోహ మధికము. అందుచేను, 'ప్రియతద్ధితా దాక్షిణాత్యాః' అను న్యాయమున, దాక్షిణాత్యకవులగు మురారి మొదలగు వారికృతులు తద్ధితప్రయోగప్రచురములుగఁ గానవచ్చును.

ఉదా :-ఐణేయ్యాం త్వచి, [78. పు] త్రైశబ్ద్యం చరితమ్ [82 పు.] ఐషీక మస్త్రమ్ [189] త్రైయక్ష్యకం కార్ముకమ్. [115.] ఇట్లనేకములు గలవు.

'య దధికరణం ధర్మస్యేయం తస్యైవ వచాంసినః' [93 పు.] ఇట మీమాంసా పరిభాషయు, 'చతురక్షరో పి రాక్షసశిక్షాసిద్ధమస్త్రైః' [66 పు.] ఇట మస్త్రశాస్త్రపరిభాషయు నుపయోగింపఁబడియున్నవి.

'బిభ్రతీం కైశికీం వృత్తిమ్' [702 పు.] అను శ్లోకమున సాహిత్యశాస్త్రపరిభాష కనఁబడుచున్నది.

10. మురారికృతులు-అనర్ఘరాఘవము.

ఇక్కవి బహుశాస్త్రజ్ఞుఁడైనను, దత్కృతులలో ననర్ఘరాఘవమొక్కటియే మనకు లభించినది. మైసూరు ప్రతిలో నాటకాంత గద్యమున (920 పు.) 'సమాప్త మిదం మౌద్గల్యాన్వయస్య భట్టమురారేః కృతి ష్వనర్ఘరాఘవంనామ నాటక' మ్మని కలదు. దీనివలన నీతఁడు బహుగ్రంథములు నిర్మించినట్లును, నం దీనాటక మొకటి యనియుఁ దెలియుచున్నది.

సాహిత్యగ్రంథములయందును, సుభాషితగ్రంథములయందును మురారికృతములుగాఁ గనవచ్చు శ్లోకము లనేకము లీనాటకమునఁ గన్పట్టుటలేదు. అందువలన నీశ్లోకములుగల మురారికృతులేమయిన నుండవచ్చునని యూహింపఁజనును. 'బెరిడేల్ కీత్' పండితుని 'సంస్కృతవాఙ్మయచరిత' మను బృహద్గ్రంథమున (412 పు.) మురారి యొకసంస్కృతనిఘంటువు రచించినట్లు కలదు. ఈతఁడు మన కవియే కావచ్చును. ఈనడుమ యస్. కే. రామనాథశాస్త్రివర్యులు మురారిమిశ్రుని 'త్రిపాదీనీతినయన' మను నొకదర్శనగ్రంథమును బ్రచురించిరి. ఈగ్రంథకర్తయు మనకవియు భిన్నులా, కారా, యనువిషయము విచారణీయము.

‘ మురారే స్తృతీయః పన్థాః ’ అను సూక్తి పూర్వమీమాంసా దర్శనమునఁ బ్రసిద్ధులగు కుమారిలభట్ట ప్రభాకరుల భాట్టప్రాభాకర ప్రస్థానములకంటెను విలక్షణమగు మార్గమున రచింపఁబడిన యీ గ్రంథమును దత్కర్తను సూచించును గాని మనకవిని సూచింపఁ జాలదని శ్రీశాస్త్రిగారలు తత్పత్రికయందు వ్రాసియున్నారు.[1]

ఈనాటకమునకు ‘ అనర్ఘరాఘవ ’ మను నామ మన్వర్థముగా నున్నది. అనర్ఘ మనఁగా నమూల్యము, పూజ్యము. పూజ్యుఁడగు రాఘవునికథ యిట వర్ణింపఁబడుటచే నిది యెంతయు సమంజసము. ఈయనర్ఘతకు హేతువు కవియే యిట్లు నుడివియున్నాఁడు. మీయాజ్ఞను దలఁదాల్చుట హేతువుగా మారఘుకులమున ‘అనర్ఘత’ కల్పాంతము విలసిల్లుఁగాక ’ యని దశరథుఁడు విశ్వామిత్రునితో రామలక్ష్మణులఁ బంపునప్పు డనును. (‘ఏతాభిస్తవ * * అనర్ఘతా రఘుకులే కల్పాంత మున్మీలతు ’. I అ. 34.) విశ్వామిత్రుఁడు శ్రీరాముని దీసికొనిపోవు కథ మొదలు శ్రీరామపట్టాభిషేకమునకుఁ గల కథ యేడంకములలో నిందు వర్ణింపఁబడియున్నది. కథ పెద్దదియు నాటకము చిన్నదియు నగుటచే ననేకకథావిశేషములు రంగముపైఁ జూపు వీలు లేక విష్కంభాదులలోఁ బాత్రలచేఁ జెప్పింపఁబడవలసి వచ్చినవి.

I. అం. ‘మునీంద్రసంవాదము.’ విశ్వామిత్రుఁడు దశరథునియొద్దకు వచ్చి రామలక్ష్మణులఁ గొనిపోవుట యిందలికథ. 59 శ్లోకములు.

II అం. ‘ కౌమారవిక్రమము ’. రాక్షసులను సంహరించి విశ్వామిత్రుని యజ్ఞమును సంరక్షించుట. శ్లోకములు 87. భవభూతి యుత్తరరామచరితమున V. అం. ‘ కుమారవిక్రమ ’ నామకము.

1. ‘ *Journal of Oriental Research* ’ Vol. II, Part iii-iv. [July- Oct. 1928, Madras]. Pp. 266-78.

III. అం. 'పినాకభంగము.' శివధనుస్సును ద్రుంచుట. శ్లో. 61.

IV. అం. 'దశరథవిప్రలంభము.' శ్రీరాముపరశురామ సమాగమము, పరశురామగర్వభంగము నిందు వర్ణింపఁబడియున్నవి. 'శ్లో. జేతారం దశకన్ధరస్య' [VII. 146.] అను శ్లోకమునఁ జెప్పఁబడినట్లు దశకంఠుని జయించిన కార్తవీర్యార్జునుని నోడించిన పరశురాముని, బాలకుఁడయ్యు శ్రీరాముఁడు జయించె ననుచో శ్రీరాముని విజయకథ సమాప్తి నొందినట్లే. పరశురాముని జయించుట రావణుని జయించుటను సూచించుచున్నది. ఉత్తరకథ శ్రీరాముని యందలి గౌరవముచేతను, జగదానందముకొఱకును రచింపఁబడిన దఁట. ఇట్లే మన యాంధ్రికర్తలును నీ నాలుగంకములవఱకుఁ బూర్వార్థమును దెలిఁగించియుండిరి. శ్లోకములు 69.

అం. 'సుగ్రీవాభిషేకము.' శ్లోకములు 55.

VI. అం. 'దశగ్రీవనిగ్రహము.' శ్లోకములు 84.

VII. అం. 'నాయకానందము.' శ్రీరామాదులు విమానము నెక్కి యయోధ్యకు వెళ్ళుచుఁ గ్రిందఁ గనఁబడు పట్టణాదుల వర్ణించుట. శ్రీరామపట్టాభిషేకము. శ్లో. 152.—మొత్తము 567 శ్లోకములు.

వీరరసప్రధానమగు నీనాటకమునందలి వస్తువు భవభూతి మహావీరచరితమునందలి యితివృత్తమును జాలవఱకు ననుసరించి యుండును. భవభూతికృతిని మించవలె నని మురారి తనకృతిని రచించిన ట్లీనాటకమున నుదాహరణము లనేకములుఁ జూపనగును. ఉత్తరరామచరితానుసరణములు గూడ నిం దెడనెడఁ గానవచ్చును. మురారికంటె భవభూతియం దొకవిశేషము: మహావీరచరితము

మాట యటుంచి, యుత్తరరామచరితము కొలఁదిమార్పులతోఁ బ్రదర్శనయోగ్యము కాఁగలదని చెప్పనగును. మురారికృతియన్ననో నాటకరూపమునను్న యతిప్రౌఢమగు శ్రవ్యకావ్యము. గురుముఖమున వ్యాఖ్యాసాహాయ్యమునసే దీనిఁ బఠింపనగును.

స్వర్గత 'కళాప్రపూర్ణ' వేదము వేంకటరాయశాస్త్రిపాదుల సమాలోచన[1] మిటుఁ గనఁదగును. 'భవభూతికృతనాటకములను వ్యాఖ్యాతలకన్న అనుకర్తలే చక్కఁగా గ్రహించినారు. * * మహావీరచరితమును వీరరాఘవుననిపికన్న మురారి చక్కఁగా గ్రహించినాఁడు. ఇందులకు నిదర్శనమును 'అపితాటకారిః' అను దానిపై మదీయవిమర్శవినోదభాగమునం గనవచ్చును. పరశురామాభియోగమును వీరచరితయందుం గని బాలరామాయణానర్ఘ రాఘవ ప్రసన్నరాఘవాదులందు తత్కర్తలు నిబంధించుకొనిరి. ఇతని యొరవడి దొరకిన తర్వాత పూర్వరామచరితము నధికరించి పలువురు రామనాటకములను రచించినారు. * * వీరందఱును వశ్యవాక్కులే. ఇందఱిలోను అనర్ఘరాఘవకారుఁడు మురారి పాండిత్యపరమోచ్చపదంబున దీపించుచున్నాఁడు. పరశురామాభియోగములో భవభూతిని మించినాఁడు'.

కథాసంవిధానమున మురారి భవభూతి ననుకరించె ననుట కొండు రెండుదాహరణములు:

౧. గురుధనుర్భంగమునకుఁ గుపితుఁడై పరశురాముఁడు రఘురాము నెదుర్కొనుటయే రెండునాటకముల సమానమే. 'మహా

---

1. ఉత్తరరామచరిత నాటకమున కుపోద్ఘాతము, ౧౧ పు.

వీరమున 'మాల్యవత్ప్రేరణమున భార్గవుఁడు శ్రీరాము నెదుర్కొనెను. అనర్ఘమున శివధనుర్భంగమువలన నుగ్రుఁడై పరశురాముఁడు శ్రీరాము నెదుర్కొనెను.

పరశురామాభియోగప్రకరణమున మురారి భవభూతిని మించెనని శ్రీ వేంకటరాయశాస్త్రిగారనిరి. ఇట్టి యభిప్రాయమునే 'కీత్'[1] పండితుఁడును, 'విల్సన్'[2] పండితుఁడును వెలిపుచ్చిరి. కాని శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రులవారు 'సంస్కృతవాఙ్మయ చరిత్ర' [II సం. 376పు.] లో నేలకో 'చతుర్థాంకములోని రామజామదగ్న్యసంవాదము చదువునపుడు వీరముకంటె హాస్యము ముందు కనఁబడును. ఈవిషయమున భవభూతికంటె నితఁడు కనుపఱచిన చాతుర్యము కనరాదు.' అని వ్రాసియున్నారు. కాని యిది సమంజసముగఁ జూపట్టదు.

౨. మహావీర: ఒరునితో యుద్ధము చేయుచున్న వాలిని రాముఁడు చెట్టుచాటునుండి సంహరించెననుచో మహావీరుఁడగు

---

1. 'The following scene [IV Act.] shows us Rama and Parasu-rama in verbal contest; Rama is even more polite than in the *Mahavira-carita* which is obviously imitated, while the friends of Rama carry on a vituperative dialogue behind the scene without actually appearing.' [*Sanskrit Drama*, P. 228.]
2. 'The next scene introduces Parasu-rama, in the same strain as the *Mahavira-carita*, but more extravagantly. Rama's humility is more excessive, and the other characters carry on a vituperative dialogue with Parasurama without appearing, speaking successively from behind the scenes.' [H. H. Wilson: *The Theatre of the Hindus*, Vol. II.]

రాముని యుదాత్తతకు భంగము వాటిల్లును. అట్లు కాకుండుటకై వాలి రాములకు ద్వంద్వయుద్ధము కల్పింపఁబడినది. 'ఉదాత్త రాఘవము' న మాయురాజకవి కూడ వాలివధావసరమున నిట్లే శ్రీరాముని యుపపత్తిని దొలఁగించెను. అనర్ఘమునను వాలి రాముల ద్వంద్వయుద్ధము కల్పింపఁబడెను.

3. మహావీర: రావణసంహారానంతరము రామాదులు విమానముపై లోచనలోభనీయములగు దృశ్యముల నవలోకించుచు నయోధ్య కరుదెంచిరి. భవభూతిని మించు నుద్దేశముతో 'అనర్ఘమున' నీసన్నివేశము కూడఁ గూర్పఁబడినది. 'బాలరామాయణము' న దశమాంకమున దీనికిఁ బ్రతిబింబము చూపట్టుచున్నది. ప్రసన్న రాఘవకారుఁడు కూడ వీరి ననుసరించెను.

<u>మురారికృతియందలి లోపములు</u>: ఇంచుమించుగా నొక్క శతాబ్దమునకుఁ బూర్వము సంస్కృతనాటకవాఙ్మయమును గుఱించి వ్రాయఁబడిన 'విల్సన్' పండితుని గ్రంథరాజమునుండి మురారి నాటకవిమర్శము సారము నవలోకింపఁ జనును: "అనర్ఘమున స్వభావోన్మీలనము గాని, చేష్టితము (చలనము) గాని, హృదయావర్జకములగు కథాసన్నివేశములు గాని, కౌతుకోద్దీపనము గాని లేకపోవుటచే నాటకీయదృష్టిని బరిశీలించుచో దీని యుత్కర్ష మృగ్యమని చెప్పవలెను. కావ్యదృష్టిని జూచినను నెక్కడనో కాని కవితాకల్పనములు గానరావు; ఆ కొలఁదికల్పనలైనను సుదీర్ఘములు రసవిహీనములు నగు సామాన్యవిషయవర్ణనల నడుమను, నసంగతభావనల మాధ్యమునను, నపరిమితములగు నతిశయోక్తులలోనను నిగూఢములగు నితి

హాసములయందును మఱుఁగుపడియున్నవి. అట్లయ్యు, నుత్తమకవితా సురభిళములగు కాళిదాస భవభూతుల కృతులున్నను, నేఁటి పండిత లోకము దీనిని దలఁదాల్చుచున్నది. దీనికి హేతువులు వీరిలో సామాన్యముగఁ జూపట్టు రసజ్ఞతాలోపము, రసాపకర్షయు నన వలెను. నేఁటిభారతీయు లెంతసేపును గవియొక్క శయ్యను విమర్శించుటయందే తమ సమాలోచనమును వినియోగింతురు కాని భావనలవైపు దృష్టిని బోనీయరు. భావనానైర్మల్యమునుగాని, రసమాధుర్యమును గాని, కల్పనౌజ్జ్వల్యమును గాని నిర్ణయించుప్రజ్ఞ వీరియెడ మృగ్యము. మురారి భావములవలెనే యాతనిభాషయుఁ బ్రశస్యము కానేరదు. కాని యిందొకగుణము గలదు: బహుశ్రమతో జాగరూకతతో రచింపఁబడిన కావ్యములలో నిది యగ్రగణ్యము. దుర్గ్రాహ్యము లైనను సమావేశమున శ్రుతిసుఖావహములగు నీతని పదములరచనను జూచుచో నీతఁ డెంతటి కఠోరవ్యవసాయ మొనర్చి దీనిని నిర్మించెనో, సంస్కృతభాష యితని కెంత విస్మయజనకముగ వశమయ్యెనో తెలియఁగలదు. దీనికి ఫలమేమన నీకృతియం దెక్కడను బ్రసాదగుణము లేకపోవుటయే. కూలంకషముగ వ్యాసంగ మొనర్చినఁ గాని యీనాటక మామూలాగ్రముగ బోధపడునని చెప్పుటకు వీలులేదు. [V అ.] రావణుఁడు సీతను హరించుట చూచి జటాయు వాతని వెంబడించును. మొత్తముమీఁద నీ పట్టున భాష సరళముగాను సుబోధముగాను నున్నది; కాని యిటఁ గవితావైభవమేమియుఁ గానరాదు. ఎడనెడ వర్ణనలు గలవు. కాని యిట్టి సందర్భముననే భవభూతి కృతియందలి వర్ణనలం జూచినచో మురారిపద్యములు దివిటీయొద్దనున్న దీపములవలె నుండును. 'మహావీరము' న

నున్న జటాయుసంపాతుల సంవాదమునకు మురారిలోని జటాయు జాంబవంతుల సంలాపము ప్రతిధ్వనివలెఁ జూపట్టును. దానిని జూచి దీనిని జూచినచో రాజును జూచిన కన్నులతో మొగుని జూచి నట్లుండును'. * * * * "

'విల్సన్' పండితుని యీసమాలోచనము నవీనపాశ్చాత్య దృష్టిని బట్టి చూచినచోఁ గొంతవఱకు నుచితముగా నేయున్నది. కాని భారతీయసహృదయులదృష్టికీవిమర్శము సముచితముగఁ గన్పట్టదు. నిష్పాక్షికముగ నాలోచించిన 'నన ర్ఘమున' నాటకత్వయోగ్యత బహుస్వల్పము. ఇందలి కావ్యత్వమాలోచింతుమా-దేశకాలపరిచ్ఛేద మున కతీతులైన వాల్మీకి భాస కాళిదాస భవభూత్యాది మహాకవుల కృతులకుఁ బిమ్మట గణింపఁదగి, జీవము, జవము గలిగిన కావ్య 'మనర్ఘము'. అతిశయోక్తులందుమా—సంస్కృతకావ్యములఁ గల సామాన్యదోషమే యిది. ఈలోపము మురారి జీవించియుండిన కాలమునకుఁ జెందును గాని కేవల మాతనికిఁ జెందదు. ప్రాచ్యులును పాశ్చాత్యులును నభిరుచులలో విలక్షణులు. అందువలన వీరికి హృదయంగమముగఁ జూపట్టునది వారికి రుచింపదు. వారికి హృద యావర్జకమైనది, వీరికి నీరసముగా నుండవచ్చును.

11. అనర్ఘరాఘవము—ఆంధ్రీకరణములు.

'అశేషమునిపిహృదయంగమంబుగా, శబ్దం బనుసరించియు, నభిప్రాయంబు గుఱించియు, భావం బుపలక్షించియు, రసంబు పోషించియు, నలంకారంబు భూషించియు, నౌచిత్యం బాదరించియు, మాతృకానుసారంబున,' రచింపఁదగు నని శ్రీనాథుఁడు 'శృంగార

నైషధము’ న [VIII. ఆ. 202 వ.] జెప్పియున్నాఁడు. ఈసూత్రము నుత్తమమైన యనువాదమునకు నాదర్శముగాఁ గైకొనఁదగును. ఈలక్షణములన్నియు మన యాంధ్రీకృతియం దెంతవఱకు నొప్పియున్నవో చర్చించుట యావశ్యకమైనను నవకాశము లేకుండుటచేతను, శతవధానులు శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిచరణు లీవిషయమును విపులముగఁ జర్చించియుండుటచేతను నొండు రెండు విషయములు మాత్ర మిట ముచ్చటింపఁబడును.

గురుకులవాసమున మురారినాటకమును గఠోరముగ వ్యాసంగ మొనరించి శుద్ధాంధ్రభాషయందుఁ జక్కని జ్ఞానము నార్జించినఁ గాని బ్రహ్మశ్రీ పండిత వ్యాసమూర్తిశాస్త్రి పాదులయాంధ్రీకరణము సుబోధము గాఁజాలదు. వారికృతి మూలమునఁ గల సొగసులను, శాస్త్రసంప్రదాయములను గలిగియుండి, వేంకటశాస్త్రులవారిచేఁ బ్రౌఢ మనఁబడినను, వారనినట్లు కావ్యమున ముఖ్యగుణములలో నొకటి యగు ప్రసాదగుణ మందు బహుస్వల్పము. పద్యములు ధారావాహికముగాఁ బ్రవహింపక యడుగడుగునకును గుంటువడుచుండును. శ్రీకామేశ్వరకవిగారి కృతియం దీప్రసాదగుణము సుప్రచురముగ నున్న దనవచ్చును. సామాన్యముగ వీరికృతియందు సంస్కృతకవి హృదయము సులభముగ గోచరించును.

‘ఔచిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితం’—రసోత్తరమైన కావ్యమున కౌచిత్యము జీవితము వంటిది—అని సాహిత్యవేత్తల యభిప్రాయము. ‘అనౌచిత్యాదృతే నాన్యద్రసభఙ్గస్య కారణమ్’—అనౌచిత్యముకంటె రసభంగహేతువు వేఱొకటి లేదందురు. శ్రీకామేశ్వరకవిగా రనౌచిత్యమును బరిహరించి యౌచిత్యమును బాటించిరి.

ఆధునికులదృష్టిలోఁ గటికుచాదికవర్ణన లసభ్యములుగ నెంచఁబడును. అందువలన నట్టిశ్లోకముల నేడింటిని రావుగారు మూలమునఁ జేర్పక, యనుబంధమున ననువాదములతోఁ జూపియుంచిరి.

విశ్వామిత్రుని శిష్యులపేళ్ళశ్లీలార్థద్యోతకములుగా నుండుటచే వీరు 'వక్రనాసుఁడు, హ్రస్వబాహుఁడు' అని మార్చిరి. వ్యాసమూర్తిశాస్త్రులవారు పెద్దవాఁడు, పిన్నవాఁడు నని మార్చిరి.

ఇఁక మురారిభావములతోఁ దత్పూర్వుల భావములకు, నవీనుల భావములకుఁ గల సామ్యమును జూపుటకును, నాంధ్రీకరణములలోఁ బరస్పరతారతమ్యమును జూపుటకును దిఙ్మాత్రముగఁ గొన్ని యుదాహరణము లొసఁగఁబడును-

I. 1. శ్లో. 'దేవీం వాచ ముపాసతే హి బహవః'—మురారి.

2. శ్లో. 'ంబు న్యంబునిధే రనన్యగతిభి ర్మ్లానైః కియ ద్గమ్యతే
క్లేశేనాపి కియ ద్వ్యలంఘి రభసోత్తుఙ్గైః ప్లవఙ్గేశ్వరైః
విజ్ఞాతా కియతీ పునః క్షితిభృతా మంథేన గంభీరతా
కిం తైః కేశవపాదుకాగుణమహాంభోధే స్తటస్థా వయమ్.'
శ్రీవేదాంతదేశికులు : 'పాదుకాసహస్రము.' [3. ౧3 శ్లో.]

II. 3. శ్లో. 'నిష్ప్రత్యూహమ్ ** నాభీపల్వలపుండరీకముకుళః.' మురారి [1.౧]

4. శ్లో. 'నాథే న స్తృణ మన్య దన్య దపి వా తన్నాభినాళీకినీ
నాళీకస్పృహణీయసౌరభముచా వాచా న యాచామహే.'
శ్రీవేదాంతదేశికులు: 'రహస్యత్రయసారము,' [17 అధ. ౨౨3 పు.]

౫. మ. 'ఎవి నాభీసరసీరుహంబు దగసాదృశ్యంబు నొందించె న
ర్ధవికాసార్ధనిమీలనంబుల గదాధార్యక్షు లూగార్ప జ
క్కవల న్వెన్నెలపుల్గుల న్దనుప దక్షంబైన తేజోవృప న
య్యవి మీ కీప్సితవిఘ్నభూధరము రేందాస్త్రంబులౌఁ గావుతన్.'
—వ్యాసమూర్తిశాస్త్రులవారు. [౨ పు.]

6. శా. 'శోకానీకముచొక్క, వెన్నెలపులుంగు ల్మెక్క, జ్యోతిష్మద్దా
లోకంబు ల్వెలయించి సావిడుపుపొల్పున్ సామువోదువ్వొన్చి నా
భీకాసారసితాబ్జకోశమును నిల్పన్ శంఖమల్లెద్ది యా
శ్రీకాంతావరు నక్షియుగ్మము నెదన్ సేవింతు విష్ణుమ్మఱన్.'
—కామేశ్వరకవిగారు (3 పు.)

శ్రీమద్వేదాంతదేశికులకు మురారికవితయందు వ్యామోహ మధికము. తత్కవితాచ్ఛాయలు దేశికులకృతులయం దనేకములు గలవు. 'అహో, సకలకవిసార్థసాధారణీ ఖల్వియం వాల్మీకీయా సుభాషితనీవీ' [అనర్ఘ. 10 పు.] ఇాకలి 'సుభాషితనీవి' యను సమాసమును శ్లిష్టకగాఁ గొని దేశికు లొకకృతిని రచించిరి.

III. 7. శ్లో. 'యదిత్థుణ్ణాం పూర్వైరితి' —మురారి [1 అ. ౬ శ్లో.]

8. శ్లో. 'స్వసూక్తీనాం పాత్రం రఘుతిలకమేకం కలయతాం
కవీనాం కోదోష స్సతు గుణగణానా మవగుణః
యదేతై ర్నిశ్శేషై రపరగుణలబ్ధై రివ జగ
త్యసా వేక శ్చక్రే సతతసుఖసంవాసవసతిః.'
—జయదేవుఁడు: ప్రసన్నరాఘవము.' [1. ౧౨.]

9. చ. 'మునుపటివారు వాడి నదె, పో యని వీడిన రామసత్కథ;
న్గొనము లెసఁగు నే నరునకు న్భవి నన్యన కిన్ని యెన్న; మా
నినఁ దమ సాహితీపటిమ నేర్పు రెటు ల్ప్రకటింపఁ గీర్తిచే
తను దివి నింపుఁజెంద గుణధన్యపదార్థపరు ల్గవీశ్వరుల్.'
—ఆకుండివారు. [౪ పు.]

10. ఉ. 'వాడిరి పెక్కురంచు రఘువర్య పవిత్రవిచిత్రసత్కథన్
వీడినచో నిఁకెన్నఁ బృథివీస్థలి నిన్నిగుణమ్ము లన్యుఁడే
వ్వాఁడు వహించి మించు? మఱి వారల చాయగభీరవాక్తతిం
బోఁడిమిఁ జూపనోపు రెటు? పూర్ణగుణాళిపరుల్ కవీశ్వరుల్.'
—సత్యవోలువారు. [౧౩ పు.]

11 ఉ. 'తొంటి బుధాళి, రామవిభుఁ దోరముగా వినుతించె నంచుఁ దా
మంతక మానినన్ జగతి నట్టి గుణోజ్జ్వలుఁడైన నాయకుం
డుంట ఘటిల్లునే కవుల కొప్పగు వాగ్విభవంబు తల్ప నే
వెంట భజించు ధన్యతను నీవు కృతార్థత గాంచుటెట్లొకో.'
—శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులవారు.

12. ఉ. 'తొల్లిటివారు రామకథ తొంబది రీతుల వ్రాసిరంచుఁ దా
రొల్లర యేని రామునకు నుజ్జిగ నాయకుఁ డెందుఁ గల్గునే
సల్లలితప్రభా మధురసంపదుదారగభీరవాణి యె
ట్లుల్లసిలున్ గవీశ్వరులు నొందెద రెట్లు కృతార్థభావమున్.'
—కవిరాజు మల్లాది వేంకట విశ్వనాథశర్మగారు.

IV. 13. శ్లో. 'జాతాః పక్వపలాండుపాండుమధుర చ్ఛాయా' మురారి. [2. ౨]
శా. 'జాతాపక్వపలాండు పాండిమ* ధరచ్ఛాయం గనెన్ దారలు
ద్యుతిం గైకొనెఁ బ్రాది కొన్ని కిరణంబుల్ పద్మజీవాతువుల్
లూతాతంతువితానవర్తులనభోలోలాత్మబింబంబుతోఁ
బ్రాతఃప్రోషితరోచియై డిగియెఁ దారానాథుఁ డస్తాద్రికిన్.'
—చిజ్జుళ తిమ్మభూపాలుఁడు.

14. శా. 'ఆమె స్పండిన వెల్లముల్లి జిగి హృద్యం బెల్లునాఁ దారకల్
పేయునొమ్మెల్వఁగఁ దూర్పుఁ గొన్నిరుచు లాజీవౌషధు ల్దమ్మికిన్
బాయ న్వెల్గుల సాలెగూఁడు గుడుసొప్ప న్బింబము న్దాల్చుచు
న్బోయెఁ జందిటు మింట నస్తశిఖరమ్ముం దాఁకఁగా వేకువన్.'
—వ్యాసమూర్తిశాస్త్రిలవారు. [౧౭. పు]

15. శా. 'చుక్కల్ పక్వపలాండుపాండురతరాంశుల్ గ్రక్కెడున్ బ్రాఁదిఁ బెం
పెక్కన్ దమ్మికి జీవనౌషధములో నేవేరుచుల్ స్వాంశువుల్
సుక్కన్ గుండ్రని సాలెపట్టువడువై సొంపేమి బింబాన నీ
చక్కన్ వేకువ నింగినుండి శశి యస్తగ్రామమున్ జేరెడున్.'
—కామేశ్వరకవిగారు. [౫౭. పు]

* 'పాండుమధుర' ?

V. 16. శ్లో. 'ఉద్దామద్యుమణిద్యుతివ్యతికరప్రక్రీడదర్కోపల
జ్వాలాజాలజటాలజాఙ్గలతటీనిష్కూజకోయష్టయః' మురారి [2 3.]

17. శా. 'మాళింగోహళి సంఘటించినక్రియన్ మధ్యాహ్నవేళన్ మహా
కాళిం బైనసభోవిభాగమున వీఁకం గాసె బీరెండ యా
ప్రాలేయాహితసంప్రతీప్రకిరణప్రక్రీడదర్కోపల
జ్వాలాజాలజటాలజాంగలతటీవాచాలకోయష్టియై.'
శ్రీనాథుడు: 'హరవిలాసము' [7. ఆ. ౧౦౯ ప.]

18. శా. 'ప్రాలెకెదిక్కుల భానుభావ్యతికరప్రక్రీడదర్కోపల
జ్వాలాజాలజటాలజాంగలతటీవాచాలకోయష్టులై'.
శ్రీనాథుడు: 'క్రీడాభిరామము.' 52 పు.

పైశ్లోకమునకు ఆకుండివారు సత్యవోలువారు వ్రాసిన పద్యములను గూర్చినచర్చ చెళ్ళపిళ్ళవారి యుపోద్ఘాతమునఁ గననగును. [8.9 పు]

VI. 19. శ్లో. 'తీర్త్వా భూతేశమౌళిస్రజమ్ * *
వ్యామగ్రాహ్యస్తనీభిః శబరయువతిభిః (మురారి 5. అ ౨ శ్లో.)

శ్రీనాథునకు మురారికృతి యనినఁ బ్రాణము. పలుతావుల మురారిరచనముల నీతఁడు పుడికిపుచ్చుకొని యున్నాఁడు ఈతని 'వ్యామగ్రాహ్యస్తనీభిః' అను పదబంధమున శ్రీనాథునకు వ్యామోహ మెక్కుడు. పెక్కుతడవ లీతఁడీపదమును దన కృతులయందు వాడెను. [చూ. 'శృంగారనైషధము', 8 ఆ. ౯౭ ప; కాశీఖండము. 3 ఆ. ౫3 ప; 'హరవిలాసము.' 5 ఆ. 3౨ ప; 'క్రీడాభిరామము.' 66 పు. ప్రభాకరశాస్త్రిగారి ప్రతి-'శివరాత్రిమాహాత్మ్యము.' (౪ ఆ. ౮౭ ప.)

VII. 20. శ్లో. 'మహీభృతః పుత్రవతోఽపి దృష్టి
స్తస్మి న్నపత్యే న జగామ తృప్తిమ్
అనంతపుష్పస్య మధో ర్హి చూతే
ద్విరేఫమాలా సవిశేషసఙ్గా.' 'కుమారసం'. [1. ౨౭.]

21. శ్లో 'సాధారణో రఘూణాం
గురు ర్భవన్నపి విశేషదృష్టి స్తే
నామోదయతి కి మిందుః
కుముదం పున రస్య సర్వస్వమ్.' మురారి [1. ౧౬.]

22. క. 'వోరగ రఘున్నృపులకెల్ల
న్గురుఁడయ్యె విశేషదృష్టి గూరుచు నీపై
ధరణి నలరింపఁడెది చం
దురుఁ డీతని కగును డెల్లతోఁగసౌత్తెల్లన్.' శాస్త్రిలుగారు [౫ పు.]

23. చ. 'సరిగనె మీరఘుప్రవరుసంతతి కంతకు నొజ్జ యయ్యెఁ దాఁ
గర మనురక్తి గౌరవముఁ గాంచును నీయెడ సంతతంబు, నా
నరయఁగఁ జందురుండు మద మందగఁ జేయనిదెద్ది యైన నా
నురచిరకైరవ మ్మతనిసొమ్మఖిలమ్మయి నెమ్మి గాంచదే.'
-రావుగారు [౧౬ పు.]

VIII. 24. శ్లో. 'పాత్రవిశేషే న్యస్తం గుణాన్తరం వ్రజతి శిల్ప మాధాతుః
పయ ఇవ సముద్రశుక్తౌ ముక్తాఫలతాం పయోదస్య.'
-'మాళవికాగ్నిమిత్రము.' [1 అం. ౬. శ్లో.]

25. శ్లో. 'అథోపనీతం విధివ ద్విపశ్చితో, వినిన్యు రేనం గురవో గురుప్రియమ్
అవన్ధ్యయత్నాశ్చ బభూవు రత్ర తే, క్రియా హి వస్తూపహితా ప్రసీదతి.'
-'రఘువంశము' [3. ౨౯.]

26. శ్లో. 'వితరతి గురుః ప్రాజ్ఞే విద్యాం యథైవ తథా జడే
నతు ఖలు తయోర్ జ్ఞానే శక్తిం కరో త్యపహన్తి వా
భవతి చ తయో ర్భూయా న్భేదః ఫలేప్రతి త ద్యథా
ప్రభవతి శుచి ర్బిమ్బగ్రాహే మణి ర్న మృదాదయః?'
-భవభూతి: 'ఉ. రా. చ.' [2 అం. ४. శ్లో].

27. శ్లో. 'చీయతే బాలిశస్యాపి సత్ క్షేత్రపతితా కృషిః
న శాలేః స్తమ్బకరితా వప్తుర్గుణ మపేక్షతే.'
-విశాఖదత్తుఁడు: 'ముద్రారాక్షసము' [1 అం.]

28. శ్లో. 'స్థానేషు శిష్యనివహైః.' — మురారి. [2. ౯.]
ఈశ్లోకమునకు శాస్త్రిలవారి యనువాదము [వారి కృతిలో 21 పు.]
రావుగారి యనువాదము [78 పు.] చూచునది.

IX. 29. శ్లో. ‘ భూయస్తరాణి య దమూని ’ —మురారి [2. ౮౧.]

30. తే. ‘ ప్రిమరతమములు చీఁకటిరాత్రుల, నివి
ప్రివిరళంబులు వెన్నెలరాత్రుల నవుఁ
గనుక మినుమూస సంజచిచ్చునఁ గరంచి
చుక్కలని పోఁతపోసె నీ శుభ్రికరుని.’ వ్యాస. [3౫పు.]

31. ఉ. ‘ ఎన్నొ యుగుల్ దమస్వినుల, నిన్నియె వెన్నెలరేల, నుంటఁ గ
న్గొన్నపు డాయుడు వ్రిజముఁగూడను జేరిచి సాంధ్యవహ్నిచే
వి న్నను మూసలోఁ గఱగి వేధ నిశిన్నిశిఁ బెంచుచుండునో
యి న్నలినారి నంచు మది నెంచఁగ నయ్యెడుఁ మాకుఁ జూడఁగన్.
—రావుగారు. [౧౧౮ పు.]

గ్రింథవి స్తరభీతిచే నింతటితోఁ బద్యముల నుదాహరించుటమాని సాదృశ్యముగల ప్రాచీనకవులరచనలను, మురారిశ్లోకములను, నవీనులపద్యములను దిఙ్మాత్రిముగ సూచించెదము.

మురారి.	ఇతరకవులు.
౧. ‘జటాంధత్తే’ [4. ౨౭.]	‘పిత్ర్యమంశమ్.’-[రఘు. 11. ౬౪.]
	‘జ్యోతిర్జ్వాలా’-[మహావీర. 2. ౨౬.]
౨. ‘సవిధ ముపసరణ’- [4. ౨౮.]	‘అన్విష్యతః’-[మహావీర. 2. 3౧.]
3. ‘ఆదేష్టా భగవాన్’-[4. ౨౯.]	‘శత్వత్రిః’-[మహావీర. 2. 3౯.]
౪. ‘వ్యసనే పతితే’-[5. ౧౫.]	‘వజ్రాదపి కఠోరాణి’- [ఉ. రా. చ. 2.౭.]
౫. ‘శంభో రాధారమ్’- [3. ౫౦.]	‘ సముత్క్షిపన్’-[మాఘము. 1. ౫౦.]
౬. ‘వరం తాదృక్’-[8. ౫౨.]	‘ ప్రిభు ర్బుభూషుః’-[- 1. ౪౯.]
౭. ‘మఘోనః’-[3. ౪౦.]	‘తస్యాన్వయే’-[రఘు. 6. ౪౧]
౮. ‘కేరళీచికురభంగిభంగురం’.[2.౨౫.]	‘ ధువ్వల్లంకోవనాలీర్మహురలకలతా లాసయ స్కోరలీనామ్.’ [‘ కావ్యమీమాంస’-100 పు.]
౯. భీమేశ్వరస్తుతి [7. ౧౦3-౫]	భీమేశ్వరస్తుతి [రాజశేఖర ‘బాలరామాయణ’ తిరుపతివేంకటకవుల తెనుఁగు. 10 అం. ౯3 పు.]

౧౦. 'గిరిశే నారార్ధం'-[3. 3౨.] 'ఏత త్తద్దుర్విగాహామ్' [ప్రసన్న. 3. 3౦.]
౧౧ 'పీయూషాళిస్రవణమ్'-[7. ౮3] 'ఏతత్తోక్క' [,, 2. 3౬.]
౧౨. 'యద్యేవ ముపయుజ్యమాస మిన్ద్రిసూను 'ధిక్కృత్యైవ దశాస్యదర్పదమనం
ముపేక్ష్య సుగ్రీవేణోపయోక్ష్యమాణేన ధీశాలినం వాలినం'-[వేంకటాధ్వరి.
సంధిరితి వక్రః ఖల్వయం పన్థాః' [205.] 'విశ్వగుణాదర్శము'. 37 పు.]

12. ప్రకీర్ణకము.

(అ.) అనర్ఘరాఘవము — ముద్రితప్రచురణములు :—

౧. కలకత్తాప్రతి: (నాగరి) ప్రేమచంద్రుని టీకతో. (1860)

౨. కలకత్తాప్రతి: (నాగరి) జీవానందవిద్యాసాగరసంస్కృతము.

3. మద్రాసుప్రతి: (నాగరి ?) [1870]

౪. బొంబాయిప్రతి: (నాగరి, నిర్ణయసాగరప్రచురణము) రుచిపత్యుపాధ్యాయుని టీకతో (1908).

౫. తంజావూరుప్రతి: (నాగరి) మ. మ. లక్ష్మణసూరి 'ఆకర' వ్యాఖ్యతో. (1902).

౬. మైసూరుప్రతి: (తెలుగు). రామానందాశ్రమముని 'ఇష్టార్థకల్పవల్లి'-విష్ణుభట్టు 'పంచిక'-హరిహరదీక్షితుల 'అనామిక'లతో (1905).

(ఆ.) మురారి వ్యాఖ్యాతలు, వ్యాఖ్యలు : అముద్రితములు-

౧. వ్యాఖ్యాతపేరు. ? (బొంబాయిప్రతిలోఁ బేర్కొనఁబడెను.)

౨. త్రిపురారి. ౩. ధనేశ్వరుఁడు. ౪. నరచంద్రసూరి. ౫. పూర్ణసరస్వతి ౬. మిశ్రభవనాథుఁడు. ౭. లక్ష్మీశేఖరుఁడు. [=రామానందాశ్రమముని ?] ౮. హరదత్తుఁడు.

ముద్రితములు :- ౯. ప్రేమచంద్ర తర్కవాగీశుఁడు.
౧౦. రామానందాశ్రమముని. [=లక్ష్మీధరుఁడు?] ౧౧. రుచిపతి.
౧౨. లక్ష్మణసూరి. ౧౩. విష్ణుభట్టు. ౧౪. హరిహరదీక్షితులు.

(ఇ.) 'అనర్ఘరాఘవము'న కాంధ్రకృతులు :

౧. చిజ్జుళ తిమ్మభూపాలుఁడు. (క్రీ. 1700 ; పద్య-ముద్రిత.)
౨. కూచి సత్యనారాయణకవి. (ప్రబంధ ; అముద్రిత.)
[శ్రీమంత్రిప్రగడ భుజంగరాయాంకితము.]
౩. కురుగంటి సూర్యనారాయణశాస్త్రి. (నాటకము; అము.)
౪. కవిరాజు మల్లాది వేంకటవిశ్వనాథశర్మ. (,, ,,)
౫. ఆకుండి వ్యాసమూర్తిశాస్త్రి. (నాటక. ముద్రితము.)
౬. సత్యవోలు కామేశ్వరరాయకవి. (,, ,, 1-4 అం.)

(ఈ.) ఈ వ్యాసరచనమునఁ బరిశీలింపఁబడిన ప్రతులు-

౧. అనర్ఘము, ప్రసన్నరా., ఉ. రా. చ. మహావీర., సాహిత్యదర్పణము, అలంకారవిమర్శిని, రసగంగాధరము, కువలయానందము. [నిర్ణయసాగరప్రకటనములు.]
౨. రసార్ణవసుధాకరము (తిరువనంతపురప్రకటన.)
౩. కావ్యమీమాంస (బరోడాప్రతి.)

ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యుఁడు, యం.ఏ.,
అధ్యక్షుఁడు: 'ఆంధ్రగీర్వాణసాహిత్యపరిషత్తు',
ఆంధ్రగీర్వాణభాషోపన్యాసకుఁడు,
పిఠాపురరాజకళాశాల.

కాకినాడ,
15.9.1936.

శ్రీ

అనర్ఘరాఘవము

— జగదీశ్వరస్తుతి —

చ. సకల చరాచరేశ్వరుఁడసంగుఁ డెవండొ యతండె దైవ మే
టికి నిఁక నన్యదైవముల డెబ్బదికోట్లఁ దలంచి వారి వా
రికి వివిధాకృతుల్ విపిధరీతులు వృత్తులు సొమ్ము లెమ్మెలున్
సకలమునుండుటెంచి నుతిసల్పఁ? బరాత్పరుఁడొక్కఁడే యనన్॥

శ్రీ ర స్తు.

భట్టమురారిప్రణీతే - అనర్ఘ రాఘవే

ప్రథమోంకః.

శ్లో॥ నిష్ప్రత్యూహ ముపాస్మహే భగవతః కౌమోదకీ లక్ష్మణః।
కోకప్రీతిచకోరపారణపటుజ్యోతిష్మతీ లోచనే ।
యాభ్యామర్ధవిబోధముగ్ధమధురశ్రీ రర్ధనిద్రాయితో ।
నాభీపల్వలపుండరీకముకుళః కంబో స్సపత్నీకృతః॥

శ్రీ

అనర్ఘరాఘవము

ప్రథమాంకము.

శా. కోకానీకము చొక్క వెన్నెలపులుంగుల్మెక్క జ్యోతిష్మదా
లోకంబుల్వెలయించి సావిడుపుపొల్పున్ సాము మోదూప్పిచినా
భీకాసారసితాబ్జకోశముకు నిల్పెన్ శంఖముల్లెద్ది యా
శ్రీకాంతావరునక్షియుగ్మము నెదన్ సేవింతు విఘ్నమ్ముటన్. 1

పాఠాంతరములు :—

ఉ. కోకముదాస్పదంబును జకోరకపారణపూరణంబు నే
నాకృతిదీప్తి నర్ధహాసనార్ధనిమీలనముల్ ఘటించి, నా
భీకమలంబుఁ గంబు వనిపించెడి వెన్నుని కన్నుదోయి శో
భాకరలీల నేలుత నపారకృపారస పూరమై మమున్.

మ. ఘనమామోదము సాదమున్గొని రథాంగంబుల్ చకోరంబు లే
పునఁ బొంగంగని నాభిపల్వల సితాంభోజాతపుఁగుట్మలం
బున కొంకేతరి నర్ధబోధ మరమోదుంగూర్చి కంబూపమం
బును గావించిన వెన్నుకన్నుగవ మోమున్ మమ్మువిఘ్నమ్ముగన్

చ. బలుప్రమదం బపారమగు పారణ చక్రచకోరకాళికో
వెలుగులయేపుసూపి యరవిప్పరమోదు ఘటించి నాభిప
ల్వలవరపుండరీకముకుళంబును గంబుసమంబుఁజేయు శ్రీ
చెలువుని కన్నుదోయి గనఁజేయుత హాయి నిరంతరాయమై.

అపిచ,

ప॥ విరమతి మహాకల్పే నాభీపద్మైకని కేత న
త్రిభువన పురశ్శిల్పీయస్య ప్రతిక్షణ మాత్మభూః
కిమధికరణం కీదృక్కస్యవ్యవస్థితి రిత్యసా
వుదరమవి శద్ద్రిష్టుంతస్మై జగన్నిధయేనమః॥

పాఠాంతరము—— 2

ప॥ విరమతిమహాకల్పేనాభీకపద్మైకని కేతన।
త్రిభువనపునశ్శిల్పీయస్య ప్రతిక్షణమాత్మభూః
కిమధికరణం కీదృక్కస్యవ్యవస్థితి రిత్యభూ
దుదరమివసంద్రష్టుం తస్మై జగన్నిధయే నమః॥
నాంద్యంతే సూత్రధారః॥
భోభోలవణోదధివేలావవాళీతమాలకందళ్యస త్రిభువనమాళి

సీ. కోకసంతతుల కస్తోకమై తగు ప్రీతి
యును జకోరవ్రజంబున కపార
పారణయు నొసంగఁబటువు తొవెలుఁగుల
పూన్కిచే నర్థవిబోధితమును
నర నివిూలితమును నయినిల్చునటు ఘటిం
పుచు నాభిపల్వలపుండరీక
ముకుళంబు శంఖంబుపోలిక వహింయింపఁ
గల్పించి యభిరామ కలనచేఁ జె

తే॥ గీ. లంగుదాని గామోదకీలత్మనలరి
యతిశయిలు భగవంతునిదైనదాని
నాయతశ్రీయుతాత్యద్భుతాక్షియుగిని
మోదమలర నిర్విఘ్నమ్ముగాఁ దలంతు.

మఱియును

మ॥ ఘనకల్పమ్ములఁ గ్రిమ్మఱన్ ద్విజగమ్ముల్ గల్పింప నాభీపదం
బున వర్తింపు చనుక్షణమ్మొవని పెన్బొజ్జన్ బ్రవేశించిక
న్గాని యేదెందెటులుండు నేదిమొదలంచున్నాను లోనూను శం
కను పీడు న్విధి యాజగన్నిధికెడన్ గై మోద్పుగావించెదన్. 2

పాఠాంతరము—

తే॥ గీ॥ సృష్టకల్పాంతమునఁ బునస్సృష్టినొదవు
శంకలఱనేని గర్భంబుసారెజూడ
ననువనియొ నాభిపథమునం దధివసించె
నాజగద్గర్భునకు నతులాచరింతు.

మండనమహానీలమణేః కమలాకుచకలశకేలి కస్తూరికాపత్రాంకురస్య భగవతః పురుషోత్తమస్య యాత్రాయాముపస్థానీయాః సభాసదః- కుతశ్చిద్ద్వీపాంతరాదాగతేన కలహకందళనామ్నా కుశీలవాపశదేన రౌద్రబీభత్సభయానకభూయిష్ఠంకమపి ప్రబంధ మభినయతానిత్యంకిలాయ ముద్వేజితో జీవలోకః-తత్ కస్యచి దభిమతతరసభాజః ప్రేక్షణికస్య ప్రయోగానుజ్ఞయా నాట్యవేదోపాధ్యాయ బహురూపాంతేవాసీ మధ్యమదేశీయ స్సుచరితో నామ భరతపుత్రోహం భవద్భిరనుగ్రాహ్యః॥

శ్లో॥ ప్రీతిర్నామ సదస్యానాం।
ప్రియా రంగోపజీవినాం।
జిత్వా తదపహర్తార।
మేవ ప్రత్యాహరామి తాం॥ 3

గ॥ (ఆకాశేకర్ణందత్వా) కింబ్రూథ-, వైదేశికోభవా నసమగ్రపాత్రః కథ మీదృశే కర్మణి ప్రగల్భత ఇతి (విహస్య సప్రశ్రయమంజలింబధ్వా-) హంత భోః కిమేవముదీర్యతే భవద్విధానామారాధనే ప్రవృత్తి రేవ మే పాత్రాణి సమగ్రయిష్యతి॥
యతః

శ్లో॥ యాంతిన్యాయప్రవృత్తస్య
తిర్యంచోపి సహాయతాం।
అపంథానంతు గచ్ఛంతం
సోదరోపి విముంచతి॥ 4

(నాందియైన తరువాత.)

సూత్ర—పూర్వవనధివన-జాలంబునకు మొలకతమాలంబును భువనజాలంబునకు మకుటేంద్రనీలంబును నగు నీ జగన్నాథదేవుని సేవింపవచ్చిన సభ్యులారా! కొండొక ద్వీపాంతరమునుండి వచ్చిన కలహకందళుండును కుశీలవాధముఁ డొకఁడు రౌద్రభీభత్సభయానక భూయిష్ఠంబగు నెద్దియో ప్రబంధమును బ్రయోగించి లోకమును మిగుల వ్యాకులపెట్టెను గావున నిపుడు మీకందఱకు నానందంబుగ నుండు రసములతో నలరు నాటకమును బ్రదర్శింప సెలవిడి నాట్యవేదోపాధ్యాయునికి బహూరూపాంతేవాసినై మధ్యమదేశమునుండి వచ్చిన "సుచరిత" నామకుఁడనగు నన్ను ననుగ్రహింతురుగాక!. ఏమనిన,

తే. గీ సకలసభ్యావళియు మానసమ్ములందుఁ
జెందు ప్రీతిరొ రంగోపజీవితతికిఁ
*బ్రియ మతిప్రౌఢిఁ దదపహారిని జయించి
యిదిగో! తత్ప్రతిహృతిఁగూర్చు నితఁడ కనుఁడు!. 3

(ఆకసమునఁ జెవియొగ్గి)

ఏమనుచున్నారు? విదేశసుఁడవు నసమగ్రపాత్రుఁడవు నగునీవీ కార్యమెట్లు నెరవేర్తువనుచున్నారా?

(నవ్వి, వినయముతోఁ దోసిలిపట్టి)

అయ్యో! తామే యిట్లు సెలవిచ్చుచున్నారేమి? మీవంటివారి నారాధించుటయే పాత్రముల సమకూర్చును. ఎట్లన,

కం॥ సంతసమున నగుఁ దిర్య।
గ్జంతువులును గూడఁ దోడు సన్మార్గునకున్।
సంతతధర్మవిహీనున్॥
వింతగ సోదరుఁడుఁ గూడ వీడుంగాదే! 4

---

*ప్రియము + అతిప్రౌఢియనియు, ప్రియ + మతి ప్రౌఢియనియు చదువనగును.

(పునరాకాశే కర్ణందత్వా)

కిం బ్రూథ। "తర్హి ప్రహితోయమస్మాభిః పత్రికా" ఇతి

పవిశ్యనటః పత్రికాందదాతి, సూత్రధారోగృహీత్వావాచయతి)

యత్రసర్వపురుషార్థరసస్యందిని-

శ్లో॥ చేతశ్శుక్తికయానిపీయ శతశః శాస్త్రామృతాని క్రమా
ద్వ్యాప్తై రక్షరమూర్తిభిః సుకవినా ముక్తాఫలైర్గుంభితాః।
ఉన్మీలత్కమనీయనాయకగుణగ్రామోపసంవర్ణనా
ప్రౌఢాలంకృతయోఽలుఠన్తి సుహృదాంకంఠేషుహారస్రజః। 5

శ్లో॥ తస్మైవీరాద్భుతారంభ
గంభీరోదాత్తవస్తవే
జగదానన్దకన్దాయ
సందర్భాయ త్వరామహే॥ 6

[మరలఁ జెవియొగ్గి]

ఏమీ! "అట్లయిన నిదె మేము పత్రిక నంపుచున్నా మ"ను చుంటిరా?

(నటుఁడు వచ్చి పత్రిక నిచ్చుచున్నాఁడు

సూ—(పత్రికనందుకొని చదువుచున్నాఁడు)

సీ॥ మానసంబను వినిర్మలమహాశుశక్తిచే
సకలశాస్త్రామృతసారములను
వేమారుఁ గవిసార్వభౌముఁడు లెస్సగాఁ
గడఁకతోఁడుతఁగ్రోలి క్రమమునీర
నక్షరాకారత నలరారు నలచారు
ముక్తాఫలావళుల్ మొనసి కురిసి
కూర్పునేర్పు దలిర్చ రుతరచారుతా
కలితనాయకగుణగ్రామసీమ

తే॥ గీ॥ నెనయఁ జేసిన లసదలంకృతిత నెసఁగి।
మాననీయతరాచ్ఛోక్తి మాలికాళి।
నిరతము సుదృగ్గళంబుల నీటుమీరఁ।
దనరు నెది సర్వపురుషార్థదాయి యగుచు॥ 5

అట్టి

కం॥ వీరాద్భుత సద్రస గం।
భీరంబు, నుదార మమిత విజ్ఞానంబా।
ధారంబతి చారుకథా
పూరంబగు సత్ప్రబంధముఁ వినుపఁదగుఁ॥

సూత్ర [విమృశ్య, సహర్షస్మితమ్]

మారిష! రామాయణ మితిశ్రృణోషి తత్రభవతః
కవితావతారప్రథమతీర్థస్య వల్మీకజన్మనో మునేః
సరస్వతీనిర్యాసోయశశ్శరీర మిక్ష్వాకూణామ్

నటః—అథకిమ్?

సూత్ర—తత్ప్రతిబద్ధబన్ధానుబన్ధినీ పరిషదాజ్ఞా।

నటః—(విహస్య) అహో! సకలకవిసార్థసాధారణీఖల్వియం వాల్మీకీయా సుభాషితనీవీ!

సూత్ర...మారిష! కిముచ్యతే ?

శ్లో॥ అపికథ మసౌ రక్షోరాజస్తథాప జగత్త్రియా।
మపికథ మభూ దిక్ష్వాకూణాంకులే గరుడధ్వజః।
అపికథ మృషా ద్వైవ్యోవాచః స్వాచః ప్రచకాశిరే।
సుచరితపరీపాకః సర్వః ప్రబన్ధకృతామయమ్॥ 7

తత్రైతావన్నిరూపయామి రూపక మభిరూప మీదృశమ్।
(ముహూర్తమివ స్థిత్వా। స్మరణమభినీయ। సోల్లాసమ్)
అస్తి మౌద్గల్యగోత్రసంభవస్య మహాకవే ర్భట్టశ్రీ
వర్థమానతనూజన్మన స్తన్తుమతీనందనస్య మురారేః
కృతి రభినవ మనర్ఘరాఘవం నామనాటకమ్।
తత్ప్రయుజ్ఞానాః సామాజికా నుపాస్మహేః
(విచిన్త్య సహర్షమ్)

సూత్ర- (విమర్శించి)

(సంతసముతోఁగూడిన చిరునగవుతో)

మారిష! కవితావతారమునకు మొదటిరేవుగ నొప్పు పూజ్యుఁడైన వాల్మీకిమహర్షి నుండి వెడలిన వచోనిచయములతో నొప్పుచు నిక్ష్వాకులకుఁ గీర్తిశరీరమై యలరారు రామాయణ గ్రంథ మీవెఱిఁగినదేగదా!

నటు—అవు నెఱుఁగుదును.

సూత్ర—ఆకథననుసరించిన నాటకమును బ్రదర్శింపుమని సభ్యుల యభిప్రాయము.

నటు—(నవ్వి) ఔరా! యీ వాల్మీకి సుభాషిత మెల్ల కవిజాలమునకును మూలధనమై యలరారుచుండు నే!

సూత్ర—మారిష! అందులకు సందియమేమి?

ఉ॥ ఏటికి ముజ్జగాల నలయించెనో యాదనుజాధినాథుఁ డే
ట్లేటికి మాధవుండు జనియించెనో యారఘువంశమందు నా
డేటికెసంగెనో ఘనమునీశ్వరవాగ్వితతుల్ తమంత, మ
మ్మాటికదెల్ల సత్కవిసమాజము పున్నెపుఁ బాటయేసుమీ! 7

అందును మిక్కిలి చక్కనగు నొక్క రూపకము నిరూపింతును.

(కొంచెమూరకుండి జ్ఞాపకము నభినయించుచు నుల్లాసముతో)

ముద్గలగోత్రోద్భవుండును దంతుమతీవర్ధమాన తనయుండును నగు "భట్టమురారి" మహాకవి రచించిన "యనర్ఘ రాఘవ"మను నాటకమును బ్రదర్శించి సభ్యులను సంతోషపెట్టుదును.

(యోచించి సంతోషముతో)

అహో! రమణీయాఖల్వియం సామగ్రీ
పరిషదారాధనస్య। యతః।

శ్లో॥ మద్వర్గ్యా రసపాకగీతిగతిషు ప్రత్యేక ముత్కర్షిణో।
మౌద్గల్యస్య కవే ర్గభీరమధురోద్గారా గిరాం వ్యూతయః।
ధీరోదాత్తగుణోత్తరో రఘుపతిః కావ్యార్థబీజం ముని
ర్వాల్మీకిః ఫలతిస్మ యస్య చరితస్తోత్రాయ దివ్యాగిరః॥ 8

అయంతు ప్రాచేతసీయం కథావస్తు బహుభిః ప్రణీతమపి ప్రయుఞ్జా
నోనాపరాధ్యతిశ్రోత్రియ పుత్రః। పశ్య।

శ్లో॥ యదిక్షుణ్ణంపూర్వైరితిజహాతి రామస్య చరితం।
గుణై రేతావద్భి ర్జగతిపునరన్యో జయతికః।
స్వమాత్మానం తత్తద్గుణగరిమగంభీరమధురం।
స్ఫురద్వాగ్బ్రహ్మాణః కథముపకరిష్యంతి కవయః॥ 9

ఉపక్రమమాణశ్చసకవిః స్వనిర్భాసశబ్దబ్రహ్మణ మాచార్యం
ప్రాచేతసం గిరంచ దేవతా మేవముపశ్లోకితవాన్।

శ్లో॥ తమృషిం మనుష్యలోక।
ప్రవేశవిశ్రమశాఖినం వాచామ్।
సురలోకాదవతార।
ప్రాంతరఖేదచ్ఛిదం వన్దే॥ 10

శ్లో॥ ధాతుశ్చతుర్ముఖీకంఠ।
శృంగాటక విహారిణీమ్।
నిత్యం ప్రగ్భవాచాలా।
ముపతిష్టే సరస్వతీమ్॥ 11

ఆహా! నాకు గల సామగ్రి యంతయు మిక్కిలి చక్కనిదై సభ్యులనానందపెట్టుటకుఁ దగినదై యున్నది గదా! ఎట్లన—

శా. పాత్రజ్ఞుల్ రసపారగీతిగతులన్ వర్గ్యావళియం దెల్లరున్,
చారూక్తిజ్ఞుఁడహో! మురారికవి, యీసత్కావ్యనిర్మాత, మున్
సారోక్తుల్ దగ వామలూరుజమహాపద్మాని బేర్కొన్న యా
ధీరోదాత్త గుణోత్తరుం డిన కులోద్భవుండె, వర్ణ్యుండిటన్॥ 8

పెక్కఱచేఁ బ్రయోగింపఁబడిన వాల్మీకివిరచితంబయిన యీ రామకథనే మఱలఁ బ్రయోగించుటవలన నిక్కవికపరాధమును లేదు.

ఉ॥ వాడిరి పెక్కురంచు రఘువర్యపవిత్రవిచిత్ర సత్కథన్
విడినచో నికెన్నఁ బృథివీస్థలినిన్నిగుణమ్ము లన్యుఁ డె
వ్వాఁడు వహించి మించు? మఱి వారల చారుగభీరవాక్తతిం
బోడిమిఁ జూపనోపుకొటు? పూర్ణగుణాళిపరుల్ కవీశ్వరుల్॥ 9

గ్రంథారంభమున నిక్కవి స్వయముగ వెడలిన శబ్దబ్రహ్మము గల యాదికవియగు వాల్మీకిమహర్షిని, మరియు వాగ్దేవతను నిట్లు వర్ణించి యుండెను.

ఉ. నాకమునుండి మర్త్యభువనంబునకుం డిగివచ్చు వాణి క
ష్టోకపథశ్రమాపనుతిఁ జూపఁగనోపి తదీయపూర్ణ సౌ
ఖ్యైకనిదానమై మిగుల నింపలరారు విశాలవిశ్రమా
నోకహమై చెలంగిన ఘనున్ ముని నాదికవి న్నుతింపుదున్. 10

కం. నలువనలు మొగములందగు
నల గళశృంగాటకంబునందుఁ దిరుగుటన్
బలుకుల నెఱజాణతనం
బలవడు నప్పలుకు కలికి ననయముఁ గొలుతున్. 11

నటః—(సహర్షమ్) భావ, తత్ప్రస్తూయతామ్। అస్యహి మాద్గల్యానాం బ్రహ్మర్షీణా మన్వయమూర్ధన్యస్య మురారినామధేయస్య బాలవాల్మీకే ర్వాఙ్మయ మమృతబిందునిష్యన్ది కర్ణంల యతి కౌతుకం మే॥

సూత్ర—మారిష! స్థానే భవతః కుతూహలం మీదృశ మేవైతత్। తథాహి॥

శ్లో॥ తత్త్వాద్య గుజ్జ్వలకకుత్థ్నకులప్రశస్తి
సౌరభ్యనిర్భరగభీరమనోహరాణి
వాల్మీకివాగమృతకూపనిపానలక్ష్మీ
మేతాని బిభ్రతి మురారికవే ర్వచాంసి॥ 12

(నేపథ్యే గీయతే).

శ్లో॥ దినకర కిరణోత్కర్షః
పరిజాగరః కోఽపిజీవలోకస్య।
కమలముకుళాఙ్కపాళీ
గతమధుకరకర్షణావిసర్గః॥ 13

(ఆకర్ణ్య)

సూత్ర—కథ ముపక్రాంతమేవ నర్తకైః, యదియం దశరథోత్సంగాద్రామభద్రాకర్షిణో విశ్వామిత్రస్యప్రవేశికీధ్రువా॥

(పురోఽవలోక్య ససంభ్రమమ్)

అయే, కథమత్రైవ తత్రభవతః కమలయోనిజన్మనో మునేరాయతనా త్ప్రతినివృత్తేన ఋత్విజా వామదేవేన కిమపి తద్వాచి

నటు—(హర్షముతో) బావ! జాలమేల? వేగ ముపక్రమింపుము. ముద్గలాన్వయశిరోమణియు బాలవాల్మీకియు నగు మురారి కవిశేఖరునమృతోపమానములగు చక్కని వాక్కులు నాకు మిక్కిలి మక్కువను గలిగింపుచుండును.

సూ—మారిష! అగును. నీవేడుక యుక్తమే. అతని వాగ్ధోరణి యట్టిదియే.

కం. నిరుపమకాకుత్స్థయశ
స్సురభిళములు, ప్రథమసుకవిశుభవాగమృతా
కరరూపనిపానమ్ములు,
సురుచిరలముహా! మురారిసాబగుంబలుకుల్. 12

(తెఱలో ధ్రువాగానము చేయఁబడుచు)

కం. సరసతరం బతిసురుచిర
సరోజముకుళాంకపాళిసంగతమధులి
ట్స్వరకర్షణచణ మెద్దియొ
సరసిజహితకరము జీవజాగరమొసఁగున్. 13

సూత్ర—(విని) నర్తకు లాడనారంభించిరి, కాఁబోలును, దశరథు నంకమందుండు రామభద్రు నాకర్షించు విశ్వామిత్రు రాకను సూచించు ధ్రువాగానము వినవచ్చుచున్నది.

(ఎదుటఁజూచి తొట్రుపాటుతో)

ఇదిగో! దశరథమహారాజు పూజ్యుఁడును బ్రహ్మమానస పుత్రుఁడునగు వశిష్ఠు నాశ్రమమునుండి తిరిగివచ్చిన ఋత్విక్కుగ

కమభిధీయమానో మహారాజో దశరథస్తిష్ఠతి। తదేహి ! నద్వయోస్తృతీయేన భవితవ్యమిత్యావామప్యనన్తరకరణీయాయ సజ్జీభవావః॥

(ఇతి నిష్క్రాంతౌ)।

—* (ప్రస్తావనా) *—

వామదేవుఁడు చెప్పుచున్న గురుసందేశముల నాలకింపుచుఁ గూర్చు న్నవాఁడు. కాఁబట్టి యిఁక నిచ్చ్యోగున్నకడ మూడవవాఁడుండరాదు. రమ్ము! మనమును దానికగు ననంతర కరణీయములు సిద్ధము చేయుదము.

(వెళ్లుదురు.)

—: ఇది ప్రస్తావన :—

అనర్ఘరాఘవే

—(౦)—

(తతః ప్రవిశతి యథోపదిష్టో దశరథో వామదేవశ్చ)

దశరథః॥— అహో! బహుధా శ్రుతమపి భగవతో వశిష్ఠస్యాను
శాసనం నవం నవమివ ప్రమోదయతిమాం।

వామదేవః॥

శ్లో॥ మధుకైటభదానవోద్రిమేదః।
ప్లవవిస్రామిమమేవ మేదినీయం।
అధివాస్య యదిస్వకైర్యశోభి॥
శ్చిరమేనాముపభుంజతేనరేంద్రాః॥ 14

దశ—(సవిమర్శస్మితమ్) సఖే! వామదేవ!

శ్లో॥ తస్యాజ్ఞయైవ పరిపాలయతః ప్రజామే।
కర్ణోపకంఠపలితంకరణీ జరేయమ్।
యద్గర్భరూపమివ మా మనుశాస్తి సర్వ
మద్యాపి తన్మయి గురుర్గురుపక్షపాతః॥ 15

వామ—మహారాజ! కిముచ్యతే? సమానవృత్తేఽపి క్వచిదేవ కస్య
చిత్తారామైత్రీకమ్। తథాహి తత్రభవాన్।

శ్లో॥ సాధారణో రఘూణాం।
గురుర్భవన్నపి విశేషదృష్టిస్తే।
నామోదయతి కిమిందుః।
కుముదం పునరస్య సర్వస్వమ్॥ 16

అనర్ఘరాఘవము

—ప్రథమాంకము—

(తరువాత కూర్చుండిన దశరథ వామదేవులు ప్రవేశింతురు.)

దశ—ఔరా! పలుమారు వినియున్నదే యైనను బూజ్యుఁడైన యా
వసిష్ఠుని యాదేశము క్రొత్త క్రొత్తదియై సంతోస పెట్టుచున్నది!

వామ—

ఉ॥ ఆమధుకైటభాసురులదా మొదటన్గడు నామగంధియా।
నామిషమే సుమీ, యరయ నాదిని మేదిని, గానదీనికిన్।
భూమిభుజుల్ నిజాచ్ఛతరభూరియశంబులచే సువాసనల్।
వేమరు నీతురే ననుభవింతురు, సూనసముప్ప నెప్పుడున్॥ 14

దశ—ఋషీ! వామదేవ!

చ॥ అనయమునుం దదాజ్ఞ నె ప్రజాళుల నేలుచు నెంతొ సాంతసం
బునవయి యుండఁ గర్ణముల యొండ, నిదే పలితంబుఁ జూపఁ జొ
చ్చెను జర యైన మానకిటు చెప్పెడు నిప్పుడు నన్ను చిన్న బా
లునకును బోలెనాం! యతిలోలతరుండు గురుండు నా యెడన్॥ 15

వామ—రాజచంద్రమా! అట్టుల నెద నేమి? సమానవర్తునకైనను
నొక్కొక్కరిచోఁ గను చెల్మి మొందుగానుండుట లోకస్వభా
వమే అట్లే యిమ్మహాత్మునకును

చ॥ సరిగనె మీ రఘుప్రవరు సంతతి కంతకు నొజ్జయయ్యుఁ దాఁ
గర మనురక్తి గౌరవముఁ గాంచుచు నీయెడ సంతతంబు, నా
నరయఁగఁ జందురుండు ముదమందఁగఁ జేయనిదెద్ది? యైననా
సురుచిరకైరవమ్మునని సౌమ్ముఖిమ్ము ఋ నెమ్మిగాంచదే! 16

దశ—వామదేవ! మమహి గురువచన శ్రవణ తృష్ణామంకుశీకరోతి శ్రోత్రవృత్తి రింద్రియానుసారిణో హృదయమహాగజస్య। తన్న కించిదపరమవశిష్యతే।

వామ—మహారాజ! నిశ్శేషమభిహితమ్। ఇమాంతు సర్వసందేశ సంగ్రహకారికాం కారికామతి ప్రియత్నేనభగవాన్ భవంత మనుస్మారయతి।

దశ—(సాదరమ్) అవహితోఽస్మి। కిమాజ్ఞాపయతి।

వామ—

శ్లో॥ హుతమిష్టంచ తప్తంచ।
ధర్మశ్చాయం కులస్యతే।
గృహాత్ప్రతి నివర్తంతే।
పూర్ణకామాయదర్థినః॥ 17

దశ—(సహర్షమ్) సుష్టు శిరసి కృతమాచార్యవచనం। కించ।

శ్లో॥ అస్మద్గోత్రమహత్తరః క్రతుభుజామద్యాయమాద్యోరవి
ర్యజ్వానో వయమద్యనో భగవతీ భూరద్య రాజన్వతీ।
అద్యస్వం బహుమన్యతే సహచరైరస్మాభిరాఖండలో
యేనైతావ దరుంధతీపతిరపి స్వైనాను గృహ్ణాతినః। 18

వామ—రాజర్షే, సహజానుభావగంభీరమహిమానో యూయమేవ తాదృశాయయశసే। వయంతు కేవల ముపదేష్టారః।

దశ—ఇదె నాశ్రోత్రవృత్తి వేర్వేరు తలంపులకుం జోరం బారుమానస
మను నేనుగునకు గురువాక్యములు వినుటయందలి యాసక్తి
నంకుశముగాఁ జేయుచున్నది. కావున నింకను నాయన సెల
విడిచ దేమయిన నుండినఁ జెప్పుము.

వామ—రాజోత్తమా! అంతయుఁ జెప్పివైచితిని. అయిన నన్నిటికిని
మిక్కిలి ముఖ్యమగు నీయంశమును మాత్రము మిమ్ము బాగుగా
జ్ఞాపకముంచుకొనుమన్నారు.

దశ—అత్యాదరమున వినుచున్నాఁడ నేమి సెలవిచ్చిరి?

వామ—

ఉ. కూటమిమీరఁ జేరి, తనకోరిక దీర్పఁ దేని, యర్థి నీ।
ద్వారమునుండి వెండియు ముదమ్మునఁ గ్రమ్మఱ నీకదే సదో
దారమహమ్మహమ్ములు వ్రతమ్ము, హుతమ్ము, సతమ్ము నీ కులో
దారులు దారు గోరెడువిధమ్మగు ధర్మపథమ్ము, నమ్ముమీ॥ 17

దశ—గురువాక్యములు శిరసావహించితిఁ ఆహా! యమ్మహాత్ముఁడు
తనకుఁ దాసరైన మాయందెంత ప్రేమాతిశయమునుజూపెను!

చ॥ ఇపుడుగదా, మదన్వయమహిష్ఠుఁడు సూర్యుఁడు దేవముఖ్యుఁడై
టిపుడుగదా, మునంబుగొనుటింద్రుఁడు మా చెలిమింపలంచి; మే
మిపుడుగదా, సదున్నతి వహించి రహించుట యజ్వలందు; దా
నిపుడుగదా, యుదారవిభవే యిలకుంట, గురుండిట్లుంటచేఁ॥ 18

వామ—రాజర్షీ! మిమ్మువంటి సహజానుభావగంభీర స్వభావులగు
మహారాజులు కువలయమును దమంతనె తాము చక్కగ

దశ—వామదేవ! మమహిగురువచన శ్రవణ తృష్ణామంకురీకరోతి శ్రోత్రవృత్తిరింద్రియానుసారిణో హృదయమహాగజస్య। తన్న కించిదపరమవశిష్యతే।

వామ—మహారాజ! నిశ్శేషమభిహితమ్। ఇదంతు సర్వసందేశ సంగ్రహకారికాం కారికామతి ప్రియత్నేనభగవాన్ భవంత మనుస్మారయతి।

దశ—(సాదరమ్) అవహితోఽస్మి। కిమాజ్ఞాపయతి।

వామ—

శ్లో॥ హుతమిష్టంచ తప్తంచ।
ధర్మశ్చాయం కులస్యతే।
గృహాత్ప్రతి నివర్తంతే।
పూర్ణకామాయదర్థినః॥ 17

దశ—(సహర్షమ్) సుష్ఠు శిరసి కృతమాచార్యవచనం। కించ।

శ్లో॥ అస్మద్గోత్రమహత్తరః క్రతుభుజామద్యాయమాద్యోరవి।
ర్యజ్వానో వయమద్యనో భగవతీ భూరద్య రాజన్వతీ।
అద్యస్వం బహుమన్యతే సహచరైరస్మాభిరాఖండలో,
యేనైతావ దరుంధతీపతిరపి స్వేనాను గృహ్ణాతినః। 18

వామ—రాజర్షే, సహజానుభావగంభీరమహిమానో యూయమేవ తాదృశాయయశసే। వయంతు కేవల ముపదేష్టారః।

దశ—ఇదె నా శ్రోత్రవృత్తి వేర్వేరు తలంపులకుం జొరంబారుమానసమను నేనుగునకు గురువాక్యములు వినుటయందలి యాసక్తి నంకుశముగాఁ జేయుచున్నది. కావున నింకను నాయన సెల విడిన దేమయిన నుండినఁ జెప్పుము.

వామ—రాజోత్తమా! అంతయుఁ జెప్పివైచితిని. అయిన నన్నిటికిని మిక్కిలి ముఖ్యమగు నీయంశమునుమాత్రము మిమ్ము బాగుగా జ్ఞాపకముంచుకొనుమన్నారు.

దశ—అత్యాదరమున వినుచున్నాఁడ నేమి సెలవిచ్చిరి?

వామ—

ఉ. కూటమిమీఁదఁ జేరి, తనకోరిక దీరినఁ దేఁగి, యర్థి నీ।
ద్వారమునుండి వెండియు ముదమ్మునఁ గ్రమ్మఱ నీక దే సదో
దారమఘమ్మఘమ్ములు వ్రతమ్ము, హుతమ్ము, సతమ్ము నీ కులో
ద్ధారులు దారు గోరెడువిధమ్మగు ధర్మపథమ్ము, నమ్ముమీ॥ 17

దశ—గురువాక్కులు శిరసావహించితిఁ ఆహా! యమ్మహాత్ముఁడు తనకుఁ దాసమై మాయందెంత ప్రేమాతిశయమునుజూపెను!

చ॥ ఇపుడుగదా, మదన్వయమహిష్ఠుఁడు సూర్యుఁడు దేవముఖ్యుఁడై
టిపుడుగదా, మునంబుగొనుటింద్రుఁడు మా చెలిమింపలంచి; మే
మిపుడుగదా, సదున్నతి వహించి రహించుట యజ్వలందు; దా
నిపుడుగదా, యుదారవిభుపి యిలకుంట, గుకుండిటుంటచేఁ॥ 18

వామ—రాజర్షీ! మిమ్మువంటి సహజానుభావగంభీర స్వభావులగు మహారాజులు కువలయమును దమంతనె తాము చక్కగ

శ్లో॥ ఉన్నిద్రయతిహి కుముదాకర
మశరన్నిశానిశాతనిస్తుషోపి తుషారకిరణః।
సపునస్తుకిముచ్యతే భగవా
న్ద్వితీయ పరమేష్ఠీ వసిష్ఠః॥ 19

అపిచ।

శ్లో॥ ఇదం వోయాజ్యానా ముదితముదితం యత్కులమభూ।
ద్యదిష్టం వా కుర్వన్నకృత సగరః పూర్త ముదధిమ్।
అసౌపూర్వేషాం తే సుచరితపతాకా యదమర।
స్రవంతీ కృత్స్నోయం త్రిభువనగురో స్తస్య విభవః॥ 20

కించ-

శ్లో॥ కౌశికస్వీకృతస్యాపి।
యదాజ్ఞాతిక్రమా దభూత్।
త్రిశంకోరుపభోగాయ।
నద్యౌరపి న భూరపి॥ 21

నేలుచు నీలాటి యశస్స్వరూజములకు భాజనములగుచుందురు మాబోంట్లకు ముపదేశించువారముచూత్రమే; అయినను,

తే. గీ. సలుపు హిమరశ్మి యశరన్ని శాని శాతి।
రహితతుష్టుఁడయ్యెఁ గుముదాకర ప్రబోధ।
మునఁగ నిఁక భగవంతుఁ డన్యాబ్జసూతి।
యాగు వశిష్టుఁ డొనర్చునా నబ్బురంబె!

(పాఠాంతరము)

ఉ॥ పీ్రితిదలిర్చ నెప్పుడును వింతవికాసము మీఱఁ గైరవ
ప్రాతము నేలఁజాలు స్వకరప్రికరమ్ము కరమ్ము నిమ్ముచుక్
శీతకరుండు, శారదనిశీధిని పేరిటిసాగరాప్పునక్॥
పీతతుష్టుండుఁ బూర్ణుఁడయి వెల్గమునప్డికఁ జెప్ప నేటికిక్॥ 19

ఇంతియగాక,

చ॥ అగును నిరంతరోత్ప్రయము, యాజ్యుల రై తగుమీకులంబునా
సగరకృ తేష్టపూర్తమయి, సాగర మొప్పెడునాఁ బతాకయై
తగును భగీరథాభిదు నుదారచరిత్రకు వేల్పుటేఱనా,
నగణితమా త్రిలోకగురువైన వసిష్ఠు విశేష మేసుమీ!॥ 20

మరియు పెక్కులేల!

క॥ ఆకౌశికమునిఘనకృప
కాకరమైనను దిృశంకుననుభవమునకా।
నాకము, నీలోకమునుం।
గాకుండుట యితనియానఁ గడచుట నెగదా!॥ 21

ప్రతీహారీ—జయతు జయతు దేవః। దేవ! భగవాన్ కౌశికో
ద్వారమధ్యాస్తే।

దశ—(ససంభ్రమమ్) కిం। కౌశికః।

వామదేవః—అహ ముపైత్య శ్రౌతేన విధినా పురస్కృత్య
ప్రవేశ్యామి తపోనిధిమ్। (ఇతి ప్రతీహార్యాసహ నిష్క్రాంతః।)

దశ—(సహర్షమ్)

శ్లో॥ యఃక్షత్ర దేహం పరిశోష్య టంకై।
స్తపోమయైర్బ్రాహ్మణ ముచ్చకార।
పరోరజోభిః స్వగు రగాధః।
సగాధిపుత్రోఽపి గృహానుపైతి॥ 22

(తతః ప్రవిశతి వామదేవోపదిశ్యమానవర్త్మా విశ్వామిత్రః।)

విశ్వా—సఖే! వామదేవ! త్వమధునైవ వసిష్ఠాశ్రమాదాగతోఽసి।
కచ్చిత్కుశలీ తావదరుంధతీజానిః పతివ్రతామయేన
జ్యోతిషాసహచరితధర్మా తత్రభవాన్ మైత్రావరుణిః।

వామ—విశేషేణ పునరద్య యాజ్యకుల ముపతిష్ఠమానే
చిరంతనప్రణయిని కౌశికే।

విశ్వా—సఖే! వామదేవ! చిరేణ దశరథో ద్రష్టవ్య ఇతి
సర్వమనోరథానా ముపరివర్తామహే॥

వామ—(సవినయమ్) భగవన్! కుశికనందన! ధన్యః ఖల్వయం
రాజా సావిత్రో యమేవమనురుధ్యంతే భవంతోఽపి।

(ప్రవేశించి) ప్రతీహారి—దేవా! జయమగుఁగాక! పూజ్యులగు విశ్వామిత్రులు ద్వారమువద్దకు వచ్చియున్నవారు.

దశ—ఏమి? విశ్వామిత్రుఁడా!

(అని తొందఱగా లేచుచు ఇటు నటుఁ జూచుచున్నాఁడు)

వామ—నేను వెళ్ళి యాతపోనిధిని శ్రౌతవిధిచేఁ బురస్కరించుకొని వత్తును. (ప్రతీహారితోఁ గూడ వెళ్లును)

దశ—ఆహా! యెంతపున్నెము!

చ. తపములపేర మీరు నిశితంపుటులుల్ కొని, క్షత్రగాత్ర మే।
నిపుణుఁడు చెక్కిమిక్కిలి యనింద్యతరంబగు దీప్రవైప్రస।
ద్వపువునుఁ జేసె, నానుగుణభవ్యతరుఁడు, రజఃపరుండు బల్
విపులయశుండు గాధిజుఁడె! వే యిదె నాయిలుఁ సొచ్చివచ్చునే! 22

(తరువాత వామదేవుఁడు చూపు మార్గమున విశ్వామిత్రుఁడు ప్రవేశించును)

విశ్వా—మిత్ర! వామదేవ! నీవిప్పుడే వసిష్ఠాశ్రమమునుండి వచ్చితి నంటివి. అరుంధతి పేరితపోజ్యోతితోఁ గూడ ధర్మములు నాచరించుచుఁ బూజ్యుఁడైన వసిష్ఠమహర్షి కుశలముగ నున్నవాఁడు గదా?

వామ—విశేషించి యిప్పుడు! చిరకాలమిత్రుఁడైన కౌశికుఁడు యాజ్యునింటికి విచ్చేయుటవలన,

విశ్వా—వామదేవా! బహుకాలమునుండి దశరథుని జూడవేడుక యెల్లకోర్కెలకు మొట్టమొదటిదై గట్టిగ మనసునం బట్టియున్నది

వామ—(వినయముతో) ఆర్యా! కుశికనందనా! మీరిట్టి ప్రేమాతిశయమును గనుబరచుటచే నీరవికులతిలకమగు దశరథుఁడు ధన్యుఁడైనాఁడు

విశ్వా—సఖే ! ధన్య ఏవాయమ్ ।

శ్లో॥ నమన్నృపతి మండలీ మకుట చంద్రికా దుర్దిన ।
స్ఫురచ్చరణ పల్లవ ప్రతిపదో[illegible] పదా ।
అనేన ససృజే తరాం తురగమే[illegible] భూమి ।
త్తురంగఖుర చంద్రిక పరికర దంతురా మేదినీ ॥ 23

(పురోవలోక్య సహర్షమ్)

శ్లో॥ చిరాదక్ష్ణోర్జ్యాడ్యం శమయతి సమస్తాసురవధూ ।
కచాకృష్టిక్రీడా పరిసభ సుభగంభావుక భుజః ।
త్రిలోకీ జంఘాలోజ్జ్వల సహజ తేజా రఘుకుల ।
ప్రసూతిః సుత్రామ్ణో విజయ సహకృత్వా దశరథః॥ 24

సఖే, వామదేవ, ఇయమనేనపీయూష తుషార
సీకరాసారవర్షిణీ సుజన సంవాద కౌతుక మేఘలేఖా
పౌరస్త్యేనేవ మరుతా లోకనాథేన సహాస్రి శిఖరీ క్రియతే ।

వామ—భగవన్! అద్యఖలు దిలీపకుల కుశల కల్పలతా సహాం
కుర గ్రంథిభిరుద్భిద్యంతే కిసలయాని । యదత్ర భవానపి త్రిభు
వన సనాతన గురురేవ మస్మైనరేంద్రాయస్పృహయతి ।

(ఇతి పరిక్రామతః ।)

విశ్వా—నెచ్చెలీ! ఇతఁడెప్పుడును ధన్యుఁడే.

లయగ్రాహి॥

మ్రొక్కెడు నృపాలకుల చొక్కపు కిరీటములఁ।
జెక్కినమణిద్యుతులఁ బిక్కటిలు జ్యోత్స్నన్।
జక్కఁగ వహించి తళుకెక్కు పదపల్లవమె।
నిక్కపు భుజాబలము నెక్కుడుగఁ దెల్పన్।
మిక్కిలి జగద్విమతి కెక్కు హయమేధక్రతు।
లక్కజపులీలఁగను మక్కువ నొనర్పన్।
బెక్కులు గుఱాలు తమ డెక్కగుఱుతుల్ వఱల।
నొక్కియిల యాత్రయును ద్రొక్కియిడి యుంటన్॥ 23

(ఎదుటఁజూచి సంతోషముతో)

మ॥ సురవైరిప్రమదాకచగ్రహకలాశుంభన్మహాబాహుఁడ
క్షురకీర్త్యంచితుఁ డుజ్జ్వలత్రిజగతీజంఘాలతేజుండు, ని
ర్జరలోకేడ్జయమిత్రకుండు, మనువంశప్రోద్భవుండైన పం
క్తిరథుండద్దిరె! పెద్దకాలమునకున్ దృఙ్మాంద్యమున్ మాన్పెడున్ 24

ఆహా! అమృతరసబిందువులను జిందు నీసుజనసంవాదకౌతుకమను మేఘలేఖను తూర్పుగాలివలె నీలోకనాథుఁడు సహస్రశిఖరముల నందించు చున్నవాఁడు.

వామ—త్రిభువనసనాతనగురువులగు మీరిట్లీ నృపతిని జేర్చి మించుటచే నేఁడీదిలీపకుల పూర్వపుణ్యకల్పలత చిగుర్చు చున్నది.

(ఇట్లిరువురు నడచుచున్నారు.)

దశ—(సహర్ష సంభ్రమ మాసనాదుత్థాయ ఉపసృత్యచ)
భగవన్ । కుశికనందన । ఐక్ష్వాకః పంక్తిరథోభివాదయతే ।

విశ్వా—స్వస్తి భవతే సపరివారాయ ।
(ఇతి సర్వే యథోచిత ముపవిశన్తి)

దశ—(సప్రశ్రయమ్ భగవన్, విశ్వామిత్ర!
శ్లో॥ కచ్చిత్కాంతారభాజాం భవతి పరిభవః కోపిశౌవాపదోవా।
ప్రత్యూహేన క్రతూనాం నఖలు మఖభుజో భుంజతేవాహవీంషి।
కర్తుంవాకచ్చిదంతర్వసతి వసుమతీదక్షిణాః సప్తతన్తుః।
యత్సంప్రాప్తోసి కింవారఘుకుల తపసామీదృశోయం వివర్తః 25

విశ్వా—(విహస్య)
శ్లో॥ జనయతి త్వయి వీర దిశాంపతీ
నపిగృహాంగణమాత్ర కుటుంబినః।
రిపురితి శ్రుతిరేవ నవాస్తవీ
ప్రతిభయోన్నతి రస్తు కుతస్తునః॥ 26

అపిచ।

శ్లో॥ దత్తేంద్రాభయవిభ్రమాద్భుతభుజాసంభారగంభీరయా।
త్వద్వృత్త్యాశిథిలీకృతస్త్రిభువనత్రాణాయ నారాయణః।
అంతఃస్తోషతుషారసౌరభమయశ్వాసానిలాపూరణ।
ప్రాణోత్తుంగభుజంగతల్ప మధునా భద్రేణ నిద్రాయతే॥ 27

దశ—(హర్ష సంభ్రమములతో ముందుకు నడచి సమీపించి)
మహాత్మా! ఇక్ష్వాకువంశ్యుఁడగు పంక్తిరథుఁడు నమస్కరిం
పుచున్నాఁడు (నమస్కరించును)

విశ్వా—(వినయముగ) ఆర్యా! విశ్వామిత్రమునిసత్తమా!

మ॥ విపినావాసులా లేకనే మృగములో పీడించునో, లేక హ
వ్యపరుల్గారో మఖాశనుల్, సవనవిఘ్నావాప్తిచేఁ గాక కా
శ్యపిచేఁ గూర్తామఖంబెదే నొదవి తీవ్రై, కాదిదస్మత్కులా
ప్తపురాపుణ్యపురాశికిట్లగు పరీవర్తంబు పెక్కేటికిన్॥ 25

విశ్వా—(నవ్వి) రాజోత్తమా!

చ॥ నిరతమునుం గుటుంబములు నిర్భయలీల నిజాంగణమ్ములన్
స్థిరముగనుండు మేలుగనఁజేసి దిగీశులఁగూడఁ గాచునీ
యురుపరిపాలనం బెసఁగు చుండఁగ నెందును విఘ్నమైన లే
దరియనిమాకుఁ దత్ప్రతిభయంబిఁక నెట్లగునయ్య! యారయన్ 26

మరియును

చ॥ అలసురభర్తకైన నభయంబును జూపగనోపు నీ భుజా
బలమున శౌరి లోకపరిపాలనభారముదీఱి లోని పే
ఱెలమిని జల్లనై వలపులీనెడు నూర్పులగాలిఁ గ్రోలి బల్
బలుపును జూపు పాపదొరపాన్పున హాయిగఁజేయునిద్దురన్ 27

శా॥ దత్తేంద్రాభయదానదక్షిణభుజాత్తత్రాణతన్ మీరు నీ
వృత్తిన్ సంశిథిలీకృతాఖిలజగద్బృందావనుండై హృదం
చత్తోషాతిసుశీతసౌరభమయశ్వాసానిలాపూరణా
త్యుత్తుంగోరగశయ్య నిద్దుర హరి యొంతో హాయినిద్రించెడిన్ 27

దశ—(సవైలక్ష్యస్మితమ్) భగవన్, విశ్వామిత్ర!
అభ్యమిత్రీణస్య తత్రభవతః సునాసీరస్య
నాసీరపూరకేణ పదాతిపరమాణునా మయాపి
కదాచిదుద్ధృతం ధనుః తన్మ్లాయమలీక లోక
ప్రవాదో భవంతమ ప్యాప్యాయయతి।

విశ్వా—(సోత్ప్రాసస్మితమ్) సఖే,

శ్లో॥ త్రైలోక్యాభయలగ్నకేన భవతా వీరేణ విస్మారిత।
స్సజ్జీమూతముహూర్తమండనధనుఃపాండిత్య మాఖండలః।
కించాజస్రమఖార్పితేన హవిషా సంఫుల్లమాంసోల్లస।
త్సర్వాంగీణవలీవిలుప్తనయనవ్యూహః కథం వర్తతే॥ 28

వామ—మహారాజ. భో కాశ్యప, యథాహ భగవాన్ కౌశికః।
స్వయమనేకధా సుధర్మాయా మప్యక్షీకృత మహామునిబ్రవీమి।

శ్లో॥ త్వయ్యర్ధాసనభాజి కిన్నరగణోద్గీతై ర్భవద్విక్రమై।
రన్తఃసంభృతమత్సరోఽపి భగవా నాకారగుప్త్యా కృతీ।
ఉన్మీలద్భవదీయదక్షిణభుజారోమాంచవిద్వోచ్చ్వర।
ద్బాష్పైరేవ విలోచనై రభినయ త్యానంద మాఖండలః॥ 29

దశ—(సస్మితమ్) వామదేవ, త్వమపి భగవన్తం గాధినందన
మను ప్రవిష్టోఽసి ?—

శ్లో॥ ఏతస్మై సమరాంగణప్రణయినే తిష్టేకః ప్రజ్వల।
ద్దంభోళిద్యుతిమండలోద్భటభుజస్తంభాయ జంభారయే

దశ—(సిగ్గుతోఁగూడిన చిరునగవుతో) ఆర్యా!

శత్రుసంహారదక్షుఁడగు నాసునాశీరుని సేనాపూర్ణమాత్రమునకుగాఁ దీసికొనఁబడిన యొకసామాన్యపు కాలిబంటనగు నేనును నొకపరి విల్లెక్కు వెట్టితిని. అంత మాత్రమున లోకులూరక కల్పించిన గొప్పదనము మిమ్ముఁగూడ నానందపెట్టుచుండెఁగావచ్చును.

విశ్వా—(సోత్ప్రాసముగా) ఔనౌనది నేనెఱుఁగనిది కాదు,

చ॥ అరులకు నీవె లగ్నకుఁడవై కొంజనేలుచు నూట వింట, నే
ర్పఱి యని మింట మబ్బుతోఁడవంట జనింప నిలింపభర్త నీ
యురుమఖభవ్యహవ్యతతు లూరుచు సారెకుఁ జక్క మెక్కుమై
కరమురువై వళుల్ కనులు గప్పగ, ఱెప్పలె విప్పఁడెప్పుడున్॥ 28

వామ—(నవ్వి) భూలోకదేవేంద్రుఁడనఁదగు నో మహారాజా! కౌశికమహర్షి చెప్పినది యథార్థమే. నేనును బలుమారు దేవసభలోఁ జూచియున్నాను.

మ॥ దివి సర్థాసనవాసు విన్ సురలు గీర్తింపన్ మదిన్ గల్గు నీ
ర్ష్యావేశం గప్పి త్వదీయదక్షిణభుజాసంజాతరోమాంచవి
ద్ధవివృద్ధోచ్ఛలస్రువాటికణసంతానమ్ములం గ్రమ్మ చ
క్షువులంబట్టియె గట్టుమై నభినయించున్ శక్రుఁ డానందమున్॥ 29

దశ—(చిరునగవుతో) వామదేవా! నీవును విశ్వామిత్రమహర్షి నే యనుకరింపుచుంటివా! ఆలకింపుము.

చ॥ రణమునుగోరి ఘోరభిదురంబు కరంబునఁబట్టి నెట్టన
కణకణమండుచుండు బలు గాటవు టగ్గికణంబు లొల్కు, నీ

నిర్యద్భిర్బహిరేవ రోష దహన జ్యోతి స్ఫులింగైరివ।
స్వైరజ్యద్భిరపీక్షితైః సమతనో దాగ్నేయ మస్త్రంద్విషామ్॥ 30

విశ్వా—(సగౌరవం దశరథబాహూ మామృశన్)
రాజర్షే! వశిష్ఠ శిష్య!

శ్లో॥ సంవృత్తోఽయం యది తవభుజచ్ఛాయయాసంప్రతీందో
నిర్విఘ్నశ్రీరియమభినవా కీదృశీ తే ప్రశస్తిః
ఇక్ష్వాకూణాం లిఖితపఠితా స్వర్వధూగండపీఠ।
క్రీడాపత్రప్రకరమకరీపాంశుపాల్యంహి వృత్తిః 31

దశ—భగవన్; సర్వాద్భుతనిధే! భగవంత మనుగంతు ముక్తి
ప్రత్యుక్తి కయా కేవయమ్। ఏవంకిల త్రిశంకు సంకీర్తనోపా
ఖ్యానపారదృశ్వానః పౌరాణికాః కథయంతి।

శ్లో॥ త్రైసోత్కంపితిర్దశపరిషన్మౌళిమాణిక్యమాలా।
బాలాదిత్యప్రకరకిరణస్మేరపాదారవిందే।
ప్రాచీమేనాం భువనరచనామన్యథా నిర్మిమాణే।
శార్వణ్యోక్తిస్త్వయిరచిత వానంతరాయంమహేంద్రః॥ 32

(విహాస్య)

శ్లో॥ జవాదారాద్ధుం త్వాముపనమతి వర్గే దివిషదా!
మపవ్యస్తో మంద్రై రజనిరథహంసైః కమలభూః।
నియచ్ఛాభమోజిహ్వాం నతవ చరితేభ్యః కిముతతే।
సుధాసధ్రీచీనామతిపతతి వాచా మవసరః॥ 33

(అంజలింబధ్వా) భగవన్, ప్రసీద తావత్।

క్షణముల బారెవైరులులుర్కఁ జ్వలనాస్త్రముగాఁగ రోషభీ
షణత నెసంగు జంభరిపుసంగరరంగమెవండు దొర్కెడున్॥ 30

విశ్వా—(దశరథుని భుజముమీఁదఁ దట్టుచు)
వశిష్ఠ శిష్యుఁడవగు నోరాజర్షీ !

మ॥ అకలంకస్థిరలక్ష్మి నీభుజము చాయఁడాయునాయద్రి భే
దికనస్నేడిది మీకుఁగొత్తయశమే? తెల్లంబె యిక్ష్వాకుజా
తికి స్వర్గప్రమదాకపోలతలభిత్తిప్రస్ఫురత్కేలికా
మకరీపాలనవృత్తిప్రాసి పఠియింపంబడ్డదే, యెప్పుడున్॥ 31

దశ—సర్వాద్భుతావధీ! తపోనిధీ! మిమ్మువంటి రపత్తురములతోనైన
ననుసరింప మే మెంతవారము! త్రిశంకు చరిత్రముఁ బౌరా
ణికు లిట్లు చెప్పుచుందురు.

చ॥ అలుకవహించి తొంటిగతి కన్యగతిన్ జగతిన్ రచింపుచో।
బలువెరపొంది వేలుపులు భవ్యభవత్పదపద్మయుగ్మమున్।
విలసితవాళిసన్మణిరవిప్రభలన్ వికసింపఁజేయ, వే।
ల్పులదార దీనవాక్కులను మ్రొక్కక యాపని నాపనోపెనే॥ 32

(నవ్వి)

చ॥ అమరసమూహమెంతొ రయమారఁగనిగ్గులువంకఁజేరుచోఁ
గమలజు తేరు చాలవెనుకంబడె సంచలమందయానతన్।
విమలములౌ భవత్కథలు పెక్కులవన్నియు నెన్నుచున్న నీ
యమృతరసప్రసారకము లౌపలుకుల్ విన వేళమించెనున్॥ 33

(దోయిలిపట్టి) మహాత్మా! అనుగ్రహింపుము!

ఉత్తరోత్తరేషాం మహోత్సవానాం కదాచిదపి న తృప్యంతి పుంసాం హృదయాని యదియం త్వదుపస్థానసులభసంభావనాతిప్రసంగసంగీతనర్తకీ మే చిత్తవృత్తిర్నియోగానుగ్రహా యస్పృహయతి। అపిచ।

శ్లో॥ ఏతాభిస్తవకౌతుకోక్తిభిరపి త్రైవిద్యమూర్తేరివ ।
త్వష్టస్యామరశిల్పినా దినకృతో వచ్ఛేదవేదాక్షరైః ।
పూతాస్మ్యనయానుద్య యద్యపి శిరస్యాజ్ఞామపి స్యామహం ।
వోఢుం విష్టిరనర్ఘతా రవికులే కల్పాంతమున్మీలతు॥ 34

విశ్వా—ఐందుమతేయ! కిమన్యన్నియోజ్యమ్!

శ్లో॥ నిర్ముక్తశేషధవళై రచలేంద్రమాథ ।
సంక్షుబ్ధదుగ్ధమయసాగరగర్భగౌరైః ।
రాజన్నిదం బహుళపక్షదళన్మృగాంక ।
చ్ఛేదోజ్జ్వలైస్తవ యశోభిరశోభి విశ్వమ్ ॥ 35

పునరిదానీమపి॥

శ్లో॥ యశస్తోమానుచ్చై రుపచిను చకోరప్రణయినీ
రసజ్ఞా పాండిత్యచ్ఛిదురశశిధామభ్రమకరాన్
అపిత్వత్తేజోభిస్తమసిశమితే రక్షతుదిశా
మసౌయాత్రామైత్రీం నభసినితరా మంబరమణిః॥ 36

గ॥ కింతు కతిపయదివసానాయుధసద్ధ్రీచా రామభద్రేణ సన్నిహితవైతానక్రియాణామస్మాకమాశ్రమపదం సనాథీకరిష్యతే॥

అపిచ॥

ప॥ మధ్యేకృత్యఘనంధినోఽతిజలధిస్స్వైరంబుభిర్మేదినీం
హంతిస్వైః కిరణైస్తమిస్ర మరుణం కృత్వాంతరాళే రవిః
త్వం రామాంతరితశ్చ పాలయ నిజై రేవ ప్రతాపైః ప్రజా
మీదృక్కోఽపి పరోపకారసుహృదా మేవ స్వభావోఽహివః॥ 37

కించ॥

ప॥ దృష్టస్సానన్దసురవిజయో నాకినాంచక్రవర్తీ ।
మాత్స్యన్యాయః కథయతి యథా వారుణీ దండనీతిః।
పాతాళేంద్రా గహిభయ మథాస్త్యేవ నిత్యానుషక్తం।
తన్నః పుణ్యైరజని భవతా వీరరాజన్వతీ భూః॥ 38

దశ॥ సవిషాదం-స్వగ॥ కథమిదమస్మాకం సకలలోకశోకశం కూద్ధరణశీతళేభ్యః కౌశికపాదేభ్యో రామభద్రప్రవాసవైమనస్యము పృత్పత్స్యతే—దృష్టంవా నిశ్శేషామృతనిష్యందినీనా మిందుకిరణానాం దళీనాం కమలినీనిమీలన మాత్రకస్థానం — (విమృశ్య) శాగతిః— (ప్రకాశం)॥

ప॥ కూర్మరాజభుజగాధిపగోత్ర
గ్రావదిక్కరిభిరేకధురీణః
మాం ప్రసూయకథమన్యవిగీతో
హా పరార్థవిముఖో రఘువంశః॥ 39

విశ్వా॥ స్వగ॥ రాజర్షే మమకారోఽపి రాజపుత్రేషు రాజ్ఞా ముపలాలనక్లేశాయ కేవల ముపయోగస్తు ప్రజానామేవ యత్ తత్॥

చ॥ ఇల! కల మేఘుమధ్యనిడియుచ్చు నిజాంబులెవార్ధి సూర్యుడున్
బలుతమమాత్మదీప్తులనె వాఘనసూరునిమధ్యనిల్పి, మ
ర్త్యులనటునీసమర్థతనె బ్రోవుము రామునిమధ్యనుంచి, యనా
నలఘుపరోపకారపరులై తగుమీకిదినైజమేకదా!॥ 37

మరియు,

మ॥ అసురానీకజయుండె యల్లసురలోకాధీశ్వరుం డాప్రిచే
తను దండంపునినీతిరీతి నలమాత్స్యన్యాయమే తెల్పు, సా
ధ్వసదంబే యహిబాధ నెప్పుడును బాతాళం, బటుల్ గాక యీ
రస రాజన్యతియయ్యోసికెఁబడసిపీరా! పుణ్యసారాప్తిచేఁ॥ 38

దశ—(విషాదముతోఁ జనలో) లోకములశోకములనెల్ల నిర్మూలింపఁ
జాలు నీ కౌశికమహర్షి వలనను రామప్రవాసరూపకమైన
వైమనస్యము సంభవింపనున్నదేమి? అవును, సుధారసధారా
పూరములం జిల్కు చంద్రకిరణముల వలననైనను గమలినికి
నిమీలనము గలుగుచుండుటఁ జూచుచుంటిమిగదా! అకటా!
యిపుడేమిచేయుదును? (ప్రకాశముగ)

చ॥ చిలువలరేనితోఁ గమఠశేఖరుతోఁ ఘనదిగ్గజాళితోఁ ।
కులగిరిపాళితోఁ సరిగఁ గుంభిని నూనఁగఁ దానె చాలుచుఁ ।
బలుయశమంది యొప్పురఘువంశ మయో! ననుగాంచి నేటితోఁ
జులకదనంబు నొందెను నె! చూచుచునుండఁ బరార్ధహీనమై॥ 39

విశ్వా—రాచతపసీ! రాజులకుఁ బుత్త్రులందఱి మమకారము కేవ
లము నుపలాలన క్లేశమునకే, యుపయోగమునఁబ్రజలదే!

ప॥ కష్టా వేధవ్యధాకష్టో
సిత్యంచ వహానక్ష్మః।
శ్రవణానామలంకారః।
కపోలస్యతుకుండలం ॥ 40

దశ—సవినయోపరోధం గా॥ భగవన్ పరమనుగృహీతా వయ మేవ మత్రభవతాసంభావ్యమానాః కింతుపునరక్ష్యతాం త్రః క్షీరకం రక్ష్య మేవతోఽయమితి ప్రముగ్ధోఽస్మి ॥

విశ్వా—గా॥ విహస్య సఖే తత్రభవంతం మైత్రావరుణి మృషిం పురోధాయా చరితబ్రహ్మచర్యస్య ధనుర్వేదసంస్కారా స్త్వావదస్య భృశాశ్వప్రసాదా దస్మాస్వాయతంతే॥

దశ—(సవినయోపరోధం) భగవన్ను చ్ఛ్వసితమపి రఘురాజబీజానాంత్వదాయత్త మేవ కిముతకార్ముక విద్యాసంప్రదాయః శంకే సహస్రకిరణకులైకపక్షపాతే నైవ సహస్రపరివత్సరాన్ భగవంతం భృశాశ్వముపాసీనో దివ్యాస్త్రమంత్ర మధ్యగీష్టాః

విశ్వా—గా॥ అలంచ తేరామభద్రేపి బాలోఽయమితి సంభావనయా ద్యావాపృథివ్యో స్తిమిరతిరస్కారిణీం తరణికిరణుకరోపి నిజతేజసాతిరస్కరోతి

దశ—భగవన్ కుశికనందన కస్యతావత్సృశీతలినా జిహ్వయాత్వా మపి బ్రువాణమధరోత్తరేణ (అపవార్య) వామదేవ! ఏవమత్రభవాన్ కౌశికో బ్రవీతి॥

కం॥ కొండొక వేధవ్యథయు, న
ఖండపువహనశ్రమంబుఁ గర్ణములొందన్ ।
కుండలములఖండనతను ।
గండతలంబులె వహించుఁ గాదె! నృపాలా! 40

దశ—(వినయముతో నిర్బంధింపుచు) పూజ్యులైన మీరిట్లు మమ్ము బహూకరించుటచే ధన్యులమైనారము. కాని మా రాముఁడింకను నకృతాస్త్రుఁడగు పసికూనగానుంటచే నాకేమియును దోఁచకున్నది.

విశ్వా—(నవ్వి) మిత్రుఁడా! పూజ్యుఁడైన వశిష్ఠునిచే బ్రహ్మచర్యము నందియున్న యీతని ధనుర్వేదసంస్కారములు భృశాశ్వ ననుగ్రహమున మాయధీనములై యున్నవిగదా!

దశ—(వినయముతో నుపరోధింపుచు) ఆర్యా! కార్ముకసాంప్రదాయము మాత్రమేకాదు. రఘురాజబీజముల యుచ్ఛ్వాసము గూడ మీయధీనమే. రఘుకులపక్షపాతము చేతనే వేయు వత్సరములు భృశాశ్వును పాసించి దివ్యాస్త్రమంత్రాధ్యయన మొనర్చి యుందురని తలఁచెదను.

విశ్వా—రామభద్రుఁడు బాలుఁడని నీవు సందియమునొందఁ బని లేదు. తరణి యణుతరుండయ్యును దన తేజమున భువికిం దివికిం బన్నియున్న దట్టమగు చీకటి తెఱను దెరలించుచుండలేదే!

దశ—మహాత్మా! అట్లుకానిమ్ము. నీవు కోరుటయు మేము లేదనుటయునా? అట్లు చెప్పుటకు సాహసించునంతటి తెలివికనాలుక యేటికైననుండునా? (చేచాటుగా, వామదేవునితో) వామదేవా! కౌశికుఁడీలాగున నడుగుచున్నాఁడు!

వామ—రాజర్షే ! కిను త్రిప్రష్టవ్యావయ

ప॥ కౌశికోఽర్థీ భవాన్దాతా
రక్షణీయో మహాన్ క్రతుః
రక్షితా రామ భద్రశ్చ
దనుమన్యామహేవయం॥

అపిచ,

ప॥ జగతీభార ఖిన్నానాం
విశ్రామో భవతామయం
యదృథా కామసంప్రాప్తి
ప్రీతార్థిముఖదర్శనం॥

కించ విశేషేణచ,

ప॥ పూరయితుమర్థి కామాన్
మైత్రావరుణేన గోత్రగురుణా తే
సందిశ్యతా సందిష్ట
స్సమాధి దృష్టస్సఏవార్థః॥

దశ—ఏవమేతత్,

ప॥ ధ్యానమయదృష్టిపాత
ప్రముషితకాలాధ్వవిప్రకర్షేషు
విషయేషు నైష్ఠికానాం
సర్వపథీనా మతిఃక్రమతే॥

విమృశ్య,

వామ—రాజోత్తమా! ఇంక నన్నడుగవలసినదేమున్నది ?

చ॥ అడుగునతండు కౌశికమహాముని రాజట! క్షత్రియుఁడుగా
నిడియెడివాఁడవీవట! యహీనమఖంబు సురక్షితంబుగాఁ
బడునట! పూనిదాని పరిపాలనచేయునతండు రామభ
ద్రుఁడెయట! సంతసింపక విరోధమొనర్తువె? మేలు దీనికిన్ 41

మరియు,

కం॥ తగఁగోర్కెఁదీర్చి ప్రీతుం
డగునర్థి మొగంబు చూడనయ్యెను నేనిన్ ।
జగతీభర పరఖిన్నుల ।
రగుమీకిది విశ్రమమ్ము నగుఁజుమ్మ! నృపా! 42

మరియు విశేషించి,

కం॥ ముందుగ సర్గులకోరిక ।
లందించుమటంచు నస్మదాచార్యుఁడు, ప్రీ ।
తిందగ నాచేననిచిన
సందేశంబిదె, నృపాల! సందియమేలా ? 43

దశ—అగునాలాగుననే,

కం॥ ధ్యానమున దృష్టి కలిమిం ।
బూని నిరాఘాటవృత్తిఁబొల్చును వెస నెల ।
దేనియు నెప్పుడేనియునగు ।
వానింబొడగంద్రు నిష్ఠఁబడయు మహాత్ముల్ ॥ 44

(విమర్శించుకొని)

ప॥ క్రియాణాం రక్షాయైదశరథముపాస్థాయవిముఖే ।
మునౌవిశ్వామిత్రే భగవతిగతే సంప్రతిగృహాన్ ।
తపోలేశక్లేశా దుపశమితవిఘ్న ప్రతిభయే ।
ప్రవృత్తేవాయజ్ఞే రఘుకులకథైవా స్తమయతే ॥ 45

(మునింప్రతి) జగద్గురో గాధినందన,

ప॥ త్వంచదీక్షిష్యమాణో మే
రామభద్రం ప్రతీక్షసే
తన్నఃపతివ్రతావృత్తి
మియంచరతి మేదినీ॥ 46

(నేపథ్యాభిముఖ మవలోక్య) కః కోఽత్ర భోః

(ప్రవిశ్య దౌవారికః) కిమాజ్ఞాపయతి దేవః

దశ—ఆహూయతాం రామభద్రః

వామ—లక్ష్మణశ్చ

దశ—(సస్మితం) గ॥ పృథక్ప్రయత్నాపేక్షీ నాయమర్థః నఖలు
ప్రకాశమంతరేణ తుహినభానురుజ్జిహీతే

(దౌవారికో నిష్క్రాంతః)

(తతః ప్రవిశతో రామలక్ష్మణౌ)

రామః—(సహర్షస్మితం)

ప॥ సురాధీశ క్రోధా జ్జగదపరధాకర్తుమపరే
పురాణబ్రహ్మాణో భువనపితర స్సప్తచకృతాః
ధృతాస్తుష్టేనామీబహిరపిచ వైశ్వానరపథా
త్కథాపౌరాణీయచ్చరితమితి హాస్మప్రథయతి॥ 47

శా॥ శశ్వత్త్రేతిన హీనయజ్ఞములకున్ సంరక్షగావింప బల్ ।
విశ్వాసంబునఁగోరియున్ దశరథోర్వీనాథుచేరిక్తుఁడౌ ।
విశ్వామిత్రుని దత్తపాలవమె నిర్విఘ్నాధ్వరుం జేయుచో ।
విశ్వంబుదిక రాఘవాన్వయకథావిస్ఫూర్తి వర్తించునే? 45

(మునితో) జగద్గురూ! గాధినందనా!

మ॥ మరియుం జెప్పఁగలు వాక్యములేమిటికిఁకన్ మా రామభద్రుండు కా
పరిగానీ వేదో దేవతావ్రతముసల్పన్ మానసంబందుఁ ద।
త్పరతన్ జెందెదవేని మాధరణికున్ బంతానదానుంగకున్
బరమంబౌ పతిదేవతావ్రతము సల్పన్ గోరెమున్ మా మొడన్॥ 46

(తెరవంకఁజూచి) ఎవఁడురా? అక్కడ?

ద్వారికుఁడు—(ప్రవేశించి) దేవా! ఏమి సెలవు?

దశ—రామభద్రుని తీసికొనిరమ్ము!

వామ—లక్ష్మణునిగూడను!

దశ—(చిరునగవుతో) దానికి వేరు యత్నమక్కఱలేదు. చంద్రుఁడు
ప్రకాశమును విడచియుండడుగదా!

(ద్వారికుఁడు వెళ్లును.)

తరువాత రామ లక్ష్మణులు ప్రవేశింతురు)

రాము—(సంతోషముతో)

ఉ॥ వేలుపుజేనిపై నలిగి వేఱుగతిన్ జగతిన్ రచింపుచో ।
వేలుపు లార్య! మానుఁడని వేడెను వేళకె ధాత్రసప్తకం ।
బోలిసృజించియుంచె మహిమోన్నతినంచుఁ బురాణమెంచునా।
మేలివ్రతాలపేటియగు మేటికి మాయుపచారమేటికో!॥ 47

గ॥ కథంసోపి భగవానస్మాభిరుపచరిష్యత (ఇతిపరిక్రామన్ పురోవలోక్యహర్షాతిశయం నిరూపయన్) నూనం వినయ విస్రమ్యో తాత వామదేవయోః తృతీయా ప్రశాంత పావనీయ మాకృతిస్సభగవాన్ విశ్వామిత్రో భవిష్యతి॥

లక్ష్మణః—(సాశ్చర్యస్మితం) ఆర్య!

ప॥ అయమయమిదానీం కృశప్రశమ విశ్వసనీయతను
ర్భువన భయంకరీః కథమదత్త రుషోపిమునిః
స్థితమిద మేవవా మృదుమనోజ్ఞ తుషారతమా
స్తమసిసతిజ్వలంతిసహస్రైవ సుహశామధయః॥ 48

రామః—వత్స! లక్ష్మణ! ఏవం దురవగాహ గంభీర చరితాశ్శ్రియం తే మహాంతః

అపిచ,

ప॥ వ్రతవిహితకరీభిరప్సరోభి
స్సహజగదస్య నిగృహ్ణతో గృణంతి
సమదమరశిరః కిరీటరోచి
ర్ముకులితరోమత మాంసి చేష్టితాని॥ 49

వామదేవః—(దృష్ట్వాసహర్షం) కథమాగతో రామభద్రః (మునిం ప్రతి) భగవన్॥

ప॥ బ్రహ్మజ్యోతిర్వివర్తస్య
చతుర్థాదేహయోగినః!
ఋష్యశృంగ చరోరంశః
ప్రథమోయం మహాభుజః॥ 50

(ఇట్లు నడచుచు సంతోషాతిశయములతో సరూపించుచు) ఇదిగో నాన్నగారును, వామదేవుఁడు గారును, ముక్కాలి వినయావనమ్రులై యుండ నెంతయు శాంతమూర్తియై యొప్పు నమ్మాడవ యతఁడమ్మహామునియకావచ్చును.

లక్ష్మ—(అబ్బురముతోఁగూడిన చిరునవ్వుతో) అన్నయ్యగారూ!

ఉ॥ వింతగు నింతశాంతరస విశ్వసనీయతనుర్ఘ ఘునున్మునిన్।
దొంతరగాజగాల్పుఁణకి తొణ్కెడు కిన్కలునెట్టువట్టె? నా।
సంతతమెంతొ మార్దవమెసంగు సుశైత్యనిధుల్ మహౌషధుల్।
సుంతతమంబుఁదోవవడి చూపుచుమండవె ? చండదీప్తులన్॥ 48

రామ—లక్ష్మణా! దురవగాహములైన గంభీరచరితములు గల యీ లాటిమహాత్ములెంతయు నద్భుత చర్యలుగలిగియలరుచుందురు మఱియును,

చ॥ సతతముఁ దెల్పుచుండుదురు సద్వ్రతనిష్ఠుక్రౌసుద్ధతాష్వరః।
పవిత్రతులపొంగడంగ దివిభస్మముసేయగడంగియున్ నమ
ద్దితిజసపత్నవర్గాళిమణిదీప్తుల తాకుచలోకభీకరా।
తతనిజరుద్రమంబఱిమిదంపడు నిమ్మునిచేష్టితమ్ములన్॥ 49

వామ—(చూచిసంతోషముతో) అదుగో! రామభద్రుఁడు వచ్చినాఁడు. (మునితో)

చ॥ ఘనుఁడగు ఋష్యశృంగముని కల్పనచేసిన యద్భుతాధ్వరం।
బున నలుమేనులెంతయును బొల్పునుగాంచి యొసంగునట్లుగా।
జనిఁగను బ్రహ్మతేజపులసద్ఘన సత్పరిణామచుంచు నీ।
యనఘగుణౌఘశాలి తొలియంశమునుమ్మ! మునీంద్రచంద్రమా॥ 50

విశ్వా—గ॥ (సహర్షసంభ్రమమవలోక్య) వామదేవకిముచ్యతే॥
ఆరణ్యకేషుప్రకృష్ట తమునికమపి బ్రాహ్మణ్యమృష్యశృంగస్య
నకేవలమమునా వత్సేన బ్రహ్మర్షిర్విభండకః పుత్రివతాం
ధురమారోపితః రాజర్షిర్దశరథోపి।

వామ—భగవన్నేవమేవ॥

విశ్వా—వామదేవం ప్రతి

ప॥ యేమైత్రావరుణిః పురోహితవతోవంశే మనోర్జజ్ఞిరే।
తాస్తావై నయికీః క్రియావిదధి రేయేషాంతుయుష్మాదృశః।
తేషామంచలమేష తే దశరథస్సంప్రత్యమీయోపున।
జాతాస్తేధ్రువమృశ్యశృంగతపసా మైశ్వర్యమిక్ష్వాకవః॥ 51

(రామ లక్ష్మణా వుపసర్పతః॥)

రామ—వత్సే భగవానశేష భువన మహనీయో మహామునిః
ప్రణమ్యతాం.

(రామ లక్ష్మణావుపసృత్య)-భగవన్ విశ్వామిత్ర సావిత్రి రామ
లక్ష్మణా వభివాదయేతే।

విశ్వా—గ॥ వత్సా వాయుష్మంతౌ భూయాస్తా (మితి భుజాభ్యాం
పరిగృహ్య సరోమాంచంనిర్వర్ణ్య-సబహుమానం॥)

విశ్వా—(సంతోష సంభ్రమములతోఁ జూచి) వామదేవా! చెప్పెడి దేమి? వనవాసులందఱియందును నీ ఋష్యశృంగమహర్షి దగు బ్రాహ్మణ్యము మిగుల శ్రేష్ఠతరమైనది కదా! యీ తనివలన కేవలమును నా బ్రహ్మర్షియగు విభండకుఁడు మాత్రమే కాక రాజర్షియగు నీదశరథుఁడుఁ గూడఁ బుత్రవంతులలో నగ్రేసరుఁడైనాఁడు.

వామ—ఆర్యా! అగునది నిశ్చయమే.

విశ్వా—వామదేవా!

చ॥ గురుఁడు వసిష్ఠుఁడౌ పనుని గోత్రమునందగి మిమ్ముఁబోటులే
ర్పరచిన సద్విధుల్ గొనిన వారలలోఁ జదివాఁడు మీకుఁ బా
క్త్రిరథుఁడె; పైనిటఁ బోడమి తేజము గాంచఁగనున్న వారలె
ల్లరునల ఋష్యశృంగుప్రబల వ్రతసంపద పెంపనఁ జరున్॥ 51

(రామ లక్ష్మణులు సమీపింతురు.)

వామ—బాలులారా! ఎల్లలోకములకు వందనీయుఁడగు నీమహర్షికి నమస్కరింపుఁడు.

రామలక్ష్మణులు—(సమీపించి) మహాత్మా! విశ్వామిత్రా! రవివంశజులగు రామ లక్ష్మణులు నమస్కరింపుచున్నారు.

విశ్వా—చిన్నికొమరులారా! దీర్ఘాయువునంది పెంపొందుదురు గాక! (భుజములతోఁ గౌఁగలించుకొని) (పులకాంకురములతో బహూకరింపుచు రామునుద్దేశించి) (తనలో)

స్వ। ప॥ వసిష్ఠోక్తైస్సూక్తైర్దధతిజగతామాభ్యుదయికీం
ధురంసంప్రత్యేతే దినకరకులీనాః క్షితిభుజః
గృహేయేషాం రామాదిభిరపికలాభిశ్చతసృభిః
స్వయందేవోఽలక్ష్మీస్తనకుతుకచారీ విజయతే॥ 52

కించ,

ప॥ త్వంతాన్‌స్తాన్‌స్స్మృతవాన్నృచోదశశిరయాస్త్వత్ప్రీతయే యజ్వభిః
స్వాహాకారముపాహితం హవిరపి త్రేతాగ్నిరాచామతి
త్వాంక్షీరోదజలేశయం క్రతులిహః పృథ్వీమవాతీతర
న్నుద్వృత్తాద్దశకంధరప్రభృతయో నిగ్రాహితారస్త్వయా॥ 53

వామ—సస్మితం వత్సావయమత్రభవాన్ భవంతౌ నేతుమాగతః

రామలక్ష్మణౌ—యదభిరుచితం భవతే తాతపాదాయచ।

ఉ॥ శ్రీరమణీ సదామొదనుఁజేర్చి ముదంబుధిఁ దేలు వేలుపే
పేరలయుంట రామముఖవిశ్రుతనామ కళాచతుష్టయుం
బై రహిమీఱె, నీరవికులాగ్రణులింక వసిష్ఠసూక్తులన్
భారముఁబూని లోకముల బాధలడంచుతుగదా! ముదంబునన్॥ 52

ఇంతియకాక,

సీ॥ నీవేకదా! వేడ్క నెగడనీరైదంగ
ములనొప్పుచుంను రుక్కులదలంతు।
నీకైకదా! యజ్వలోకంబుమోదంబు
దగవేల్చుహవ్యముల్ బాల్చునగ్ని।
నిన్నేకదా! పాలమున్నీటిలోనుండి
యిలకుడిగ్గఁజేసి రెల్ల సురలు!।
నీచేగదా! యింక నిగ్రహింపంబడఁ
గలరు రావణముఖ్య ఖలసురారు।

తే॥ గీ॥ లకట! నిను మానవునిగాఁగ ననుదినమ్ము।
దలఁచుచుందురెఱుంగక ధరణి నరులు।
మహితగుణములపోవ! సేమములతావ!
మాననీయప్రభావ! మహానుభావ!॥ 53

వామ—(చిరునవ్వుతో) వత్సలారా! ఇన్ముహర్షి మిమ్ముఁదోడ్కొని
పోవచ్చినాఁడు.

రామలక్ష్మణులు—నాన్నగారును మీరు నానతిచ్చిన నభ్యంతర
మేమున్నది?

దశ—తౌ సస్నేహమాదాయ కౌశిక ఇత్యర్ధోక్తే మనస్యుత్పీడనిగృహ్య
మాణ కంఠో వామదేవస్య ముఖమీక్షతే॥

వామ—ఇమౌ తే రామలక్ష్మణావిత్యర్పయతి
(విశ్వామిత్రః సాదరం ప్రతిగృహ్ణాతి) (నేపథ్యే శంఖధ్వనిః)

వామ—(నిమిత్తమను మోదయమానో దశరథముల్లాసయతి.)

(పునర్నేపథ్యే॥) వైతాళికః॥ సుఖాయ మాధ్యందినీ సంధ్యా
భవతు దేవస్య॥ సంప్రతిహి,

ప॥ కిరతిమిహిరే విష్వద్రీచః కరానతివామనీ
స్థలకమఠవద్దేహచ్ఛాయా జనస్య విచేష్టతే
వనగజముఖోత్క్షిప్తైరాప్యైరపిత్రిసరేణుభి
శ్శిశిరమసృణా మేణాః కచ్ఛస్థలీమధిశేరతే॥ 54

అపిచేదానీం॥ గ॥ పటీరతరుకోటరమధ్యమధ్యాసీనాః॥
ప॥ ప్రత్యక్షరస్రుతసుధారసనిర్వహాభి
రాశీర్భిరభ్యధికభూషితభోగభాజః
గాయంతికంచుకవినిర్గళిత రోమహర్ష
స్వేదోర్మయస్తవగుణాన్ నురగేంద్రకన్యాః॥ 55

విశ్వామిత్రః—సఖే! దశరథ! ప్రియమపితథ్యమాహ వైతాళికః

ప॥ మందోద్ధూతైశ్శిరోభిర్మణిపరగురుభిః పౌఢరోమాంచదండ
స్తాయన్నిర్మోకసంధిప్రసరదవిగళత్సూక్ష్మస్వేదపూరాః

దశ—(వారినిరువురను స్నేహముతోనందుకొని కౌశికునితో) ముని
వర్యా! (ఇట్లనవలుకుచు దగ్గుత్తికతోఁ బలుకలేక వామదేవుని
మోమువంకఁజూచు చున్నాఁడు.)

వామ—మహాత్మా! ఇదిగో! మీరామలక్ష్మణులు (ఇచ్చుచున్నాఁడు)

విశ్వా—(సాదరముగాఁ బ్రీతిగ్రహించుచున్నాఁడు)

(తెరలో శంఖధ్వని).

వామ—(శుభశకునమునకు సంతసించుచు)

(దశరథుని సంతోషపెట్టుచున్నాఁడు.)

(మరల తెరలో వైతాళికుఁడు) మాధ్యందినసంధ్య దేవరకు
సుఖమును గలిగించుఁగాక. ఇపుడు

తే॥ గీ॥ నట్టనడిమింట రవియుండఁ బొట్టిదగుచు।
మెట్టతాఁ బేటి వలెనీడ మేనిసీడ।
వనకరులు నోటితుంపురుల్ వరపఁజలువ।
నెనయునను బచ్చికలఁబండుకొనను లేళ్లు॥ 54

మఱియు, నిపుడు చందనతరుబ్రాంతకోటరంబులఁజేరి,

తే॥ గీ॥ అక్కరములెల్ల నమృతేమల్ గ్రక్కవిసము।
దక్కకోరలు పడగలఁ జక్కవరలఁ।
బోరలఁబుల్కలఁ జెమ్మటల్ పారయనురగ।
బాలికలు నీదుగుణములఁ బాడుచుండ్రి॥ 55

విశ్వా—మిత్రమా! దశరథా! వైతాళికుఁడు ప్రియమునకుఁ జెప్పు
చున్నను, అది యథార్థమేసుమీ!

సీ॥ ఉరుపులోంతనాల బరువులోనొదల
లొక్కింతమెల్లగా నూఁగుచుండ।

జిహ్వాయుగ్మాభిపూర్ణానన విషమసముద్గీర్ణ వర్ణాభిరామం
వేలాశైలాంకభాజో భుజగయువతయస్త్వద్గుణానుగ్గృణంతి॥ 56

దశ — స వై లక్ష్యస్మితమధోముఖస్తిష్ఠతి॥

విశ్వామిత్రః రాజర్షే! ప్రత్యాసీదతి దీక్షాప్రవేశకాలః — తదే
వంవిధ మధురగోష్ఠీభంగనిష్ఠురాణాం ప్రథమే వయంతా
వద్భవితు మిచ్ఛామః॥

దశ — గ॥ (రామలక్ష్మణా వవలోక్య) (బాష్పభరతరంగితలోచనో
మునింప్రతి) భగవన్నిత్యర్ధోక్తే వాక్ స్తంభం నాటయతి॥

వామదేవః — (ససంభ్రమం) భగవన్ కుశికనందన! సాధయ శివాస్తే
పంథానో వత్సయోశ్చ రామలక్ష్మణయో (రిత్యుత్థాయ సర్వే
యథోచితమాచరంతి॥)

విశ్వా — ఏవమాస్యతాం భవద్భిరితి (రాజపుత్రాభ్యా మనుగమ్య
మానో నిష్క్రాంతః)॥

దశ — గ॥ (దీర్ఘముష్ణంచనిశ్వస్య) వామదేవ! నూనమిదానీ మస్మానివ
భగవంతమపి కౌశికమకారణవత్సలం వత్సలయతి వత్సో రామ
భద్రః॥

మేఁగగుర్పాటు నాటికంచుకసంఘ
లందుఁబుట్టియుఁ జాలునందకుండు।
బలుహర్ష పుంజెమ్మటల పూరములుమీఱఁ
గడకొండలందుండు కలికిచిలువ।
చెలువలుచెలువంబు వెలయఁగాఁబలుచనో
నిరునాలుకలకల్మి నెనయునోళ్ల।
తే॥ గీ॥ నక్కరంబుల యసమత్వఫక్కిదోఁప।
నవియునివియును బెనఁగొనియల్లుకొనఁగ।
నొక్కమారుగ నిరుగీతు లుగ్గడించి।
పాడుదురుహాళి, నీమేలిపటుగుణాళి! ॥ 56

దశ—(సిగ్గుతోఁగూడిన చిరునగవుతోఁ దలవంచుకొనుచున్నాఁడు)

విశ్వా—రాజర్షి! దీక్ష పూనవలసిన సమయము సమీపించుటచేత నీలాటి మధురమైన సద్గోష్ఠికి భంగముకల్గించు కఠినులలో మేమే మొదటివారము కావలసివచ్చినది.

దశ—(రామలక్ష్మణులనుజూచి కన్నీరుగ్రమ్మఁగా, మునితో) ఆర్యా
(ఇట్లరపలుకుతో వాక్స్తంభనమును బొందును)

వామ—(తొట్రుపాటుతో) అయ్యా! కుశికనందనా! నీకును రామలక్ష్మణులకును మేలగుఁగాక!
(అందఱును లేచి యథోచితముగా నిలచియుందురు.)

విశ్వా—సరే! మీరుండుఁడు! (రామలక్ష్మణులతోఁగూడ వెళ్లును.)

దశ—(నిట్టూర్పుబుచ్చుచు) వామదేవా! రామభద్రుఁడు నిజముగ మనకుఁబలెనే యకారణవత్సలుఁడగు నాకౌశికునకుఁగూడఁ బ్రేమాస్పదుఁడైనాఁడు. కాని,

ప॥ కశ్చిదస్మద్వియోగార్తిః
దుఃఖీ దుఃఖాకరిష్యతి
అపూర్వవిషయాలోక
సుఖీ వా సుఖయిష్యతి॥ 57

వామ — రాజర్షేర్వయం కౌశికో వేతి కృపునరేష కల్యాణభాగో
రామభద్ర మాధుర్యస్యపశ్య॥

ప॥ యదిందోరన్వేతి వ్యసన ముదయం వా సిధిరపా
ముపాధి స్తత్రాయంజయతిజనికతుర్ణః ప్రకృతితా
అయంకస్సంబంధో యదనుహరతే తస్య కుముదం
విశుద్ధాశుద్ధానాంధ్రువమనభిసంధిః ప్రణయినః॥ 58

దశ — విమృశ్య ఏవమేతత్,

ప॥ రత్నాకరోజనయితా సహజశ్చ వర్గః
కింకృత్యతామమృతకౌస్తుభ పారిజాతాః
కింత్వైరచింత్యమిహ తత్పువరస్యదేవ
తత్త్వాంతరంకుముదబంధురయంయదిందుః॥ 59

గ॥ పురోవలోక్య కథం లోచనపథ మతిక్రాంతస్స రామలక్ష్మ
ణో భగవాన్ తద్వయమపి వత్సప్రవాసదుర్మనసం దశ్రథం కోసలే
శ్వరదుహితర ముపేత్య దేవీం సాంత్వయామః॥ ... ... *

ఇతి నిష్క్రాంతాస్సర్వే—ప్రథమోఽంకః.

కం॥ మనల నెడఁబాయుకతమునఁ ।
బెనువగవును బూని మునిని విసివించునో ? ముఁ
గనని విషయములఁ గనుఁగొని ।
ఘనసౌఖ్యముఁబూని సుఖముకలిగించెదునో ?॥ 57

వామ—రాజర్షి పుంగవా! రామభద్రుని మంచితనమునకు మనము
నియుఁ గౌశికుఁడనియు భేదమేమి ? చూడుము !

మ॥ జనికర్తృత్వము కారణంబగుట నాసందర్భింబనన్ జాద్రిపెం
పునకస్తంగతికుబ్బుసుద్రిక్కులను దెల్పున్నాయమాఁగా కిదే
యనుబంధంబలక్షైరవంబు నటులేయాచుండెడున్ గాన నెం
దునువిశ్వామిత్రుహితుల్ నిజంబుగ విశుద్ధుల్ శుద్ధులందెంతయున్॥58

దశ—(విమర్శించి) అగును నిజమే.

కం॥ జనకుఁడు రత్నాకరుఁడట !
యను జన్మముల న్మృతకౌస్తుభాద్యములట ! మై
నను జంద్రుఁగుముదబంధుం ।
డనుటకచింత్యమెదో కారణాంతరముండున్॥ 59

(ఎదుటఁజూచి) ఏమీ ! రామలక్ష్మణులతోఁగూడ సమ్ముని
వరుఁడు కన్నొరఁగి దూరమరిగినాఁడు ! కావున మనమును నంతిపురి
కేగి బాలురమెడబాటునకు మిగుల మదికలగియుండు కౌసలపుత్రి
యగు దేవి ననునయింపుదము. రమ్ము !

(ఇట్లాదరును వెళ్లుదురు.)

(ఇది ప్రథమాంకము)

సంపూర్ణము.

అనర్ఘరాఘవే

—ద్వితీయోఽంకః—

(తతః ప్రవిశతి యజమాన శిష్యః)

శిష్యః—అయే! ప్రభాతప్రాయైవ రజనీ! తథాహి

శ్లో॥ తమోభిః పీయన్తే గతవయసి పీయూషవపుషి ।
జ్వలిష్యన్మార్తాండోపలపటలధూమైరివ దిశః ।
సరోజానాం కర్షన్నళిమయమయస్కాంతమణివత్ ।
క్షణాదన్తః శల్యం తపతి పతిరద్యాపి నరుచామ్ ॥ 1

అపి చ,

శ్లో॥ జాతాః పక్వపలాండుపాండుమధురచ్ఛాయా కిరస్తారకాః ।
ప్రాచీమంకురయంతి కాఞ్చనరుచో రాజీవ జీవాతవః ।
లూతాతన్తువితానవర్తులమితో బింబందధచ్చుంబతి ।
ప్రాతఃప్రోషితరోచి రంబరతలాదస్తాచలం చంద్రమాః ॥ 2

(సర్వతోఽవలక్య చ)

అనర్ఘరాఘవము

— ద్వితీయాంకము —

(తరువాత దర్భలుపట్టుకొని యజమాని శిష్యుఁడు ప్రవేశించి యెదుటఁజూచి)

ఔరా! రాతిరి తెల్లవారవచ్చినదే! అదిగో!

ఉ॥ ఎంతయు వాసివాసెశశి యెల్లెడనల్లను మాడనుండుభా
స్వంతుశిలాళిగ్రిక్కఁబొగ చాట్పునఁజీఁకటిపెంపు, పద్మినీ
కాంతుఁడు కంజగర్భగతగాఢతరాళి శరాళినయ్యాయ
స్కాంతములాగులాగునవెసన్ వెడలింపజనింపఁడొకనున్॥ 1

(పాఠాంతరము)—

ఉ॥ ఎంతయుఁబెంపువాసె రజనీశుఁడు; చీఁకటి, మాడనుండుభా
స్వంతుశిలాళిగ్రిక్కఁ బొగచాడ్పున దిక్కులఁగప్పె; నబ్జినీ
కాంతుఁడు కంజగర్భములఁగల్గు నళివ్రజరాళి, నయ్యాయ
స్కాంతశిలంబలెంగడు వెసన్వెడలింపుచుఁ దోఁచెడిఁకనుఁ॥ 1

శా॥ చుక్కల్ పక్వపలాండుపాండురతరాంశుల్ గ్రక్కనన్ బాఁచెఁబెం
పెక్కన్ దమ్మికిజీవనౌషధములౌనే వేరుమల్ స్వాంశువుల్
గ్రుక్కన్ గుంద్రవిసాలెపట్టువడువై సొంపేఁకుబింబానసీ
చుక్కెఁ వేకువనింగినుండి శశియు స్తగ్రావమున్ జేరెడుఁ॥ 2

—(అంతటను గలయఁజూచి)—

ప॥ దిగ్మండలీ మకుటమండనపద్మరాగ
రత్నాంకురేకిరణ మాలినిగర్భితేపి
సౌఖప్రసుప్తిక మధువ్రతచక్రవాళ
వాచాలపంకజవనీ సరసాస్సరస్యాః॥ 3

అపిచ,

ప॥ ప్రాచీవిభ్రమకర్ణికాః కమలినీసంవర్తికాస్సంప్రతి
ద్యోతిష్ఠరమణీయమంబరమణేర్ద్యాన్య ముచ్చైరం తేరుచః
స్తోకోచ్ఛ్వాసముపేత్యముత్సుక తయాసంభూయకోశాద్బహి
ర్నిష్క్రామద్భ్రమరౌఘసంభ్రమవశాదంభోజముజ్జృంభతే॥ 4

అపిచ,

ప॥ ఏకద్విత్రిచతుఃక్రమేణ గణనామేషామివాస్తం యతాం
కుర్వాణాస్సమకోచయద్దశ శతాన్యంభోజసంవర్తికాః
భూయోపిక్రమశః ప్రసారయతి తాః సంప్రత్యమూనుద్యత
స్సంఖ్యాతుంసకుతూహాలేవ నళినీభానోస్సహస్రంకరాన్॥ 5

కించ,

ప॥ ప్రత్యాసన్నసురేంద్రసింధుర శిరస్సిందూరసాంద్రారుణా
యత్తేజస్త్రిసరేణవోపియదితః ప్రాచీనమాసన్వతే
శంకేసంప్రతియావదభ్యుదయతే తత్త్వష్టృటంకోన్మృజా
రజ్యద్బింబరజశ్ఛటావలయితో దేవ స్త్విషామీశ్వరః॥ 6

పురోవలోక్య,

గ॥ కథమిద ముదయాచల చూళామాణిక్య మర్కమండల మద్యాపి నవిహాయస్స్థల మలంకరోతి — తదస్మద్గురోర్వితాయమాన

మ॥ సకలాశాపటలీశిరోమకుట భాస్వద్రత్నపున్మాల్క్య, యు
ష్ణకరుండింకను గర్భితుండయి యుండన్నిందుసౌఖ్యప్రసు
ప్తికభృంగార్భటులన్ సరోజవనులెంతేఁ బ్రౌఢవాచాలతన్।
బ్రకటింపన్ సరసంబులౌచు సరసుల్ బల్ సందడుల్చెందెడున్॥ 3

మఱియు,

మ॥ సవిదిగ్విభ్రమకర్ణికా కమలినీసంవర్తికా పాళియముల్।
రవికాంతుల్ దివిరెండుమూడొరుచిమీఱ న్దానిచేఁదమ్మి సుం।
తవికాసంబెవహించియున్నదుఁ బ్రమోదంబూనిలోనుండియొం।
తొవడిన్వ్రేల్వడు తేంట్లు సందడులనస్తోకంబుగావిచ్చెడున్॥ 4

మఱియును,

ఉ॥ ఒక్కటి రెండు మూడు మఱియొక్కటియుంచినమిన్కులిన్కన।
ష్ణాళ్కరుక్క లెక్కిడఁగనోయనమోడ్చిన వేయి రేకులే।
యక్కరముల్ సహస్రమిపుడల్లనరాఁగములమ్ముగ్రమ్మఁగా।
లెక్కిడుమక్కువంబలె, బలే! విడువందొడఁగెం గ్రమమ్ముగాన్॥ 5

ఇంతియగాక,

చ॥ హరిహయకుంభికుంభసముదంచితకుంకుమపంకమైత్రిచే।
నరుణిమహెచ్చు తేజుపరమాణులు ప్రాచినిదోఁచనొప్పుచో।
ప్పురయఁగఁద్వష్టృశాణకషణారుణ బింబలసద్రజశ్ఛటా।
పరివృతుఁడై వడింగమలబాంధుఁడుత్తోఁచునటంచుఁ దోఁచెడున్॥ 6

(ఎదుటనుజూచి)

ఇదియేమి? యింకనుఁ బొడుపుకొండకుఁ దలమానికంబై వే
వెలుంగు, వెలుంగకున్నవాఁడు. పోనిమ్ము, యీయవకాశమునందే

వశి—శుశ్రీణోమియాజనకవంశ పురోహితస్య తత్రిభవతశ్శతానంద స్యజననీ॥ తతస్తతః,

హా౹స్వ—సేయం పురుహూతఖండితచారిత్రిస్య దీర్ఘతపసోము నేర్ధన్యానా నిజమేవతదింద్రియదౌర్బల్యమేవం వివర్తమాన మనుభవాతీసంప్రత్యస్య రఘురాజపుత్రస్య తేజసా తస్మా దంధకారాన్నిరముచ్యత-తదలమావేగేన

వశి—అహో! ఆర్యప్రసాదేనపునరపిజీవలోకేప్రతిష్ఠాపితోస్మి-తథా పిశంకాజ్వరోద్వ్యాపిమాం నపరిత్యజతితస్మాదార్య! ముహూ ర్తం విశ్రామ్యతాం॥

హా౹స్వ—సఖే! భయమితికిమేతద్బ్రాహ్మణస్య తత్పర్యవస్థాపయా త్మానం (మిత్యుపవిశతః)

వశి—(చిరం విమృశ్య సవిస్మయం) కథం విషయమృగతృష్ణార్ఘుశం రఘుభ్యాంభగవతా హరిణాపిహారిణతా విడంబ్యతే॥

హా౹స్వ—సఖే! సానుబ్రవీతిభవాన్ - అల్పీయాన్ ఖల్వయంలోకః। కథమైహికసుఖాస్వాదలుబ్ధై ర్ధ్యాయస్వాదాత్రియః పరా హణ్యాంతే - * * * *

* * * * *

వశి—ఔను, వినియున్నాను, ఆమె యిప్పుడు జనకవంశమునకుఁ బురోహితుఁడై యున్న శతానందుని తల్లిగాదా? తరువాత,

హాస్వ—అవునామె పూర్వమింద్రుని వలనఁ బాతివ్రత్య భంగము నొంది మహాతపశ్శాలియగు నాగౌతముని కోపముచే నట్టి దుస్థితిని బొందియుండెనుగాదా? ఆమె మరల నిపుడీ రఘురాముని తేజోవిశేషమున నయ్యంధకారమునుండి తప్పింపఁబడియొంగావచ్చెను. కావున నీవిట్లు జడియఁబనిలేదు. ఇఁక నది విడువుము.

వశి—(కన్నులువిప్పి యెదుటఁజూచి) ఆర్యా! నీయనుగ్రహమువలన మరల జీవలోకమునఁ బ్రవేశింపఁగలిగితిని. కాని యింకను నన్ను శంకాంకురము విడువకున్నది. కావున నిఁక నొక ముహూర్తకాలమిట్లు నిలువనిమ్ము.

హాస్వ—వెఱ్ఱిలి! బ్రాహ్మణునకు భయమననేమి? స్థిమితపడుము! స్థిమితపడుము! (కూర్చుందురు.)

వశి—(చాలసేపు విమర్శించి యాశ్చర్యముతో) ఆర్యా! ఏమిది! భగవంతుఁడగు నమ్మఘవంతుఁడుఁగూడ విషయమృగతృష్ణికలయందు లేడియై సంచరించినాఁడు.

హాస్వ—మిత్రమా! బాగుగానడిగినావు. యేమిచెప్పుదును? లోకముమిక్కిలి నీచతమమైనది. బొత్తిగా దూరదృష్టిందక్కి మిక్కిలిపొగరెక్కి యసత్యములయ్యును నిక్కముగాఁదోఁచు నతితుచ్ఛతరంబులగు సుఖపరంపరలందాయు పశుప్రాయులగు

వక్ర—మన్యే ఏతస్యాః మునిగృహిణ్యాః పుణ్యపరిణామో రామ
ప్రవాసే కారణం।

హ్రస్వ—ఇదం తావత్ప్రథమం।

వక్ర—(సప్రార్థనమ్) ఆర్య! ద్వితీయమపి శ్రోతుమనేన తే వచనేన
పర్యుత్సుకోఽస్మి యత్కథనీయమ్-

హ్రస్వ—సఖే! త్వయి కిమకథనీయంనామ - అస్తి కిష్కింధాయాం
పురందరస్యనందనో వాలీనామ ప్లవంగరాజః - తంచరజ్య
చరచక్రవర్తినా దశకంధరేణ పరివృద్ధమైత్రీక నిమవలోక
వానరాచ్ఛభల్ల గోలాంగూల ప్రభృతీనామాచార్య స్సర్వా
మాత్యానుమతో జాంబవా నిద మవాదీత్।

వక్ర—(సకౌతుకం) తతస్తతః॥

హ్రస్వ—రాజన్ మాయావినీ రాక్షసజాతిః విశేషతశ్చ మహేం
ద్రావస్కంద కందళితవిక్రమః పితృవైరీ తవాయంరావణః అ
పిచ త్వదీయదోర్మూలనిపీడనగళిత పౌరుషోనవిశ్వజయిత్రి
స్వయమాశంకనీయః నాపిసామంతాంతర జిఘృక్షయా
మాతరాళవర్తిని సముద్రలఘుసముత్థః తదనేనసురాసుర
విజయినాపి విరుద్ధమండలేనరాక్షసరాజేన మైత్రీవ్యాపార

మూఢమానవులెన్నన్ని రాత్రులను నిరర్థకముగాఁ గడపు చుండుటలేదు ? సామాన్యమానవులే యిట్లుండ త్రిలోకాధిపత్యమును వహించిన యిట్టి భోగపరాయణుల మాటజెప్పనేల ?

వక్రి—ఆర్యా ! ఇచ్చటికి రామచంద్రునిరాక కు కారణ మీమునిపత్నిపుణ్యపరిపాకమని తలఁచెదను.

హ్రిస్వ—ఇది మొకటిది.

వక్రి—(సప్రార్థనముగ) ఆర్యా! నీచెప్పినమాట చేనతప్పవలనఁ గలుగనున్న రెండవ కార్యముఁగూడ విన వేడుకవొడముచున్నది.

హ్రిస్వ—మిత్రమా ! నీకును జెప్పగూడనిదెద్ది? వినుము. కిష్కింధయనుపురంబున నింద్రుని కొమరుఁడగు వాలియను వానరరాజొకఁడుగలఁడు. అతనికి సర్వరాక్షస చక్రచక్రవర్తియగు రావణాసురునితో గాఢమగుమైత్రి యుంటంజూచి తక్కిన యెల్లమంత్రుల సమ్మతినిఁబడసి యాకపిభల్లూకములకు గురువగు పెద్దమంత్రి జాంబవంతుఁడవ్వాలితో నిట్లు చెప్పెవాఁడు.

వక్రి—(వేడుకతో) తరువాత ! తరువాత !

హ్రిస్వ—“ రాజా ! రక్కసులు మిక్కిలి మోసగాండ్రు. అందును విశేషించి నీతండ్రితోడి యుద్ధంబుననగు కపటవిజయమును నిజపరాక్రమంబు చేనని ప్రగల్భములాడు నీరావణుఁడు నీకు పితృవైరియు నవిశ్వసనీయుఁడునై యున్నవాఁడు. ఇంతియగాక వెనుక నీవీతనిని జంకనిరికించికొని మిక్కిలి నొక్కివిడచుటచే సృక్కి పౌరుషంబుదక్కి యున్నవాఁడే కావున నితఁడు

నుబంధినీ కించ సర్వథాయమనుపకారిణీ పౌలస్త్యేషుప్రీతి రితి భగవానిహోదాహరణం హారిణాంకశేఖరః॥

తథాహి॥

ప॥ ఉత్ఝారధోభూషణ మస్థిమాలా
భస్మాంగరాగో గజచర్మవాసః
ఏకాలయస్థేపి ధనాధినాథే
సఖ్యాదశేయం త్రిపురాంతకస్య॥ 7

వక్ర—అహో! స్థవిరభల్లూకస్యమంత్రోపన్యాసః పరిహాసకుశలతా చ!
తతస్తతః।

హ్రిస్వ—తతశ్చతద్వచనంజరాప్రిలపితమిత్యపహాసతిహారీశ్వర ఉపాంశుతదనుత్వా మహామాత్యస్య కేసరిణఃపుత్రో హనూమాన్ కుమారం సుగ్రీవమాదాయ ఋశ్యమూకంనామ పర్వతదుర్గమనుప్రివిష్టః

త్రిలోక విజయుండను సందియమును గూడ నొందఁబనిలేదు గదా! మరియు నీకు సామంతరాజులతోఁ దటస్థించు యుద్ధములందు సాయపడు ననుకొనుటకైనను నెక్కడనో మహాసముద్రమున కవ్వలనున్న యీతనివలన నదియును నదననకు సంభవించుట దుస్తరము. కాఁబట్టి యతఁడెంత సురాసురవిజయుఁడైనను దుష్టసమాజముతోఁ గూడిన వాఁడగుటచే నీతనితో మైత్రి యేరికైనను ముప్పుఁదేక తప్పదు; ఇంతియకాదు. ఈపౌలస్త్యుల కెందఱునందుఁ బరోపకారబుద్ధి యించుకయునుండదనుట కలయీశ్వరుఁడె యుదాహరణము చూడుడు.

శా॥ కట్టం బట్టనదంతిచర్మ, మలదం గందం బనాబూది, మైఁ
బెట్టంసొమ్ములటన్న నెమ్ము, లెటకేవిచ్చేయ నెద్దే రథం
బ, ట్టేకాసనహాసిమైధనదుసఖ్యం బొంతయుంబూని లోఁ
జుట్టాబైన పురాసురారికి; భళీ, చోద్యంబు లీసఖ్యముల్ !॥ 7

శక్ర—ఆహా! యేమి! యీముదుసలి భల్లుకము నంతోపన్యాస ప్రౌఢిమయుఁ బరిహాసకౌశలంబును! తరువాత, తరువాత.

హ్రస్వ—తరువాత • ముదిమిని మదిదప్పి చెప్పఁ జొప్పని యప్పలుకు లొక్కింతయు లెక్కసేయక యక్కపినాథుఁడు వెక్కిరించి నంతట మిక్కిలి రహస్యముగ నాజాంబవంతు ననుమతిఁబడసి మహామాత్యుఁడగు కేసరియనువాని కొమరుఁడగు హనుమంతుఁడు యువరాజైన సుగ్రీవుందోడ్కొనిపోయి మునిశాపమున వాలికిఁ జొరశక్యముగాని ఋష్యమూకమను పర్వతంబునం బ్రవేశించినాఁడు.

వక్రే—ఆర్య! సమారుతిర్నామ త్రైలోక్యైకమల్ల ఇతిశూయతే।

హాస్య—అథకిమ్,

వక్ర—ఆర్య! యథాతథా వాభవతు స్వామినస్త్వ మేవ. తంపరిత్యజ్య నసదృశస్తా దృశస్యమహాభాగస్య ప్రతికూలపరిగ్రహః॥

హాస్య—(విహస్య) సఖే! పురైవకిలాయమాంజనేయో భగవతస్స హస్రకిరణా ద్వ్యాకరణవిద్యా మధీయాన స్తదాత్మజన్మనో వానరయోనే స్సుగ్రీవస్య సాహాయక మభిప్రాయజ్ఞో గురు దక్షిణీచకార॥

వక్ర—హుం తదుచితమేవ గురుపుత్ర స్సబ్రహ్మచారీ చానువర్త్యత ఇతి తతస్తతః

హాస్య—తతశ్చ అహింభయో పజాపజఝ్ఝరం సుహృత్ప్రహా ఇత్యు పశ్రుత్య రాక్షసరాజః ఖరదూషణత్రిశిరోభిర్మహామా త్యైర ధిష్ఠితమాత్మబలైకదేశం సింధోరుదీచీకూలే వాలిపరిగ్రహా య ప్రాహిణోత్॥

వక్ర—కథమపరిహీన మిత్రధర్మోఽపి రాక్షసః॥

హాస్య—సఖే కిముచ్యతే॥

వక్రి—(సాకూతముగా) ఆర్యా! ఆయాంజనేయుఁడు త్రైలోక్య మల్లుఁడని చెప్పుకొనుచుందురు.

హ్రిస్వ—సందియమేమి?

వక్రి—(అనుమానముతోఁ) ఆర్యా! ఎట్టివాఁడయిన నగుఁగాక! ప్రభువు ప్రభువేకదా! యతనిని విడిచి యాతవానితోఁ బ్రతికూలతవహించుటమాత్రమంత యుక్తముగా నుండలేద నుకొనెదను.

హ్రిస్వ—(నవ్వి) సఖా! మొదలనె యాయాంజనేయుఁడు సూర్య భగవానునియొద్ద శబ్దశాస్త్రాధ్యయనమొనర్చి తదభిప్రాయ మెఱిఁగి యతనికి వానరస్త్రీయందు జనించు కుమార సుగ్రీ వునకు సాహాయ్య మొనర్చుచుంటయే గురుదక్షిణగానిచ్చి యున్నాఁడు గాదా!

వక్రి—అట్లయిన సరియే. గురుపుత్రునకతఁడు తోడునీడయైయుంట యుక్తముగానే యున్నది. తరువాత, తరువాత!

హ్రిస్వ—తరువాత నెచ్చెలియగు వాలియింట నీలాటి గృహకల హములనఁ గలిగిన వెత్తినెఱిఁగి యారాక్షస రాజగు రావ ణుఁడు మిత్రుఁడగు వాలికిఁ గాపుగా నుండుటకుగాను ఖర దూషణ త్రిశరుల యాధిపత్యముతోఁ గొంత సైన్యమును సం ద్రమున కుత్తరభాగమునందు విడియించి యున్నాఁడు.

వక్రి—ఇదియేమి! రక్కసిఱేనికి మిత్రధర్మజ్ఞతకూడ నుండెనా?

హ్రిస్వ—నెచ్చెలీ! యేమనవచ్చును? అతనికినచ్చిన నేమిచేసినను జేయఁగల మహా సాహసుఁడుగదా!

రావణః ఖల్వసౌ॥

ప॥ ప్రియాకతుర్దాంకస్సైస్మైచన నిజశిరఃకర్తనరస
ప్రహృష్యద్దోర్మ్రాంచ స్సపరమిహాలంకాపరిబృఢః
విలక్షవ్యాపారంకిమపిదదృశుర్యస్యదశమం
శిరస్తే మూర్ధానః క్షణావృతపునర్జన్మసుభగాః॥ 8

వశి—(సకౌతుకం) తతస్తతః॥

ప్రాస్వ—సుకేతుసుతా నాగసహస్రబలధారిణీ తాటకా నామ రాక్షసీ తస్మాద్వనీకాదాగత్య మనుష్యమండలవిహారకౌతుకాదిమామస్మదీయాంభూమిమధివసతి॥

వశి—నాగసహస్రబలా స్త్రీతి మయా అశ్రుతపూర్వం ఖల్విదం॥
తతస్తతః॥

హ్రాస్వ—తతశ్చాస్యాశ్శంకమానశ్శ్రితవిధేః ప్రత్యూహాం కులపతిరిమా రామలక్ష్మణా వానీతవాన్॥

వశి—జానే రామ ఇతి రాక్షసానాముపాస్య నక్షత్రాణః ఖల్వేషః॥

హ్రాస్వ—సఖే ఏవమేవైతత్ రామభద్ర ఇత్యయాం కోపిచతురక్షరో రాక్షసశిక్షాసిద్ధమంత్రః విశేషతః పునరిదానీంకౌశికేన భగవతా బ్రహ్మజ్యోతిష స్తాదృశం వివర్తనం దివ్యాస్త్రమంత్ర పారాయణ మాశ్చర్యమధ్యాపితః॥

చ॥ ఎతనికొ ప్రీతిగాఁ బులకలే తమిఁ దెల్పెడురీతిగాఁ ధృటిన్
హృతిపునరుద్భవంబులు వహించెడు తొమ్మిది, కల్గదయ్యెఁద
ద్గతియనివిన్న నాపదవదానిహసించెడుభాతిగా స్వశీ
ర్షతతినె దుంచుకొన్న యలరావణుఁ డేవిధికింకఁ జంకెడున్?॥ 8

వక్రి—(కుతూహలముతో) తరువాత, తరువాత.

హ్రస్వ—తరువాత సుకేతుఁడను దైత్యేయుని తనయ వేయేనుగుల బలముగల తాటకయనునొక మోటురక్కసివచ్చి మనుజ మండలములందు విహరించువేడుక కలదియై మనయీప్రాంత భూములందె సంచరించుచున్నది.

వక్రి—ఏమి! యెంతయు వింతగానున్నది! నాగసహస్రబలయగు నొకయబల యుండునని యెన్నడును వినియుండలేను. తరువాత, తరువాత.

హ్రస్వ—తరువాత నాకూళ రక్కసివలనఁ దనచేయుజేన్నమునకే మైన నంతరాయము సంభవించునో యను సందియమునంది మన గురువుగారి రామలక్ష్మణులను దోడ్కొని వచ్చినారు.

వక్ర—ఈరామభద్రుఁడీరాక్షసవధార్థమై యుద్భవించెననుకొనెదను.

హ్రస్వ—అగునాలాగుననే, "రామభద్ర" యనునది రాక్షస సంహారకమగు నెదియొ నాలుగక్షరముల ప్రసిద్ధ మహామంత్రము. పైగానిప్పుడు పూజ్యుఁడగు కౌశికమహర్షి బ్రహ్మ తేజో వివర్తమగు నత్యద్భుత ప్రభావముగల దివ్యాస్త్రమహామంత్రములు గూడ నితనికిఁ బూర్తిగా నుపదేశించి యున్నాడు.

వక్రి—మన్యేమంత్రి మయాభిరస్త్రదేవతాభిస్సమం బలాతిబలేశక్తి
రామేసంక్రమిష్యత ఇతి॥

హ్రిస్వ—అథకిం తదసీసంవృత్తమేవ॥
వక్రి—ఆర్య! నసుభణామినిజా ఏవమంత్రిశక్తయో నిజా ఏవాస్త్ర
విద్యాఃతత్ కిమిత్యాత్మనః క్రతువిఘ్నోపశమే రాఘవస్య
గౌరవమర్పయతి తత్రభవాన్ కౌశికః? అథవా ప్రామాణిక
హస్తేన సర్వమారణం ఖల్వేతత్॥

హ్రిస్వ—సఖే అనభిజ్ఞోసిస్వయం ప్రయోగాదంతేవాసిభిః ప్రయో
గో మహిమానమాచార్యాణా ముపచినోతి॥

పశ్య,

ప॥ స్థానే స్వశిష్యనివహైర్వినియుజ్యమానా।
విద్యా గురుం హిగుణవత్తరమాతనోతి।
ఆదాయశుక్తిషువలాహక విప్రకీర్ణై-।
రత్నాకరో భవతివారిభిరంబురాశిః॥ 9

వక్రి—ఆర్య! శోభనంమంత్రయసే అన్యత్పుచ్ఛామి ప్రష్టుకామోస్మి॥

హ్రిస్వ—తత్కిం॥
వక్రి—కథం సర్వథాసగూఢంవానరాణాంమాహాత్మ్యమార్యేణ
ప్రతిపన్నం॥

వశ్ర—అట్లయిన నమ్మంత్ర స్వరూపిణులగు నస్త్రాధిదేవతలతోఁ గూడ బలాతిబలలను శక్తులుగూడ నీరామభద్రునియందు సంక్రమింపఁగలవను కొనెదను.

హ్రాస్వ—కాకేమి ? అదియునైనది.

వశ్ర—(అనుమానింపుచు) ఆర్యా ! నాకొక సందియము వొడము చున్నది. తనదయిన శక్తియుఁ తనవయిన యస్త్రవిద్యలును గదా ! అట్టులయిన నిప్పుడు మన గురువుగారు తన యజ్ఞ సంరక్షణగౌరవము నారాఘవునియం దారోపించు చున్నారేమి ? (నవ్వి) ఇది యింటికరుదెంచిన పైవానిచేఁ బాముకు జంపించుటకావచ్చును.

హ్రాస్వ—అయ్యయ్యో ! మిత్రమా ! నీవు తెలియకున్నావు. స్వయముగా నొనర్చినచేతకంటెఁ దనశిష్యులచేఁ జేయించినయదియె గురువునకు కరంబు ప్రీతిభాకరంబై వరలుచుండును.

చూడుము,

తే॥ గీ॥ తగినచోటొంది శిష్యసంతతుల విద్య ।
యరయ నాచార్యునే గుణోత్తరునిజేయు ।
తనజలమె మబ్బులిడ శుక్తులనుగ్రహించి ।
యబ్ధి రత్నాకరుండయి యలరుఁగాదె ॥ 9

వశ్ర—ఆర్యా ! అగును నిక్కమే నీవు చక్కఁగా వక్కాణించితివి. ఇఁకనొక్కటిగూడ నడుగ వేడుకపడుచున్నాఁడను.

హ్రాస్వ—అదియేది ?

వశ్ర—అంత మహారహస్యముగఁ జరిగిన యావానరుల మంత్రమంతయు నీకెట్లు తెలియవచ్చినది?

వా్రిస్య—సర్వమేతదయోధ్యాయాత్రాయాం సమాధిమయేనచక్షు
షా సాక్షాత్కృత త్రిభువనవృత్తాంతస్య తాతవిశ్వామిత్రస్య
ముఖా దశ్రౌషం

(సర్వతోవలోక్య) అహో! ప్రాభాతికీ త్రిభువనలక్ష్మీః

తథాహి॥ ప॥ ప్రత్యగ్రజ్వలితైః పతంగమణిభిర్నీరాజితా భానవః
సావిత్రాః కురువిందకందళరుచః ప్రాచీమలంకుర్వతే
ప్రౌఢధ్వాంతకరాళితస్య వపుషశ్ఛాయాచ్ఛలేనక్షణా
దప్రక్షాళితనిష్కాలం జగదహిర్నిర్మోక మున్ముంచతి॥ 10

ప॥ పీత్వాభృశంకమలకుట్మల శుక్తికోశా
దోషాతనీంతిమిరవృష్టి మధస్ఫుటంతః
నిర్యన్మధువ్రతకదంబమిషాద్వమంతి
బిభ్రంతికారణ గుణానివమౌక్తికాని॥ 11

అపిచ॥ ప॥ వికసితసంకుచితపున
ర్వికస్వరేష్వంబుజేషుకులటాఖ్యాః
కలికాః కథయతినూతన
వికాసినీర్మధులిహామఘుణః॥ 12

(ఆదిత్యంనిర్వర్ణ్య॥)

ప॥ కటుభిరపికఠోరచక్రవాకీ
త్కారవిరహజ్వరశాంతిశీతవీర్యైః
తిమిరహతమయం మహోభిరంజన్
జయతిజగన్నయనౌఘముష్ణభానుః॥ 13

హ్రస్వ—నాకిదియుఁతయు నయోధ్యకరుగునప్పుడు తన దివ్యజ్ఞాన సంపత్తివలనఁ ద్రిభువనవృత్తాంతవేదియై యలరుచుండు మన గురువుగారె సెలవొసంగి యున్నారు.

(అంతటను దిలకించి) ఆహా! ప్రాభాతిక త్రిభువనశోభ!

చ॥ అవుర, నవీనసద్మిచుల నర్కశిలాళి నివాళిఁగూర్పఁగా
నవకురువిందసుందరములౌ నిను రోచులు ప్రాచిఁదోఁచెడున్
భువన భుజంగమిర్ల నలుపుగ్గొను మేపొరనీడ పేరఁ దా
నవలను వీడు; క్షాళనమునందకె తోడనె స్వచ్ఛమైతగన్॥ 10

చ॥ తమిఁదిమిరంపు వృష్టిఁగొని తామర మొగ్గల పేరిశుక్తికో
శములిపుడొప్పు విప్పనెసంగుచు నీర్యదళివ్రజంబు పే
రమరగనోలిఁ గారణగుణాప్తిని గాంచినలీలఁ గ్రాలు ము
త్తెములపరంపరల్వరపుతీరదె! మెచ్చకతీరదెంతయున్॥ 11

తే॥ గీ॥ విచ్చిముకుళించి క్రొన్నెలి విడువఁబోడఁగు
నంబుజంబులలో నూతనంబుగాఁగ
విడుచుమొగ్గలఁ గనఁజాలు వీలుఁగూర్చుఁ;
దుమ్మెదల జుమ్మురనిక్రొమ్మునుమ్మరమ్ము! ॥ 12

(పైనిఁజూచి సూర్యుని నిరూపించి)

చ॥ అమరెను, నుష్ణరోచికలువయ్యు స్వరుక్తితి సోకి కోకిక
త్యమిత కఠోరఘోర విరహ జ్వరతాపముఁ బాపనోపు శై
త్యమె వడిఁజూపు బల్ మహిమనంది యమందపులీలఁ గ్రాలుచున్
దిమిరహతంబులైన జగతీనయనమ్ముల కంజనమ్మిడన్ ॥ 13

తదనుజానీహి మాం సమిదాహరణాయ,

వక్రి—అహమపి క్షత్రియకుమారయోర్దర్శనే ఉత్కంఠితోఽస్మి
తత్కథయ కథం ప్రేక్షామి॥

హ్రస్వ—(విహస్య) నన్వేతావేవ యజ్ఞవాట ముత్తరేణ విహారభూమి
షుక్రీడతః తదుపేత్య నిశ్శంకమవలోకయ (ఇతి నిష్క్రాంతౌ)

(మిశ్రవిష్కంభః)

పాఠాంతరము—

చ॥ తిమిరహతంబులైన జగతీనయనంబుల కంజసంబులై
యమరు నిజద్యుతుల్ కటువులయ్యును వింతగఁగోకపాళిక
త్యమిత కఠోరఘోరవిరహ జ్వరతాపము బాపనోపునై
త్యమె వెసఁజూపజాల్మిహిమనంది వెలుంగ నినుండెసంగెడున్॥ 13

కాఁబట్టి యిప్పుడునన్ను సమిధలుకొనివచ్చుటకు విడిచిపెట్టుము

వశి—నాకారాకొమరులం జూడ వేడుక మెండుగానున్నది. కావున
నెక్కడ వీలుగానుండునో కొంచెముచెప్పుము.

హాస్వ—(నవ్వి) ఇదిగో! ఇక్కడనే యీయజ్ఞవాటిక కుత్తరపు
వైపుననున్న విహారభూముల యందాడుకొను చున్నవారు.
అక్కడకువెళ్లి చక్కఁగ జూడవచ్చును.

(అని వెళ్లుదురు,)

—(ఇది మిశ్ర విష్కంభము.)—

తతః ప్రవిశతో రామ లక్ష్మణౌ॥

రామ—విచిత్రమిదమాయతనం సిద్ధాశ్రమంనామ భగవతో గాధినందనస్య॥

ప॥ తత్రాద్రుక్తృణపూల కోపనయనక్లేశాచ్చిరద్వేషిభి
ర్మేధ్యావత్సతరీవిహాస్య వటుభిస్సోల్లుంఠమాలభ్యతే।
అప్యేష ప్రతనూభవత్యతిథిభిస్సచ్ఛాఖ్వసనాసాపుటై
రాపీతోమధుపర్కపాకసురభిః ప్రాగ్వంశజన్మానిలః॥ 14

లక్ష్మ—ఆర్య అత్రైవకిల॥

ప॥ దేవః కౌస్తుభకింజల్క-
నీలోత్పలమయోహరిః।
స్వయం కిమపి తత్తేపే
తపః కపటవామనః॥ 15

ప॥ ఇత్థమేతన్మహాతీర్థ-
మధ్యాసీనా ద్విజాతయః
అకుతోభయ సంచారా
షట్కర్మాణి ప్రయుంజతే॥ 16

(అన్యతోదృష్ట్వా॥) ఆర్య,

ప॥ పశ్యైతే పశుబంధవేదివలయై రౌదుంబరీదంతురై
ర్నిత్యవ్యంజితగృహ్యతంత్ర విధయోరమ్యాగృహాస్థాశ్రమాః
యత్రామీగృహమేధినః ప్రచలితస్వారాజ్యసింహాసనా
వైతానేషు కృపీటయోనిషు పురోడాశం వషట్కుర్వతే। 17

(తరువాత రామ లక్ష్మణులు ప్రవేశించుచున్నారు.)

రామ—ఆహా! పూజ్యుఁడగు గాధినందనుని సిద్ధాశ్రమమను మం
దిర మెంత సుందరముగా నున్నది!

ఉ॥ ఆయతమౌ పగన్నగి తృణానయన శ్రమమూకు నేటితోఁ।
బోయెనటంచు యజ్ఞపశువున్వటువుల్ గొనివత్తు, హేళనల్।
సేయుచు; కమ్మనై పరిమళించెడు తత్పలపాకజాతస।
ద్వాయువు నాసికాపుటులఁదద్దయుఁబీల్చి సుఖింతురాగతుల్॥ 14

లక్ష్మ—అన్నయ్యగారూ! ఇక్కడనేకాదా?

తే॥ గీ॥ వక్షముననొప్పు కౌస్తుభ ప్రభలు కేస।
రములునాఁగ్రాల నీలోత్పలమునుఁబోలె।
వరలు దేవుండు కపటంపు వామనుండు।
వ్రతమెవో యొనర్చెనని జనుల్ వలుకుచుందు। 15

ఉ॥ అక్కరణిన్నిరంతరము నక్కజమౌనియమంపుఁ బెంపుతోఁ।
నెక్కరణిన్భయంబాదవు, నిక్కడనంచును నెమ్మనమ్ములం।
దెక్కుడునమ్మకమ్ములక నిచ్చమెయిన్ ఘటియింతు రిచ్చటన్।
బెక్కులు మిక్కుటంపుఁ బృథివీదివిజుల్ యజనాదిషడ్విధుల్॥ 16

(మరియొకవైపుఁ జూచి)

శా॥ ఔరౌరా! పశుబంధవేదికలనౌ నౌదుంబరశ్రేణులే।
వాగల్గూరుచు నిత్యకృత్యములఁ దోపన్జేయ మున్యాశ్రమా।
గారంబుల్ చెలువారుఁగంటె, యిటవేష్టన్ వ్రేల్చెడిన్ హవ్యముల్
స్వారాజ్యాసనమిట్టటూఁగఁగఁ గృహస్థశ్రేణి యాగాగ్నులన్॥ 17

రామః—(సహర్షస్మితం) ఇతోపి తావత్కృతార్థయ చక్షుషీ.
పరిసన్నపావనోయమృషీణాం సమవాయః ।

ఇదమమీషాం॥ ప॥ పూరయిత్వేవ సర్వాంగ
మతిరిక్తాస్సిరాతతీః
జటారూపేణ బిభ్రాతై
శ్శిరోభిర్గహనంసదః ॥ 18

ప॥ తపః కృశతమైరంగై
స్సృష్టుమాకారితైరివ
సాయంప్రాతరమీపుణ్యా
మగ్నిహోత్రముపాసతే ॥ 19

లక్ష్మణః—(సహాసం) ఆర్య ! రమణీయమితోవర్తతే।

ప॥ బాలేయతండులవిలోపకదర్థితాభి
రేతాభిరగ్నిశరణేషు సధర్మిణీభిః
ఉత్త్రాసహేతుమపి దండముదస్యమాన
మాఘ్రాతుమిచ్ఛతి మృగే మునయోహసంతి॥ 20

రామ—(పరిక్రామన్ సకౌతుకానురాగం) వత్స ! ఇతోపితావత్ ॥

రామ—(సంతసముతోఁగూడిన చిరునగవుతో) తమ్ముఁడా ! యిటు రమ్మిందుఁగూడఁ గన్నులకు విందొనరించుకొందము. ఆహా! చూడుమీ ప్రసన్న పావనమగు మహర్షి సముదాయ మెంత ప్రమోదదాయకమై యలరుచున్నది.

క॥ ఒడలెల్ల నల్లి మఱిపైఁ।
బడి నాడులు ప్రాకితలలపైఁ బెనగొనిన।
జ్లైడమీని జెడల జొంపపు।
టడవులడరఁ బొల్తురి మునులహా! వాకిటిలోఁ॥ 18

ఆ॥ వె॥ స్రష్ట దివ్యదేహసృష్టికిఁ దొరకొని।
తొలుతవ్రాయు నాకృతులో యనంగఁ।
దపములను గృశించు తనువులతో వీరు।
వేల్తు రగ్ని నుభయ వేళలందు॥ 19

లక్ష్మ—(నవ్వుచు) అన్నయ్యగారూ! యీవైపు చూడుడు ! రెం తయుఁ జెలువొప్పుచున్నది!

చ॥ బలులకునగ్గి యింట మునిపత్నులు దాచినఁజూచి తండులం।
బులు దినుచుండ గండమునుబూని యుహాత్తని వారదల్పఁగాఁ।
దలకక వే నుచూయికతఁ దత్కరదండమె మూరుకొంచు నిం।
పులుదులకించు బాలమృగము న్నగుచు న్గనుచుండి రమ్మునుల్॥ 20

రామ—(మరియొకవైపునకుఁ దిరిగి యత్యాసక్తితో) తమ్ముఁడా! యిటుచూడుము !

శ్లో॥ ఆదర్శి ప్రసూతి రియమాకణయజ్ఞవేది
నేదిష్ఠ మేవ హారిణీ తృణు తే తృణంచ
వత్సీయతాపసకుమారకరోపనీత
నీవారనిర్వృత మపత్యమవేక్ష తేచ॥ 21

ఇతశ్చ,

శ్లో॥ విష్వక్ తపోధనకుమారసమర్ప్యమాణ
శ్యామాకతండులభృతాంచ పిపీలికానాం
శ్రేణీభి రాశ్రమపథాః ప్రథమానచిత్ర
పత్రావలీవలయినో ముద ముద్వహంతి ॥ 22

లక్ష్మ—అహో! పశూనామపి ప్రసవవాత్సల్యం అహో! శిశూనా
మపి స్వకర్మతాచ్ఛీల్యం ॥

రామ—(అన్యతోవలోక్య)

శ్లో॥ మునివిని యోగవిలూన।
ప్రరూఢమృదుశాద్వలాని బర్హీంషి।
గోకర్ణతర్ణకోయం।
తర్ణోత్యుపకంఠకచ్ఛేషు ॥ 23

(ఇతిపరిక్రామతః॥)

లక్ష్మ—(అన్యతోవలోక్య) ఆర్య!

శ్లో॥ ఇయమేభిరాలవాలైః
పదే పదే గ్రంథిలాసు కుల్యాసు।
తీవ్రరయా జలవేణీ।
ప్రవహతి విశ్రమ్య విశ్రమ్య ॥ 24

చ॥ హరిణి వినూతనప్రసవమై మఖవేదికచెంతనే తృణో
త్కరముల నందికొంచు నల తాపసబాలకులెంతయేనియు న్
మఱియుచుఁబెట్టునివ్వరులు ముద్దినయందిని యాడు వత్స నే।
మరకదె! మాటిమాటికసమానపుఁ బ్రేమనుగన్బు మించెడిన్॥ 21

ఇదిగో, ఇటు, ఇటు.

చ॥ బలుకుతుకంబుగాల మునిబాలురు వేమరుఁ జామబియ్యముల్।
గలయఁగ నెల్లెడన్బరపఁగా।నవినోళ్ల ను బట్టి యిట్టటుల్।
సెలగుచుఁబారు చీమగమి చెల్వపు బారులమీరునాశ్రమం।
బుల తెరువుల్ విచిత్రగతిఁబోల్పు; సజీవపుముగ్గులంబలెన్॥ 22

లక్ష్మ—ఔరా! పశువుల ప్రసవవాత్సల్యంబును శిశువుల సత్కార్మ
చరణ బుద్దియుఁ దద్దయు రమణీయముగా నున్నవి!

రామ—(వేరొకవంకఁ జూచి)

కం॥ మును మునులెవో సత్కర్మల।
కని తులిమిన, మటలఁబెరుగు నతిమృదుకుశముల్ ।
దిను కృష్ణిపిల్ల యాశ్రమ।
వనముననదె! కనఁగ వచ్చుఁ బచ్చికవట్లన్॥ 23

(ఇట్లు పరిక్రమింపుచున్నారు.)

లక్ష్మ—(వేరొకవైపుఁ జూచి) ఆర్యా!

కం॥ కడువేడ్క నిడుచు నుడుగక।
వడివడి జెను పిల్లకాలువలు పాదులలోఁ।
బడి బడిబడి విశ్రాంతిం।
బడయుచు వెండియును వడిగఁబొలుచుమీరున్॥ 24

రామ—వత్స ! సాధుదృష్టం ॥

శ్లో॥ ఆలవాలవలయేషు భూరుహాం
మాంసళ స్తిమిత మంతరాంతరా
కేరళీచికురభంగిభంగురం
సారణీషు పున రంబుదృశ్యతే ॥ 25

తదేహి భగవతీం కౌశికీమవలోకయంతౌ ముహూర్తమాత్మానం పునీవహే (పరిక్రమ్యావలోక్యచ) క్వచిత్సాంక్రామికోపి విశేషో నైసర్గిక మతిశేతే॥

తథాహి॥

శ్లో॥ జడస్వచ్ఛస్వాదుప్రకృతి రుపహూతేంద్రియగుణో ।
గుణోయద్వ్యాసామయ మయుతసిద్ధో విజయతే ।
తథాప్యుత్కర్షాయస్ఫురతి సరితామాశ్రమసదా ।
మిదానీం వానీరద్రుమకుసుమజన్మా పరిమళః ॥ 26

లక్ష్మ—ఆర్య ! పురస్తాదనుకౌశికీతీర మవలోకయ !

శ్లో॥ త్రైశ్రైధాజనన వ్రతప్రణయిభి ర్వ్యాహైర్వటూనా మియం।
సిక్తా నిత్యవసంతవిభ్రమవతీ రమ్యా పలాశావళిః।
ఏతస్యాం హరిణారిపాణిజ స్పృణిశ్రేణిశ్రియః కోరకా।
గోపాయంతి తపోవనం వనకరిక్రీడాకరాకర్షణాత్ ॥ 27

(నేపథ్యే)

రామభద్ర ! కిమచ్చిరమవలోకనేన కృతార్థీక్రియంతే తపోవనవిహారభూమయః॥

రామ—లక్ష్మణా! అవును, నీవు బాగుగఁ గనిపెట్టినావు.

కం॥ నిక్కమదె పిల్లకాల్వల।
నెక్కొని వలయములఁ బలసి నీరము పాఱున్।
జక్కఁగఁ గేరళనారుల।
చొక్కపునెఱికురుల యొప్పు సూపు నలలతోఁ॥ 25

రమ్ము! ఒకముహూర్తమిప్పుణ్యరాశియగు కౌశికిం జిలికించి యంతరాత్మలను బావనముగావించికొందము.

(కొంచెము నడచిచూచి)

ఒక్కొకచో నిట్లు సంక్రమించిన విశేషమే స్వాభావికమును గూడ మించి యలరుచుండును.

చూడుము!

చ॥ చెల్లఁదనంబు మాధురియు స్వచ్ఛతయుం సహజప్రవృత్తులై।
యెల్లర పాళిఁ దేల్చు గుణమెప్పుడు నొప్పెడు, వీని కైనబల్।
కొల్లగ నల్లు ప్రబ్బలుల కోమలపుష్పపరీమళమ్ము చే।
నుల్లసితంబులై యిచటనున్న నదుల్గడునున్నతిన్గనుం॥ 26

లక్ష్మ—ఆ కౌశికీ తీరమంగాఁ జూడుఁడు!

మ॥ తమిమేధాజననప్రతాశ, వటు బృందమ్ముల్ల నీరల్లసి।
క్రమములై నిత్యవసంతవిభ్రమముతోఁ గన్పట్టు నవ్వాతపో।
ధములన్, సింగపు గోళ్ల చందమున నందంబొందు బల్కొఱర కో।
ఘము కాత్తెన్గులు దుప్రించకుండ వనముల్గాపాడు చేపారెడున్॥27

(తెఱలో)

రామభద్ర! మిక్కిలి వేడుకతోఁ దపోవనభూములను గృతార్థములఁ జేయుచు నింకను నెంతతడవవలోకించ నెంచితివి?

రామ—వత్స ! సాధుదృష్టం ॥

శ్లో॥ ఆలవాలవలయేషు భూరుహాం
మాంసళ స్తిమిత మంతరాంతరా
కేరళీచికురభంగిభంగురం
సారణీషు పున రంబుదృశ్యతే ॥ 25

తదేహి భగవతీం కౌశికీమవలోకయంతౌ మహాత్మనామాత్మానం పునీవహే (పరిక్రమ్యావలోక్యచ) క్వచిత్సాంక్రామికోపి విశేషో నైసర్గిక మతిశేతే॥

తథాహి॥

శ్లో॥ జడస్వచ్ఛస్వాదుప్రకృతి రుపహూతేంద్రియగుణో ।
గుణోయద్యప్యాసామయ మయుతసిద్ధో విజయతే ।
తథాప్యుత్కర్షాయస్ఫురతి పరితామాశ్రమసదా ।
మిదానీం వానీరద్రుమకుసుమజన్మా పరిమళః ॥ 26

లక్ష్మ—ఆర్య ! పురస్తాదనుకౌశికీతీర మవలోకయ !

శ్లో॥ త్రైర్మేధాజనన వ్రతప్రణయిభి ర్వ్యాసైర్హైమవటూనా మియం।
సిక్తా నిత్యవసంతవిభ్రమవతీ రమ్యా పలాశావళిః।
ఏతస్యాం హరిణారిపాణిజ సృణిశ్రేణిశ్రియః కోరకా।
గోపాయంతి తపోవనం వనకరిక్రీడాకరాకర్షణాత్॥ 27

(నేపథ్యే)

రామభద్ర ! కియచ్చిరమవలోకనేన కృతార్థీక్రియంతే తపోవనవిహారభూమయః॥

రామ—లక్ష్మణా! అవును, నీవు బాగుగఁ గనిపెట్టినావు.

క॥ నిక్కముగ దెపిల్ల కాల్వల।
నెక్కొని వలయములఁబలసి నీరము పాఱున్।
జెక్కుగఁ గేరళనారుల।
చొక్కపు నెఱికురుల యేపుసూపు వలలతోఁ॥ 25

రమ్ము! ఒకమువూర్తమిప్పుణ్యాశ్రామియగు కౌశికిం జిలకించి యంతరాత్మలను బావనముగావించికొందము.

(కొంచెము నడచిచూచి)

ఒక్కొకచో నిట్లు సంక్రమించిన విశేషమే స్వాభావికమును గూడ మించి యలరుచుండును.

చూడుము!

చ॥ చెల్లఁదనంబు మాధురియు స్వచ్ఛతయున్ సహజప్రవృత్తులై।
యెల్లర హాళిఁదేల్పు గుణమెప్పుడు నొప్పెడు, వీని కైనబల్।
కొల్లగనల్లు పర్బ్బలుల కోమలపుష్పపరిమళమ్ముచే।
నుల్లసితంబులై యిచటనున్న నమల్లడునున్నతిన్గనున్॥ 26

లక్ష్మ—ఆ కౌశికీ తీరమంగాఁ జూడుఁడు!

మ॥ తమిమేధా జననవ్రతాశ, వటు బృందమ్మెల్ల నీరల్లజేసి।
క్షేత్రముల్లై నిత్యవసంతవిభ్రమముతోఁ గన్పట్టు న వ్యాతపా।
ధములన్, సింగపు గోళ్ల చెందమున నందంబొందు బల్కొర కొ।
ఘమె కాఱేన్గులు దుర్ంచకుండ వనముల్గాపాడు చేపారెడున్॥27

(తెఱలో)

రామభద్ర! మిక్కిలి వేడుకతోఁ దపోవనభూములను గృతార్థములఁజేయుచు నింకను నెంతతడ వవలోకించనెంచితివి?

సంప్రతిహి॥

శ్లో॥ పరిణమయతి జ్యోతి ర్వృత్త్యా యజూంషి రుచాంపతిః
కిమపి ఋమినః సావిత్రాఖ్యం రహస్యముపాసతే
గురు రయ మనుష్ఠాస్య న్మాధ్యందినీం సవనక్రియా
మిహ మఖవిధా నేదీయాంసం భవంత మపేక్షతే। 28

రామ—(ఆశ్రుతి మభినీయ సానురాగం)

శ్లో॥ వారాంస్త్రీనభిషుణ్వతే విదధతే వన్యా శ్శరీరస్థితీ
రైణేయ్యాం త్వచి సంవిశంతి వసతేచాపిత్వచం తారవీం
తత్పశ్యంతి చ ధామ నాభిపతతో యచ్చార్మణే చక్షుషీ
ధన్యా వీతరజస్తమా భగవతీ చర్యేయ మాహ్లాదతే॥ 29

(పునర్నేపథ్యే పున స్తదేవ పఠ్యతే 'పరిణమయతీ' త్యాది॥)

రామ—(శ్రుత్వా ససంభ్రమమూర్ధ్వమవలోక్య) కథంగగనమధ్య మధ్యాస్తే నిదాఘదీధితిః। తదేహి యజ్ఞవాట మధిష్ఠాయ భగవతః క్రమేణకృతాహ్నికస్య కౌశికస్య ప్రత్యనంతరీ భవావః॥

(ఇతి పరిక్రామతః)

లక్ష్మ—(సర్వతో దృష్ట్వా) ఆర్య! పశ్య!

శ్లో॥ ఉద్దామద్యుమణిద్యుతివ్యతికరప్రక్రీడదర్కోపల
జ్వాలాజాలజటాలజాంగలతటీనిష్కూజకోయష్టయః
భ్రామోష్ణప్లవమానసూర్యకిరణక్రూరప్రకారా దృశో
రాయుష్కర్మ సమాపయంతి ధి గమూ ర్మధ్యాహ్న
శూన్యాదిశః॥ 30

ఇదిగో! యిపుడు,

ఉ॥ మిత్రుఁడిదే యజుర్మయతమించి రహించును; మౌనులెల్ల సా।
విత్రిముచేరి మంత్రిము జపింతురెహోమమునులన్; విశుద్ధ చా।
రిత్రి! భవద్గురుండుచితరీతిని మధ్యదినాధ్వర క్రియా। 28
సూత్రము నిర్వహించఁదలఁచున్, దలఁచున్నను జెంతనుంటకున్॥

రామ—(వినిపించుకొనక, మిక్కిలి యనురాగముతో)

చ॥ సలుపుమరిచ్చు మున్కలు త్రిసంధ్యలఁ, బాడుదుఋక్త్రితోళ్లఁ, జీ।
రలుగ ధరింతుత్రిపట్ట, మెయిరంజిలఁదాల్తురుబూది, పండ్లో।
యాకులో భుజియింత్రు, కన్నులకగోచరమైన వెలుంగె కంద్రపా!।
దళితరజస్తమస్సు లతిధన్యతమస్సులు మౌనిధర్మముల్॥ 29

(మరల తెరలో "మిత్రుఁడిదేయజు" అని చదువుచున్నాఁడు.)

రామ—(ఆలకించి తొట్రుపాటుతోఁ బైకిఁ జూచి) ఏమీ! అప్పుడే వెలుఁగులఱేఁడు నడిగగనంబు నెనసి యొనరుచున్నవాఁడా? అట్లయినఁ దమ్ముఁడా! రమ్ము! యజ్ఞవాటమ్మునకుం బోయి క్రమముగ మాధ్యాహ్నిక క్రియలు నెరపు గురువుగారికి సన్నిహితుల మౌదము.

(ఇరువురును నడచుచున్నారు.)

లక్ష్మ—(అంతటఁజూచి ఆర్యా! చూచితిరా!

సీ॥ కడుఁదీక్ష్ణతరములై యుడుకుఁజూపుచునుండు
చండభానుని దీప్తిమండలముల।
గాటమా కూటమి నాటి యొంతయు మండి
పడుచుండు రవిశిలాపటలివలన।

అంతికతమా చేయం యజ్ఞభూమిః తదేతన్న్యగ్రోధచ్ఛాయా మండల మధ్యాసీనా నృత్విజః ప్రత్యవేక్షావహే. గళితయావనే పునరహాని భగవంతం ద్రక్ష్యావః॥

రామ—ఏవమస్తు॥

(ఇతి పరిక్రమ్య నాట్యేనోపవిశతః)

లక్ష్మ—(పార్శ్వమవలోక్యచ)

శ్లో॥ మధ్యేవ్యోమ క్రీడయిత్వా మయూఖాన్
భానోర్బింబే లంబమానే క్రమేణ
స్వైరం స్వైరం మూలతః పాదపానాం
పశ్యచ్ఛాయాః క్వాపి దాశకర్ణతీవ॥ 31

రామ—వత్స ! మధ్యందిన అతీతే దినమప్యతీతమేవ॥

గలిగి యార్పఁగరాని బలుమాటలం బగ్గు
మనుచుండు పెనుపట్టులందుడస్సి।
తీతువుల్ నోళ్లెండి కూఁతలువీడఁగా
నిలఁగల్గు నావిరియునకరాళి।

తే॥ గీ॥ మిళితమై కన్నులకు మిరిమిట్లుఁగొలిపి
గట్టు పుటల వివరంబు గానరాక।
చూపుమాపు నిసీ! కడు శూన్యములగు
దిక్కుమాలిన దిక్కులు దినమునడుము॥ 30

యజ్ఞవాటిక యిక్కడకు మిక్కిలి చేరువుగానే యున్నది గదా! కనుక యీమఱ్ఱిచెట్టు నీడనుఁజేరియున్న ఋత్విజులం దిలకింపుచు నిక్కడఁ గొంతకడవుండి యెండయుడుగు కొంతశాంతించిన పిమ్మటంజేని యమ్మునివరుంజూతము.

రామ—అగునట్లే చేయుదము.

(ఇట్లు పరిక్రమించి కూర్చొనుచున్నారు.)

లక్ష్మ—(ప్రక్కగాఁజూచి)

చ॥ సుడిమినుఁ జిక్కఁ జక్క నలినప్రియు బింబము రుక్కదంబమున్।
బడిబడి నాడఁజేసి యటఁబాసి క్రమ్మంబుగ లంబమానమై।
బుడిబుడి మానమూని చనఁబోఁదరుపాళి మొదళ్లనుండి యే।
తఁడొవడిఁదక్కి నీడలను ద్రాడిపిలాగెడు లాగుదోఁచెడున్॥ 31

రామ—(అంతటం బరికించి వత్సా! మధ్యాహ్నసమయమతిక్రమించినది. ఇఁకఁ బవలంతయుఁ జెరిగిపోయినట్లే అదిగో! చూడుము!

శ్లో॥ గగనశిఖా ముదయాద్రే
రధిరూఢాః కష్టమర్క రథహరయః
అస్తమహీధర మనునా
ఝటితి సుఖేనావరోహంతి॥ 32

లక్ష్మ—ఆర్య! నూనమ న్యపరాపతిష్యంతి రక్షాంసి యదయమధ్వర వేదికాసన్నిధానే హరిస్వబాహుముఖేన భగవానుపాధ్యాయః పరిశాస్తి॥

రామ—(సరోషహుంకారం) వత్స! యద్యేవంస్యాత్!

శ్లో॥ కల్పాంతకర్కశ కృతాంతభయంకరం మే
నిష్ప్రత్యూహతః క్రతువిఘాతకృతామమీషాం
నీరాక్షసాం వసుమతీ మపికర్తుమద్య
పుణ్యాహమంగళమిదం ధనురాదధాతు॥ 33

లక్ష్మ—(విహస్య) కథం రజనీచరవినాశోత్కంఠా విసంస్థుల మార్య హృదయ మతిదీర్ఘదర్శినం కౌశిక మపి నసంభావయతి॥

శ్లో॥ అవిద్యాబీజవిధ్వంసా
దయమార్యేణ చక్షుషా
కాలౌ భూతభవిష్యంతౌ
వర్తమాన మవీవిశత్॥ 34

రామ—కిము చ్యతే తత్రభవాన్ విశ్వామిత్రః॥

ఆ॥ వె॥ పొడుపుఁగొండనుండి కడుఁగష్టముగమింటి।
మీదికెక్కినట్టి మిహిరురథఁపు।
టశ్వములు రయాన నస్తాద్రిపైఁ ద్రొక్కఁ।
జక్కఁదిగుచునుండె శ్రమము దక్కి॥ 32

లక్ష్మ—అన్నయ్యగారూ! నిక్కముగ రక్కసులువచ్చి పడునట్టివేళ యైనట్టులున్నది. కావుననే మిమ్ము గురువుగారు యజ్ఞవేదిక కడకు రమ్మని హరిస్వబాహునిచేఁ బిలిపించుచున్నారు.

రామ—(రోషముతోఁ గూడిన యహంకారముతో) వత్స! అట్లగునేని!

మ॥ ఖలవృత్తిం బ్రథితాధ్వరక్రియలువిఘ్నంబొందఁగాఁ జేయు వీ
రల ఖండించుటెకాదు భూస్థలిని నైరాక్షస్యమొందింపఁగాఁ
బ్రబలోగ్రాకృతిభాక్కృతాంత భయకృత్ప్రఖ్యాతిఁబెంపొందు నా
విలు పుణ్యాహసుమంగళాచరణ మిష్టేచేయుఁగాఁ జేయుఁడీ॥ 33

లక్ష్మ—ఆర్యా!, రాక్షససంహారమునందలి యతి సంభ్రమమునఁ గలంగిన మీహృదయ మీదీర్ఘదర్శియగు కౌశికమహర్షి యాన్నతినిగూడ మన్నింపనీయకున్నది. కాని,

కం॥ సదములమతియై మాయను।
మొదలంట నశింపఁజేసి మునువెనుకలనా।
నదనులను వర్తమానపు।
టదనెగ నొదవించు నీతఁడాంతరదృష్టిఁ॥ 34

రామ—అగు నిమ్మహాత్ముఁడట్టివాఁడే, చెప్పెడిదేమి?

శ్లో॥ పరిజ్ఞాతబ్రహ్మతత్త్వోపి
స్వర్గీణామైవ కేవల ఖేలతి
గృహస్థసమయాచార
పరిక్రాంతైః స్సప్తతంతుభిః॥ 35

అపిచ,

శ్లో॥ ఆదీక్షితకృత్యో వినయనమ్రమహేంద్రమాళి
మందారదామమకరందరసైరివాయం
పరిక్రాంతకుండలితనూతనభూతసర్గ
స్త్రైశంకవం చరిత మద్భుత మాతతాన॥ 36

లక్ష్మ—(పురోవలోక్య సహర్షం)

శ్లో॥ స్వాభి రధ్వరచర్యాభి
శ్రౌత మర్థం కృతార్థయన్
అయే కులపతిస్సోయ
మితఏవా భివర్తతే॥ 37

(తతః ప్రవిశతి దీక్షితవేషో విశ్వామిత్రః)

రామ—(నిర్వర్ణ్యసబహుమానం) వత్స! లక్ష్మణపశ్య॥

శ్లో॥ కర్మణాశూర్యమాణస్య
వ్యంజనై రధికోజ్జ్వలాం
తపస్తేజోమయీం లక్ష్మీ
మద్య పుష్ణాతి మే గురుః॥ 38

విశ్వా—(పరిక్రమ్య సహర్షం) హంత! కృతకృత్యప్రాయమాత్మానం
పశ్యామః॥

ఆ॥ వె॥ బ్రహ్మవేత్తయయ్యు స్వర్గకాముకులై గృ।
హస్థవిధులనందు, నందటట్టు।
లితఁడు నధ్వరముల నిటు పూని విహరించు;।
నింతెకాని స్వర్గమితనికేల ?॥ 35

ఇంతియకాక,

ఉ॥ నాకవిభుండె పాదనళినద్వయి వ్రాలఁ దదీయమస్తకా।
స్తోకసురద్రుమప్రసవసుందరదామమరందధార నా।
ర్ద్రీకృతుఁడైనరీతి జగతీకృతి నంటటితో నెమాని, వై।
శ్వాకుచరిత్రమద్భుతముగా నొనరింపఁడె! నాఁడె ప్రోఁడయై॥ 36

లక్ష్మ—(ఎదుటనుఁజూచి సంతోషముతో)

కం॥ శ్రౌతార్థంబు కృతార్థం।
బై తగఁదన యధ్వరక్రియల నెంతేనిం।
జాతుర్యమలరఁ గడు వి।
ఖ్యాతి మెయిన్నెరపి మౌని యదె, యిటువచ్చున్॥ 37

(తరువాత దీక్షితవేషముతో విశ్వామిత్రుఁడు ప్రవేశించును.)

రామ—(నిరూపించి మన్ననతో) వత్సా! లక్ష్మణా! చూడుము.

కం॥ శ్రౌతవిధానము నెరపుట।
కై తగు చిహ్నములు మేన నలవరచి తపో।
జ్యోతిర్మయ లక్ష్మికినిదు।
నాతతమగు శోభ, నస్మదాచార్యుఁడహా! ॥ 38

విశ్వా—(సమీపించుచు సంతోషముతోఁ దనలో) ఆహా! కృత
కృత్యప్రియుఁడనయినాను గదా! ఏమన,

శ్లో॥ నిర్వృత్తో బహుతావదధ్వరభుజా మాతర్ప్రణోఽయం విధి
ర్దాయాదేనసమం సుకేతుతనయా చాద్యైవ ఘాతిష్యతే
పాణౌకృత్య పున ర్వృషధ్వజధనుర్ధ్వంసైకశుల్కాం వధూ
మైక్ష్వాకే సురకార్యదిక్షు చలతి స్వాస్థ్యం విధాతాస్మహే॥39

(రామలక్ష్మణావుత్థాయోపసర్పతః)

విశ్వా—(రామమతిచిరం నిర్వర్ణ్య సస్నేహ కౌతుకం)

శ్లో॥ ఏష వైహారికం వేష
మాదధానో రఘూద్వహః
తత్వమాంతర మస్మాక
మమృతై రివ లింపతి॥ 40

(ఉభావుపసృత్య) రామలక్ష్మణౌ దాశరథీ అభివాదయేతే॥

విశ్వా—(ఆలింగ్య) వత్సౌ ! కిమన్యదాశాస్మహే॥

శ్లో॥ యువాభ్యా మభినిర్వృత్త
యోగక్షేమస్య వజ్రిణః
ఐశ్వర్యస్య ప్రక్రియామాత్ర
కృతార్థా స్సంతు హేతయః॥ 41

(ఉభౌ తూష్ణీమధోముఖౌ స్తః)

విశ్వా—(విహస్య) కచ్చిద్వత్సౌ సమంతాదుపశీలితోఽయం సన్నివేశః

ఉ॥ ఆయెను బూర్తి చాలవరకధ్వర, మిప్పుడ యాసుబాహులో।
మాయలమారి తాటకయు మాయు నిఁకఁ హరువిల్లు సజ్యమున్।
జేయుటె శుల్కమా వధువుఁజేకొని రాముఁడు దేవకార్యముల్।
చేయుచునుండ, నిందుతమిఁ జిత్తమునందు వహింతునెంతయున్ ॥39

రామలక్ష్మ—(లేచి యెదురుగా వెళ్లుదురు.)

విశ్వా—(చాలసేపు రాముని నిరూపించి స్నేహకౌతుకములతో)

కం॥ వైహారిక వేషంబున।
నాహా! కోదండధారియై నిల్చి మహా।
బాహుఁ డితఁడమృతవీచి స।
మూహములన్ నామనంబు మురుగన్ జేయున్॥ 40

(ఇరువురును సమీపించి)

రామలక్ష్మ—దాశరథులగు రామలక్ష్మణులు నమస్కరించుచున్నారు!

విశ్వా—(కౌఁగిలించుకొని) వత్సలారా! ఇఁక నింతకన్నను మాకుఁ గావలసిన దేమున్నది?

అర్కటవృత్తము—(కోకిలకాకము)

ఒనరఁగ మీరలిర్వురును యోగము క్షేమమునున్
గనుఁగొని తీర్పుచు న్వేలయఁగా దివిజేంద్రుఁడు దాఁ
దన కులిశాదికాయుధకదంబము లూరక త
ద్ఘనవిభవోరు చిహ్నములె కాఁగొని యుండనగున్॥ 41

రామలక్ష్మ—(తలవంచుకొని యూరకుందురు.)

విశ్వా—బాలులారా! యీ యాశ్రమపదమంతయుఁ జూచితిరా?

కచ్చిదస్మదీయా స్తపోవన విహారభూమయో రమయంతి
ఉపస్నేహయంతి వా గార్హస్థ్యమృషీణాం॥

(ఉభౌ సప్రశ్రయం) భగవన్ !

శ్లో॥ రమ్య మేతదరమ్యం వా
కః పరిచ్ఛేత్తు మర్హతి
కింతు ద్వయాతిగం చిత్త
మద్య నౌ పశ్యతోఽభూత్ ॥ 42

(ఇతియథోచిత ముపవిశతః)

విశ్వా—(సాకూతస్మితం) వత్సౌ !

శ్లో॥ ఇహావనేషు సకైతవ వామనో
మునిరతప్త తపాంసి పురాతనః
తమివ వా మనలోక్య తపస్వినో
నయనమద్య మనాగు దమీలయన్ ॥ 43

(ఉభౌ ముహూర్త మున్మనీ భవతః)

మాతపోవనభూములు మీకేమైన రమ్యముగా నున్నయవియా?
ఇమ్మునుల గృహస్థధర్మములు ప్రేమాస్పదముగానున్నవా ?

రామ లక్ష్మ—(వినయముతో)

తే॥ గీ॥ రమ్యమనుచును గాక యరమ్యమనుచు ।
నెన్ని నిర్ణయ మొనరింప నెవఁడు నేర్చు ।
దీనిఁగనుఁగొన్న మాత్రి మా మానసములు ।
పూనె ద్వంద్వాతిగపు చర్య ! మానివర్య ! ॥ 42

విశ్వా—(అభిప్రాయగర్భమగు చిరునవ్వుతో)

శ్లో॥—కా॥

వనమున నిందొకై తవపు వామనుఁడైన పురా ।
తన ముని తొల్లి సల్పెను వ్రితం, బతనింబలె మి ।
మ్మును గనసయ్యె నేడని తపోధనులెల్ల మునున్ ।
గనులను విప్పిరిప్పుడధికమ్ముగు నిమ్ములరన్॥ 43

పంచచామరము—(పాఠాంతరము)

ఘనుండు దంభవామనుండొకానొకప్డు తొల్లి యి ।
వ్వనమ్మున మ్మదమ్మునం దపం బొనర్చె న త్తపో ।
ధనుం బలెన్నిముంగనంగఁ దన్వి దీఱ. నేటి క ।
బ్బెనంచు నెంచి కన్నులిప్డు విప్పి రెల్లమానులుౕ॥ 43

(రామ లక్ష్మణులు ముహూర్తకాల ముత్సుకతనొఁదుచుందురు.)

విశ్వా—(స్వ) అయేకిమప్యుత్సాహవర్ధనాయ ప్రాగ్భవీయమంతః
కరణం మనుష్యాశిత మనయోః తదేతావదేవాస్తు అన్యథా
క్షిపామి (ప్రత్యగవలోక్య) కథముదయగిరికాశ్మీరకేదారస్య
ప్రభాతసంధ్యాలతాయాః ప్రథమస్తబకో గభస్తిమాలీ హస్తా
న్మహస్తికయా కుతూహలినీభిర్దిగంగనాభిః వారుణీం యావ
దుపనీతః॥

శ్లో॥ అయమపి ఖరయోషిత్కంఠ కాషాయమీష
త్ప్రస్నుతతిమిరోర్ణాజర్ఝరోపాంత మర్చిః
మదకలకలవింకీ కాకునాందీకరేభ్యః
క్షితిరుహశిఖరేభ్యో భానుమానుచ్చినోతి। 44

అపిచ,

శ్లో॥ మంత్రసంస్కారసంపన్నా
స్తన్వాదాదన్వతీ రవః
ఏతత్ప్రియా మయం జ్యోతి
రాదిత్యాఖ్యం నిమజ్జతి॥ 45

రామ—(సర్వతోఽవలోక్య) వత్స! లక్ష్మణ!

శ్లో॥ తాపసైరివ తేజోభిః
పుష్టనిర్వాణమేచకాః
దిశోజాతాః ప్రతీచీ తు
సముదాచరతి క్రమాత్॥ 46

విశ్వా—(తనలో వీరి యంతఃకరణములు కొంచెముత్సాహమునొందుటకుఁగాఁ బూర్వచరితము నించుక జ్ఞాపకము చేసితిని. ఇదిచాలును. ఇఁక వేరుతలఁపునకుఁ ద్రిప్పనగును. (పడమటి వైపుగాఁజూచి ప్రకాశముగా) ఓహో! ఉదయాద్రియను కాశ్మీర కుంకుమపుఁ బంటపొలము నందలి ప్రభాతసంధ్యాలతకుఁ గలిగిన రవిబింబంబను తొలి పువ్వుగుత్తి యత్యాసక్తలగు దిక్సతులచే హస్తాను హస్తికముగా వారుణీకాంతచెంతకుఁ జేర్పఁబడినది. అదిగో!

చ॥ ఎరుపగురంగుపైపయి నొకించుక చీఁకటినల్పు పొల్పిడన్।
నిరుపమతన్వహించురుచి నించెనుసర్చి, నినుండుఁ దా మదా।
కరకరవింకికానికర కల్పితకాకుశుభోక్తియుక్తవై।
నురుతర భూజరాజిశిఖరోపరిభాగమునుంచి డించెనుఁ॥ 44

మఱియును,

చ॥ నిగమపు సంస్కృతిం బఱపి నిత్యపవిత్రతఁగూర్చి యొంతయున్।
నెగడఁగఁజేయుచు న్జలధినీళులయందుఁ ద్రయీమయాత్మతన్।
దగు మహనీయ భాస్వదభిధానమున న్విహరించు తేజము। 45
ప్పొగఁ జరమాద్రినుంచి డిగి మున్గుచునుండెను దా నుదారతన్॥

రామ—(అంతటం గలయంజూచి)

ఉ॥ కానఁగనౌచునుండె నవెకంటివె! లక్ష్మణ! దిక్కులెంతయున్।
భానుననూనతేజమున బగ్గున మండినవై ప్రశాంతతన్।
బూనుటఁ జేసినాఁగ నలుపుం గొని యుండె నదే, ప్రతీచియున్,
మానక యిప్పుడిడ్డగుఁ, గ్రిమమ్మున నన్నిటితోటిపాటుగాన్॥ 46

కించ,

శ్లో॥ కాంచిద్బిభర్తి భూతి మాశ్రమభువో వైతానవైశ్వానర
జ్వాలోపప్లవమానధూమవలభీవిభ్రాన్తదిగ్భిత్తయః
శ్రూయంతే వటవ స్తృతీయసవనస్వాధ్యాయదీర్ఘానపి
స్పర్ధా బద్ధమనోహరం ప్రతి ముహుస్సాన్ద్రాఘయన్త
స్స్వరాన్॥ 47

విశ్వా—వత్స ! రాఘవ !

శ్లో॥ ఉన్మృక్తాభిర్దివసమణినా సర్వత స్తాభి రేవ
స్వచ్ఛాయాభి ర్నిచులితమివ ప్రేక్ష్యతే విశ్వమేతత్
పర్యంతేషు జ్వలతి జలధా రత్నసానౌ చ మధ్యే
చిత్రాంగీయం రమయతి తమస్తోమనీలా ధరిత్రీ॥ 48

లక్ష్మ—(సాశ్చర్యం)

శ్లో॥ తేజోమయంతమోమయ
మన్యతరస్యాం తదేవ దిక్చక్రం
కిమపి విచిత్రో ధాతు
స్సృష్టి రియం భువనకోశస్య॥ 49

(సర్వతోవలోక్య)

శ్లో॥ చూడారత్నై స్స్ఫురద్భిర్విషధరవివరా ణ్యుజ్జ్వలా న్యుజ్జ్వలాని।
ప్రేక్ష్యంతే చక్రవాకీమనసి నివిశతే సూర్యకాన్తా త్కృశానుః।
కిం చామీ శల్కయంత స్తిమిరముభయతో నిర్భరాహాస్తమిస్రా
సంఘట్టోత్పిష్టసంధ్యానలకణనికరస్పర్ధినో భాంతి దీపాః॥ 50

ఇంతియగాక,

చ॥ జ్వలనగృహమ్ములన్నిడి దివమునఁ గ్రమ్మెడు హోమధూమపుం।
వలభులు దిక్కుకుడ్యములపైఁ దగ వ్రాలుచుఁ గాల నాశ్రిమ।
స్థలు లలరుం శ్రుతిన్ స్వరము సంజెను దీర్ఘమయ్యెనఁ బంత మే।
పలర మఱింత దీర్ఘముగ నధ్యయన మ్మొనరింత్రిటన్ వటుల్॥47

విశ్వా—వత్సా! రామభద్రా!

మ॥ పవలెల్లన్ దొలగించి వెండి యిపుడా స్వచ్ఛాయలం దాల్చుకొ।
న్నవిధాన న్జగమొప్పెడున్ దమముఁ బల్లుల్యాన్ను లో రత్నసా।
నువుఁ బర్యంతములందు రత్ననిధులున్ భూరిప్రభల్ గొల్పఁగా।
భువి యెంతేనియు వింతమీఱు రుచితోఁ బొల్పారుఁ జిత్రాం

లక్ష్మ—(సాశ్చర్యముగా) గిమై॥ 48

కరిబృంహితవృత్తము.—

ఒక్కపుడు వెలుగొప్పెడును మఱియొక్కపుడు బలు చీఁకటుల్।
పిక్కటిలుచును దిక్కులలమెడుఁ బెక్కు వితములఁ నక్కటా!।
యక్కజముగను గాన నగు నల యబ్జజుని దగుచర్య దా।
నెక్కరణి సృజియింపఁ గలిగెనొ యిజ్జగము నిటు నేర్పుతోన్॥49

(అంతటం గలయంజూచి)

ఉ॥ పుట్టలు వ్యాళమాళిమణిపుంజపు రుక్కులఁ గ్రిక్కు, నగ్గి వేఁ।
బుట్టెడుఁ జక్రివాకి మదిఁ బొద్దుశిలన్నిడి, గాటపుందమం।
బట్టటుఁ ద్రోసి దీపనివహంబు లనూరజనీపరిఘట్టనన్।
బుట్టిన సాంధ్యరాగ హుత భుక్కణజాలములీలఁ గ్రాలెడిన్॥ 50

రామ—(విలోక్య)

శ్లో॥ విశ్వం చాక్షుష మస్తమస్తి హి తమః కైవల్య మాపాధిక
ప్రాచ్యాదివ్యవహారబీజరహితం దిఙ్మాత్ర మేవ స్థితం
గృహ్యంతే భయహేతవో వటుభి రప్యక్షోత్తరై ర్భాతి చ
ధ్వాంతేనాతిఘనేన వస్తు వచసా జ్ఞాతః స్వరేణాముకః॥ 51

లక్ష్మ—(సనిర్వేదం)

శ్లో॥ అస్సర్వతస్స్ఫురతు కైరవ మాపిబంతు
జ్యోత్స్నాకరంభ ముదరంభరయ శ్చకోరాః
జాతో య దేష చరమాచలచూడచుంబి
పంకేరుహ ప్రకర జాగరణ ప్రదీపః, 52

కించ,

శ్లో॥ ఘనతరతిమిరఘుణోత్కర
జగ్ధానామివ పతంతి కాష్ఠానాం
ఛిద్రై రమీభి రుడుభిః
కిరణవ్యాజేన చూర్ణాని, ॥ 53

రామ—(చూచి)

సీ॥ కాంచనంచితమౌ ప్రపంచమెల్లను బొంచు
గాఢాంధకారమొక్కటియె మించు।
నైంద్రాదిదిగ్వ్యవహారమెల్లఁ గృశించుఁ
గడలెల్లఁగూడి యేకత నటించు।
నెంత దృష్టిపటుత్వమేనియు నశియించుఁ
గలవెల్ల భయహేతువులనె పెంచు।
నెఱచీఁకటులు కంటితెఱ మాదిరి వహించు
రూప భేదపు చూపు మాపు గాంచు।

తే॥ గీ॥ నిట్టులుంటను జనులకు నిదియొ యదియొ।
వీఁడొ వాఁడొ యటన్న విభేద మెన్న।
స్వరము స్పర్శాదికంబులె సాధనత నె।
సంగు లోకమలోక లోచనత నెనయ॥ 51

లక్ష్మ—(విసువుదలతో)

ఉ॥ ఆయిఁకశంక దక్క కుముదాళి ముదంపడ వచ్చు నిచ్చమై।
ఆయిఁక జుట్టువచ్చుఁ బెరుగట్టుదరంభరముల్ చకోరముల్।
హాయిగఁ దీయవెన్నెలల, నంబుజజాగరణప్రదీప మ। 52
త్యాయతరూపమిప్డు చరమాచలకూటము మాటు నొందెడున్॥
మఱియును,

మ॥ బలితంబౌ తిమిరంబుపేరిటి యలివ్రాతంబు కాష్ఠౌఘముల్।
దొలువన్గలిన చిల్లులట్టులుడు సందోహంబులూహింపనై।
యల రంధ్రంబులలోననుండి పడు చూర్ణౌఘంబులంబోలెనిం।
పలరారున్వివరింప నయ్యుడుమయూఖానీకముల్గాంచితే॥ 53

(నేపథ్యే కళకళః)

(సర్వేససంభ్రమమాకర్ణయంతి)

(పునర్నేపథ్యే)

శ్లో॥ నిర్మజ్జ చ్చక్షురంతర్భ్రమిత కపిలితక్రూరతారానరాస్థి
గ్రంథిం దంతాంతరాళ గ్రథిత మవిరతం జిహ్వయా ఘట్టయంతీ
ధ్వాంతేపివ్యాత్త వక్త్రజ్వలదనల శిఖాజర్ఝరే వ్యక్తకర్మా
నిర్యాంతీ గృధ్రరాద్రీం దివ ముపరి పరిక్రీడతే తాటకేయం॥54

కించ,

శ్లో॥ త్రేతాగ్ని కుండపూరంచ
వర్షంతో రుధిరచ్ఛటాః
హింస్రాస్సుబాహు మారీచ
ముఖ్యా నః పరివృణ్వతే॥ 55

విశ్వా—కథం తాటకా! వత్స! రామభద్ర!

శ్లో॥ వితాన మానుశ్రావికం గృహేషునః
ప్రతిష్కరంతీ కిమియం ప్రతీక్ష్యతే
సుబాహుముఖ్యై స్సమ మాతతాయిభి
ర్గృహాణ చాపం నిగృహాణ తాటకాం॥ 56

రామః—(సఘృణాతిరేకం) భగవన్ స్త్రియమిమాం॥

(నేపథ్యే)

అబ్రహ్మణ్య మబ్రహ్మణ్యం తాత విశ్వామిత్ర రాక్షసైః కి
యచ్చిరం పరిభూయామహే ప్రహీయతా మధిజ్యధన్వా దాశరథిః

(తెఱలోఁ గలకలము)

(అందఱును బొబ్రిపడుచు నాలకించుచున్నారు.

(మరలఁ దెఱలో)

మ॥ కనుదో యిప్పుడె గుబ్రిల్లు పర్వ, బలునాల్కన్ గోరలన్జిక్కఁ గొ।
న్ననరాస్థు ల్వెడలించి వేసములుచూక ధ్వాంతమ్ముఁ దద్వక్త్ర భా
గనలార్చుల్ దొలగింప నోర్దెఱచి, గృధ్రానీకరాద్రింబుగా।
వినుఁ గల్పించుచు నాడుఁ, దాటక యదే! పెన్భీతికిన్మాతువై॥ 54

మరియు,

శా॥ అండన్ హోమపుటగ్గికుండములు రక్తాసారపూరంబులన్।
నిండంజేయుచుఁ గ్రూరకర్ముఁడగు నన్నీచుండు మారీచుఁడు।
ద్దండుండైన సుబాహుఁడు న్మొదలుగా దైత్యాళులుగ్రాకృతి।
జ్జండారావములొప్ప నుప్పరమున న్మామీఁది కుంకించెడిన్॥ 55

విశ్వా—(ఆలకించి సాభిప్రాయముగ) ఏమీ! తాటకయేనా!
వత్సా! రామభద్ర!

త॥ అనఘ! మామకయజ్ఞపుం గ్రియ కంతరాయమొనర్చు నీ।
పెను నిశాచరి నింకఁ జూచెదవే త్వదీయపుఁ జాపమున్।
గొనుము వేఁబఱిగొన్న తద్గయుఁ గ్రూరచిత్తులు దుష్టవ।
ర్తనులునైన సుబాహుముఖ్యులదాజితోడను దాటకన్॥ 56

రామ—(మిగులఁ గనికరముతో) మహాత్మా! యియ్యబలనా!

(మఱలఁ దెఱలో)

అయ్యో! అయ్యో! రక్షింపుము! రక్షింపు మో తాత! విశ్వామిత్ర! ఇంకను నెంతతడవిట్లు పరిభవమందుదుము? వేగముగా

రామ—(విహస్య, నేపథ్యాభిముఖమవలోక్య) బాలస్తే! హ్రస్వబాహో!
ముహూర్తం ధీరో భవ!

శ్లో॥ అలం కృశిత్వా గురురల్పకోయం
విధిస్త్వదాజ్ఞైవగరీయసీనః
సకౌశికస్య త్వయి ధర్మపుత్రే
పుత్రే మధుచ్ఛందసి వా విశేషః। 57

విశ్వా—(విహస్య) వత్స! కృతముత్తరోత్తరేణ నన్వయం నేదీయా
నాశ్రమోపఘాతః॥

లక్ష్మ—(సవ్యథమివ) స్వగతం

శ్లో॥ మీమాంసతే కిమార్యోయం
కౌశికే ప్యనుశాసతి
వాచమేషా మృషీణాంహి
శాస్త్రమేవానువర్తతే॥ 58

రామ—(స్వగతం)

శ్లో॥ గుర్వాదేశాదేవ నిర్ణీయమానో
నాధర్మాయ స్త్రీవధోపిస్థితోయం
అద్య స్థిత్వా శ్వో గమిష్యద్భిరల్పై
ర్లజ్జాస్మాభి ర్మీలితాక్షైర్జితైవ॥ 59

కింతు,

శ్లో॥ దీర్ఘంపరిజాభిగతికౌతుకినీభిరాభి
రస్మిన్నకీర్తిపటహే మమ తాడ్యమానే

నెక్కిడిన వింటితో దాశరథిని బంపవేమి ?

రామ—(నవ్వి, తెలవంకఁజూచి) బాలమునీ ! హ్రస్వబాహా ! ఇఁక నొక్క నిముస మోర్చుకొనుము !

కం॥ తొందరనొందకు మిది మా ।
కుం దలపనలంతి యయ్యుగ్రుఁ డిప్పుడె; గురుఁడే ?
నందనుఁబలె నినుఁజూచు న ।
నం, దగునిను గౌరవింప నాకెంతేనిన్॥ 57

విశ్వా—వత్స ! ఉత్తరోత్తరములతోఁ బనిలేదు. జాలము చేయ వలదు. ఆశ్రమోపరోధము సమీపించుచున్నది.

లక్ష్మ—(సబాధకముగాఁ దనలో)

తే॥ గీ॥ కౌశికుం డానతిచ్చిన కార్యమునకె ।
యన్న, యేమొకో ! వెన్కముందాడుచుండె ?
నెన్నిచూచిన శాస్త్రంబె, యిట్టిరెన ।
ఋషుల వాక్యానుసరణంబు నెనయుచుండ !॥ 58

రామ—(తనలో)

తే॥ గీ॥ దేశకుని యాజ్ఞ చేనగు స్త్రీవధయును ।
బాపమనరాదు, నేఁడుండి రేపుపోవు ।
నస్మదాదుల కలఁతులకైనసిగ్గు ।
పోయినట్టులె సుంత కన్నోమెదమనిన॥ 59

కాని,

ఉ॥ దిక్కుల వారు వారుఁగడుఁ దీరని కూరిమి నాదు మర్త్యశో
ధక్కనుమ్రోయుఁజేయ నకటా! ప్రకటుండు, మహోమయుండునౌ

జ్యోతిర్మయేన వపుషా జగదంతసాక్షీ
లజ్జిష్యతే కులగురు ర్భగవాన్ వసిష్ఠః॥ 60

(నే ప థ్యే)

శ్లో॥ అలమిష్ట్వా మఖా న్యూర్ధ్వాః
ఖడ్గధారేయ మస్తినః
అటవీయా నయం పంథాః
స్వర్లోక ముపతిష్ఠతే॥ 61

రామ—(శ్రుత్వా సరోష సంభ్రమముత్థాయ సవినయమంజలిం బధ్వా॥)

జగద్గురో గాధినందన,

శ్లో॥ దశరథకులే సంభూతం మా మవాప్య ధనుర్ధరం
దినకరకులాస్కందీ సోఽయం కళంక నవాంకురః
ఇతిహి వనితా మేనాం హంతుం మనో విచికిత్సతే
యదధికరణం ధర్మస్యాయం తవైవ వచాంసి నః॥ 62

నక్కల దేశికుండు జగదంతములన్నను సాక్షియాచుఁ బెం।
పెక్క వశిష్టమౌనివరుఁ డీ పెనుసిబ్బితి కెట్లు సైచునో॥ 60

(తెఱలో రక్కసులు)

కం॥ చాలు నిఁక మూర్ఖులారా!
యేలా ? త్రిదివంబు గోరి యిష్టులొనర్పన్ ।
జాలెదు మా యసిధారయె ।
యాలోకముఁ జేరు చేరువగు దారినిడన్ ॥ 61

రామ—(విని, క్రోధముతోఁ దొట్రువడుచు, వినయముతో నంజలిపట్టి)

సీ॥ స్త్రీవధ యొనరింపగా వచ్చుటయె విష
యం బది దశరథునన్వయమున ।
వఱలెడు నొక ధనుర్ధరుఁడ నే నొనరింప
నాసూర్యపర్యంత మగునొ వంక ।
మను శంక ధర్మశాస్త్రనిషిద్ధమని పూర్వ
పక్షము రెండవ బ్రాహ్మవనఁగ ।
దగు నీదు నాజ్ఞ శిద్ధాంతము మఖరక్ష
తగు నుపయోగ మాధార మీవ ।

తే॥ గీ॥ యనుచు ధృతిగాంచి మది సందియము నడించి ।
నీవు పలుకెంచి, భరము నీమీఁదనుంచి ।
చాపము ధరించి శరమును సంఘటించి ।
తాటకనుదుంచి వత్తు శాంతమువహించి ॥ 62

(ఇతి ప్రణిపత్య) మాభైష్ట తపోధనాః !

శ్లో॥ రజని చరచమూ రమూ రవాస్య
స్నయ మహ మాగతఏవ రామభద్రః
కుశికసుతకుశాగ్రితోయబిందో
రిదమనుకల్ప మవైత కార్ముకం మే॥ 63

(ఇతి ధనురారోపయన్ నిష్క్రాంతః)

లక్ష్మ—(సాశంకం స్వగతం) దిష్ట్యాభ్యాత్రేణ ధర్మేణ కౌమార మప్య శూన్య మార్యస్యతావదాసీత్ (నేపథ్యాభిముఖమవలోక్య) (హర్షం నాటయన్ (ప్రకాశం) భగవన్! కౌశిక! పశ్య! పశ్య! పురస్తాదార్యే ధృతధనుషి,

శ్లో॥ వాయవ్యాస్త్రవ్యతికరనిరాలంబన స్తాటకేయః
ప్రాస్తో జీవన్ మరణ మసుభి ర్వ్యపయుక్తస్సుబాహుః
కృత్తోన్మక్తా భువి చ కరుణాశ్చర్యబీభత్సహాస
త్రాసకోధ్రోత్తరళ మృషిభి ర్దృశ్యతే తాటకేయం॥ 64

విశ్వా—(విలోక్య) వత్స! లక్ష్మణ! విస్మయేన ప్రమోదేనచ పరవంతోవయం నవాచా మధీశ్మహే వక్తవ్యం వా కిమస్తి నఖ ల్వియ న్నద్యతనీ వః ప్రతిష్ఠా॥

శ్లో॥ దిక్పాలకషకీర్తిధాతవియతో నిర్వ్యాజనీరోద్ధతా
స్తే యూయం రఘవః ప్రసిద్ధమహసో యై స్సోపి దేవాధిపః
బిభ్రైరె రసురాధిరాజవిజయక్రీడానిదానం ధనుః
పౌలోమీకుచపత్రభంగ రచనాచాతుర్య మధ్యాపితః॥ 65

[మొ్రక్కి, తెఱవంకఁజూచి] తపోధనులారా!

తే॥ గీ॥ విడువుఁడిఁక భీతి రాఘవుండిదోగో వచ్చె!।
డీకొనిన సోఁకుమూఁకల ఢాక వీడఁ।
గౌశికకుశాగ్ర జలబిందు కల్పమనుచు।
మనమున నెఱుంగుఁడీ ధనువెనయునవువు!॥ 63

(అని ధనుష్టంకారముచేయుచు వెళ్లును.)

లక్ష్మ—(సఁదియముతోఁ దనలో) ఆహా! అన్నయ్యగారు వయస్సునఁ బిన్నలయ్యును క్షాత్రధర్మమునకు సుంతయు లోపము రానీయకుండుటెంతయు భాగ్యవశముగదా! (తెఱవంకఁ జూచి హర్షమునటింపుచు, ప్రకాశముగా)

మహాత్మా! కుశికాత్మజా! చూడుము! చూడుము! అదిగో! అన్నయ్యగారు ధనువు చేఁబూనినతోడనే,

శా॥ ఘోరంబై తగు మారుతాస్త్రమగతింగూర్పన్ మృతప్రాయుఁడై
మారీచుండు తొలంగెఁ; బ్రాణములకున్ బాసెన్ సుబాహుండును
న్నారుణ్యంబును గ్రోధమబ్రిము భయోత్కంపంబు నవ్వేవ యున్
మీరస్మానులుగాంచెఁ దాటకయు భూమింగూలెఁ గృత్తాంగియై 64

విశ్వా—వత్స! లక్ష్మణ! అద్భుత ప్రమోదములచేఁ బరవశులమై యున్న మేమిప్పుఁడేమియు ననఁజాలము. అయిన నవుటకు మాత్రమేమున్నది? ఇది మీకుఁ గ్రొత్త ప్రతిష్ఠ కాదు.

శా॥ లీలామాత్ర సురారిజైత్రమగు బల్విల్లూని శైలారికిన్।
బాలోమీ సుకపోలపత్ర రచనా పాండిత్య శౌండత్వమున్।
జాలం గ్రాలఁగఁజేయు చాయత యశస్సారంబు లస్మిరుచు।
న్నిద్ధామయుతుల్ త్వదన్వయగతుల్ నిర్వ్యాజధీరోద్ధతుల్॥ 65

లక్ష్మ—భగవన్ ! పశ్య !

శ్లో॥ అద్య నైశాచరీం సేనా
మేనా ముల్లోలయన్నయం
ఆధానం వీరధర్మస్య
నిర్మాయ త్వాముపస్థితః॥ 66

రామః—(ప్రవిశ్య) (సవైలక్ష్యం)

శ్లో॥ పూషా వశిష్టః కుశికాత్మజోయం
త్రియస్త్రపతే గురవో రఘూణాం
మహామునే రస్య గిరా కృతోపి
స్త్రైణో వధోయం న సుఖాకరోతి॥ 67

(ఆశ్రమమవలోక్య)

శ్లో॥ ప్రత్యాసన్నతుషారదీధితికరక్లిశ్యత్తమోవల్లరీ
బల్ల్యాభిర్మఖధూమవల్లిభి రమీ సమ్మీలితవ్యంజనాః
శ్వస్సంచీవరయిష్యమాణ వటుకవ్యాఘూతశుష్యత్త్వచో
సిద్ధాన్నాతిథయ స్తపోధనగృహాః కుర్వంతి నః కౌతుకం॥ 68

(పురోవలోక్య)

శ్లో॥ స్ఫురతిపురతోమాద్య న్మాకన్యచ్ఛకోరవిలోచన
ప్రకరకిరణశ్రేణీకత్తస్వహస్తఘనం మహః
హృదయలఘిమా మాభూత్రత్సే యోధృశాం ప్రతిభూరయం
కువలయదృశా మిందు ర్నేత్రై సుధాభి రనక్తి నః॥ 69

శ్లో॥ ఉన్మీలంతి మృణాళకోమలరుచో రాజీవసంవర్తికా
సంవర్తప్రతివృత్తయః కతిపయే పీయూషభానోఃకరాః

లక్ష్మ—చూడుఁడు ! మహాత్మా ! అన్నయ్యగారు

కం॥ టక్కరి రక్కసి మూఁకలఁ ।
దక్కక చక్కాడి వీరధర్మము గడుఁ బెం ।
పెక్కెడు పక్కికి మొదలిడి ।
యక్కజముగ మ్రొక్కవత్తురదె ! మీకడకున్॥ 66

రామ—(ప్రవేశించి) (వెల్లదనముతో)

ఆ॥ వె॥ రఘుకులీనులకును రవియు, వశిష్ఠుండుఁ,।
గుశికజుండు, మువురు గురులె, యందుఁ ।
గుశికజుని యనుజ్ఞగొని చేయు స్త్రీవధ ।
యును గలంచు నేమొకో ! మనంబు ! ॥ 67

(ఆశ్రమమువంకఁ జూచి)

ఉ॥ చేరువనొందు చందురు రుచిం దఱుగందు తమంబుఁ బెంచు చే
పారెడు హోమధూమమున వ్యంజనముల్ మఱుఁగంద, నాగతు
ల్గూరుకునంద, శుభ్రితనుగూర్చి వటుల్మఱునాడు గట్టఁగా
నాఱఁగవైచు బట్టలలరంద మునీంద్రుల యిండ్లు లిమ్మెడున్॥ 68

(ఎదుటం జూచి)

చ॥ కడు నే పొందెను చందమామ పులుగుం గాటంపు కన్గంపు డా
లిడు చేయూతను దేజుపెంపుఁగొన నింకిందీవరాక్షుల్బయం ।
పడ కుండిప్లప్రియూగమంబగును దద్బారంబు నాదంచుఁ జా ।
టెడు రేఁజేఁడదె కన్నుదోయి నిడుదుండెన్ బల్సుధాధారలన్॥69

ఉ॥ కంజదళంపుఁ బెంపుఁసుపఁ గంకణమూని బిసోపమంబులై
రంజిలు కొన్నియిందుని కరంబు లగ్రాగ్రములం దగుం తమః ।

జ్యోత్స్నాశ్రీధవళీభవత్సు గిరిషు క్షుబ్ధోయ మున్మజ్జతా
విశ్వే నేవ తమోమయో నిధిరపా మహ్నాయ ఫేనాయతే॥70

(సనిర్వేదం)

శ్లో॥ ఇందుర్యద్యుదయాద్రిమూర్ధ్ని న విభాత్యద్యాపి తన్మాస్మభూ
న్నాసీరేపి తమస్సముచ్చ్రయ మమూ రశ్మీలయంతి త్విషః
అప్యక్ష్ణోర్మ్న ముద్గిరంతి కుముదైరామోదయంతే దిశ
స్సంప్రత్యర్ధ్వమసౌ తు లాంఛనమభివ్యక్తుం ప్రకాశిష్యతే॥

(సహర్షం)

శ్లో॥ కాశ్మీరేణ దిహానమంబరతలం బాహుభ్రివా నానన
ద్వైరాజ్యంవిదధాన మిందుదృషదాం భిందాన మంభస్సిరాః
పత్యుస్యత్సుపురహూతపత్త్రనవఘూదత్తార్ఘదూర్వాంకుర
గ్రాసక్షీబకురంగ మైందవ మిదం బింబం సముజ్జృంభతే॥ 72

ఏతాశ్చ

శ్లో॥ పౌలోమీకుచకుంభ కుంకుమరజస్స్వైజస్య జన్మోద్ధతా
శ్శీతాంశో ర్ద్యుతయః పురందరపురీసీమ్నా ముపస్కుర్వతే
ఏతాభిర్లిహతీభి రంభతనుసాన్ద్రథ్నతీభి ర్దిశః
క్షోణీ మాస్తృణతీభి రంతరతమం వ్యోమైవ మోజాయతే॥73

అపిచ,

శ్లో॥ నైవాయం భగవానుదంచతి శశీ గవ్యూతిమాత్రీమపి
ద్యామద్యాపి తమాంసి కైరవకులశ్రీచాటుకారాః కరాః
మజ్జంతి స్థలసీమ్ని శైలగహనోత్సంగేషు సంయంత్రతే
జీవగ్రాహ మివ క్వచిత్క్వచిదపి చ్ఛాయాసు గృహ్ణాంతిచ॥ 74

పుంజముపేరి వారిధిని మున్గిన విశ్వము వేగ నిప్డు పై
కిం జనఁబోఁగలంగి కలిగె న్నురుగుం గములంచు నెంచెనై॥ 70

(నిర్వేదంబుగా)

శా॥ ఇంకన్దోఁచెడ తొంటిమెట్టనెల, పోనిమ్మేతదగ్రాంశులే
యింక న్జేసెడి నిర్గఁ గన్నులకు హాయిం గూర్చెడి న్గల్వలన్
బొంకం బొందఁగఁ జేసి చేసెడి దిశామోదంబిఁకీ తండ నా
నంకంబు న్బ్రకటించు మాత్రమునకే యభ్రంబునిట్టొందెడున్॥71

(సంతోషముతో)

ఉ॥ కుంకుమపూతనింగికళికుంతలిమోమునకు న్ద్వితీయ రా
జ్యాంకదమిందుకాంతములకప్పుల క్రొవ్వులవిప్పు నాచునే
ణాంకుని బింబముప్పు నమరాయతదృక్పురి కల్పితార్ఘ్య దూ
ర్వాంకుర మత్తవృత్తమయి యంకకురంగమెసంగు భంగితోన్॥72

ఇదిగో!

మ॥ ఎరుపుందాల్చి శచీ సతీ వదనమందింపారు కాశ్మీర పు
న్నురువుం బోల్తావటేని వాల్పురల పోల్కిన్స్త్రానుగావించెడిన్
దఱుచౌ చీఁకటి మాసఁగా దెసల భేదమ్మొనఁగా క్షోణిపైఁ
బారయుం బూనెడు దీన నంతరతమవ్యోమంబు భాసిల్లెడున్॥ 73

మఱియును,

చ॥ కువలయ నాథుఁడింక నిరుక్రోసులు మాత్రపు దూరమేనియున్
దివి కెగఁబ్రాక లేఁ డపుడె దీప్తులు కల్వలఁదట్టు నిర్గఁ ద
వ్వవలకుఁ గొట్టుఁ, బెట్టు నగమాటవి పట్టులఁ బట్టుగొన్నిటిన్
జవమునఁ బ్రాణభీతి నవి చాయల గుంపులనాఁ జలింపఁగాన్॥74

(జ్యోత్స్నాతిశయం నిరూప్య)

శ్లో॥ కింను ధ్వాంతపయోధి రేష కతకక్షోదైరివేందోః కరై
రత్యచ్ఛోయమధశ్చ పంకిల ఇవ చ్ఛాయాపదేశాదభూత్
కిం వా తత్కరకర్తరీభిరభితో నిస్తృత్తా దుజ్జ్వలం
వ్యోమ్నైవేదమితస్తతశ్చ పతితా శ్ఛాయాచ్ఛలేన త్వచః॥ 75

(పరిక్రమ్య పార్శ్వతోఽవలోక్య)

శ్లో॥ దలవితతి భృతాం తలే తరూణా
మిహ తిలతండులితం మృగాంకరోచిః
మదచపలచకోర చంచుకోటీ
కబళితతుచ్ఛమివాం తరాంతరాభూత్॥ 76

(విభావ్య)

శ్లో॥ త్రిభువనతమోలుంటాకీనా మహో మిహిరత్విషా
మభిపిధిరసౌ కోకశ్రేణీ మనస్యవశిష్యతే
క్షుధమపితమస్స్వాదాంతః ప్రవిశ్య వినిఘ్నత
శ్శశధరకరా నచ్ఛిన్నాగ్రాం శ్చరంతి చకోరకాః॥ 77

(అపిచేదానీం)

శ్లో॥ తథా పౌరస్త్యాయాం దిశి కుముదకేదారకలికా
కవాటఘ్నీమిందుః కిరణలహరీ ముల్లలయతి
సమంతా దున్నిలద్బహుళజలబిందు స్తబకినో
యథా పుంజాయంతే ప్రతిగుడక మేణాంకమణయః॥ 78

(పరిక్రామన్నూర్ధ్వమవలోక్య)

(వెన్నెలపెంపు నిరూపించుచు)

భాస్కరవిలసిత వృత్తము—

చందురు కరకతకంబులచేఁ స్వచ్ఛంబగు తిమిరజలధియొ యిదంకున్।
గ్రిందగు బురదలో నీడలుకాకా ఘృష్టుల నెడు నులులోనరఁగఁజెక్కం।
జెందిన ధగధగచే నిటులెంతేఁజెల్వగు నమరపథమొ యిదియో రీ 75
తింౘెగి యిటునటుఁదూలినవై ధా త్రింబడి కనఁబడుతోలుకలోనీడల్॥

(తిరిగి పరిక్కగాఁజూచి)

చ॥ తరుచయియొప్పు పత్ర సముదాయము లెంతయుఁ గల్గియున్నయీ।
తరువులక్రింద నిందురుచి తద్దయునుం దిలతండులక్రియన్।
బరగెడు; నందునందు మదవత్తమముల్ చపలంబులైన చం।
దురుపులుగుల్ దినంగడఁగి తోఁటులఁజిల్లులు వెట్టెనోయన్॥ 76

(విశేషముగా భావించి) అక్కటా!

ఉ॥ పూని జగత్త్రియానఁ దమమున్ద్రోలఁగింపుచ దేమొ పద్మినీ।
జానికరాళి జెక్కవలస్వాంతములన్నిగిలెన్ శశిప్రభల్।
లోనికిఁ దామెపోయి త్రుటిలోనహరించును క్షుత్తమంబు ల।
త్లైనను దుశ్ఛకోరకముల య్యో! యవే మొదలంటమెక్కెడున్॥77

(మఱియునిప్పుడు)

చ॥ గురుజలబిందు బృందముల గుత్తులు గుత్తులు గట్టుటన్ సుధా।
కరమణు లొక్కటొక్కటియుఁ గన్గొనఁగాఁ బెద పెద్దప్రోవులై।
పరఁగెడునట్లు తోఁదైన నపారముగాఁ బ్రవహింపఁ జేయు రే।
దొరకిరణౌఘముల్గలువదోడ్డికవాటపు మీట మీటుచున్॥ 78

(తిరిగి పైగఁజూచి)

శ్లో॥ తరుణతమాలకోమలమలీమస మేతదయం
కలయతి చంద్రమా నను కళంక ఇతి బ్రువతే
తదనృతమేవ నిర్దయవిధుంతుద దంతపద
వ్రణవివరోపదర్శిత మిదం హి విభాతి నభః॥ 79

కించ,

శ్లో॥ రుచిభి రభిత స్తంకోత్కీర్ణై రివ త్రిసరేణుభి
ర్యదుడుభి రపి స్థూలై శ్ఛిద్రై రివ భిద్యతే నభః
ప్రకృతిమలినో భాస్వద్బింబోన్మృజా కృతకర్మణ
స్త దయమపి హి త్వష్టుః కూటే భవిష్యతి చంద్రమాః॥ 80

లక్ష్మ—(సర్వతోదృష్ట్వా)

శ్లో॥ భూయస్తరాణి యదమూని తమస్వినీషు
జ్యోతీంషి చ ప్రవిరళాని తతః ప్రతీమః
సంధ్యానలేన భృశ మంబరమూషికాయా
మావర్తితై రుడుభి రేవ కృతోఽయ మిందుః॥ 81

(విహస్య) యథాధర్మమేవైతత్,

శ్లో॥ యత్ప్రియామమయూఖమాలిని తమస్తోమావలీఢాయుషాం
నేత్రాణా మపమృత్యుహారిణి పున స్సారోద్యథ ఏవాత్రథా
అంభోజాని పరాంచి తన్నిజమఘం దత్వేవ తేభ్య స్తతో
గౌరాంగీవదనోపమా సుకృత మాదత్తేపతి ర్యజ్వనామ్॥ 82

విశ్వా—(సర్వతోఽవలోక్య) అహహ! నామధేయ మాధుర్య
మాత్రా దపరమార్థపారదృశ్వానో విప్రలభ్యంతే!

మ॥ కొమరుం జీఁకటి చెట్టులట్టు గనుఁ దట్టుక్కల్లేరు నైల్యంబు చంద్రముబింబంబునఁ దోఁచెఁ జూచి జనులారా! యేదోకొదండు రక్రిమ మామాట దయావిహీనుఁడగుచున్ రాహుండు
కూ్రరంపుదం
తములన్జెయి వ్రిణంపుఁదూటుల ననంతం బట్టు కన్పట్టుడున్॥ 79

మరియు,

మ॥ ఉళులన్పట్టుఁట బట్టి తూలునణులట్లొప్పారు తేజంబులం
బలు ముక్కలవ్వలె నొప్పు రిక్కలను నభ్రిం బొప్పటంజేసి ము
న్నల యుష్టాంశుని సానదీర్చి చతురుండౌ త్వష్ట నైజంపుఁ జె
న్నలినం జెందుదుఁగూడ సానవెనయింపంబోలునా నొప్పెడున్॥80

(అంతటంజూచి)

ఉ॥ ఎన్నోయుదుల్లమస్వినుల, సిన్నియె వెన్నెలరేల, నంట గ।
న్గొన్నపుడా యుడు వ్రిజముఁగూడను జేరిచి సాంధ్యపహ్నిచే।
వి న్నను మూసలోఁగరఁగి వేధ నిసిన్నిసి బొంచుమందునో। 81
యి న్నలినారి నంచు మదినెంచఁగ నయ్యొను మాకుఁజూడఁగన్॥

(నవ్వి) యిట్లు కాదగినదే,

చ॥ అసదృశుఁడా సుధాంశుఁడిరు లాయువుఁగప్పిన కన్నుదోయికా।
ననమయు మృత్యుహారి దివసాంతమునం దతిథిత్వమందిఁ రాఁ।
గసరి యుపేక్షసేయు నల కంజములం।దన దోసముంచి బ।
ల్వెసఁగనుఁదాను వానిదగు లేమలమోములఁబోలు మేలిమిన్॥82

విశ్వా—(అంతటంజూచి చిరునవ్వుతో) అకటా! పేరి మాధుర్య మాత్రముచేతనే నిక్కమెఱుంగక భోగపరతంత్రులెంతయు భ్రాంతిజెందుదురుఁగాని

తథాహి,

శ్లో॥ స్మేరా దిశః కుముదముద్భిదురం పిబంతి
జ్యోత్స్నాకరంభ ముదరంభరయ శ్చకోరాః
ఆః కింప్రు గతిర్మునిలోచనదూషికాయాం
పీయూషదీధితి రితి ప్రథితోఽనురాగః॥ 83

(రామంచదృష్ట్వా సహర్షస్మితం) కథ మయం కౌమారాంక విజయ పరిత్యాగతోఽపి తాటకానిగ్రహేణ ఘృణీయమాన స్సహసానోపతిష్ఠతేవత్సః (లక్ష్మణం ప్రతి) వత్స! సౌమిత్రే! అస్మాక మనేన వృత్తాంతేన ప్రదోషలక్ష్మీ రియమనూద్యతే. పశ్య!

శ్లో॥ నిశాచరాణాం తమసాం నిహంతా
పురోయ ముద్గచ్ఛతి రామచంద్రః
అథోల్లసద్భి ర్నయనై ర్మునీనా
మయం కుముద్వాన్ జనిప్రదేశః॥ 84

రామః—(విభావ్య)

శ్లో॥ మదయతి యదుత్పన్నో దుగ్ధాంబుధే రయ మాబుధీ
న్నయతి నయనాద త్రేర్జాతో ముదం నయనాని చ
తదఖిలసుర శ్రేణీసాధారణప్రణయా శచీ
సహచర చరుస్థాలీ సోమ స్సమంజస మీహతే॥ 85

(సలజ్జముపసృత్య) భగవన్! కుశికనందన! అభివాదయే,

చ॥ కలువలవెంతయేరియు వికాసముఁ జెందినఁ జెందనిమ్ము, ది 83
క్కులకిపు డెంతయుం దెలివి గూడినఁ గూడఁగఁ నిమ్ము కాంతిపం।
క్తుల నుదరంభరుల్ మదచకోరము లానిన నాననిమ్ము కన్
నలుసితఁ డత్రి, కేటికో జనంబు మహానుహుఁడన్పుఁ బొంగఁగాని ॥

(రామచంద్రునిఁజూచి సంతసముతోఁగూడిన చిరునగవుతో)

ఏమి! యితఁడు పిన్నవయసున కున్నతిఁ జూపు నిజమగు విజయమును గడువడిం బడసి వచ్చియుఁ దాటకను గీటడంచితి నను సిగ్గుచేత వేగముగా నన్నుఁ జేరకున్నాఁడు. (లక్ష్మణునితో) వత్స! లక్ష్మణ! మన యిప్పటి చెంద మా ప్రదోషలక్ష్మి యందము ననుకరింపుచున్నది. చూడుము!

పృథ్వీవృత్తము—

క్షపాచరత మోనిహంతృత నెసంగు నీరామచం।
ద్రుపాల్పుఁ దిలకించు సన్మురుల తుష్టిమద్వృక్చయం।
బుపస్వటను నీప్రదేశము కుముద్వనంబట్లులై।
యపారరుచిపూరముం బడసి యార! రంజిల్లెడున్॥ 84

ఉ॥ ఇందుఁడు దుగ్ధవార్ధి నుదయించుటచే ముద మెల్లవార్ధులం।
బొందఁగఁ జేయు; నత్రిమునిపుంగవు కంట జనించి యుంట నా।
నందమొసంగు నెల్లనయనమ్ములకున్; సహపాఠియైన సం।
క్రందనునట్లు వేల్పునికరంబును బ్రోచు సుధాప్తిఁ నోఁదగున్॥ 85

విశ్వా—(సస్నేహ బహుమానమాలింగ్య) వత్స ! రఘునందన !
ఇత్థమేవ.

శ్లో॥ ప్రికృష్టైర్ త్రిభిప్రియ
కిృయాఫలవతో విధీన్
ప్రయుంజానా స్త్వయా వీర !
పరిపాల్యామహే వయం॥ 86

రామః—శిరసాగృహీత మాచార్యవచనమ్,

విశ్వా—(సమరధూళి ధూసరం రామస్య కపోలమున్మార్జయన్) వత్స ! యత్ సత్య మధునా సక్తంచరచక్రివ్యతికరేణ ప్రియసుహృదా సీరధ్వజేన వితన్యమానే వైతానే కర్మణి కంపిత మివ మేహృదయం॥

రామ—(సగౌరవం) భగవన్ ! కఏషసీరధ్వజోనామ ? య మద్య తే త్రిభువన దుర్లభోయం ప్రియసుహృచ్ఛబ్దప్రయోగః కమపి మహిమాన మారోపయతి।

విశ్వా—వత్స ! శృణోషి విదేహేషు మిథిలాం నామ నగరీం॥

రామః—యత్రిపవిత్రిమాశ్చర్యద్వయాంజనాః కథయంతి సకలరాజ దుర్ధర్షమైందు శేఖరం ధను ర్లాంగలముఖోల్లిఖిత విశ్వంభరా ప్రసూతి రగర్భసంభవా చ మానుషీ।

రామ—(సిగ్గుతో సమీపించి) మహాత్మా! కుశికనందనా! నమస్కారము.

విశ్వా—(స్నేహబహుమానములతోఁ గౌఁగలించుకొనుచు) వత్స! రఘునందన! యిప్పుడు మేము,

క॥ కోరిన కోరిక కర్తకుఁ
గూరుపఁగాఁ జాలునట్టి గురుయజ్ఞ విధు
ల్గూరుచు కొనుచుందుమో
వీర! రిపుల దున్మి నీవు విశ్రాంతి నిడన్॥ 86

రామ—గురువచనముల నిదె శిరసావహించి నాఁడను.

విశ్వా—(సమరధూళి గ్రమ్మిన రాముని కపోలమును దుడుచుచు) వత్సా! యిపుడీ రక్కసిమూకఁల రాక చూచిన నాప్రియమిత్రుఁడగు సీరధ్వజుని జన్నమెట్లున్నదో యని నా మనసు మిగులఁ గలవరపడుచున్నది.

రామ—మహాత్మా! యీ సీరధ్వజుఁడను నాయన యెవరు? ముల్లోకములకుఁ నొంద నలవిగాని 'ప్రియమిత్ర' శబ్దము మీవలన నందుటచే నెంతయు మహామహుఁడని తోఁచుచున్నవాఁడు!

విశ్వా—వత్సా! విదేహ దేశములందు మిథిలయను నొక పురముగలదని వినియుందువు గదా!

రామ—అవునుఁ అక్కడనేకదా, రాజులకెవ్వరికి నెత్తనైన శక్యముగాని హరువిల్లును నాఁగేటిచాలున బయల్పడిన భూగర్భసంభవయగు మనుజకన్యయును నద్భుతములు రెండు గలవని జనులెందఱో చెప్పుచుందురు.

విశ్వా—(విహస్య) అథకిం ?

రామ—(సకౌతుకం) తతః కింతస్యాం ?

విశ్వా—

శ్లో॥ అసౌ సీరధ్వజో రాజా
యో దేవా ద్ద్యుమణే రపి
అధ్యైష్ట యాజ్ఞవల్క్యస్య
ముఖేన బ్రహ్మసంహితాం॥ 87

తస్యచ న్యస్తశస్త్రస్య పురాణరాజర్షే ర్జనకవంశజన్మనో దీక్షావిలోపశంకా పర్యాకులయతి మాం తదేన మాయుష్మంతౌ విధిశేష మస్మదీయం సమాప్య సహైవ మిథిలాం ప్రతిష్ఠామహే.

రామ—(సహర్ష మపవార్య) వత్స! లక్ష్మణ! మమాపి తరుణరోహిణీరమణచూడామణిపాణిప్రణయిని బాణాసనే కౌతుకమస్తి.

లక్ష్మ—(సపరిహాసం) ఆర్యాయా మయోనిజన్మని కన్యాయాంచ.

రామ—(సరోషస్మితం) కథ మన్యదేవ కిమపి ప్రహసనం సూత్రయతి భవాన్ (మునిం ప్రతి) భగవన్! ఇక్ష్వాకుకులగురోర్యదభిరుచితం భవతే!

—(ఇతి పరిక్రమ్య నిష్క్రాంతాస్సర్వే)—

ద్వితీయోంకః

శ్రీ ర స్తు.

భట్టమురారిప్రణీతే-అనర్ఘరాఘవే

తృతీయోఽంకః

(తతః ప్రవిశతి కంచుకీ)

కంచు—(జరావైక్లబ్య విసంస్థులాని కతిచిత్పదాని గత్వా ఆత్మాన ప్రతి సఖేదోపాలంభం)

శ్లో॥ గాత్రై ర్గిరా చ వికల శ్చటు మీశ్వరాణాం
కుర్వ న్నహం ప్రహసనస్య నటః కృతోఽస్మి
త న్మాం పునః పలితవర్ణకభాజ మేనం
నాట్యేన కేన నటయిష్యతి దీర్ఘ మాయుః॥ 1

(పురోఽవలోక్య) అయె ! సీతాపాదమూలోపజీవిని ! కలహంసికా !

కలహంసికా—(ప్రవిశ్య) ఆర్య ! ప్రణమామి !

కంచు—వత్సే ! కల్యాణీభూయాః !

కల—ఆర్య ! చిరేణ కుతోఽయమాయుం !

కంచు—(విమృశ్య) కిన్నుకథ్యతే వత్సే ! విదితమేవైతద్భవత్యా తత్రాదృగద్భుతం దారకద్వయ మాదాయ భగవాన్ కౌశికో యజమానం మహారాజం సీరధ్వజ ముపస్థిత ఇతి !

అనర్ఘరాఘవము.

తృతీయాంకము.

(తరువాత కంచుకి ప్రవేశించును.)

కంచు—(ముదిమిచే నొదవిన వణఁకునఁ దడఁబడు నడుగులతోఁ గొంచెమునడచి విసువుదలతోఁ దన్నునిందించుకొనుచు)

చ॥ పటుతనడంచి యంగములఁ బల్కులఁ దొట్రుపడించి రాట్సభన్
చటువచన ప్రయోగములు సల్పెడు హాస్యరసప్రబంధపున్
నటునిఁగఁజేసెఁ, బూసె వదనమ్మునఁ గ్రమ్మర వెల్లరంగు, న
న్నిటు వయినీ చిరాయుష్కఁక నెట్టునటింప ఘటింపనున్నదో ?॥ 1

(ఎదుటనుజూచి) ఏమీ! సీతాకుమారికయొద్దనుండు కలహంసికయా!

కలహంసిక—(ప్రవేశించి) అయ్యా! నమస్కారము!

కంచు—ఓసీ! నీకు మేలగుఁగాక!

కల—అయ్యా! ఏల నేఁడింత యాలస్యముగ వచ్చుచుండిరి?

కంచు—(విమర్శించి) ఓసీ! చెప్పకపోనేల? నిరుపమానము సత్యవ్రతమునగు బాలకద్వయమును వెంటనిడుకొని కౌశిక మహర్షి మన యజమానుఁడగు జనకమహారాజునొద్దకు వచ్చియున్న సంగతి నీ వెఱిఁగినదే కదా!

కల — ఆర్య ! తయోః ప్రభావం నామధేయంచ శ్రోతుమస్తి మే కౌతూహలం

కంచు — వత్సే ! కథయామి.

శ్లో॥ త్రయస్త్రింశత్కోటిత్రిదశమయమూర్తే ర్భగవత
స్సహస్రాంశో ర్వంశే జయతి జగదీశో దశరథః
యదస్త్రై రస్నిగ్ధై రసురయువతిశ్వాసపవన
ప్రకోపే సిద్ధే నస్స్పృశతి శతకోటిం శతముఖః॥ 2

శ్లో॥ ఇమౌ తస్య విశాంపత్యు
రాత్మజౌ రామలక్ష్మణౌ
యయో ర్భరతశత్రుఘ్నా
వనుజౌ ద్వంద్వచారిణౌ ॥ 3

కల — యథాస్మాకం గృహే భర్తృదారికా సీతా ఊర్మిళా మాండవీ శ్రుతకీర్తిశ్చ (విచింత్యహర్షం నిరూపయంతీ) కథం మహాకుల ప్రసూతాః ఖల్వేతే కుమారాః (ముహూర్తమివస్థిత్వా దీర్ఘముష్ణంచనిశ్వస్య) కుతో అస్మాకమీదృశం భాగధేయం?

కంచు — భవతి ! మా విషీద ! సర్వం భద్రం భవిష్యతి దేవబ్రాహ్మణ ప్రసాదాత్.

కల — తతస్తతః

కంచు — తతశ్చ వృద్ధాంతఃపురాణా మభ్యర్థనయా తౌ వికర్తనకుల కుమారౌ దృష్ట్వా నివర్తమానః పురోధసా గౌతమేనాహూయ రాజపుత్రీణాం సౌభాగ్య దేవతారాధనాయ ప్రహితోఽస్మి.

కల—అగునగును. అయ్యా! వారి జన్మనామాదు లెట్టివియో వినఁ
దలఁతు నించుక సెలవిచ్చెదరా ?

కంచు—ఓసీ! చెప్పెదు నాలకింపుము.

మ॥ అమరు ల్మెప్పఁగమూఁడుకోట్లు నిజదేహంబా సహస్రాంశు వం
శమునం బొల్చు నజేయుఁడై దశరథ క్ష్మాపాలుఁడాత్మైక దు
ర్దమ రూక్షాస్త్రపరంపరం దనుజ కాంతాశ్వాస వాతప్రకో
పముఁగల్పించి శతక్రతు న్విగతశంబస్సర్వదుం జేయుచున్॥ 2

తే॥ గీ॥ ఆమ్మహీపాలు నాత్మజు లలఘుమతులు
రామలక్ష్మణు లన్యోన్య రక్తియుతులు
దోయిగఁ జరింతు రి భరతశత్రుఘ్ను లనఁగఁ
దమ్ములై తమ్ముఁ బలెఁగవ దాల్చి మెలఁగ॥ 3

కల—మనయింట రాచకన్నియలగు సీతోర్మిళలు మాండవీ శ్రుత
కీర్తులుఁ బలెను, (చింతించి సంతోషముతో నిట్టూర్పించుచు)
ఆహా! మహాకుల ప్రసూతులెకదా! యిక్కుమారులు.
(కొంచెమూరకుండి నిట్టూర్పువుచ్చి) మనకంత యదృష్టమా?

కంచు—ఓసీ! నీవంతగఁ జింతింప నక్కరలేదు. దేవబ్రాహ్మణానుగ్ర
హమువలన నంతయు మేలే కాఁగలదు.

కల—అయ్యా! తరువాత,

కంచు—పెద్దలగు సంతిపురమునందలి వనితలు కోరుటచే నారవికుల
కుమారులను జూడవచ్చుచుండఁ బురోహితుఁడగు శతానం
దుఁడుగారు మన రాచకన్నియలకగు సౌభాగ్యదేవతలను బూ
జించిరమ్మని నియోగించుటచేత దేవతాగృహముఁనకు వెళ్లితిని.

కల—ఆర్య ! సర్వజనమనీషితం నూనం తత్రభవత శ్శతానందస్య వచనం ?

కంచు—వత్సే ! ఏవమేతత్ నఖల్వతథ్య మగంభీర మాంగిరసో బ్రవీతి.

కల—తస్మా దార్య ! కింమంత్రియసే శంకరశరాసనారోపణవ్యవసాయినో రాజర్షే ర్జనకస్య ప్రతిజ్ఞాసాహసం నిర్వహతి రాఘవః?

కంచు—వత్సే ! అస్మాన ప్యయం వితర్క స్తరళీకరోతి,

తథాహి.

శ్లో॥ పూర్ణేపి కర్మణి హతేష్వపి రాక్షసేషు
విజ్ఞాయ మైథిలసుతా మపి వీర్యశుల్కాం
బాలః పితుఃప్రియతమం రఘురాజపుత్ర
మేతావతీం భువ మృషిః కథ మానినాయ ? 4

కల—(స్మరణ మభినీయ సవిషాదం) ఆర్య ! ప్రవృత్తివిశేషలాభేన దుర్మనాయమానా మాత్మానం పాంచాలికాకేళి వ్యాపారేణ వినోదయంతీం భర్తృదారికాం ప్రేక్ష్య ప్రతినివర్తయితు మాగతయా ఆర్యస్య దర్శనేన మయా విస్మృతం అనేన పునారాక్షసనామగ్రహణేన స్మారితాస్మి.

కంచు—(సవిషాదం) కీదృశీ సా ప్రవృత్తిః యా తవ భర్తృదారికా మపి దుర్మనాయయతి ?

కల—యథా కిల సీతాదేవీం ప్రష్టుం దశగ్రీవపురోహిత ఆగతఇతి

కల—(సంతోషముతో) ఆశతానందుఁడుగా రానతిచ్చినది యందఱి సమ్మతినేకాదా ?

కం—కాకేమి ? ఆయాంగిరసుఁడెప్పుడును దూరమారయక పల్కువాఁడు కాఁడు.

కల—అట్లయిన మీరేమి యూహించెదరు ? హరుని విల్లెక్కుడవలయునను మనరాజుగారు పూనిన సాహసప్రతిజ్ఞ నీ కుమారరాఘవుఁడు నిర్వహింపఁగల్గునా మఱి ?

కంచు—ఓసీ ! నేనును నావితర్కమునసే తొట్రుపడుచున్నాను. కాని,

మ॥ వధఁజొందెం దనుజాళి; యధ్వరము నిర్వర్తింపనయ్యెన్ యథా।
విధిగా; మైథిలికిం జగంబులెఱుఁగన్ వీరత్వమే శుల్కము।
త్యధికం బిప్పథ, మైన బాలు జనకాత్యంతప్రియుని వంశవా।
రిధి చంద్రున్మన వీటికేటికి, మహర్షి స్వామి తాఁదెచ్చెనున్॥ 4

కల—(జ్ఞాపకము నభినయించుచు, విషాదముతో) అయ్యో ! కొండొక వార్తావిశేషమునఁ గలంగిన మనమ్మును బొమ్మల పెండ్లి వేడుకచే వినోదింపఁ జేయుచున్న సీతాకుమారిం జూచి యదియేమొ తెలిసికొని పోవచ్చియు నిచ్చట మిమ్ముఁ జూచి యది మఱచితిని. యిప్పుడు మరల నీ దనుజనామగ్రహణముచేతఁ దలఁపునకు వచ్చినది.

కంచు—(విషాదముతో) ఓసీ ! రాజపుత్రి మనసు గూడ నొచ్చునవార్త యేమి ?

కల—"సీతాదేవి నడుగుటకు దశకంఠ పురోహితుఁడు వచ్చెనని"

కంచు—(తత్రైవజ్ఞాంనాటయన్) సహర్షస్మితం కథ మేతావదపి కార్యం వత్సా జానకీ జానాతి య దనేనోదంతేన దుర్మనీ భూయతే ?

కల—నూన మిదానీ మస్యాః కృతావతారమంగళాని అంగాని యౌవనస్య పంథాన మీక్షంతే.

కంచు—(విహస్య) సహర్షం దిష్ట్యాచిరస్య జీవద్భి రస్మాభి ర్యౌవనవతీ వత్సా వైదేహీ ద్రష్టవ్యా సస్మితం తతస్తతః|

కల—భవతు తన్నకిమపియుష్మాభిశ్శ్రుతం మయా కిమపి నకథితం||

కంచు—వత్సే ! నతావదర్థోయ మద్యాపి రాజగోచరీ భవతి ? యది చస్యాత్కి మేతావతా పర్యవస్యతి ?

కల—హతాశో రావణో దేవీం పరిణేష్యతి !

కంచు—

శ్లో|| హస్తే కరిష్యతి జగత్త్రయజిత్వరోఽపి
క స్తాదృశీం దుహితరం జనకేశ్వరస్య
స్త్రైణాధికం విపులబాహుభృతా మపీదం
త్రైయంబకం కిమపి కార్ముక మంతరాయః|| 5

నాపి దశకంధరానురోధేన స్వయం ప్రతిజ్ఞా మన్యథాకరిష్యతి మహాక్షత్రియో విదేహరాజః త న్నకించి దేతత్.

కల—ఏవం భవతు ఆర్య ! కుత్ర సాంప్రతం తౌ రామలక్ష్మణౌ ?

కంచు—(ఎరుఁగనట్టు నటించుచు) ఈ యుదంతమున మనసు కలఁగు నంతపాటి దయ్యెనా? ఏసకి?

కల—ఆర్యా! అగును అదృష్టవశమున సముత్పద్యమానమై విరాజిల్లుచున్నది.

కంచు—సరే, అట్లయిన నీకేఁ జెప్పనేల? చిరకాలము జీవించి యున్నందుకు మనకీ వేడుక కూడ కనులఁ బడుచున్నది.

కల—కానిండు నే నేదియును జెప్పనులేదు; మీ రేమియు విననులేదనుకొనుఁడు.

కంచు—ఓసీ! నీ చెప్పిన యివ్వర్తమాన మింకను రాజుగారికిఁ దెలియకుండునా? తెలిసిన నేమి? యింతమాత్రమున నేమగును?

కల—ఏమగుట యేమి? వాని యాశ బుగ్గిగాను! ఆ రావణనిశాచరుఁడు మన సీతం బెండ్లి యాడును!

కంచు—(నవ్వి

తే॥ గీ॥ కడఁగి ముల్లోకములు గెల్చెఁగాక వీఁడు!
జనకజను నేల గ్రహియింపఁ జాలు నెవఁడు!
విపుల భుజులకె ప్రాణాతిగపు విధాన!
నడుమ నడ్డుండె! నదె! ఫాలనయను విల్లు!! 5

ఇదిగాక మహాక్షత్రికుల సంభవుఁడగు జనకుఁడు రావణుఁ డెంత నిరోధించినను దన ప్రతిజ్ఞను విడుచువాఁడును గాఁడు. కనుక యిది యెన్నఁడును జరుగదు.

కంచు—నన్వేతావేవ దేవతాగారవేదికాయాం,

శ్లో॥ మునిర్నః కౌశిక వైదేహౌ
గౌతమా నభిరాధ్యతః
శాకితౌ జ్ఞానకర్మభ్యాం
మోక్షస్వర్గావివస్వయం॥ 6

త దేహి కియచ్చిర మస్మాక మాగతానాం కన్యాంతఃపుర
మేవ గచ్ఛావః॥ *

(ఇతి నిష్క్రాంతౌ)

—(మిశ్రవిష్కంభః)—

కల — (నిట్టూర్పువుచ్చి) అట్లేయగుఁగాక ! అయ్యా ! ఇప్పుడా రామలక్ష్మణు లెక్కడనున్నారు ?

కంచు — అదిగో ! యీ దేవతాగృహవేదియందె లక్ష్మణసమేతుఁడు శ్రీరామచంద్రుఁడు,

తే॥ గీ॥ దములఁ గౌశిక జనక గౌతములఁ దరిసి ।
వినయమున నొప్పుచుండెఁ దమ్మునులవైన ।
పుణ్య సత్కర్మ సుజ్ఞానములఁ దనంత ।
వచ్చు స్వర్గసమేతాపవర్గ మనఁగ ! ॥ 6

(యథామూలము) అదిగో ! దేవతాగారవేదికయందే

పాఠాంతరము —

తే॥ గీ॥ దములఁ గౌశిక జనక గౌతములఁ దరిసి ।
వినయమున నొప్పుచుండి రాఘనుల వైన
జ్ఞాన కర్మలచేఁ దాము గానెవచ్చి ।
పొల్చు నపవర్గమును స్వర్గమును ననంగ ! ॥ 6

కాఁబట్టి రమ్ము ! తడవయ్యె నంతిపురికిం బోవుదము !

(ఇద్దఱు వెళ్లుదురు.)

—(ఇది మిశ్రవిష్కంభము.)—

(తతః ప్రవిశతి జనకో విశ్వామిత్రశ్శతానందో రామలక్ష్మణౌ చ)

జనకః—(సహర్షం) భగవన్! విశ్వామిత్ర!

శ్లో॥ లుంపన్నదృష్టజామాతృ
సంపదా శుచ మద్య నః
త్వదాగమనజన్మాయ
మానంద స్సుదినాయతే॥ 7

అపిచ,

శ్లో॥ అద్య ప్రదక్షిణశిఖావలయః కృశాను
రశ్నాతి మే జనపదేషు వషట్కృతాని
త్వత్తేజసి స్ఫురతి శాంతికపౌష్టికేషు స్వాంచ
స్రుచం శిథిల మాంగిరసో బిభర్తి॥ 8

విశ్వా—సఖే! సీరధ్వజ! చిరస్య శాంతః పుష్టశ్చ తవాయం జనపదః॥

శ్లో॥ యత్ర త్వం బ్రహ్మమీమాంసా
తత్వజ్ఞో దండధారకః
పురోధా శ్చైవ యస్యాయ
మంగిరః ప్రపితామహః॥ 9

(సస్మితం) జామాతురదర్శనజన్మా తవాయం శోకః పున రస్మాక ముపశమయితు మవశిష్యతే? కించ శోకహర్తాతునామ లోకయాత్రైవ భవతః, తథాహి,

(తరువాత జనక, విశ్వామిత్ర, శతానంద, రామలక్ష్మణులు ప్రవేశింతురు.)

జనక—(సంతసమున విశ్వామిత్రునితో)

తే॥ గీ॥ మౌనిచంద్ర! యదృష్టజామాతృవాప్తి।
మదినొదవు చింతనంతయు మానఁజేసి।
భవ్యతరమగు నీరాక నవ్యసుఖము।
నించుటను నేఁడె సుదినమై మించుచుండె.॥ 7

మఱియును,

చ॥ అనఘ! ప్రదక్షిణార్చి యయి యగ్ని హవిర్గ్రహణంబొనర్చు, మ
జ్జనపదపాళి నిష్పడిఁక శాంతికపౌష్టిక కర్మలం గనుం
గొనఁ దన సృక్కు గౌతమునకున్ శిథిలమ్ముగఁ బూనఁ దాను నీ
ఘనతరమైన తేజము ప్రకాశము నించుచు మించుచుంటచేన్॥ 8

విశ్వా—మిత్రమా! సీరధ్వజ! ఇప్పుడే కా దెప్పుడును నీదేశము శాంతియుఁ బుష్టియుఁ గలదియే!

తే॥ గీ॥ సకల తత్త్వ రహస్య విజ్ఞాతవగుచు।
రహిఁ గొనెదు నీవు దండ ధారకుఁడవనఁగ!
నంగిరుఁడు ప్రపితామహుఁ డనఁగ నెగడు।
నీ శతానందముని పురోహితుఁడు ననఁగ॥ 9

(చిరునగవుతో) అల్లుఁడు లభింపమిచే నగు చింతమాత్రము ముపశమింప మాయెడ మిగిలి యుండునా? లోకానుసరణ మాత్రములుగాని నిజముగ నీకేమి! శోకహర్షము లేమి! అట్లేకదా,

శ్లో॥ యజూంషి తైత్తిరీయాణి
మూర్తాని వమతిస్మ యః
స యోగీ యాజ్ఞవల్క్యస్త్వాం
వేదాంతానధ్యజీగపత్॥ 10

లక్ష్మ—(జనాంతికం) ఆర్య! అయం స రాజా వైదేహః పవిత్ర మపరిమేయ మాశ్చర్యద్వయం యస్యాపదాన ముపాధ్యాయా దనుశ్రూయతే!

రామ—(సప్రమోదానురాగం) వత్స! సపవాయం శతపథాధికారీ పురుషః ప్రణాయ్యాంతేవాసినే యస్మై భగవాన్ యాజ్ఞవల్క్యః శుక్లాని యజూంషి ప్రోవాచ॥

(ముహూర్తంనిర్వర్ణ్య)

శ్లో॥ నిజాయ తస్మై గుఱవే యతీనాం
జైత్రాయ విశ్రాణితగోసహస్రం
తం గోసహస్రాధిపతేః ప్రశిష్య
ముపాస్మహే మైథిల మాతిథేయం॥ 11

జన—(సప్రశ్రయం) భగవన్! యదన్య త్కించి దభిదధాసి తత్ర ప్రభవిష్ణు ర్భవానేవ తత్ర భవతస్తు సహస్రమయూఖాంతేవాసినో యోగీశ్వరా ద్భగవతో యాజ్ఞవల్క్యా దధ్యయన మితి మహతీ ఖల్వియ మస్మాకం యశఃపతాకా॥

తే॥ గీ॥ తైత్తిరీయ యజుస్సు లే ధన్యమూర్తి ।
మూర్తిమంతములుగఁ దాల్చి పొల్చె నట్టి ।
యాజ్ఞవల్క్య మహర్షి నిన్నఖిల వేద ।
శిఖర సారంబు గ్రహియింపఁ జేసెఁగాదె ! ॥ 10

లక్ష్మ—(జనాంతికముగా) అన్నయ్యగారూ ! ఈయన యేనా ! జనకమహారాజుగారు ! అతి పవిత్రము నపరిమేయమునగు నద్భుతద్వయము గలిగి యున్నవాఁడని గురువుగారి వలన మనము వినియున్న యా విదేహదేశాధిపతి ?

రామ—(అత్యానందానురాగములతో) వత్సా ! సందేహమేమి ! శతపథకథా ప్రవృత్తికి ముఖ్యకారకుండును, ఇహాముత్రఫల భోగవిరాగియై పూజ్యుడైన యాజ్ఞవల్క్య మహర్షి యొద్ద శుక్లయజుశ్శ్రుతి నభ్యసించిన రాజర్షియు, నగు మహాపురుషుఁ డీతఁడె !

(కొంచెము ధ్యానించి)

తే॥ గీ॥ సర్వయతిజేత యగు నిజాచార్యునకును
గోసహస్రి మొసంగిన గోసహస్రి
నాయకు ప్రశిష్యుని మహాతిథేయు, గేయు,
జనకు, నత్యంతసంతోష జనకు నెంతు. ॥ 11

జన—(విశ్వాసముతో) మహాత్మా ! సహస్రాంశు శిష్యుఁడును, బూజ్యుఁడును నగు యాజ్ఞవల్క్య మహర్షివలన నధ్యయన మొనర్చితిమనునది యొక్కటియే మాకుఁగల యశఃపతాక. ఇతరవిషయమున ననఁ దమరె సమర్థులరు.

విశ్వా—(విహస్య) భోమహాయోగిన్,

శ్లో॥ కిం యాజ్ఞవల్క్యో జనకః క ఏవం
నవః స్వరూపం కవయోపి విద్యుః
పరివాహానిత్యా నధికృత్య యుష్మాన్
సహస్రశాఖా శ్శృతయః పఠంతే॥ 12

శతానందః—భగవన్ ! ఏవమీదృశాః ఖల్వమీ త్రిభువనమహనీయ మహిమానో మనీషిణః.

జన—(సవైలక్ష్యస్మితం) భగవన్ !

శ్లో॥ నిర్మాయ కార్మణ మృచా మఘమర్షణీనా
మున్మార్జనీ ర్జగ దఘాని తవాద్య వాచః
శ్రోతుం చిరప్రణయకౌతుక మస్తి చేతో
దుఃఖాకరోతి పున రేష మమార్థవాదః ॥ 13

తద్విరమ ! (ఇతిశిరస్యంజలిం ఘటయతి)

విశ్వా—(సస్మితం అస్యాంజలిముద్ఘాటయన్) సఖే ! సీరధ్వజ! సంప్రీయతా మంజలిః అమీ తూష్ణీంభూతాః స్మః కాత్యాయనీకాముకకార్ముకారోపణ పణప్రణయ ప్రవీణేన దుహితుః-పత్యా; సంప్రత్యపర్యుషిత ప్రతిజ్ఞో భూయాః !

లక్ష్మ—(అపవార్య) ఆర్య ! పరస్పర మేషాం పౌరుషోత్కర్ష ప్రశంసారమణీయః పావనోయ మృషీణాం సమవాయః !

రామః—వత్స ! యథాత్థ !

విశ్వా—(నవ్వి)

చ॥ అరుదగు యాజ్ఞవల్క్య మిథిలాధిపులిట్టిరటంచొకించుకే
నెఱుగరు మీస్వరూపమును, సిద్ధ చరిత్రకతా కవీంద్రులున్
సరిగఁ బ్రవాహనిత్యత నెసంగెడు మీయెడనుండి వేదముల్
పరమ సహస్రశాఖలయి పర్వుచునుండె జగంబునిండుచున్॥ 12

శతానందుఁడు— మహాత్మా! కుశికనందనా! అగును వీరలట్టివారే. త్రిజగన్మాననీయ మహిమాభిరాములును బ్రహ్మవిదులును అసమానులును నై యలరుచున్నారు.

జన—(సిగ్గుతోఁగూడిన చిఱునగవుతో)

చ॥ కలుషహరమ్ములౌ నిగమకర్మలు దీర్చి యఘమ్ములాఱ్చు నీ
పలుకులు వీనులార వినుభాగ్యము నాకెపుడబ్బు నంచెదన్
బలు తమినుండు, తీర్చితివివాంఛిత, మైన సుదర్శవాదముల్
గలుగఁగఁజేయకున్నవి సుఖంబవి వీడుము వేడుకున్ నినున్॥ 13

(శిరమునందుఁ జేతులు జోడించును.)

విశ్వా—(చిరునగవుతో దోసిలివిప్పుచు) మిత్ర! సీరధ్వజ! అంజలి విప్పుము! ఇదె! యూరకుందును. నీవిప్పుడు హరశరారోపణ దక్షుఁడగు నల్లునిచేఁ బ్రతిజ్ఞానిర్వహణము నంది యలరుదువు గా

లక్ష్మ—ఆర్యా! వీరల యొండొరుల ప్రజ్ఞావిశేషములం దెలుపు ప్రశంస యెంతయు సంతోష మొదవింపుచున్నది. ఆహా! మహర్షుల సమావేశమెంతయుఁ బావనమైనదిగదా!

రామ—వత్సా! సందియమేమి!

శ్లో॥ స్మరంతి లోకార్థ మమీ కిల శ్రుతీ
రితి ప్రతిష్ఠా మధిగంతు మీశ్మహే
పరం య దేషాం పున రస్తి వైభవం
త దేత ఏవ వ్యతివిద్రతే యది ॥ 14

జన—(సహర్షం) పర మనుగృహీతోఽస్మి.

శ్లో॥ సమస్యా వా సామ్నాం బహిరబహీ రంహః పరిమృజా
మృచాం వా సంవాదః కిమపి యజుషాం వా పరిపణః
త్వదాశీర్వాదోఽయం బహువిషయసాక్షాత్కృతఫలో
వరం మేవత్సా స్యాః కథయతి పురోవర్త్న మివ॥ 15

విశ్వా—(సాకూతం) సఖే! సీరధ్వజ ఏవమేతత్.

శ్లో॥ దవీయస్యో దూరా దపథ మిచచాముత్ర చ శుచాం
త్రివేదీవాక్యానా మనతిచిరభగ్నా ఇవ ఖిలాః
శ్రుతిగ్రాహ్యం జ్యోతిః కిమపి బహిరంతర్మలముషో
మృజాయా మజ్జానః క్వను వివరియంతి ద్విజగిరః ॥ 16

శతా—(స్వగతం) నూనం రామభద్రమేవ జామాతర మభిసంధాయ భగవా నయం వక్రోక్తిభిః పునఃపున స్సీరధ్వజం పరిమోహయతే భవత్వహ మస్య ప్రరోచనార్థ మసంవిదాన ఇవ పృచ్ఛామి (మునిం ప్రతి) కస్యేదం శకుంతరాజకేత్రో రివ కౌస్తుభ శ్రీవత్సౌ రత్నద్వయం ?

విశ్వా—(విహస్య, స్వగతం) సాధు! వత్స! శతానంద! య దేతత్ కృతంతీర్థం వివక్షితస్య వస్తున స్సుఖాపతారాయ (ప్రకాశం) వత్స! గౌతమ! కకుత్స్థకుల కుమారా వేతౌ.

తే॥ గీ॥ అఖిల లోకోపకారార్థ మాగమములు।
మరువరన్న ప్రతిష్ఠమె మనమెఱుంగఁ।
గలము గాని తదన్యమౌ నలఘుమహిమ।
వారి కొండొరులకెకాక, వశమె, తెలియ॥ 14

జన—(సంతోషముతో) మిగుల ననుగ్రహింపబడితిని.

ఉ॥ సామపు సీమయో, యకలుషంబగు ఋక్కులనిక్కమో యజు
స్తోమముధామమో, యనఁగ శోభిలుచున్నజమై, ఫలంబుల।
స్వేమును బెక్కుచోట్లనిడు నీ ఘనవాక్యము నాకుమాత్రె కి।
ష్టోమునిచంద్రమా యెదుటనుండినవానిగఁ దెల్పుచున్ వరున్ ॥15

విశ్వా—(సాభిప్రాయస్మితముతో) నుచ్చెలి! అగునట్లె!

ఉ॥ దూరముఁకన్న దూరములు, దుష్పథముల్ వ్యథకెంచు, లో కాలిన్
మీఱునఘంబు లాఱ్చు శుచిమేర, లెదో శ్రుతి వేద్యచిన్మయా
స్ఫారపుజ్యోతి, నాతిచిరభగ్నఖిలమ్ములఁబోలు వేద వా
గ్వారము, లెన్న నట్టి ద్విజవాక్కులు వ్యర్థములంట వింటిమే! 16

శతా—(తనలో) అగును నిక్కముగఁ బూజ్యుఁడగు సీతకు రామచంద్రు నల్లునిగ వెల్లడింపక మఱి మఱి వక్రోక్తులచేత జనకునిట్లు భ్రమపెట్టుచున్నవాఁడు గావచ్చును. కానిమ్ము అదియేమో వెల్లడి యగునట్లు లెఱుఁగనివానివలె నడిగి చూతును. (మునితో) ఆర్యా! విష్ణునికౌస్తుభ శ్రీవత్సముల వలెనలరు నీ శిష్యులిద్దరు నెవ్వరు?

విశ్వా—(నవ్వి, తనలో) బాగుగా నున్నది. యీ శతానందుఁడు నేను వివరింపనున్నదానినె యడిగి కొంతసులభముచేసినాఁడు (ప్రకాశముగా) వీరు కకుత్థ్సకుల కుమారులు.

శతా—(సప్రత్యభిజ్ఞమివ)

శ్లో॥ పుత్రార్థే జగదేక జాంఘిక యయూద్దామభ్రమత్కీర్తినా
చాతుర్హోత్రవితీర్ణ విశ్వవసుధాచక్రేణ చక్రే మఖః
రాజ్ఞా పఙ్క్తిరథేన యత్ర సకలస్స్వర్వాసిసర్వాతిథా
స స్వేనైవ ఫలప్రదః ఫల మపి స్వేనైవ నారాయణః॥ 17

తత్కిమేతావేవ దాశరథీ యౌ కిల రామలక్ష్మణౌ విత్తి తాటకామథన మంగళోద్ఘాత వితీర్ణదివ్యాస్త్రమంత్రపారాయణేన భగవతైవ వినీతౌ వైతానస్య కర్మణశ్ఛిద్రాపిధానదక్షిణయా భగవంత ముపాసాంబభూవతుః॥

విశ్వా—అథకిం ?

(జనకస్తౌ సస్నేహబహుమానం పశ్యతి)

శత—తదనయోః కతరో రామః కతరో లక్ష్మణః

విశ్వా—(రామం నిర్దిశ్య) వత్స ! ఆంగిరస !

శ్లో॥ యే చత్వారో దినకరకులక్షత్రసంతానమల్లీ
మాలామ్లాన స్తబకమధుపా జజ్ఞిరే రాజపుత్రాః
రామ స్తేషా మచరమభవ స్తాటకాకాళరాత్రి
ప్రత్యూషోయం సుచరితకథాకందళీమూలకందః॥ 18

శతా—(జ్ఞాపకము చేసికొనునట్లు) ఏమీ! ఔను, నాఁడు

ఉ॥ పూని సితాశ్వ మెల్లజగముల్ స్వయశమ్మటు సంచరించఁగా
దాన మనంత యంతయుఁగ, దానవవైరులు తృప్తినంద డెం
దాన సుతార్థియై దశరథక్షితిపాలుఁ డొనర్చె జేన్న మ
ద్దాన ఫలప్రదాతయును దత్ఫలమును జలజేక్షణుండె గాన్॥ 17

వీర లా దశరథుని సంతానులా? వీరేకదా, తాటకామథన మంగళారంభమునకుఁ గా, దివ్యాస్త్రమంత్రముల నెల్ల పఠియించి యజ్ఞరక్షణరూపమగు గురుదక్షిణ నొసఁగి యొసఁగుచుండి రను రామలక్ష్మణ నామకులు?

విశ్వా—సందేహమేమి?

జన—(వారి నిరువురను స్నేహబహుమాన పూర్వకముగాఁ జూచును.)

శతా—ఇందు రాముఁడెవరు? లక్ష్మణుఁ డెవరు?

విశ్వా—(రాముని జూపుచు) వత్సా! గౌతమా!

సీ॥ జలజమిత్రాన్వయ క్షత్రసంతాన వ।
ల్లీ మాలికామ్లాన సౌమగుచ్ఛ।
తుల్యులై రాజపుత్రులు నల్వు రుదయించి
వఱలుచునుండిరి వరుస నందుఁ।
బ్రథమసంభవుఁడు బల్ భవ్యాత్ముఁ డీతండు
రమ్యాకృతి నెసంగు రాముఁడనఁగ।
దాటకానామక దారుణరాక్షస
కామినీరూపంబు గాంచికాన।

(లక్ష్మణంనిర్దిశ్య) అయం చ లక్ష్మణః !

శతా—భగవన్ ! వశిష్ఠ ! ప్రసూతం క్షత్రియుద్ధ్యతే॥

జన—(విహస్య) సాధు! భగవన్నస్మాదృశేషు ప్రజాసు ప్రవిశ్య క్రీడసి॥

శ్లో॥ క్రోధాగ్నౌ పురుహూతహుంకృతిపరాభూతత్రిశంకు త్రపా
సంపాతజ్వలితే జగత్త్రయమయీం త్వయ్యాహుతిం జుహ్వతి
సంభ్రాంతోపనతస్య నాటిత జరావైక్లబ్యశీర్ణాక్షరాః
ప్రత్యాహాయబభూవు రంబుజభువో దేవస్య చాటూక్తయః॥19
తమపి నామ భగవంత మస్యే గోపాయితారః॥

శతా—రాజర్షే! ఏవమేతత్ కింతు పున ర్దీక్షిష్యమాణాః నకుర్వంతీతి రక్షితారం క్షత్రియము పాదద తే॥

జన—(సవిస్మయం రామలక్ష్మణౌ నిర్వర్ణ్య జనాంతికం) శతానంద !

శ్లో॥ భవతి నతథా భానో శ్శిష్యే గురౌ వసతో మమ
స్వయ మపి మునౌ విశ్వామిత్రే గృహా నధితిష్ఠతి
దశరథసుతౌ వేతౌ దృష్ట్వా యథోచ్ఛ్వసితం మన
శ్శిథిలయతి మే ప్రత్యగ్జ్యోతిః ప్రబోధసుఖాసికాం। 20

తే॥ గీ॥ నయిన యల కౌశికాత్రి కహర్ముఖంబు।
నఖిలసద్గుణగణముల కాకరంబు।
సకలపాపాపహరణ దక్షప్రశస్త।
తరకథాళికి మూలకందంబు నగుచు॥ 18

(లక్ష్మణునుద్దేశించి) తక్కిన యీరెండవ యతఁడు లక్ష్మణుఁడు

శతా—మహాత్మా! అదృష్టవశమున వసిష్ఠునుపదేశముచే క్షత్రకుల మభివృద్ధి నందుచున్నది గదా!

జన—(నవ్వి) బాగు! బాగు! మహాత్మా! కౌశికా! నీవును మా వంటిప్రజలతోఁ బాటు నటింపుచుంటివా?

ఉ॥ వేలుపుతోఁ డదల్చెదనను ప్రీడఁ దిశంకుఁడు చోయ నాయత
జ్వాలలు జేగ నాగనిరుపాగ్నిని లోకము లీవు వ్రేల్చుచో
వేలుపుపెద్ద తద్ద ధృతివీడి సదంభజరావిశీర్ణ వ
ర్ణాళిగఁ జెప్పుచొప్పుగని యప్పుడె కప్పెనుపూని కామానవే?॥ 19

అట్టి సమర్థుఁడవగునీకును నొరులు సాహాయ్య మొనర్చువారలా!

శతా—(జనకునితో) రాజమునీ! అగును సిక్కంబె, అయినను దీక్షపూనినవారు క్రోధమూనరామిని, రక్షకుఁడగు నొక క్షత్రకుమారుం దీసికొనుచుందురు గాదా?

జన—మహాత్మా! శతానందా!

ఉ॥ భానునిశిష్యుఁ డాత్మగురుసర్వుఁడు నైతగు యాజ్ఞవల్క్య స
న్మానిని గొల్చుచోఁ గుశికనందనుఁడింటికిఁ దాన వచ్చుచో
బూనదు చిత్త మెంతటిప్రమోదము బ్రహ్మసుఖానుభూతి పెం
పైన గణింప కీదశరథాత్మజులం గని పొంగెడు న్గడున్॥ 20

శతా—రాజర్షే! వైదేహ! ఈదృశమేవైతత్ మమాపి రాజపుత్రా వేతా సాక్షాత్కుర్వతో వత్సే సీతోర్మిళే నహృదయా దవతరతః॥

జన—(సఖేదస్మితం విశ్వామిత్రం ప్రతి) భగవన్!

శ్లో॥ ఇదం పయోమూర్తి రియంమనోజ్ఞా
పీనాద్భుతోఽయం చరితప్రరోహః
ఇమౌ కుమారౌ తవ పశ్యతో మే
కృతార్థ మంత ర్నటతీవ చేతః॥ 21

విశ్వా—(సోత్ప్రాసస్మితం) సీరధ్వజ! హృదయమేవామంత్రయస్వ కిమర్థం కృతార్థమసీతి॥

జనక—(సఖేదస్మితం)

శ్లో॥ యద్గోత్రస్య ప్రథమపురుష స్తేజసామీశ్వరోఽయం
యేషాం ధర్మప్రవచనగురు ర్బ్రహ్మవాదీ వసిష్ఠః
యే వర్తంతే తవ చ హృదయే సుష్ఠు సంబాధయోగ్యా
స్తే రాజానో మమ పునరసౌ దారుణ శ్శుల్కసేతుః॥ 22

రామలక్ష్మ—(సవిమర్శం) కథమస్మదీయాః కథాః ప్రస్తూయంతే॥

విశ్వా—(సవిమర్శస్మితం) రాజర్షే! యదిశుల్కసంస్థైవ కేవలమంతరాయః తన్న కించిదేతత్॥

శతా—రాజమానీ ! వైదేహీ ! అగునిది యట్టిదే ! నాకును వీరిని
జూచినప్పటినుండియు రాచకన్నియలగు సీతోర్మిళలు మన
సునఁబట్టి విడువకున్నవారు.

జన—(విశ్వామిత్రునితో) పూజ్య! విశ్వామిత్రా !

కం॥ చరితంబిటు వీరాద్భుత
భరితం బిడివయసు రూపు భవ్యంబునునో
హర, మీచిఱుతలఁగనిమది
చరితార్థంబైనయట్లు సంతసపడెడున్॥ 21

(పాఠాంతరము)

చ॥ వయసన నిద్ది యెంతో యభివాంఛిత, మాకృతి యన్న నిద్ది యెం
తయును మనోహరంబు, చరితంబన నిద్ది యపారవీర వి
స్మయరసపూరితం, బన నమంద ముదంబున నిక్కుమారక
ద్వయమునుఁ జూచి యాను, మది తద్దయు సార్థకమైనయట్లె లోన్

విశ్వా—(మిషతోఁగలసిన చిరునగవుతో) ఎట్లు కృతార్థతనొందితివసి
నీడెందమునే యడుగుము !

జన—(ఖేదముతో)

ఉ॥ ఏరికిఁ వేవెలుంగగు దినేశుఁడు భాసిలు వంశకర్తయై,
యేరికి ధర్మబోధనిడు నెప్డు వశిష్ఠుఁడు బ్రహ్మవేత్తయై,
యేరికినీవె యాప్తవహించితో, వారలె బాంధవాగ్రులా
వారును; గాని, పూనితి నవారణ దారుణ శుల్కసేతువున్॥ 22

రామలక్ష్మ—(చేచాటుగ) ఇదియేమి! మన వృత్తాంతమును బ్రస్తు
తించుచున్నారు !

విశ్వా—(నవ్వుచు) రాజర్షీ ! కేవలము శుల్కవిషయమే యంతరా
యమని తలఁచెదవేని యది యెంతమోపనిగాదు.

జన—(సఖేదవిమర్శం అపవార్య) భగవన్ ! ఆంగిరస !

శ్లో॥ యద్విదన్నపి విదేహనందనీ
పాణిపీడనవిధే ర్మహార్ఘతాం
ఏవమాహ ముని రేష కౌశిక
స్తేన ముహ్యతి చిరాయ మే మనః॥ 23

శ్లో॥ తదేవ స్థాణపీయుం వా
ధను స్స్యా ఽద మీాదృశం
ఏత దారోపణం నామ
పణోవా నుమ జర్ఝరః॥ 24

శతా—శాంతం ! పాపం ! శాంతం ! పాపం !

శ్లో॥ దుర్లంఘ్య మీాశ్వరశరాసన మప్రమోచ్య
శుల్కగ్రహా స్త్వమపి సర్వ మిదం తథైవ
కిం త్వస్య రాఘవశిశో స్సహజానుభావ
గంభీరభీషణ మతిస్ఫుట మేవ వృత్తం॥ 25

జన—(మునింప్రతి) భగవన్ ! కౌశిక ! చిరమపి వికల్పయన్ న భవద్గిరా మభిధేయ మద్యాపినిశ్చినోమి॥

విశ్వా—(విహస్య) తదుపదర్శయ ! కార్ముకమైందుశేఖరం, రామభద్ర ఏవ వ్యాకరోతు॥

రామ—(సహర్షం స్వ) కథమలీకవికత్థైః రాత్మానం వినోదయామి నన్వయం మమైవ కౌతుకం పూరయితుమైశ్వరం ధనురభ్యర్థయతే (జనకంచదృష్ట్వా సవిమర్శం) అహాహ॥

జన—(ఖేదముతో) (విమర్శించుచు వెనుకకుఁదిరిగి శతానందునితో) అంగిరసుఁడా!

కం॥ సీతాపరిణయవిధి యం
దాతతమగు నాప్రతిజ్ఞ యనిపాతమను నీ
లో తెలిఁగిన కౌశికముని
నేతయె యిటువల్కమనస నిశ్చయమయ్యెన్॥ 23

కం॥ తెలియఁగరాదెయ్యది మదిఁ
దలఁచెనో? యిమహాత్మునియిట్లు తానిలిపిన యా
చులకదనము నాపూనిన
బలుపందెమునందొ? లేక ధనువిలునందో?॥ 24

శతా—పాపము శమించుఁగాక!

ఉ॥ ఈశు శరాసనంబు నొరుఁడెక్కిడ నుక్కునుదక్కి నిక్కమే,
నీశపథంబు వీడమియు నిశ్చయమే, యిదియెల్లనట్లె పా
ప్మాశలనెల్ల నల్లు సహజాంచదుదార గభీరభీషణం
బీశిశువైన రాముఁడొదవించిన చిత్రచరిత్రరిత్తయే?॥ 25

జన—మహాత్మా! మిగుల యోచించకొనియు మీ వాక్కుల కర్థమును నిశ్చయించుకొనఁజాలకున్నాను.

విశ్వా—(నవ్వి) అట్లయిన హరశరాసనమును గనుపరుపుము! దీని యర్థము రామభద్రుఁడే వెల్లడించును.

రామ—(సంతసముతోఁ దనలో) రిత్తసంకల్పములతో మనసు నానందింపఁజేసికొననేల? యిదిగో పూజ్యుఁడు నాకోరికఁ దీర్చుటకే చాపమునుజూపఁ గోరుచున్నాఁడు. (జనకుని జూచి విమర్శింపుచు) ఆహా హా!

శ్లో॥ బాలే న సంభావ్యమిదం చ కర్మ
బ్రవీతి చ ప్రత్యయితో మహర్షిః
ఇతి ధ్రువం మంత్రయతే నృపో యం
దత్తే కిమత్రోత్తర మాకులోఽస్మి॥ 26

జన—(ముహూర్తమివస్థిత్వాదీర్ఘముష్ణంనిశ్వస్య) భగవన్! క్వ తాదృశం భాగధేయమస్మాకం. యేనభగవతా విశ్వామిత్రేణ నాథవంతోఽవయ మేతస్మై రఘుకులకుమారాయ సీతాం ప్రతిపాద్య చిరాయ చరితార్థాభవామః

(రామోలజ్జతే)

జన—భగవన్!

శ్లో॥ యత్కోదండ సముచ్ఛ్రితత్రిభువన చ్ఛిద్ర పిధానవ్రతం
జాతం రోహితమేవ కేవలమపజ్యాబాధ మైంద్రింధనుః
తేఽపి ప్రేక్ష్యపురా శరాసనమిదం మౌర్వీకిణశ్యామికా
కస్తూరీ సురభీకృతా నబిభరు ర్వ్యర్థంభుజాన్ భూభుజః॥ 27

విశ్వా—సఖే! సీరధ్వజ! కథంపుణ్యరాశిమాత్మాన మవమన్యసే!

శ్లో॥ త్వద్భాగధేయ మపితాదృశ ముత్సవానా
మేతాదృశాం వయమపి ప్రసమీక్షితారః
సంత్యేవ విశ్వభువనాభయదానశౌండాః
క్షోణీభుజః పరమమీ న తు రామభద్రః॥ 28

లక్ష్మ—(స్వ) కథముపాధ్యాయేనైవాభిహితం యదస్మి వక్తుకామః॥

శా॥ బాలుఁడి ప్పని సేయఁ జాలునని సంభావింప రాదంచుఁ, దాఁ
జాలుం దెమ్మనుచుండె నమ్మదగు నీసన్మౌనిరాజెంచు, నెం 26
తే లో నెంచుచు నుండె నీనృపతి యేరా నెట్లుండునో యుత్తరం
బాలోచింపఁగ రాక నాదు హృదయం బాలోలమౌచుండెఁ దాన్

జన—(ముహూర్తమాత్రి మూరకుండి వేడి యూర్పు విడిచి) మహా
త్మా! నీపాప్రియనఁది మా సీత నీరఘుకుల కుమారునకిచ్చి
చిరకాలమునకుఁ జరితార్థుల మగునంతటి యదృష్టము మాకుఁ
గలుగునా! ఏలయన, ఈవిలు నెక్కిడుట యెంతయు దుస్త
రముగదా!

రామ—(సిగ్గుపడును)

జన—

ఉ॥ ఏరల విల్లు ముజ్జగము నెగ్గుచేనం, దన విల్లె యల్ల లే
కూరక నిల్పు వేల్పు టొడయుం డలభూపులె, యీపురాతి వి
ల్లాఁకసి నారిచే నిహతులందరుఁ జెందిన కీఁదు పేరి క
స్తూరిని సౌరభం బెనయు దోర్యుగముల్ వృథగా భరింప రే! ॥ 27

విశ్వా—సఖా! సీరధ్వజా! మహాపుణ్యరాశివగు నిన్ను నీవట్లను
మానించు కొనెద వేమి?

ఉ॥ అంతటిదా నదృష్టము స కర్తృఁడ వీవు తలంప, నట్టి మే
లెంతయు సంతసంబలర నే మును గాంచెఁగనుంటి, ముందు గా
కెంతయు దోర్బలోన్నతి రహీన్ భువనావన దానశౌండుతా
నంతటి జేండ్లు పల్కు రెనగై నను రాముఁడు గారుగా, నృపా!॥28

లక్ష్మ—(తనలో) ఏమిది! నేఁజెప్పఁదలచుఁకొనునది యాచార్యుఁడే
యానతిచ్చినాఁడు!

జన—సత్య మచింత్యోహి మణిమంత్రౌషధీనా మివ రఘురాజడిం
భానా మనుభావః పరమేత ద్బ్రవీమి॥

శ్లో॥ గిరీశేనారాద్ధం త్రిజగదవిజైత్రం దివిషదా
ముపాదాయజ్యోతి స్సరసిరుహజన్మా యదసృజత్
హృషీకేశో యస్మి న్నిషురజని యాన్వ ఫణిపతిః
పుర స్తస్యో లక్ష్యం ధనురితి కిమప్యద్భుత మిదం॥ 29

శతా—అః కిమనయాపి నాకపరిశస్తి పరిపంథికయా తదేత త్కౌశిక
మేవ పరిమాణయంతో బహుమన్యామహే అపి కిమశక్యం
రామభద్రస్య॥

శ్లో॥ ఉత్పాదయ న్కమపి రాక్షసకోటిహోమం
తేజో హుతాశనసమింధనసామిధేనీం
యస్తాటకా మకృతబాలసఖైః పృషత్కై-
రీష జ్జయః స్ఫుట మనేన దశాననోఽపి॥ 30

(నేపథ్యార్ధప్రవిష్టః పురుషః)

దేవ! దశాననపురోహిత శ్శౌష్కలో నామ మహారాజం దిదృక్షతే॥

శతా—(సోద్వేగం) ఆః ఆగచ్ఛతు (పురుషోనిష్క్రాంతః)

రామ—(సవ్యథం జనాంతికం) వత్స! లక్ష్మణ! కథమంతరితోఽయమ
నేన మరాత్మనా రాక్షసరాజేన కామారికార్ముక పరిచర్యా
మహోత్సవః॥

లక్ష్మ—న కేవలమి (త్యర్ధోక్తే హాసతి)

రామ—(సప్రణయరోషస్మితం తమపాంగేన పశ్యతి)

జన — మహాత్మా! అగును; నిక్కమే. మణిమంత్రాదులయందుఁబలె
రఘురాజడింభకుల యందొప్పు సామర్థ్య మూహింప శక్య
ముగాదు, కాని, యింకనొక్కటియున్నది.

చ॥ సురల త్రిలోకజైత్రనుగుజ్యోతి గ్రహించి సృజించె నల్వ, యా
హరుఁడు వహించి మించె, నట నమ్మగ మీరెను శౌరి, నారియై
హరఁగెను బుట్ట పుట్టుదారి, పట్టణపుం ద్రియిలక్ష్మి, మద్భుతా
కరమయి, యొప్పు నిప్పరమ కార్ముక రాజ మెకో స్తు తేజమై॥ 29

శతా — ఇఁకను సీహరశరాసనమును మిగులఁ బొగడనేల? ఈ కౌశిక
మునివాక్కులనె విశ్వసింతము. ఇంతియకాక రామచంద్రు
నకును నసాధ్యమగునది యేముండును?

చ॥ పలుగుగయాలి రక్కసులపాలిటి హోమ మెదొతలంచియే
వలఁతుల మేటి తాటకను బాలసఖాళులపేరి యింధనం
బులను వెలుంగఁ జేయుటకుఁ బూనెను రుక్కగఁ జేసె నట్టియీ
యలఘుఁ డొకింతలోనన దశాననజేతయు నౌట ఖ్యాతమా॥30

(తెఱనుండి సగము గనఁబడుచుఁ బురుషుఁడు).

దేవ! దశకంఠపురోహితుఁడు శౌష్కలుఁడు దేవరవారిని దర్శింపఁ
గోరుచున్నాఁడు.

శతా — (కష్టముగా) సరే! రానిమ్ము! (పురుషుఁడు వెళ్లును.)

రామ — (వ్యథతో, జనాంతికముగా) లక్ష్మణా! ఏమది! యీమురా
త్ముఁడైన రక్కసిజేని వలన నా శివధనుస్సేవామహోత్సవ
మడ్డుపడిపోయినది.

లక్ష్మ — అదిమాత్రమేకాదు — (ఇట్లు సగమనినవ్వుచున్నాఁడు).

రామ — (చిఱునగవుతోనతనిని గ్రీగంటఁ జూచుచున్నాఁడు).

శౌష్క——(ప్రవిశ్య ప్రత్యేకమవలోక్య స్వగతం) కథమత్ర్రైవజనక శతానందాభ్యాం పురస్కృతో విశ్వేషా మస్మాకమప్యమిత్రో విశ్వామిత్రః (విచింత్య) తిష్ఠతు హాతకోఽయం (దక్షిణేన దృష్ట్వా) అయే! కావేతౌ క్షత్రియ బ్రహ్మచారిణౌ॥

శ్లో॥ పుణ్యలక్ష్మీకయో స్సోఽయ
మనయోః ప్రతిభాసతే
మహాజ్యాది వ్యంజనై శ్శాంతో
వీరోపకరణం రసః॥ 31

నిసర్గోదగ్రమిదంచ దారకద్వయం
శ్లో॥ పార్శ్వత్రయాణా మేతేషా
మృక్సామ యజుషామివ
ఉభాభ్యాం విధిమంత్రాభ్యా
మథర్వేవ ప్రదీప్యతే॥ 32

(విమృశ్య) నూనం లక్ష్మణద్వితీయో రామహాతకః కౌశిక మనుప్లవమానో మిథిలాముపస్థితః (సక్రోధ శోకం) హావత్సే! సుకేతుకులనందిని! తాటకే! కథమీదృశా న్మనుష్యడింభాత్ త్వా దృశో దైవదుర్విపాక స్తే సంవృత్తః కష్ట మనరణ్యవంశజన్మనః క్షత్రియవటో రనాత్మవేదితా॥

శ్లో॥ సుందాసురేంద్ర సుతశోణిత శీధుపానా
దున్మత్తమార్గణ నిరర్గళ వీరగర్వః
ద్రోహం చకార దశకంఠ కుటుంబకేషి
సోఽయం వటుః కుశికనందన యజ్ఞబంధుః॥ 33

శౌష్క — (ప్రవేశించి, వేఱువేఱుగఁజూచి తనలో) ఇదియేమి ? జనక శతానందులచేఁ బురస్కరించుకొనఁబడి విశ్వములకును మాకును గూడ నమిత్రుఁడగు దురాత్ముఁడీ విశ్వామిత్రుఁ డిక్కడఁ బ్రవేశించి యున్నవాఁడు! (యోచించి) ఉండనిమ్ము! ఇదియేమిటెక్క! (కుడివైపుగాఁజూచి)

కం॥ వీరెరొకో! పుణ్యారమా
సారులు, క్షత్రియపుబ్రహ్మచారులు, ధీరుల్
వీరంబున కనుకరణం
బై రంజిలు శాంతరసపు వ్యంజనధారుల్॥ 31

ఆహా! సహజతేజోవిభాసురంబై యీదారకద్వయంబు,

తే॥ గీ॥ ఋగ్యజుస్సామములయట్లు లెసఁగునట్టి
వరముని త్రయమునకుఁ బార్శ్వమున నలరు
రూపుగఁనె విధిమాత్రముల్ రూఢి యనఁగఁ
దనరు నట్టి యథర్వవేదమును బోలి॥ 32

(విమర్శించి) తప్పక వీఁడు లక్ష్మణద్వితీయుఁడగు రామహతకుఁడు యీకౌశికునితోఁగూడ మిథిలకు వచ్చియున్నాఁడు కావచ్చును. (క్రోధముతో) అన్నా! సుకేతసుతా! తాటకా! యీమనుజనిసువుల వలననె నీకంతటి దైవదుర్విపాకము సంభవించెనా! యేమి, యీ యనరణ్యవంశ్యుఁడగు రాచపోతము పోతరము!

శా॥ ఉండెన్ పై నలరావణాసురుఁడటం చూహింప కీనుట్టు దాఁ
జెండెన్ గోరి తదీయుల, న్మఖము రక్షింపంబడెన్ మౌని కం
చుండెన్ సుందసుతాంగరక్తమధుపానోన్మత్త బాణాప్తి చే
నిండెన్ వీనికఖర్వగర్వము! మది న్వీరుండ నంచెద్దిరే!॥ 33

భవతు దర్శయామ్యస్య భుజశౌండీర్యం! (ఉపసృత్య ప్రకాశం)
అపిసుఖినో యూయం జనకమిశ్రాః॥
జన—స్వాగతం పౌలస్త్యపురోహితస్య ! ఇత ఆస్యతాం !
(శౌష్కలః తథాకరోతి)
కచ్చిత్కుశలం తే రాజ్ఞో రావణస్య ? అథవా॥
శ్లో॥ విపదాం ప్రతికర్తారో
యస్యోపాయైరథర్వభిః
త్వాదృశా స్సంతికింతస్య
కల్యాణ మనుయుజ్యతే॥ 34

శౌష్క—(విహస్య) మహాశ్రోత్రియ ! సీరధ్వజ ! ప్రత్యాకరిష్యామేవ వయం ! యది స్వభుజమండలీమత్త వారణవలయితోరఃపీఠ ప్రాసాద సుస్థిత చతుర్దశభువన విజయలక్ష్మీమహాంతఃపురే లంకాపతౌ కిమపి ప్రతీకార్య మభవిష్యత్! పశ్య !

శ్లో॥ యచ్చేష్టా స్సమనీక సీమని పరిత్రస్తః పరాంచన్నపి
ప్రత్యక్షీకురుతే సహస్రనయనః పృష్ఠోద్భవైరక్షిభిః
చక్రే వర్త్మ చ నాగలోకజయినీం యాత్రామివ ప్రస్తువన్
యః కైలాస ముదస్య కీదృశే మపాదానం తు తస్యాపదాం॥ 35
లక్ష్మ—(సామర్షం జనాంతికం) ఆర్య ! కథమసౌ సహస్రభుజార్జున వాలిభ్యామాలీఢశౌర్యసారో దురాత్మా రావణః ప్రస్తూయతే॥

కానిమ్ము ! చూత మీతని భుజశౌండీర్యము ! (సమీపించి, ప్రకాశముగా) జనకనృపా ! మీకందరకు క్షేమముకదా ?

జన—పౌలస్త్యపురోహితునకు స్వాగతము ! ఇటురమ్ము !

(శౌష్కలుఁడట్లుచేయును.) మీరాజు రావణుఁడు క్షేమముగ నున్నవాఁడా గునుండ కేమి ?

కం॥ సిలుగు లధర్మోపాయం
బులచేఁ దొలగించు మిమ్ముఁబోంట్లటనుండన్
గలిగిన దశగళు మంగళ
కలన స్మృతివేత్తయుడుగఁ గడఁగఁగనేలా ?॥ 34

శౌష్క—(నవ్వి) మహాశ్రోత్రియుఁడవగు నో సీరధ్వజా ! భుజదండ మండలియను మత్తవేదండ తండములు ప్రాకారముగా నొప్ప నడుమ నలరుచుండు నురఃపీఠమను మేలి మేడయందెంతయుఁ దిరముగ నిలుపఁబడిన చతుర్దశభువన విజయలక్ష్మి కంతఃపుర మగు లంకాధినాథునకును నాపదలు సంభవించి యుండిన నివారించి యేయుందుము. దానికి సందియము లేదు కాని, చూడుము !

చ॥ అనిమొన నోడి పారునప్డైన సహస్రవిలోచనుండు కాం
చును దనవీపు మీది కనుచూపుల నెవ్వని చేష్టలన్ జయం
బును గొన నాగభూగతికిఁ బోలెను శూలిముల న్నెకల్చి చే
సెను పెనుతెన్నెవండతఁడు సిల్గులపట్టుగు బెట్టు పుట్టెడున్॥ 35

లక్ష్మ—(క్రోధముతో, జనాంతికముగా) అన్నయ్యగారూ ! వీఁడా పాలికా ర్తవీర్యార్జునులచే నింకింపఁ బడిన శౌర్యసారముగల దురాత్ముఁడగు రావణునిగూడఁ బ్రస్తుతించు చున్నాఁడేమి ?

విశ్వా—సఖే! సీరధ్వజ! పశ్య! పినాకసందర్శనోల్లాసికా విస్రస్తుల
చిత్తవృత్తిరివ వర్తన్తే రామభద్రః॥

జన—(విహస్య)

శ్లో॥ కిమేతదేవ భగవ
న్నభిధీయే పునస్తరాం
ఇక్ష్వాకవో విదేహాశ్చ
పరవంత స్త్వయా వయం॥ 40

శౌష్క—భో! సీరధ్వజ! కిమిదమస్మాకమాకాశవచనం ఉత
దుచ్చరిచ్ఛేద ఏవాయమర్థః యదుత్తరమపి న ప్రతిపద్యసే।
పశ్య!

శ్లో॥ దాతవ్యేయమవశ్యమేవ దుహితా కస్మైచిదేనా మసౌ
దోర్లీలామసృణీకృతత్రిభువనో లంకాపతి ర్యాచతే
తత్కిం మూఢవదీక్షసే ననుకథాగోష్ఠీషు శంసంతి న
స్త్వద్వృత్తాని పరోరజాంసి మునయఃప్రాచ్యా మరీచ్యాదయః॥41

శతా—చిరాయదత్తమేవోత్తరమస్మాభిః॥

శౌష్క—హంత! రాజపుత్రీసమర్పణాదన్యత్కిందృశం తత్।

శతా—

శ్లో॥ శాంభవం చాపమారోప్య
యోఽస్మాన్నానందయిష్యతి
పూర్ణపాత్రమియం తస్మై
మైథిలీ కల్పయిష్యతే॥ 42

విశ్వా—సఖా! జనకా! చూడుము! చూడు మీరాసుతుఁడు ము
క్కంటివింటిని గన్గొంట యాదెక్కువ మక్కువతో నున్నట్లు
కన్పట్టుచున్నాఁడు.

జన—(నవ్వి)

తే॥ గీ॥ ఇది యొనర్పు మటంచు నీవింతనంత
మఱి మఱియుఁ జెప్పవలయునే, మౌనిచంద్ర!
యరయ నిక్ష్వాకులును విదేహావనీపులు
నీదు నానతి జవదాట నేర్తురెట్లు?॥ 40

శౌష్క—ఏమోయీ! జనకా! మాపలుకాకనేము వినవలసిన
దేనా? లేక దీనికన్యాంతరమేమని యంగీకరించి యూరకుంటి
వా? యుత్తర మొసఁగవేమి?

ఉ॥ ఏనికి నేనియుం దనయ నీయక పాయునె? దోర్బలోన్నతిన్ 41
బూని జగత్త్రయంపు గెలుపుం గని రంజిలు సింహళేశ్వరుం
డే నిను వేడ, మూఢునటు లేల వృథాకథనుందు; చెప్పుచుం
డ్రే! నిను జ్ఞానిగాఁ గొని మరీచిముఖర్షులు మాకు నీకథల్!॥

శతా—చిరకాలము క్రిందటనే దీనికి మేముత్తర మిచ్చియుంటిమి.

శౌష్క—రాజపుత్రి నర్పించుటకన్న నిఁక దీనికి వేఱుత్తరమేమి!

శతా—

తే॥ గీ॥ ఎవఁడు ముక్కంటి బలువింటి నెక్కువెట్టి
మా మనమ్ములకెంతో సమ్మదముఁ గూర్పఁ
గలుగు నతనికిఁ గానుకగాఁగ నొసఁగఁ
బడును జానకి; యిఁకఁ బెక్కు నుడువు లేల?॥ 42

శౌష్కల—శాంతం పాపం! అహహ! యుష్మాకమప్య మూన్యక్షరాణి॥

శ్లో॥ తేనాంగులీశతనిఘృష్ట కుబేరశైల
కంఠోక్తదోఃకులిశకందళ విక్రమేణ
మాహేశ్వరేణ మహతా దశకంధరేణ 43
కర్మేద మీదృశ మనార్య మపి క్రియేత॥

శతా—(విహస్య)

శ్లో॥ బ్రహ్మన్నయం క్షత్రియగోత్రజన్మా
దృఢప్రతిజ్ఞో జనకాధిరాజః
న చాప మారోపయితా దశాస్య 44
స్త్వమేవ జానాసి యదుత్తరం నః॥

శౌష్కల—(సహాసం)

శ్లో॥ అంగిరాశ్చ పులస్త్యశ్చ
ప్రభవా పరమేష్ఠినః
పౌలస్త్యో జ్ఞాతిధర్మోయం 45
తత్కి మాంగిరసస్య తే॥

(సామర్షం)

శ్లో॥ మాహేశ్వరో దశగ్రీవః
క్షుద్రాశ్చాన్యే మహీభుజః
పినాకారోపణం శుల్కం 46
హా! సీతే! కిం భవిష్యసి!॥

శతా—(సరోషవ్యథం) బ్రహ్మన్నేవమనేన ధనుషా కిమపి వినయాధికారిక మధ్యాప్యతే యదద్య పరం మాహేశ్వరస్తే రావణోపి సంవృత్తః॥

శౌష్క——పాపము శమించుఁగాక ! ఘోరార ! మీ మొగమునుండి
యే ! యీయక్కరములా ?

చ॥ ధనదు నగంబు నంగుళిశతంబున నెట్టనఁ బట్టి బిట్టు దే
ల్చిన నది కంఠపాఠముగఁ జెప్పెడు దోఃకులిశాంకురప్రథన్
గౌని మొనఁజెంది యిందుధరు కూర్మిమిపట్టగుఁ నట్టి యాదశా
ననుఁడునుపూని మానక యొనర్చునె తప్పన కిప్పు డిప్పుడిన్॥ 43

శతా——(నవ్వి) బ్రాహ్మణుఁడా !
తే॥ గీ॥ ఇతఁడు సుకృతి కులజుండు దృఢతర ప్ర
తిజ్ఞుఁడగు జనకేంద్రుఁడు తెలిసెదీవ
చాప మెక్కిడ దశముఖుఁ డోపఁడేని
యస్మదుత్తర మిఁక చాల నడుగనేల ! ॥ 44

శౌష్క——(నవ్వుచు)
తే॥ గీ॥ అంగిరసుఁడుఁ బులస్త్యుండు నంబుజాత
జాత జాతత నుంట నిశ్చయము గాదె !
ఆంగిరసుఁడవు పౌలస్త్య నందు నీవు
జ్ఞాతి ధర్మంబు సూపఁగ సంశయంతె ? ॥ 45

(కోపముతో సీత నుద్దేశించి)
కం॥ ఈపంక్తి పక్త్రుఁ డౌ నగ
చాపునకు న్భక్తుఁడన్యజనపతు లలఁతుల్ ;
నీ పిత కా ఘనచాపా
రోపణము పణమ్ము ; సీతరో ! యేమగుదో ! ॥ 46

శతా——(కోపముతోఁగూడిన వ్యధతో) పారుఁడా ! నికృష్టముగా
నిక్కార్యమ్మక మేదో కొంత వినయబోధ నొనర్చు చుంటచే

శ్లో॥ శంభోరాధారమచల
మృత్క్షేప్తుం భుజకౌతుకీ
మాహేశ్వరో ధనుఃక్రష్టు
మహో! తే దశకంధరః॥ 47

(శౌష్కలవర్జమన్యే స్మయంతే)

శతా—(సరోషావష్టభ్య) రామభద్ర!
శ్లో॥ తదేతదారోపయ చాపమీశ
ప్రకోష్ఠభస్మప్రతిరూషితజ్యం
శౌర్యోష్మభాజాం భజతాం ముఖాని
స్వబాహు మార్వీ కిణకాళిమైవ॥ 48

శౌష్క—(సక్రోధం) ఆశ్రితానంద! కింభ్రాంతోఽసి! యదేవమస్మదగ్రే మహారాజం పౌలస్త్యమధిక్షిపసి! కథం తే మాణిక్యపరిహారేణ గైరికపరిగ్రహః యదేవం దశగ్రీవ మవమన్య మానస్య తే మనుష్యపోతేను రాగః యదివా భగవంతం గౌతమమపహాయ డులిచక్షుషి సహస్రాక్షే భవతో మాతురపి కథమహల్యాయాః—

శతా—(సరోషహాసం) కిమాత్థ! రే! ‘అస్మదగ్ర’ ఇతి॥

విశ్వా—(సప్రణయరోషమివ) వత్స! గౌతమ! విరమ శుష్కకలహాత్ అతిథిరయ మస్మాకముపాధ్యాయో దశకంధరస్య
(వ్యథమానౌ రామలక్ష్మణౌ దృష్ట్వా విహస్య)

నిపుడు మీరావణుఁ డెంతయు శివభక్తుఁడయ్యెనేమొగాని,

కం॥ హరునకు నాధారంబగు
ధరణీధరముఁ బెల్లగించి, తబ్బిబ్బిడునాఁ
డురుభుజబలకౌతుకియా ?
మరి తద్ధను వెక్కు వెట్ట మాహేశ్వరుఁడా ? ॥ 47

(శౌష్కలుఁడుగాక యుండఱు నవ్వెదరు.)

శతా—(రోషముతో హేళనగా) రామభద్ర ! రమ్ము !

తే॥ గీ॥ హరుని ముంజేతినిడు భూతి నతిశయిల్లు
నల్లెగల విల్లిదెక్కిడుమయ్య ! శౌర్య
గర్వయుతుల ముఖంబు, లఖర్వబాహు
మార్వికా కిణగణకాళిమనె భజింప ॥ 48

శౌష్క—(క్రోధముతో) ఓరీ ! శతానందా ! ఏమి ? మాయెదుటనే మహారాజగు పౌలస్త్య నాక్షేపించు చున్నట్లు ప్రేలుచున్నావు ? ఏమినీకిది ! మాణిక్యమునువిడిచి జేగురురాతిని గ్రహించినట్లాదశకంఠు నవమానించి యొక నరడింభకునం దెక్కుడనురాగముఁ జూపెదవు ? అవునవును, మీతల్లి గౌతమునిఁ గాదని—(అనుచుండ)

శతా—(వినుపించుకొనక) (రోషముతో) ఏమని ప్రేలుచున్నావు ? మాయెదుటనే యనియా ?

విశ్వా—(ప్రణయరోషముతోఁ బలె) వత్స ! గౌతమ ! విరమింపు మెందుకువచ్చిన శుష్కకలహము ! ఇతఁడు మన కతిథియై వచ్చినవాఁడు. మరియు నారావణాసురునకు గురువు !

వత్స! రామ! ధనుర్గ్రహణేపి సర్వణమనుజానాతి జనకా
న్వయపురోధాః॥

రామ—యదాదిశంతిగురవ (ఇతి సవినయలజ్జాకౌతుకం పరిక్రమ్య
లక్ష్మణేనసహ నిష్క్రాంతః)

శౌష్క—రాజర్షే! సీరధ్వజ! ధన్యోసి! పురా ఖలు పరమేశ్వర
పరిచర్యాపదానేన కృత్తేషు నవసుమూర్ధసు॥

శ్లో॥ వరం తాదృక్కర్మాద్భుతసదృశ ముత్ప్రేక్ష్య కిమపి
ప్రరోహద్వైలక్ష్యం పురవిజయినో యేన దదృశే
తదున్మార్ష్టుం యేన త్రిభువనమపి ప్రార్థిత మిదం
తదేవ త్వయ్యార్ధీ భవతి దశమం రావణశిరః॥ 49

శతా— (ఉత్థాయ నేపథ్యావలోకితకేన, సహర్షాద్భుతం)
పశ్యంతు భవంతః!॥

శ్లో॥ యస్మిన్నేకధనుష్మతో భగవతః ఖట్వాంగపాణే రసా
వాకృష్టో గుణతాంగతో ప్యహిపతిః కర్ణావతంసాయ తే
ఉన్ముక్తశ్చ పురైవ భూషణపదం యాతి ప్రకోష్ఠాంతరే
(జనక ఔత్సుక్యంనాటయతి)
కాకుత్స్థేన తదేవ భార్గవగురోః కోదండ మాకృష్యతే॥ 50
(నేపథ్యే కలకలః)
(సర్వే సాతంకం పశ్యంతి॥)
(పునర్నేపథ్యే)

పడుచున్న రామలక్ష్మణులనుజూచి నవ్వి) వత్సా! రామభద్రా! విల్లుఁజూపుటకు శతానందుండు ధనుశ్శాలకు రమ్మనుచున్నాఁడు.

రామ—చిత్తము, గురువుల యానతిప్రకారమే (వినయ లజ్జాకౌతుకములతో లక్ష్మణసహితుఁడై వెళ్లును).

శౌష్క—రాజర్షీ! జనకా! ధన్యుఁడవైతివి. పూర్వము పురమేశ్వరు నారాధించుటకు దశాస్యునిచే శిరసులు తొమ్మిదియు నఱకంబడినపుడు

చ॥ అసదృశమై యొసంగెడు తదద్భుతకర్మకుఁ దుల్యమౌ వరం
బొసఁగఁగలేమి, సిగ్గుగొనుచుఁ గ్రిని, నేదశమంపు మస్తకం
'బొసఁగుము ముజ్జగంబు' లని యూరక, తత్ప్రియపీడ వేఁడ, నీ
దెస నిపుడర్థియయ్యెనదె, తీఱనికోరిక నేలపెక్కుఁ గన్ ॥ 49

శతా—(లేచి తెరవైపు చూచుచు సంతోషాశ్చర్యములతో) చూడుఁడు!

చ॥ జగముల కేకధన్వియగు శర్వునకుం దహిరాజు మౌర్వియై
తగియును, గూర్చిలాగునెడఁ దద్దయుఁ గర్ణవతంసమౌచు మూ
నఁగఁ గరకంకణంబయి కనంబడు, చెప్పుటిచొప్పు చెప్పునా. 50

(జనకుఁడుత్సుకత నభినయించును.)

భృగుతనయోపదేష్టబలువిల్లదెగా! యదె! రాముఁడెక్కిడున్!

(తెఱలో కలకలము.)

(అందఱు డిల్లవడి చూచుచున్నారు.)

(మరలఁ దెఱలో).

శ్లో॥ రుంధన్నష్టవిధే శ్శ్రుతీ ర్ముఖరయన్నష్టౌ దిశః క్రోడయ
న్మూర్తీ రష్ట మహేశ్వరస్య దళయ న్నష్టౌ కులక్ష్మాభృతః
తాన్యక్ష్ణా బధిరాణి పన్నగకులా న్యష్టౌ చ సంపాదయ
న్నన్మిల త్యయ మార్యదోర్బలదళత్కోదండకోలాహలః॥ 51

జన—(సహర్షవిషాదాద్భుతం) కథం! భగ్నమపి ?

శతా—

శ్లో॥ వైదేహీ కరబంధ మంగళ యజుస్సూక్తం ద్విజానాం ముఖే
నారీణాం చ కపోలకందళతలే శ్శ్రేయాను లూలుధ్వనిః
పేష్టుం చ ద్విషతా ముపశ్రుతిశతం మధ్యే నభో జృంభతే
రామక్షుణ్ణ మహోక్షలాంఛన ధనుర్దంభోళి జన్మారవః ॥ 52

శౌష్క—(సవిషాదాద్భుతమాత్మగతం) అహో! క్షత్రియస్ఫులింగ
స్యదురాత్మనః సర్వకర్మీణమూహ్యాయితం॥

జన—(సహర్షంపాదయోర్నిపత్య) భగవన్! గాధినందన !

సీ॥ ఏ గురుధ్వని రేగి నాగేశ్వరుని యష్ట
కర్ణములు ద్ధతఁ గఁనఁగఁ జేయు
నే యున్నతస్వనం బాయతంబై యష్ట
హరిదాళి మార్గోన్నత నందఁజేయు
నేలసద్ధ్వానంబు ఫాలేక్షణుని యష్ట
తనువులఁ జాంచల్య మొనయఁజేయు
నే భూరి సంరావమేపారి యల యష్ట
కులనగంబుల బీటలొలయఁజేయు
తే॥ గీ॥ నే రవము పారమై కడువిరాటి యష్ట
హరికులములఁ గనుచెవుడందఁజేయు
నట్టి కోలాహల మొనర్చు నార్యబాహు
బలిమి కలిమిని భంగంబుఁ బడయువిల్లు!! 51

జన—(సంతోషాశ్చర్యములతో) ఏమది? విరిగిపోయినదిగూడనా?

శతా—

ఉ॥ ఆకసమం దనూన రిపుహానికుపశ్రుతి, విప్రనోట సీ
తాకరబంధ మంగళహితశ్రుతి, పుణ్యసతీమతల్లికా
లోక కపోలపాళుల నులూలుశుభశ్రుతి యై వెసన్దెసల్
వ్రాకె రవంబు, కాముకరభగ్న గిరీశశరాస నాశనిన్॥ 52

శౌష్క—(వగపువెరపులతోఁ దనలో) అన్నా! ఏమి! యీదుర్భ
రమగు రాచబిడ్డడను నగ్గికణము ప్రతి క్రియయంతును నమి
తమగు నాశిరిఁ జూపుచున్నది!

జన—(సంతోషముతో, విశ్వామిత్రుని పదములయందొరగి)
పూజ్యుఁడవగు నో గాధినందనా!

శ్లో॥ ఇయ మాత్మగుణైనైవ
క్రీతా రామేణ మైథిలీ
స్వగృహావ్యవహారేణ
లక్ష్మణా యోర్మిళాస్తు నః॥ 53

విశ్వా—(సస్మితం) సఖే! సీరధ్వజ! యదభిరుచితం భవతే॥

శతా—(జనకస్య కర్ణ ఏవమితి కథయిత్వా) భగవన్! కౌశిక! మమాపి చంద్రశేఖర శరాసనారోపణ ప్రథమ ప్రియవాదినోద్య పారితోషికం ధారయసి॥

విశ్వా—(విహస్య) వత్స! దీయతే కిమభిప్రైషి॥

శతా—భగవన్! కుశధ్వజ! దుహితృభ్యాం మాండవీ శ్రుతకీర్తిభ్యాం భరతశత్రుఘ్నా వభ్యర్థయే॥

విశ్వా—(శతానందం హస్తే గృహీత్వా సస్మితం) సర్వ మస్మాభిరేవ నిధాతవ్య మాగమయస్వ తావద్దశరథం॥

జనక—తర్హి ప్రహీయతాం భగవానాంగిరసః ప్రియసుహృద ముత్తరకోసలేశ్వర మానేతుం॥

విశ్వా—ఏవమస్తు!

శతా—(ఉత్థాయ) కిమన్యదస్తి వాచికం భగవన్!॥

విశ్వా—వత్స! విసృష్టార్థోసి గమ్యతాం॥

(శతానందో నిష్క్రాంతః)

విశ్వా—(హర్షం నాటయన్నాత్మగతమ్)

తే॥ గీ॥ తనదు శౌర్యాతిశయముచేతనె జయించె
నిలసుతను సీత నీరాముడికను నేన
యగుచు నాసుత నూర్మిళ నతనితమ్ము
డైన యీలక్ష్మణున కీయ నభిలషింతు ॥

విశ్వా—(చిరునవ్వుతో) సీరధ్వజుఁడా! నీ యిచ్ఛవచ్చినట్లొనర్పుము. అందులకు సందియమేమి!

శతా—(జనకుని చెవిలో నిట్టట్లనిచెప్పి) ఆర్య! కుశికనందనా! శివుని విల్లెక్కిడు శుభవార్తను ముందుగఁ జెప్పిన నాకు బహుమాన మీవలసి యుందువుగాదా?

విశ్వా—వత్సా! ఈయకేమి? యేమికావలయునో చెప్పుము.

శతా—ఆర్య! కుశధ్వజుని పుత్త్రికలగు మాండవీ శ్రుతకీర్తులను భరత శత్రుఘ్నులకిచ్చి పరిణయ మొనర్పింపుమని కోరుచున్నాను.

విశ్వా—(శతానందుని చేయిపట్టుకొని నవ్వుచు) అంతయు మనమే చేయవలయును. గాన దశరథుని రప్పింపుము!

జన—అట్లయిన నీయాంగిరసుఁడే వెళ్లి ప్రియమిత్త్రుఁడగు దశరథుం గొని రావలయును.

విశ్వా—అట్లే కానిమ్ము!

శతా—(లేచి) ఆర్యా! ఇంక నేమియైనఁ జెప్పవలసిన దున్నదియా?

విశ్వా—వత్సా! అంతయు నీవెఱిఁగినదే, వెళ్లిరమ్ము!

(శతానందుఁడు వెళ్లును)

విశ్వా—(సంతసమభినయించుచుఁ దనలో)

శ్లో॥ దోర్లీలా దళితేందుశేఖర ధనుర్వ్యాఖ్యాత విశ్రాంతినా
కాకుత్థ్సేన కృతో విదేహనృపతి స్తీర్ణప్రతిజ్ఞాభరః
పశ్యామశ్చ సుహృద్గృహాన్నవనవోన్మీలద్వివాహోత్సవా
నైక్ష్వాకేషు చ మైథిలేషు చ ఫలం త్వస్మాక మద్యాశిషః॥54

శౌష్క—(వైలక్ష్యరోషాభ్యాంస్మయమానః) భో! సీరధ్వజ! పురుషప్రకర్షాధాచే విద్యావృద్ధసంయోగా ద్బహిరంగాని వయాంసి యదనయా ప్రహీణలబ్ధకన్యయా యౌవనసంబంధోపస్థితం పులస్త్యకుల ముపేక్షమాణో వర్షీయా నపి కోమలప్రజ్ఞోసి (మునింప్రతి) ఋషే! కౌశిక! నాద్యాపి కించిదతిక్రామతి తవాపి లంకాపతౌ తాటకావధాపరాధ ముపమార్ష్టు మయమేవ శ్రేయానవసరః॥

జన—(తత్రావజ్ఞాంనాటయన్) భగవన్! ఏహి! స్వయముపేత్య రామభద్రవదనచంద్రచంద్రికా ప్రవాహే నిర్వాపయామి తావదలీక ధనుర్ధరప్రార్థ్యమాన మైథిలీ కదర్థిత మాత్మానం సహిమమిహిరమరీచిపరిచయ పచేళిమస్య హిమకరబింబసంపాతాదవరోపి కశ్చిదగదంకారః కైరవాకరస్య (ఇత్యుత్థాయ పరిక్రామతః)

శౌష్క—(సఖేదమాకాశే) హా! తపస్విని! సీతే! హా తాసి! పౌలస్త్య ప్రార్థితాఽపి విచార్యసే!

శా॥ బాహాపా్రిభిమనించె రాముఁడు ధనుర్భంగంబు గావించె నా
త్మేహాపూ ర్తివహించె మైథిలుఁడీఁకెుతేఁ గాంచనోఁ గాదె! వై
దేహై త్ష్వాక వరుల్పరస్పరము రక్తింగూర్చు కల్యాణ సం
దోహంబుల్బళిరా! ఫలంబుగనెడుం దోడ్తోనె మాదీవనల్ !॥ 54

శౌష్క—(సిగ్గును గినుకనుంబూసిన వెడనవ్వుతో) ఓయీ! సీర
ధ్వజుఁడా! ఆలకింపుము! పురుషుల గుణదోషముల నరయు
నెడ నెంతయు మావంటి విద్యావృద్ధులతోనగు యోచనకన్న,
వయోవృద్ధులతో నెక్కువదిగాదు. కాఁబట్టియేకదా! కుల
గోత్రములెట్టివో యెఱుకపడక, మట్టినబుట్టిన నీపట్టిని, జెట్టఁ
బట్టఁ, గోరివచ్చినను, పౌఁలస్త్యకులము నున్నతిని నీవెన్నఁజా
లక వయసునఁ బెద్దవయ్యుఁ బ్రిజ్ఞను గుఱ్ఱతనముఁ జూపు
చున్నావు. (మునితో) ఋషీ! కౌశికా! ఇఁక నిపుడైన మి
గిలిపోయిన దేమియులేదు. నీకుఁ గూడ రావణునకుఁ, దాట
కను వధించిచేసిన మహాపరాధమును బాపికొను నిదియే
చక్కని శ్రేయస్కరమైన సమయము.

జన—(ఆమాటలను లక్ష్యముసేయక) పూజ్య! కుశికనందనా!
రమ్ము! కల్లవిలుకాండ్రెల్లరు జానకినిమ్మని చేయు నిరర్థక
ప్రసంగమువలన మిక్కిలి యుడికియున్న నామనమును నా
రాముని మోముజాబిల్లి వెన్నెల వెల్లువలం జల్లఁబరచుకొం
దును. తీక్ష్ణమగు సూర్యకిరణములచే వాడుజెందిన కలువకు
చంద్రసందర్శనముకన్న వేఱుమందు లేదుగదా!

శౌష్క—(దుఃఖముతో ఆకసమున) అయ్యో! తపశ్శాలిని! సీతా!

శ్లో॥ త్రిభువనవిజయ శ్రియస్స్వపత్నీం
జనయతి కో భవతీమనాత్మ తంత్రాం
స్వజనమపి న తేనురూపయామః
కిమపివిపాట్యభువం వినిర్గతాయాః॥ 55

(సరోషం జనకం ప్రతి)

శ్లో॥ పౌరాణీభి రనేకవిక్రమకథాగాథాభి రర్థాపితా
స్తే వీరస్య జయంతి రాక్షసపతే ర్దోస్తంభదంభోళయః
యానుత్ప్రేక్ష్య విశోషయ న్మదమయం మైరేయమైరావణో
భూపాసృగ్భి రభూదమర్త్యమధుపశ్రేణీషు సాధారణః॥ 56

తేషుసత్సు

శ్లో॥ వృథా సజ్జనసంబంధ
సత్కారేణాసివంచితః
పౌలస్త్యహస్తవర్తిన్యా
సీతయా హి భవిష్యతే॥ 57

(సాక్షేపం నేపథ్యాభిముఖమవలోక్య)

పౌలస్త్యుఁడే ప్రార్థించినను నింకను సంకోచింపుచు మీరు నీ
కెంతేఁ హానిఁ జేయుచున్నారు!

కం॥ భువనత్రియ జయలక్ష్మికి
సవతిగ నిన్నేమఁడు సేయఁ జాలెడును? స్వతం
త్రివుగావు, నీకుఁబంధుగు
లెవరో తెలియ మవనిపాల్చి యెట్లో నచ్చితినాన్॥ 55

(కోపముతో జనకునితో)

ఉ॥ పెక్కు పురాణరాజములు పేర్కొను సిక్కపుటుక్కగల్గిపెం
పెక్కు దశాస్యదోరశనులింత స్మరించినయంత నాసుధా
భుక్కరి నిత్యదాన మధుపూరములాఱుటఁజేసి భూషణ
స్రిక్కులతోనె దాను సదృశంబగు స్వర్గ్మధుపాళి పట్టునన్॥

(పాఠాంతరము)

ఉ॥ పెక్కు పురాణరాజములు పేర్కొను నిక్కపుటుక్కమీఱి పెం
పెక్కుదశాస్యదోరశనులింత దలంచినయంత భూషణ
స్రిక్కులతోనె దాన మధుసారము శుష్కతనొంద నాసుధా
భుక్కరి నాశ్రితభ్రమరపు జుఱుపీడి తొలాగెడున్వడిన్॥ 56

అవియుండఁగా,

కం॥ ఈసముచిత సంబంధపు
వాసి యెఱుఁగక్కీపు మోసపడితివి, యెటులే
నీ సీత యాదశగ్రీ
వాసురకరగతయు; నిక్కమసి పెక్కేలా?॥ 57

(తెఱవైపుఁజూచి సాక్షేపముగా)

శ్లో॥ సమంతా దుత్తాళై స్సురసహచరీ చామరమరు
త్తరంగై రున్మీల ద్భుజపరిఘ సౌరభ్య శుచినా
స్వయం పౌలస్త్యేన త్రిభువన భుజా చేతసికృతా
మరే! రామ త్వం మా జనకనృపపుత్రీ ముపయథాః॥ 58

(సవిమర్శమాత్మగతం) అహో! గంభీర మిదముపస్థితం వస్తు తన్మంత్రిణాం మాల్యవంతం పురస్కృత్య లంకేశ్వరస్య నివేదయామి॥

(ఇతి నిష్క్రాంతా స్సర్వే)

ఇత్యనర్ఘరాఘవే - తృతీయోంకః.

సంపూర్ణః.

శా॥ సారోదార కచాసుచామర మరుత్సంవ్యాప్త దోర్మద్గరో
త్సౌరభ్యుండు జగత్త్రయీభుజుఁడు సాక్షాద్రాత్రికసాధీశుఁడే
దా రక్తి న్వరియించె నీయవనిజాతక్ సీత నోకుట్ర! యో
రోరీ! రాఘవ! చెట్టఁబట్టెదవు సుమ్మాహింపకీహోద్ధతిక్॥ 58

(విమర్శించుకొనుచుఁ దనలో) అన్నా! యిది చాల గొప్ప విషయము! గానసిది యామంత్రియగు మాల్యవంతునితోఁగూడ నా లంకేశ్వరుని కెఱిఁగింతును.

(ఇట్లందఱును వెళ్లుదురు.)

(ఇది తృతీయాంకము).

సంపూర్ణము.

భట్టమురారిప్రణీతే-అనర్ఘరాఘవే

చతుర్థోంకః

తతః ప్రవిశతిమాల్యవాన్ (జృంభమాణశ్చక్షుషీ పరిమృజ్య)
అయే! విభాతప్రాయైవ విభావరీ తథాహి॥

శ్లో॥ స్త్యోన్నిద్రనిదాఘదీధితిమహ స్తంద్రాళుచంద్రాతపా
స్త్వాయంతే కకుభో రథాంగగృహిణీ గార్హస్థ్య గర్హాభిదః
అద్యాపి స్వకులాయ శాఖిశిరసి స్థిత్వా రువంతో ముహు
స్తూష్ణీం ప్రత్యభిజానతేబలిభుజో భీతా స్స్వయూథ్య స్వరాన్॥ 1

అపిచ॥

శ్లో॥ ప్రాచీం వాసకసజ్జికా ముపగతే భాసా దిశాంవల్లభే
పశ్యైతా రుచయః పతంగదృషదా మాగ్నేయనాడింధమాః
లోకస్యక్షణదానిరంకుశరసా సంభోగనిద్రాగమా
శోకస్తోమకుముద్వతీవిపినయో ర్నిక్షేప మాతన్వతే ॥ 2

(సర్వతోనిరూప్యసహర్షం) హంత! సమంతాదామోదమాన
సారసంభోగమయీ ఖల్వియం దశగ్రీవస్య భుజార్గళ పరిపాలితా రాజ
ధానీ (ముహూర్త మనుధ్యాయ) అహో! యతః ప్రభృతి వైదేహీ
వరణాయ ప్రహితేన పురోధసా కథ్యమానం కకుత్థ్సకుల కుమారస్య

అనర్ఘరాఘవము.

చతుర్థాంకము.

(తరువాత మాల్యవంతుఁడు ప్రవేశించుచున్నాఁడు).

మాల్య—(ఆవులించుచుఁ గన్నులు నులిపికొని) ఏమీ! రాతిరి తెల్ల వాఱవచ్చినదే! అదిగో!

శా॥ స్తోకంబౌరవిలీల రేవెలుఁగు తేజన్ దోల, వీడ్పాటునన్
గోకద్వంద్వములొందుచుండువిడ దిక్కుల్నెక్కొనున్ దృక్కులన్
గాకాళుల్ తమగూళ్ల చెట్లకొనఁ గాకాయంచుఁ బెల్లార్చుచు
న్మ్రాకంబై వినుచున్ సయూధ్యరుతముల్ గుర్తించెడున్ భీతిచేన్ 1

మఱియును,

శా॥ ప్రాచీవాసకసజ్జికం గదియ దిగ్రామాప్తుఁడౌ ప్రొద్దు రా
వోచిర్భర్తృశిలోజ్జ్వలానల మహార్చుల్గ్గూర్చు క్రొవ్వులుప్రచు
ల్ప్రాచక్రి ప్రజరేయి హాయిగను బహ్వోభగమ్ముల్నిద్రిలన్
గాచుంజూచితె! చెక్కజెక్కపకవ ల్కల్హారిణులొప్పటుగాన్॥ 2

(అంతటం గలయంజూచి సంతోషముతో) ఆహా! దశగ్రీవ భుజపరిపాలితమగు నీరాజధాని యెక్కడఁజూచినను సంతోష సమాక్రాంత పురజన మయంబై కన్పట్టుచుండునుగదా, (కొంతసేపు ధ్యానించి) అన్నా! వైదేహినడుగ నంపిన పురోహితునివలన నా రాఘవ

తాదృశం మానుష్యకాతిశయ మశృణవం తతఃప్రభృతి కష్టాం దశా మనుభవామి॥

తథాహి॥

శ్లో॥ తత్తాదృశం కథముదేతి మనుష్యలోకే
తేజోద్భుతం నిరభిసంధి నతావదేతత్
తాన్యేవ చాస్య చరితాని దశాననస్య
ధిక్ చింతయా రజనిరక్షిషు నః ప్రభాతి॥ 3

కించ॥

శ్లో॥ శ్రుత్వా దుఃశ్రవ మద్భుతం చ మిథిలావృత్తాంత మంతః పత
చ్చింతాపహ్నవ సావహిత్థవదన స్తద్దిగ్వితీర్ణస్మితః
హేలాకృష్టసురావరోధరమణీ సీమంతసంతానక
స్రగ్వాసోజ్జ్వలపాణిర వ్యవతి మాం వత్సో న లంకేశ్వరః॥ 4

(విమృశ్య ఆకాశే విహస్య) హంత! హారుణేయమస్మాకం చిరంజీవితా।

కుమారు నమానుష చారిత్రము వినినయది మొదలు నామనసునకుఁ గుదురుఁబాటు లేకున్నది. ఔఁగదా !

చ॥ నరునెడనింత తేజముగునా యనుచు, న్మతియద్ది యూరకే
జెరుగునె యంచుఁ గా కితనిచర్యలిటుండె నటంచు, నీనిశా
చరవరుఁగూర్చి చింతిల, వెసన్మది నిల్కడవాసి సుంతయున్
దెలుపియుఁదెన్ను లేక నిసి దీర్ఘతమంబయి తోఁచెడున్గదున్ ॥ 3

మఱియును

సీ॥ ఆలించిన సహింప నలవిగానిదియుసు
గరము మహైశ్వర్య కరమునౌచు
మిథిలాపురిని మీఱు ప్రథితమానార్థచే
మదిలోనొదవుఁ జింతమాటుపఱుప
మొగమునఁదవ్వైపు మొలకనవ్వు వహించి
రహినించు నీవత్స రావణుండు
హేలగాఁ గడునవలీలఁగా నిర్జర
బాలాకచాకృష్టి నోలిఁగూర్చి

తే॥ గీ॥ యచటఁ జెలువారు చారుతరామరావ
నీజసుమదామవాసనల్ నిండుకొనెను
చేతులలరారు త్రిజగద్విజేతయయ్యు
హర్ష మొదవింపఁడిపుడు ! నాకకటకట ! ॥ 4

(విమర్శించి) కట్టా ! యీ చిరజీవిత మెంతదారుణముగా నున్నది !
వత్సా ! రావణా !

శ్లో॥ ప్రీతే విధాతరి పురా పరిభూయ మర్త్యా౯
వవ్రేఽన్యతో యదభయం సభవా నహాంయుః
తన్మర్మణి స్పృశతి మాం మతిమాత్రి మద్య
హా ! వత్స ! శాంత మధవా దశకంధరోఽసి॥ 5

(సవిమర్శం) అహో ! మైథిలస్య నృపతే ర కార్యజ్ఞతా !

శ్లో॥ విశ్వామిత్రవశీకృతే హృది వయం మాభూమ సంబంధిన
స్తే దృష్టాని కథం పురాణమునయో మాన్యాః పులస్త్యాదయః
జామాతాపి మహేంద్రమౌళివలభీపర్యంక రత్నాంకుర
జ్యోత్స్నామృష్టనఖేందుదీధితి గయం నాపేక్షితో రావణః॥ 6

(పురోఽవలోక్య) కథం మిథిలావృత్తాంతముపలబ్ధుం ప్రహితా చిరయతి వత్సా శూర్పణఖా॥

శూర్ప—(ప్రవిశ్య) అహో ! సౌమ్యసుందరీవివాహనేపథ్యలక్ష్మీ విచ్ఛురితకాంతి ప్రాగ్భారాణి రఘుకులకుమారాణాం ముఖపుండరీకాణి పశ్యంతీ జుగుప్సితేనాపి మాయామానుషభావేన కృతార్థీ కృతాస్మి । అహో ! తాదృశీ గుణానాంప్రకృతిః య ద్విపక్షహ స్తపతితాపి సుఖయతి॥

మాల్య—(దృష్ట్వాసస్నేహం) కథం వత్సా శూర్పణఖా ! వత్సే ! అయ మహం ! ఇతఇతో భవతి !

శూర్ప—కథమత్ర వాట్టాలశిఖరవర్తి ప్రగ్రీవే మే కనిష్ఠమాతామహః! అహో! దుశ్లిష్టతా దుష్టకార్యాణాం! యదిదానీం ప్రజాగరక్లాంతాలోచనః ప్రతిక్షణజృంభికా ప్రసారిత ముఖ

కం॥ హరుఁడు వరమిడెను నెడఁగడు
గురువగు గరువమున నతనిగోరితివి నచే
తరజయమె, యైనఁగానీ !
పరికింపఁగ నీవు పంక్తివదనుఁడవు గదా ! ॥ 5

(విమర్శించి) ఏమి ! యీ మైథిలుని యకారజ్ఞత !

శా॥ తానాకాశికు నందధీనమగు చిత్తంబుండు, బంధుత్వమున్
బూనన్మెచ్చఁడు మమ్మునంతులె మునుల్పూర్వుల్పులస్త్యాదులా
హా ! నాకాధిపమౌళిసంఘటిత రత్నాంకూర చూడాప్రతప
స్థానీభూతపదుండు రావణుఁడనన్ జామాతగానొప్పఁడే ! ॥ 6

(ఎదుటఁజూచి) ఏమి ! మిథిలాపురవార్త నరయఁబంచిన వత్స శూర్పణఖ యింతయాలస్యము చేసినది?

శూర్ప—(ప్రవేశించి) ఆహా ! యీ సౌమ్యసుందరీవివాహ మంగళమునందగు నలంకార శోభచే నతిశయించిన చెలువంబున నలరారు రాఘవుల మోముదమ్ములు, మిగుల నసహ్యమగు మాయామానుషీ వేషము నందైనను, గన్నులారఁజూచి కృతార్థురాలనైతినిగదా ! ఔరౌర ! ఇట్లు పగఱచేఁ బడియును మిగుల సుఖమొనరించినదియకదా ! గుణసంపత్తియన !

మాల్య—(చూచి స్నేహముతో) ఏమీ ? శూర్పణఖయా ? వత్సా ! ఇదిగో నేనిక్కడ నుంటిని యిటురమ్ము !

శూర్ప—ఏమీ ! ఇదిగో ! తాతగారికోటకొత్తళము నందున్నవారా ? అవ్వ ! అకార్యమస్వభావన మిట్టిదేకదా ! రేయింబవళ్లు బొత్తిగా నిద్దుర లేక యెంతయు నలసి యెఱ్ఱఁబడిన కన్నుల

కుహార దృష్టహ్రాసయస్థితి కఠినకార్య పాగ్గ్భారః కోప్యస్య ఇవ దృశ్యతే కనిష్ఠసూతామహః అథవా సామాన్యోపి గుహుఃఖలు మంత్రిత్వం విశేషణ సాహసైక వ్యవసాయస్య చండచరితస్యాస్మాకం రాజ్ఞో రావణస్య జానామి మామేవ ప్రతిపాలయం స్తిష్ఠతి యావదేవ ముపసర్పామి॥ (సవిషాద ముపసృత్య) ఆర్య! వందే!

మాల్య—కల్యాణీభూయాః ఇక ఆస్యతాం అపి భరతశత్రుఘ్నాభ్యాం సహైవ వైదేహ ముపస్థితో దశరథః?

శూర్ప—ఆర్య! దశరథే ఆగతే కుమారాణాం గోదానమంగళే సంవృత్తే మయాప్రవిష్టం మిథిలానగరం॥

మాల్య—(నిశ్వస్య) అతిప్రకాశోయమర్థః యథా నిర్వృత్త స్వేకర ణా జానకీ।

శూర్ప—అథకిం?

మాల్య—(విమృశ్య) అహహో! దురాత్మనః క్షత్రియబ్రాహ్మణస్య కుశికవంశజన్మనో దుర్నాటకం!॥

శ్లో॥ యజ్ఞోపప్లవశాంతయే దశరథో రాజా సుతం యాచిత స్తాం చానీయవినీయ చాయుధవిధౌ తే జఘ్నిరే రాక్షసాః

తో నిముసమైన నెడములేక వెడలుచున్న యూర్పులింతలతోఁ గూడిన తననోటఁ జెప్పకయె చెప్పఁబడిన కొండొక కఠిన కార్యభారము గలిగి మిగుల నొగిలియుంటచే వేఱొకనిం బలె గన్పట్టుచు నానబాలుఁ బట్టుటకు వీలు లేకున్నవాఁడు. అన్నా! ఎట్టులైనను మంత్రిత్వ మతి దుష్కరమైనదిగదా ! అందును మిగుల సాహసియై చరియింపుచుండు చండచరితుఁడగు మన రావణునియొద్దనైన నెప్పుడిఁకఁ జెప్ప నేమున్నది ? ఇతఁడిప్పుడు నారాకకె యెదురుచూచు చున్నట్టున్నది. కావున వేగముగా సమీపింతును. (విషాదముతో సమీపించి) ఆర్యా ! మాతామహ ! నమస్కారము !

మాల్య—పుత్రీ ! మేలుగనుము. రమ్మిటఁ గూర్చుండుము ! భరత శత్రుఘ్నులఁతోఁగూడ దశరథుఁడు మిథిలాపురంబున కఱుదెంచెనా ?

శూర్ప—(కూర్చుండి) ఆర్యా ! దశరథుఁడు వచ్చుటయే కాదు. నేను మిథిలాపురిం జేరునప్పటికే కుమారుల వివాహముల కంకు రార్పణముకూడ నైనది.

మాల్య—(నిట్టూర్పుపుచ్చి) అట్లయిన సీతాకరగ్రహణ మయినట్టే.

శూర్ప—ఔ నందుకు సందియమేమి ?

మాల్య—(విమర్శించి) ఏమి ! ఆ క్షత్రియ బ్రాహ్మణుఁడగు దుష్ట కౌశికు దుర్నాటకము !

చ॥ తనమఖరక్షకై దశరథక్షితనాథుని పుత్త్రుఁ దెచ్చి యా
తనికి ఘనాస్త్రవిద్యనిడి దానవులన్ వధియింపఁజేసి శ

త్రైయక్షం విదళయ్య కార్ముక మథస్వీకృత్య సీతామితో
నో విద్మః కుహనావిటేన వటునా కిం తేన కారిష్యతే॥ 7

శూర్ప—ఆర్య! ఏవమేతత్ స తత్ర మయా బ్రాహ్మణో వసిష్ఠ మహర్షేస్సమీపే విస్ఫురద్దృష్టః॥

మాల్య—(విహస్య) వత్సే! తపోభిరస్య బ్రాహ్మణ్యాదేశోపి స్థానివద్భావేన క్షత్రధర్మం నజహాతి కించ స్వభావమధురోపి కాకుత్స్థవటు రాత్మృత్తికేన క్షాత్రేణ బ్రాహ్మేన బ్రాహ్మణ్యేన చ జన్మనా త్రిజాతకాన్మనే రధీయ న్నధరీణశీలః పరిణంస్యతే తథాహి॥

శ్లో॥ అవినయభువా మజ్ఞానానాం శమాయ భవన్నపి
ప్రకృతికుటిలా ద్విద్యాభ్యాసః ఖలత్వవివృద్ధయే
ఫణిభయభృతా మాశుచ్ఛేదక్షమ స్తమసా మసౌ
విషధరఫణా రత్నాలోకో భయం తు భృశాయతే॥ 8

భవతు! కిమతిక్రాంతోపవర్ణనేన? కథమిదానీం - స్వయంగృహీతు ముత్తిష్ఠమానో రాక్షసపతిః ప్రతికర్తవ్యః స్యాత్?

శూర్ప—ఆర్య! నఖలుబలాత్కారం పరిహృత్య తస్యాన్య ఉపాయ స్తర్క్యతే॥

మాల్య—వత్సే! మామైవం మహాప్రమాదోహి తాదృశేన ధర్మవిజయినా వీరప్రవాళేన పరిగృహీతా యావై దేహ్యాః ప్రసహ్యాపహారః॥ పశ్య॥

ర్వని బలువిల్లొకింతటనె త్రుంచ ఘటించి, గ్రహింపఁజేసె భూ
తనయ, నీకె సదంభువటుఁ దానెది సేయఁగఁ జేయునో కదా! ॥ 7

శూర్ప—ఆర్యా! అగునట్లే. అతఁడచ్చటనేయుండి యావసిష్ఠముని కన్నను నెక్కుడుశ్రద్ధతో నున్నట్లు గన్పట్టెను.

మాల్య—(నవ్వి) తపోవిశేషమున నితఁడు బ్రాహ్మణుఁడనిపించుకొనినను సహజమగు క్షత్త్రభావమును విడువకున్నవాఁడు. మఱియు మిక్కిలి సుస్వభావుఁడయ్యు నీ రాఘవవటుఁడు జన్మముచేతను, బ్రహ్మముచేతను, బ్రాహ్మణ్యముచేతను త్రిజాతకుఁడగు నమ్మునికడ నధ్యయన మొనర్చుటచే నింద్యుఁడగుట నిశ్చయము. అట్లేకదా,

చ॥ అవినయపుం దమంబడఁచునైన సదా కుటిలస్వభావుచే
నవుఘనవిద్య ధృష్టకె యౌట ధృవంబు; తనుం బణంపఁగా
నవు నహీరత్న దీపములనౌ పెనువెల్గు మఱింత భీతికే
యవును గదా, మదిన్ ఫణిగణాతిభయాన్వితులైన వారికిన్ ॥ 8

కానిమ్ము; ఇఁకజరిగినదాని నెక్కుడుగా వర్ణించుటతోఁ బని యేమున్నది, యిప్పుడు సీతను దాఁగ్రహింపఁబూనిన రాక్షసరాజుచే జేయఁగగు ప్రయత్న మేమియై యుండును?

శూర్ప—ఆర్య! బలాత్కరించుటకన్న వేరు ప్రతీకారమేమున్నది?

మాల్య—వత్సా! అట్లుకాదు. ఆట్టి ధర్మవిజయమున బాలవీరుఁడు ప్రతిగ్రహించిన వైదేహిని బలాత్కారమునఁ గొనితెచ్చుట మహాదోషము. కాక యితఁడు అసాధారణుఁడనికూడఁ గన్పట్టుచున్నది. యిట్లేకాకున్న నొక సామాన్యమానవజాతిలో

శ్లో॥ దోః స్తంభ ద్వయదర్ప డంబరమితిస్పష్టం న విస్పష్టతే
వైదేహీ కరబంధ సూచనమితి ప్రిస్తౌతి న వ్రీళయా
ఇత్యాలోచ్య కృతస్మితై ర్మునిభి రాదిష్టేన యేనక్షణా
దాత్తం సజ్జిత మాచితం చ సహసా భగ్నం చ తాదృగ్ధనుః॥ 9

కథ మస్మదీయం నిశాచరనాథ మాతతాయిన మనుజానీమః॥

శూర్ప—యథానిరూపితం కనిష్ఠమాతామహేన అహో! కాలస్య మాహాత్మ్యం! యదిదానీం త్రిభువన లక్ష్మీలీలాబందీకారే మహారాజరావణేపి ఏవంమంత్ర్యతే॥

మాల్య—వత్సే!

శ్లో॥ మునిరపి గురుర్దివ్యాస్త్రాణాం బభూవ దివౌకసా
మజగవధనుర్భంగేతాదానహో సమాహ్వానాత్సవః
రఘుపతి గుణక్రీతా మేతామవేహి జగత్త్రయీం
వివరిణమతే దౌర్జన్యం తు ప్రభుత్వపదేన నః॥ 10

సీ॥ నిజభుజాబలగర్వ నిర్వహణాహం క్రి
యాటోపమని యుబలాటపడక
వసుధా తనూజావివాహ సూచకమను
నురులజ్జచే దాని యబుసుదేడు
అఖిలవీరాగ్రేసరా సాధ్యమిదియని
యొక్కింతయును మది లెక్కగొనక
మాననీయాత్యంత మహిమాన్వితాచార్య
సమితిచోదనము లక్ష్యంబు విడక
తే॥ గీ॥ తానని యెటింగి మునిజనులానతీయ
నతిముదంబున నితడ ప్పురారిధనువు
నిట్టెగ్రహియించెఁ గడువడి నెక్కువెట్టె
కర్షణ మొనర్చె మఱియుః భగ్నతఘటించె! ॥ 9

అట్టివానిమెడ నిట్టితుంటరితనమునకు మనజేనిని మనమే యెట్లు పురికొల్పుదుము?

శూర్ప—(నిట్టూర్పువుచ్చి) అగు నార్యా! మీరు చెప్పినది నిక్కమే అన్నా! యేమి! కాలమహిమ! త్రిభువన విజయ లక్ష్మిని సవిలాసముగాఁదెచ్చి బందీకరించిన మహారాజగు రావణు నేఁడ గూడ నిట్టుతలఁచవలసి వచ్చినది?

మాల్య—వత్సా! ఇంతియుకా దాలకింపుము!

మ॥ముని య య్యంగుళికాత్మజుండు గురువై బోధించె దివ్యాస్త్రవి
ద్యను, జేజేలటుపొంగి రీశుధను వాతండెక్కిడన్, గాన గె
ల్చెనతండొప్పుగ విశ్వముల్మనమిఁక న్నిగ్గెనె యెగ్గది యా
తనిచోఁ జేసిన నస్మదీయవిభుతా దార్ఢ్యంబె తెల్లంబగున్॥ 10

శూర్ప — కస్సందేహః తస్మిన్ వివాహమహోత్సవే సర్వంమయా పరిత్యక్షీకృతం॥

మాల్య — తదేవ మేకలోష్టవధసాన్యాత్ తథాహి మిథిలాంప్రవిశ్య బలాదాకృష్యమాణే కళత్రే కథం తితిక్షతే రాజపుత్రః తం చోత్తిష్ఠమానం పౌరజానపదాః ప్రకృతయోఽప్యనూత్తిష్ఠేరన్ కింపున రంగ సంబంధినో బాంధవాః యథోక్తం అరణ్యోఽగ్ని రివ దుస్సహా దుఃఖామర్షజం తేజోవిక్రమ ఇతి మండలస్య చానుగ్రాహ్యో భవతీతి॥

శూర్ప — (దీర్ఘముష్ణంనిశ్వస్య) ఆర్య! కిమిద నీం యుక్తం॥

మాల్య — శృణు! వత్సే! కార్యజ్ఞాసి! అస్తి వనౌకసాం మంత్రీ జాంబవన్నామ స మతంగాశ్రమ వాస్తవ్యా ముపసృత్య శ్రమణాం నామ సిద్ధశబరీ మభ్యర్థితవాన్ యథాస్య వాలినో వైరాగ్యేణ క్షీణలుబ్ధాపసారితాః ప్రకృతయః కిష్కింధాయాం కుమారం సుగ్రీవ మభిషేక్ష్యమాణాః స్సమవాయుక మైక్ష్వాకం రామభద్ర మపేక్షంతే॥

శూర్ప — కథంక్షత్రియపోతో వాలినిగ్రహే సహాయస్సమీహ్యతే॥ తత స్తతః॥

శూర్ప—అగు నునిజమే. నేనదంతయు వివాహసమయమందుఁ గన్నులారఁ జూచియున్నదానను.

మాల్య—కాఁబట్టి పలువురు తాలుదువ్వినవాఁడేమి సేయును? అట్లేకదా, మిథిలకుఁబోయి బలిమిని భార్య నపహరించుననరాముఁడు సహించునా? అతఁడు యత్నింప, పౌర జానపద ప్రకృతులు లాబాలగోపాలము నతనినే యనుసరింతురు. ఇఁకఁ దనముఖ్య బాంధవులమాట చెప్పనేల? అడవింబుట్టిన యగ్గివలె దుస్సహమగుదుఃఖమునజనించిన తేజము పురుషు నతివిక్రమవంతుని జేయుననియు, నతఁడు మండలమంతకును ననుగ్రహపాత్రుఁడగుననియుఁ జెప్పియుండిరి కాదా?

శూర్ప—(దీర్ఘమగు వేడియూర్పు పుచ్చి) ఆర్యా! అట్లైన నిపుడేమి చేయనగును?

మాల్య—ఓసీ! విను. మీవురు గార్యజ్ఞవేకదా! జాంబవంతుడను వానరమంత్రి యొకఁడు గలఁడు. ఆతఁడు మతంగాశ్రమయు యోగినియు నగు శ్రమణయను నొక శబరాంగన నాశ్రయించి యామె నిట్లు మిక్కిలి ప్రార్థించెను. "ఓయోగినీ! వాలి తమ్మునుపేక్షించుటచే దరిమ్రలై యాకిష్కింధలోని ప్రజలెల్ల రాజ్యమునందతనిని దప్పించి కుమారసుగ్రీవు నభిషేకింపఁదలఁచి యందుల కల దశరథరాజు కొమరుఁడగు రామభద్రుని సహాయము నపేక్షింపుచున్నారు."

శూర్ప—(సాతంకముగా) ఏమేమి? యాగాచేకుఁడుఁడు వాలినిగ్రహమునకుఁ గూడ సహాయుఁడుగాఁ గోరఁబడుచున్నాఁడా? తరువాత, తరువాత,

మాల్య—తతశ్చాయోధ్యాతః కైకేయ్యా భరతవార్తాహరణాయ ప్రేషితా మంథరానామ వృద్ధదాసీ కఠోరతర తరణితాప జ్వాలావలీఢజీవితా మిథిలాప్రాంతే తిష్ఠతీతి నిదాఘకిర ణాంతేవాసీ సతీర్థ్యమృషిం యాజ్ఞవల్క్య ముపస్థాయ సం ప్రత్యేష నిమేషమాత్రాన్ని వృత్తో హనుమాన్ కథయతి అతస్త్వ మస్మదనురోధేన హనూమద వేక్షిత స్వశరీరా పర పురప్రవేశవిద్యయా మంథరాశరీర మధితిష్టంతీ మిథిలాముపే త్య ప్రత్యాయితా సంవిధానమిదం దశరథగోచరీకరోషి ఇత్థంభావినా గురునిదేశ చర్యాప్రసంగేన పంకపాషాణవిషమ కంటకవ్యాళబహుళాం దండకారణ్యానీమనుప్రవిష్ట స్సర్వథా వైదేశికో రాజపుత్రః స్వకార్యగౌరవా న్నియత మేష వాలి వధపూర్వకేణ ప్రతీకారాభిసంధినా సుగ్రీవ ముపగృ హ్ణీయాదితి॥

శూర్ప—(సకౌతుకం) కింపునస్తత్సన్నిధానం?

మాల్య—(కర్ణ ఏవ మివేతి కథయతి)

శూర్ప—అహో! వృద్ధబుఋకుస్యకుటిలతా కార్యకుశలతా చ తతస్తతః॥

మాల్య—తరువాత “అయోధ్యనుండి కైకేయిచే భరతుని క్షేమమరయుటకుఁగా మిథిలకుఁ బంపఁబడుచున్న మంథరయను నొక ముదుసలిదాసి దారియందెంతయుఁ దీక్ష్ణతరమగు నెండవేడిమిచే వడఁజెంది యొడలు తెలియకుండ నమ్మిథిలా ప్రాంత ఘోర నిర్జనారణ్యమునం బడియుండఁగా, సూర్యశిష్యుఁడగు హనుమంతుఁడు తన సహపాఠియగు యాజ్ఞవల్క్యమహర్షిని జూచి తిరిగివచ్చుచు, నమ్మార్గమునఁ బడియున్న యామెను జూచితినని యిప్పుడొక నిమేషము మాత్రము క్రిందటనే చెప్పియున్నాఁడు. నీశరీర మీహనుమంతుఁడు గాపాడుచుండునట్లు చేయుదుము. నీవు మా మేలుగోరి నీపరకాయప్రవేశ విద్యాబలమున నామంథరా శరీరమునం బ్రవేశించి మిథిల కరిగి నమ్మకము కలుగునట్లుగా నీసంవిధానమును నాదశరథునకు శ్రుతపరచవలయును. అందువలనఁ దప్పక జరిగితీరు తండ్రిగారి యాజ్ఞననుసరించి యారాముఁడీ పంకపాషాణ తరుగుల్మలతాకంటక సర్పాదిబాధలచే నిండియుండు నీదండకారణ్యమునం బ్రవేశించి యన్యదేశస్థుఁడగుటచే నన్నిఁటికి నొరులసాహాయ్యమును గోరవలసిన వాఁడగును. అప్పుడు వాలి వధాపూర్వకమగు ప్రతీకారసంధిచే సుగ్రీవుని చేపట్టును. కావున నీవట్లనుగ్రహింపక తప్పదు.”

శూర్ప—(సంతోషముతో) ఆర్యా! ఆవిధానమెట్టిది?

మాల్య—(చెవిలో ఇట్టిట్లని చెప్పును).

శూర్ప—ఆహా! యేమి! యామహాదిభల్లుకము కుటిలతయుఁ గార్య కౌశలమును! తరువాత, తరువాత,

మాల్య—తతశ్చ సా శబరయోగినీ సుగ్రీవ గుణానురాగేణ సర్వం తథేత్యురరీకృత్య తదైవ విదేహాభిముఖీ ప్రస్థితేతి మేజనస్థాన నివాసిభి ర్నిశాచరై రాగత్య నివేదితం అమునాజాంబవత్ప్ర యోగేన బలవతా విరాధప్రభృతిభి రధిష్ఠితేషు వింధ్యగిరి గహ్వరేషు విహరత స్సుకరం కళత్రాపహరణం అస్మదీయా స్తు మాయా స్సురాసురప్రధన ప్రథమరేఖాయోధస్య వి బుధపతివితీర్ణ మాయామహామంత్రధారిణో దశరథస్య సన్ని ధౌ న ప్రభవంతిహి॥

శూర్ప—ఆర్య ఉపనతస్యకథమేవంక్రియతే।

మాల్య—సాధు వత్సే వృద్ధసంవాదినీ తేదృష్టిః యదాహుః యో భ్యుపనతస్య పుత్రదారా నవమన్యతే తస్యోద్విగ్నం మండల మభావాయోత్తిష్ఠత ఇతి కింపున రస్మాసు నైష నిసర్గతేజస్వీ సంశ్రయమప్యుత్తిమాతిష్ఠతే॥

శూర్ప—హుం అన్యత్పృణామి అప్యేవం కరిష్యతి రామభద్రః॥

మాల్య—తరువాత నాశబరయోగిని, యాసుగ్రీవుని మంచితనమునం దెక్కుడాదరముగలది గావున నట్లేయని యదియంతయు నొనరించుట కంగీకరించి తత్క్షణమే విదేహ దేశముకడకు వెడలెనని జనస్థానవాసులగు రక్కసులు వచ్చి చెప్పినారు. కాఁబట్టి యీజాంబవంతునిచే నడుపఁబడిన యీవిధానము ఫలియించి యారాముఁడు విరాధ ప్రభృతులచే నధిష్ఠింపఁబడిన వింధ్యపర్వత గుహాలయందు వసియించి యున్నప్పుడైన చో నీచెప్పినచొప్పునఁ దత్కళత్రము నపహరించు కార్యమతి సులభమైయుండును. కాకున్నచో మన మాయోపాయము లాసురాసుర యుద్ధములందలి యోధాగ్రేశరుండును, నిందునిచేఁ దెలుపఁబడిన మహామాయా మంత్రపరిహారములుగల దిట్టయునగు నాదశరథునికడఁ బొసఁగునవి కావు.

శూర్ప—(సందియముతో) ఆర్యా! చెంతఁ జేరినవాని నట్లుచేయుట మాత్రము సముచితమా ?

మాల్య—ఓసీ! నీవు పెద్దవాండ్రవలె దూరదృష్టిని బూనియుండవే! అగును. ఆశ్రయించినవాని దారాపుత్రాదుల నపహరించి యవమానించినవాని సేవగించి మండలమంతయుఁ దిరుగఁబడునని పెద్దలు చెప్పినమాట వాస్తవమే కాని నిసర్గపరాక్రమశాలియగు నీతఁడట్లు మనయందధీనుఁడై యుండువాఁడు కాడు.

శూర్ప—ఆలాగుననా! సరియేకాని యార్యా! యింక నొక్కటి యడుగుదును. రామభద్రుఁడట్లు వచ్చునా ?

మాల్య—కస్సంశయః లోకోత్తరం కిమపి రూప మున్మీలయంతో
జగతి రాజ్యోపభోగేభ్యోపి జుగుప్సంతే మహానుభావాః॥

శూర్ప—అన్యత్కిమ ప్యనర్థాంతరం తత్రాపతిత మితి తర్కయామి

మాల్య—కీదృశం తత్॥

శూర్ప—మయా జనకనగరాన్నిర్గతయా శ్రుతం యథా ఖండిత శ్రీకంఠశరాసనస్య దాశరథే ర్మత్సరేణ సకలక్షత్రియ కృతాంతః పరశురామ ఆగతఇతి॥

మాల్య—సర్వ ముపపద్యతే॥

శ్లో॥ భుజార్గళితసన్మహామకరచక్రిదంష్ట్రాంకుర
వ్రణప్రకరకర్కశం కిమపి బిభ్రదుగ్రం వపుః
స యేన పరశోహుతో నృపతి రజ్జునః కౌతుకా
దసౌ కథ ముపేక్షతే గురుధనుర్వ్యళీకం మునిః॥ 11

పరమనేనాపి సకలమూర్ధాభిషిక్తకంధరారుధిరావసేక పంకిల కుఠారేణ దురభిభవో దాశరథిః॥

శూర్ప—(సాభ్యసూయం) అహో దుగ్ధముఖే తస్మిన్ క్షత్రియవటౌ ఏవం సంభావయతి కనిష్ఠమాతామహః

మాల్య—(విహస్య) వత్సే! నైతావజ్జానాసి!

శ్లో॥ సర్వరాజకదుర్ధర్షం
సర్వదేవమయం ధనుః
భంజతా రామభద్రేణ
విజిగ్యే భువనత్రయం॥ 12

మాల్య—ఆ, సందియమేమి ! మహానుభావులగువారు లోకోత్తరమైన కొండొకరూపమును బ్రకటింపుచు రాజ్యోపభోగాదుల కాశింపక గిరికాములయి సంచరించుచుందురు.

శూర్ప—ఆర్యా ! అక్కడనిఁక నొక యనర్థమేదియైన సంభవింపఁ గలదేమోయని యూహించుచున్నాను.

మాల్య—అదెట్లు?

శూర్ప—అట్లా దాశరథి యీశ్వరుని శరాసనము విఱిచెనను మత్సరమున సకల క్షత్రియమండల దండధరుఁడగు నాపరశురాముఁడు వచ్చెనని నేను మిథిలనుండి వచ్చుచు వినియున్నాను.

మాల్య—అగును. అదంతయుఁ దగియేయున్నది. కాకున్న,

చ॥ అలఘుతరాత్మ బాహుపరిఘాళుల నర్మదనాపివైచి త
జ్జలగత నక్రచక్రసునిశాత ఘనాతతదంష్ట్రలన్ వ్రణం
బులువడు కర్కశంపు దనువుంగొను నర్జునుజీల్చి గొడ్డటన్
జెలమున నట్టిజెట్టి; గురుచాపము లోపము సైపనోపునే ? ॥ 11

కాని సకలరాజన్య కంఠనాళ రుధిరావసేకపంకిలకుఠారుఁడగు నీతనికి దాశరథి లొంగువాఁడుకాఁడు.

శూర్ప—(అసూయతో) చెంటికుఱ్ఱఁడగు నీరాచబిడ్డమెడలను. మా పినతాతగారిట్లు తలఁచుచున్నారేమొకో !

మాల్య—(నవ్వి) వత్సా ! ఇంతమాత్రమైన నీవెఱుంగుదువుగదా !

కం॥ సకలనృపతి దుర్ధర్షము
సకలామరమహిమ కనువు శర్వునిధనువే
వ్రికటధృతి దుంచు రాఘవు
నకు లోకత్రయము జయమునా నిదిగాదే ! ॥ 12

ఇదానీంతు॥

శ్లో॥ రాజన్యరుధిరాంభోధి
కృతత్రిషవణో మునిః
ప్రాప్తః పరశురామోసౌ
సవిఘ్నః కింభవిష్యతి॥ 13

తదేహి రాజకులమేవ గచ్ఛావః

(ఇతి నిష్క్రాంతౌ)

(మిశ్రవిష్కంభః)

అయిన నిపుడు,

కం॥ రాజన్యరుధిర సరిదధి
రాజమహోగ్రాత్త్యదగ్ర రంగద్భంగ
భ్రాజత్త్రిషవణుఁ డమ్ముని-
రాజు పరశురాముఁ; డెఱుఁగరాదెట్లగునో! ॥ 13

కనుక, రమ్ము! కొల్వుకూటమునకుం బోవుదము.

(ఇట్లిద్దరును వెళ్లుదురు.)

ఇది మిశ్రవిష్కంభము.

(నేపథ్యే)

శ్లో॥ ఆజన్మబ్రహ్మచారీ విపులభుజశిలాస్తంభ విభ్రాజమాన
జ్యాఘాతశ్రేణి సంజ్ఞాంతరిత వసుమతీచక్ర జైత్రప్రశస్తిః
వక్షః పీఠే ఘనాస్త్రవ్రణకిణకఠినే సంక్ష్ణువానః పృషత్కాన్
ప్రాప్తో రాజన్యగోష్ఠీవనగజమృగయా కౌతుకీ జామదగ్న్యః॥ 14

అపిచ॥

శ్లో॥ ఏష స్త్రైణకపోలకుంకుమలిపి స్తేయాతిభీరా భుజే
బిభ్రాణ శ్చతురంతరాజవిజయజ్యానాదరౌద్రం ధనుః
తూణావేవ పున స్తరాం ద్రఢయతి స్వాం దంతిరస్మాత్త్వచా
దాకృష్టైః కుశచీరతంతుభి రపి క్రుద్ధో ముని ర్భార్గవః॥ 15

(తతః ప్రవిశతి శరచాపహస్తః క్రుద్ధోద్ధతో జామదగ్న్యః)

పరశు—(సఖేదం) యథామృష్టభోజనా కృతాంతేన పర్యవసితా
స్తాదృశాస్సాంయుగీనాః వర్తమానే తు॥

(తెఱలో)

సీ॥ ఆజని బ్రహ్మచర్యంబును వహియించి
ఘనతర మహిమంబు గాంచువాఁడు
శుంభద్భుజాశిలాస్తంభ మహోర్వీఘాత
సంజ్ఞ జగముగెల్వఁ జాటువాఁడు
గురుతరాస్త్రవ్రణోత్కరకిణ కఠినమౌ
నెదను తూపులు పదునిడెడువాఁడు
సంతతాగణ్య రాజన్యగోష్ఠీవన
సామజంబుల వేట సల్పువాఁడు

తే॥ గీ॥ నిఖిల మునిగణ సన్మాన నీయుఁడిపుడు!
జామదగ్న్యుండు సనుదెంచె! సరగ జనక
ధారుణీశాగ్ని పరిచారులార! పాద్య
మర్ఘ్యమును దొడు! పాద్యమర్ఘ్యమును దెండు! ॥ 14

ఆహా! అదిగో! యీతఁడు గడుఁ గ్రోధముతో,

ఉ॥ స్త్రీలకపోలపాలికల చెందిరముల్ జెదరించు భంగికిన్
జాలని పెన్భుజాయుపయి క్షత్రియయోధ్యము జ్యారవోగ్రమై
మేలిడు విల్లుఁదాల్చి తనమేపటివా కుశతంతులూన్చుచున్
వ్రేలెడి పూణయుగ్మమును వేమరుఁగట్టుచు వచ్చెడిన్పడిన్ ॥ 15

(తరువాత ధనుర్బాణధరుఁడయి క్రుద్ధుఁడగు
పరశురాముఁడు ప్రవేశించును.)

పరశు—(ఖేదముతో) అక్కటా! అసదృశులగు మహాయోధులెల్ల
రు మహురభోజియగు నయ్యమునినోటం బడిపోయిరిగదా!

శ్లో॥ శస్త్రైశ్శస్త్రిక థైవ కా నవభవద్గీర్వాణపాణింధమాః
పంథానో దివి సంకుచంతి వసుధా వంధ్యా న సూతేభటాన్
లక్ష్మీ రప్యరవిందసౌధవలభీ నిర్వ్యూహపర్యంకికా
విశ్రాంత్యై రథిభి ర్న కుంజరఘటాగండోద్భవై ర్మోదతే 16

(సవిమర్శాశ్చర్యం)

శ్లో॥ శంభో యద్గుణవల్లరీ ముపనయ త్యాకృష్య కర్ణాంతికం
భ్రశ్యంతి త్రిపురావరోధసుదృశాం కర్ణోత్పలశ్రేణయః
స్వం చా స్ఫాలయతి ప్రకోష్ఠకమిమా మున్ముచ్య తాసా మహో!
భిద్యంతే వలయాని దాశరథినా తద్భగ్న మైశం ధనుః॥ 17

(సరోషవికటుంపరిక్రమ్య) భో భో విదేహాః! క్వ రామో దాశరథిః?

శ్లో॥ యస్మి న్నర్జునకోస్సహస్రనళకప్రోద్గచ్ఛ దస్రచ్ఛటా
జిహ్వే లేజుహవాం బభూవిమ రుషా రాజన్యసత్త్రామపి
అద్య ప్రాక్క్రబళగ్రహస్య విఘసీభూతేష్వపి క్షత్రియ
క్షుద్రేషు క్షుధిత శ్చిరేణ పరశుస్స్వనాయ మన్విష్యతే॥ 18

(తతః ప్రవిశతి సధైర్యసంభ్రమో దాశరథిః)

రామ—

శ్లో॥ సాకంశక్తిధరేణ తత్రభవతో దేవా ద్భవానీపతే
ర్వ్యస్సమ్యం చ మహాప చాపనిగమం సమ్యంచసామాని చ
శూరాణాం చ తపస్వినాం చ పరమాం కాష్ఠామధిష్ఠాస్నుభి
స్తేజోభి ర్భగవా నసౌ భృగుపతి ర్దిష్ట్యా ద్య దర్శిష్యతే॥ 19

పర—(సఖేదోపాలంభం ఆత్మానంప్రతి)

ఇంక నిపుడన—

చ॥ అనియని చెప్పుచొప్పె కటువక్యోను నయ్యెడనా సురల్ కర
ధ్వనులెనయన్ దివింబడయు దారుతె తారెను ధాత్రి వంధ్యమై
కనదు కనచ్ఛటాళులను గంజపుమేడల పంచెఁబొంచు తేం
ట్లనె యనుమోద మిడ్డిభఘటాకటగాళులఁ గాదు లచ్చికిన్॥ 16

(తెస్సగా విమర్శించి యాశ్చర్యముతో)

శా॥ వీకన్జేకొని శంకరుండహిప మౌర్విన్జేర్చి బల్మూపిక్కుమై
నాకర్ణాంతముగాఁగ లాగఁ బురకాంతాళిశ్రీవోభూషణా
నీకంబుల్వడు; వీడి ముగయికడన్నిల్పూన్పఁ దత్కంకణా
నీకంబుల్వడు; నట్టిజెట్టివిలు దున్మెన్ రాఘవుం డద్దిరే ! ॥ 17

(అతిరోష వికటముగాఁ దిరుగుచు) ఓరోరి ! విదేహులారా ! ఏడేడీ ! యారాఘవుఁ డెక్కడ !

శా॥ మునుపయ్యర్జునదోః సహస్రనళకమ్ముల్ చిమ్మ రక్తచ్ఛటల్
ఘన జిహ్వాళిగఁబూని యేను బలుకిన్కన్ బాత్తతిన్ వ్రేల్పఁగాఁ
జెను వేడ్కాఁగొనె నెద్ది యప్పరశు వన్వేషించెదిన్ గ్రమ్మఱన్
మును శేషించిన క్షుద్రరాజకబళమ్ముల్ దీర్ఘకాలక్షుధన్॥ 18

(తరువాత ధైర్యసంభ్రమములతో రాముఁడు ప్రవేశించును.)

రాము—

ఉ॥ తారకవైరితోఁగలసి తా రజితాద్రినివాసుసన్నిధిన్
గోరికమీఱఁగా నొగి సకుంఠశరాసనసామవేదముల్
నేరిచి శూరులంచును మునివ్రజమంమనుగూడఁ బ్రోదియా
ధీరు నుదారు నా భృగుపతిన్ గననుంటిని వొంటిమేలిమిన్ 19

పర—(ఖేదముతో, తన్ను నిందించుకొనుచు)

శ్లో॥ భస్మాంకురేతి ఖురళీకలహేంకుమార
మస్త్యాక్షిప న్పరుషరోష మదాంధచేతాః
దృష్టోస్మి యః కృతమిథోహసితం శివాభ్యాం
తచ్చాపభంగ మపి హా మసృణః శృణోమి ॥ 20

(విమృశ్య) అహహో! మా మరణ్యవాసిన ముపశ్రుత్య దురాత్మనా రవికులకుటుంబకేన దూరముచ్ఛ్వసితం

(కించిదుచ్చైః)

శ్లో॥ రే! కాకుత్స్థాః కథం వశ్శ్రుతివిషయ మయం నాగమద్భార్గవీయో
దుస్సామంతాపచారప్రచితపితృవధా మర్ష నిస్తారబంధుః
వారా నాసన్నవింశా న్విశసిత విషమక్షత్రజాతిప్రరోహః
క్రోధా దుత్కృత్తగర్భామిష రుధిరవసావిస్రగంధీ కుఠారః॥ 21

రాము—(దృష్ట్వాసహర్ష బహుమానం)

శ్లో॥ జేతారం దశకంధరస్య గభసా ద్దోశ్శ్రేణినిశ్శ్రేణికా
తుల్యారూఢ సమ స్తలోక విజయశ్రీపూర్వమాహోరసం
య స్సంఖ్యే నిజఘాన హేహయపతిం శతోద్ధృ దృఙ్ముఖం దృష్టవాన్
యః పృష్టం దదతోపి షణ్ముఖజయే సోయం కృతీ భార్గవః॥ 22

ఉ॥ హుంకపుటంధతన్ ఖురళిపోరఁ గుమారుని, ఘోర! యోరి! భ
స్మాంకుర! యంచేదల్చుచుఁ దదంబను సాంబుఁ బరస్పరంబు స్మే
రాంకముఖాలఁ జూచికొనునట్లొసరించిన యట్టిజెట్టి యా
శంకరచాప భంజకుని సారమెదో గని తీరకుండునే ?॥ 20

నేనెక్కడనో యరణ్యవాసినై యుంటినని యిద్దురాత్ముఁడగు రాఘవడింభకుం డెంతపని చేసినాఁడు! (బిగ్గరగా)

శా॥ ఓరీ! రాఘవులార! మీరు వినలేదో! యీకుఠారంపు పెం
పౌరా! తాతవధాపకారికృత వీర్యాత్తోన్మదభవోద్భూతమా
ఘోరాహంకృతిఁ దీర్చుకొంటి కట నాకున్బంధువై క్షత్రియ
క్ష్మారాడ్వ్వారము, నిర్వదొక్కపరిఁ దున్మన్విప్రమై యొప్పినన్ 21

రాము—(చూచి హర్షబహుమానములతో)

సీ॥ అలఘు బలాన్వితుండౌ రావణాసురు
నవలీల గెల్చిన యలఘుధృతియు
సరభసాత్మీయ దోస్సందోహ నిశ్శ్రేణి
కా సమారూఢ జగజ్జయాబ్ధి-
జాంతాసమేతవిఖ్యాతవక్షుండును
నగు నల కార్తవీర్యార్జునాఖ్యుఁ
జెలము బలంబూని సమరానఁ బరిమార్చి
జయము చాటిన మహాశౌర్యరాశి!

తే॥ గీ॥ బవరమున నోడిచెచ్చెరఁ బాఱిపోవు
షణ్ముఖుఁడు వెన్నుఁజూపిన సరిగ నతని
యాననంబునె గన్న యోధాగ్రియాఁడు!
భవ్యచరితుండు! భళిర! యీ భార్గవుండు!॥ 22

(క్షణంచనిర్వర్ణ్యసస్మితం) అహో! సంకీర్యమాణానేక రసాను భావ గంభీరమధురోయ మస్యాభోగః! తథాహి॥

శ్లో॥ జటాం ధత్తేమూర్ధా పరశు ధనుషీ బాహుశిఖరం
పరిక్షోష్ఠో రౌద్రాక్షం వలయ మిషుదండా సపి కరః
పరిధాఢపారిడాప్త్ర వ్రణవికట రౌద్రాద్భుత మిదం
పరిశాంతా మైణేయీం త్వచ మపి చ వక్షః కలయతి॥ 23

(ఇత్యుపసర్పతి)

పర—(విలోక్య) కథమసౌశూర్యమాణ గుణానురూప కల్పితా కార సంవాదీ దాశరథిః? సాధు! రే! రాజన్యపోత! సాధు!

శ్లో॥ సవిధముపసరణ సమూలకాషం
కషితనృపాన్వయ మద్య మాం ధనోషి
హరిమివ కరికుంభ కూటకోటి
పరికటకఠోర నఖాంకురం కురంగః॥ 24

(క్షణమాత్రము నిర్వర్ణించి చిరునగవుతో) ఆహా! యీతఁ డెంతయు భావగంభీరమధురమైన యున్కిచే నొప్పుచున్నవాఁడు.

సీ॥ తలయందు బలుజటావలులందముగఁ జెంద
భుజమందుఁ బరశుకార్ముకములొరయ
ముంగేల రౌద్రాక్షపుం గంకణముమీఱఁ
గరమందు శరకాండ కాండమమర
నెదనునిండారదవు కృష్ణాజిన మెసంగ
గాత్ర మస్త్రవ్రణాకలనఁ దెలుప
వదనంబునం దపో వ్యాజతేజముఁ దోప
నంగము లృహులబలావ్యాప్తిఁ జూప
తే॥ గీ॥ నద్దిరే! యిమ్మహామహు నలఘుశాంత
మధికరౌద్రరసావేశమమిత విస్మ
యావహంబునునైన వేషాతిశయము
చూడఁజూడఁగ వేడుకల్ జూఱలిడెడు! ॥ 23

(ఇట్లు సమీపించును)

పర—(చూచి తనలో) ఏమీ! యీదాశరథి విన్నదానికి సరియైన యాకారాదులతో నున్నవాఁడు! (ప్రకాశముగా) బాగు! బాగు! రాచకుఱ్ఱా!

తే॥ గీ॥ భూపకులముల నామూలముగ వధించి
మించు నను జేరి వేడ్కఁగావించెదార!
కుంభికుంభాళిఁ జీల్చిన గోళ్లసంగు
సింగమును జేరవచ్చు కురంగమట్లు! ॥ 24

రామః—సస్మితం భగవన్ ! భార్గవ ! గురుగర్భరూపయోః కోతా వదేవాంతరం ॥

శ్లో॥ ఆదేష్టా భగవాన్ భృగుర్జనయోః రాత్పత్రిక బ్రాహ్మయో ర్దేవో ధూర్జటి రస్త్రకర్మణి గురుర్వీర్యం తు దూరే గిరాం
సప్తద్వీపవతీం దదద్భుత మభిప్రైపి ద్విజాన్ కశ్యప
ప్రియా నప్రతిమప్రభావభవతే కస్మై చిదస్మై నమః ॥25

పర—అరే ! క్షత్రియడింభ తవానేన సత్యసౌజన్యయో రుత్కర్షేణ కిమప్యంత రాప్యాయితోస్మి ? కింతు॥

శ్లో॥ నారాచైః కృతవీర్యనందన వధూబాష్ప ప్రియంభావుకై
రుత్పాద్య క్షతజోదమర్ణవమథన్యప్త పితృభ్యః పయః
సంప్రత్యస్య సమస్తబాహుజ భుజక్రోధస్య నిర్వాస్యతః
ఖిన్నానో ధను రైందుశేఖర మహో ! జాతో భవా నింధనం॥26

రామః—(స్మిత్వా) భగవన్ !

శ్లో॥ బాలస్వభావసులభేన కుతూహలేన
కృష్టం ధను ర్భగవతో వృషభధ్వజస్య
తత్రానుషంగిక మమంగళ మీదృశం తు
సంవృత్త మత్ర న మయా గణిత స్త్వమాసీః ! ॥ 27

పర—ఆః ! క్షత్రియడింభ ! ప్రమథనాథ ప్రథమాంతేవాసినం పరశురామ మపి భగవాన్నజీగణత్ ?

శ్లో॥ మహాసేనోయస్య ప్రమద యమదంష్ట్రాసహచరై
శ్శరై ర్ముక్తోజీవన్ ద్విరివ శరజన్మా సమభవత్
ఇమాం చ క్షాత్రాణాం భుజవనమహోదుర్గ విషమా
మయం వీరోవారా నజయదుపవింశా న్వసుమతీం ॥ 28

రాము—(చిరునగవుతో) మహాత్మా! పెద్దలకును జిరుతలకును నంతరం బిట్టిదియే కదా!

ఉ॥ నిన్నుఁగనంగ, బ్రాహ్మ్యమును నీవు గనంగ, భృగుండెపో గురుం
డ, న్నెలతాల్పు సన్నుతశరాసన వేదగురుండు, సుంతయే
నెన్నఁగరాదు శౌర్యమున, నెల్లమహీస్థలి కశ్యపాము లి
మ్మన్నను సంగి, తిట్టి మహితా ప్రతిమప్రతిభా! నమస్కృతుల్! 25

పర—ఓరీ! రాచకుఱ్ఱా! నీ యీ సత్యసౌజన్యముల కల్మికి నంతరంగమునఁ గరుణ వొడముచున్నది కాని,

చ॥ అల కృతవీర్యనందనుని యన్నులకన్నుల నీరువొచు న
ల్లుల రుధిరాంబువారిధినిఁగూర్చి పితృప్రియమాచరించితి
న్గలిగె రుషాగ్నిశాంతి, గురుకార్ముకభగ్నతఁగ్రమ్మఱన్ రగు
ల్కొలిపితి విందనంబయి, క్రోధమిటెట్లు సహింపఁగానగున్॥ 26

రాము—(నవ్వి) మహాత్మా!

ఉ॥ చిన్నతనంపు పెంపునయిఁజెందిన క్రిందమివాఁ దనోప కా
క్రొన్ననవిల్తు బల్ప్రకటుకూరిమి వింటను నారిఁ గూర్పఁబో
గ్రిన్నన నంతమాత్రినని గల్గెను గిడిబు లంతకన్న వే
అన్న నికేది లేదరయ; నయ్యెడ నీఁగణియింపలే దెదఁ॥ 27

పర—(రోషముతో) ఏమి! క్షత్రియడింభా! యీశ్వరునకు మొదటి శిష్యుఁడగు పరశురాముఁడుఁగూడ లెక్కకు రాడయ్యెనా!

చ॥ ఖరయమదంష్ట్రిలా నితని గాఢతరంపు శరాలనుండి బల్
దురమున నెట్లొ ప్రాణములతో విడువంబడి తారకారి యి
న్నఁటుఁ శరజన్మయయ్యె నరనాథు భుజావనమర్గధాత్రి నే
యురువదియొక్కమాఱులు జయించె నితండతిశౌర్యధుర్యుఁడై॥ 28

రామః—శాంతం ! ప్రసీదభగవన్ అవిమృశ్యకారితయా నగణితో౽సి
నపున రవలేపాత్॥

శ్లో॥ స్త్రీషు ప్రవీరజననీ జననీ తవైవ
దేవీ స్వయంభగవతీ గిరిజాప్రియస్య
త్వద్దోర్వశీకృత విశాఖముఖావలోక
వ్రీళావిదీర్ణ హృదయా స్పృహయాం చకార॥ 29

పర—(విహస్య) రే రాజన్యపోత!

శ్లో॥ అనుభవపునరుక్తాం ముంచ నః స్తోత్రచర్యా
ముపనమయత దేతత్కౌశికోపజ్ఞ మస్త్రం
క్షితిపతినఖలుకాలం వీరగోష్ఠీవినోద
ప్రియపరశురయం మే బాహురుద్వ్యచ్ఛమానః ॥ 30

రామః—(స్వగతం) అయే! భగవంతం విశ్వామిత్రమపి స్పృశతి భవ
త్యేవం తావత్॥ (ప్రకాశం సధైర్యస్మితం)

శ్లో॥ భూమాత్రంకియ దేతదర్ణవమితం తత్సాధితంహార్య తే
యద్వీరేణభ వాదృశేన వద తాత్రిస్సప్త కృత్వో౽జయః
డింభో౽యం నవబాహు రీదృశమిదం ఘోరంచవీరవ్రతం
తత్క్రోధాద్విరమ! ప్రసీద! భగవన్! జాత్యైవపూజ్యో౽సినః! 31

రాము—శాంతము, శాంతము ! మహాత్మా ! ప్రసన్నుఁడవుగమ్ము ! విమర్శింపక పొరఁబాటున గణియింపకుంటిఁగాని గరువమునఁ గాదు.

ఉ॥ ఎల్ల వెలందులందుఁ బరికింప సముంచిత వీరమాత నీ
తల్లియె యన్నఁ జెల్లదెటు ! తావకదోఃపరిఘాళిఁ జిక్కి బ
ల్లల్లడమందు స్కందుఁ గని తద్దయు సిగ్గున మోము వెల్లనై 29
యుల్లము ఝల్లనన్నగజయున్ గనె బల్ స్పృహ నామె చోనసన్ ॥

పర—(నవ్వి) ఓరీ ! రాచకుఱ్ఱా !

చ॥ ఎఱిఁగినవే యవే మరల నేటికి మాటికి మెచ్చ, నిచ్చమై
గురువగు గాధిపట్టి కడుఁ గూర్మి నొసంగిన యట్టి యస్త్రముల్
సరగున నా యెడన్ విడుము సంగరరంగసుసంగభంగికా
పరశువె సంగు నా భుజము బల్మిరఁ బొంగఁ గడంగెదున్ గడున్ ॥30

రాము—(తనలో) అన్నా ! పూజ్యుఁడగు విశ్వామిత్రునివరకుఁ బోవుచున్నాఁడే ? కానిమ్ము ! దీన నేమయ్యెను ! (ప్రకాశముగా, ధైర్యస్మితములతో)

సీ॥ మొనసి రాజ జయంబు ముయ్యేడుతడవలు
విడువక పడయుట నుడువునట్టి
మాయట్టిఁడగునట్టి మేటిజెట్టి తమిఁబట్టి
పట్టి సాధించి చేఁబట్టినట్టి
దంభోధి పర్యంతమైన ధాత్రీమాత్ర
మే యన్నఁ నది దాన మిడితి వన్న
నది యొక్క లెక్కలో నిదియె నీకుఁదలంపఁ
జెలమేల నియ్యెడ వలవదితేఁడు

పర—(సక్రోధం స్వగతం) అహో ! దురాత్మనో రాజన్యపోతస్య
మహావీర ప్రహతాయాః పద్ధతే రస్ఖలిత ముక్తి ప్రత్యుక్తి వై
దగ్ధ్యం (ప్రకాశం) ఆః ! పాప, జాత్యైవ కేవల మహం ప్రాజ
నీయః పరశురామః ! కథ మద్యాపి నిరాయుధోసి ?

శ్లో॥ వినయనిచులితై ర్భవద్వచోభిః
కిమపి నవం వివృణద్భి రక్రమం నః
అయ మజని కరఃకృతాంతదంష్ట్రా
క్రకచకఠోరకుఠారదుర్నిరీక్ష్యః॥ ౩2

(ఉచ్చైశ్చ) అహో నుఖలుభోః

శ్లో॥ త్రైలోక్యత్రాణశౌండ స్మరసిజవసతే ర్యః ప్రభూతో భుజాభ్యాం
స క్షత్రం నామవర్ణః కులిశకఠినయో ర్యస్య దోష్ణో ర్విలీనః
జ్వాలాజిహ్వాలకాలానలకబళ భయభ్రాంత దేవాసురాణి
వ్యాత్తన్వానో జగంతి జ్వలతి మునిరయం పార్వతీభర్తృపుత్రః॥ ౩౩

(నేపథ్యే)

భోభో భార్గవ !

తే॥ గీ॥ బాలుఁ డభినవబాహుఁడు బవర మనిన
నీవిధంబు కరంబు భయావహంబు
కినుక విడుము ప్రసన్నత నెనయు మార్య!
జాతిచేతనె పూజ్యుండవై తిమాకు!॥ 31

పర—(క్రోధముతో) ఆహా! యేమీ! యీరాచకుర్రవి పెంకె తనము! తానును నొక పోటుబంటువలె మాటకు మాట బదులు చెప్పుచున్నాఁడు? (ప్రకాశముగ) ఓరీ! దురాత్మ! నీకీపరశు రాముఁడు కేవలము జాతిమాత్రముననే పూజ్యుఁ డా? ఏదీ! పట్టుము! ఆయుధమును బట్టుము! ఇంకను బట్ట వేమి?

తే॥ గీ॥ పైకి వినయాకరమును, లో వక్రవృత్తి
కరము నగు నీదు వాక్యప్రకరము కరము
కరమునను గాలదంష్ట్రాక్రకచ కఠోర
తరకుఠారంబు మఱల నన్ దాల్పఁజేయు॥ 32

(బిగ్గరగానవ్వి) ఆహాహా! ఎఱుఁగఁజాలకుంటివి గాని,

శా॥ లోకత్రయ్యవనాతి దక్షతముఁడై లోకేశబాహూద్భవా
స్తోకక్షత్రకులంబు నాత్మబలవద్దోర్దీనముంజేసె, నే
డా కల్పాంతకృతాంతఘోరతర చర్యాభీతచేతస్క నా
కౌక స్తేజుఁడు, దుర్గధర్మతనయుండా మాని వీఁడేసుమీ!॥ 33

(తెఱలో)

భగవంతుండవగు నోభార్గవా! భార్గవా!

శ్లో॥ అప్రవృత్తివిషయం వితన్వతః
క్షత్రశబ్ద మియ మేవ మేదినీ
దక్షిణా తవ బభూవ యజ్వనో ముంచ
సంప్రతి విశుష్కమాయుధం॥ 34

పర—అయే ! ప్రశాంతగంభీరస్వరః క ఏషః జనకేనభవితవ్యాం (తదభిముఖమవలోక్య) రాజర్షే ! సీరధ్వజ ! భగవత స్సూర్యశిష్యాత్పురాణవాజసనేయినో యాజ్ఞవల్క్యా దధీతబ్రహ్మాసిద్ధాంతో గృహీతవాక్య ఏవాసి కిం తు నాయ మవసర శ్శిష్టానురోధస్య ॥

శ్లో॥ అవని మధికవింశా నభ్యవస్కంద్య వారా
నవభృథభృతకేభ్య స్సంప్రదాయ ద్విజేభ్యః
విగమతి రమణీయ ద్వంద్వయుద్ధా త్కంథం మే
నిఖిలనృపతి హంత్యా దృష్టసారః కుఠారః ॥ 35

(నేపథ్యే)

శ్లో॥ భృగుతిలక నమస్తే ముంచ వైమత్య మేత
త్కురు కరుణ మిదానీం మానసం మానశౌండ !
వహతి బత కిమస్త్రం పుత్రభాండేపి రామే
త్రిజగదభయదానస్థూలలక్ష్మ్యే భుజస్తే ॥ 36

పర—(రామంప్రతి) అరే ! ధీరకర్కశస్వరః కఏషః

రామ—(సప్రశ్రయం) భగవ న్నయం తాతోరఘుపతిః ॥

పర—(సవ్యథం) ధిక్ ! సర్వతః క్షత్రకంటకో ద్భేదః! (నేపథ్యాభిముఖం) భోభో రాజన్ ! దశరథ ! అస్మన్నామధేయమాత్రమి త్రేణ

తే॥ గీ॥ క్షత్రమాత్రప్రవృత్తిని నడలఁజేయఁ
గాఁగలిగినట్టి యధ్వరకర్తవైన
యట్టి నీకష్టె దక్షిణయయ్యెఁగాదె!
పుడమి శస్త్రాస్త్రమిపుడేల? విడువుమయ్య! ॥ 34

పర—ఔరా! ప్రశాంతగంభీర స్వరుఁడగు నీతఁడెవ్వఁడో! జనకుఁడు గావచ్చును (అతనివైపుగాఁజూచి) రాచతపసీ! సీరధ్వజా! మహాత్ముఁడగు సూర్యునకు శిష్యుఁడై పురాణవాజసనేయాధ్యయనమొనర్చిన యాజ్ఞవల్క్య మహర్షివలన వేదాంతసిద్ధాంతమంతయుఁ గ్రహించి మించిన నీమాటలాలించితిని గాని శిష్టుల నడ్డుపెట్టుటకు నీకిది యదనుకాదు.

చ॥ ఇరువదియొక్కమారు లనినెల్ల నృపాలురపాలినోర్చి యీ
ధరణి సమస్తముఁ గెలిచి దానముఁదానిడె పూనికం దద
ధ్వరవిహిత ద్విజావళికి, ద్వంద్వపుయుద్ధము మానుమెట్లు! నా
యురుతరరాజరాజి హననోగ్రకఠోరకుఠారధార దాన్ ॥ 35

(తెఱలో)

తే॥ గీ॥ అలుక విడువుము భృగుకులతిలక! యిపుడు
మదిని గనికరమూనుము మానశౌండ!
త్రిజగదభయదమైన నీభుజముగోను నె!
యస్త్రమర్భకుఁడగు రామునందు నకట! ॥ 36

పర—(రామునితో) అతిధీరకర్కశస్వరుఁడు వీఁడెవ్వఁడురా?

రాము—(వినయముతో) ఈయన మాతండ్రిగారగు దశరథుఁడు.

పర—(మిక్కిలి వ్యథతో) అన్నా! యెక్కడఁజూచిన నీదిక్కుమాలిన క్షత్రకంటకములే (తెఱవంకఁజూచి) ఓయీ! రాజా!

సూనునా మానార్హోపి, కింపునరనభిజ్ఞ ఏవాసి వీరవ్యవహారస్య॥

శ్లో॥ పురమథనధనుః పరిమర్దనోత్థాం
పరిదహదహర్నిశమస్తి తీవ్రమర్చిః
రఘుజనకకుటుంబ బాష్పపూరైః
పరమిహశాంతి ముశంతిశస్త్రభాజః ॥ 37

(పునర్నేపథ్యే)

ఆః జామదగ్న్య కిమేవమతిపరిసక్తః సన్యస్తశస్త్రానపిబలాద్ధనుర్గ్రాహయసి !

పర—(సరోషం) అరే ! విదేహాపరిసవపాంసన !

శ్లో॥ అయమధిపతిర్వాసా మేకాంతరోభవతో గురుః
త్వమసితపసిత్వం వర్షీయానితిస్మ తితిక్ష్యసే
కథమసిధనుర్వామగ్రాహిత దేవ సమాప్యతే
మమహి సకలక్షత్రాలంభ క్రతోరమృతంభవాన్ ॥ 38

(నేపథ్యే)

భార్గవ ! చ్యవనాదివృద్ధవాక్య నిగృహీతసంహారక్రియా సమభిహారస్యభగవతః పరేబర్హ్మాణి వర్తమానస్య పునరుపప్లవంతే బుద్ధయః తద్వీరమ ! కియచ్చిరమపరమివ భవాంతు నటయిష్యత్యాయుధపిశాచికా ॥

పర—(విహస్య) అహో ! యాజ్యకులస్నేహ శ్నతానంద మాకుల యతీ భవతు, సాంత్వయామి తావదేనం తదభిముఖం ఆంగిరస !

దశరథా! మానామధేయపవానమాత్రమున మాకు మిత్రుఁడగు నీకొమరునిచే నీవు మాననీయుఁడవకాని వీర వ్యవహారము మాత్రము నించుకయు నెఱుఁగవైతివి.

కం॥ హరచాప మథనమునఁ గడు
నురువగు కోర్ధాగ్నివృష్టి; నూరకశాంతిం
బొరయు దట రఘుజనక భూ
ధరులకుటుంబముల బాష్పధారలఁ దక్కన్ ॥ 39

(మఱలఁ దెఱలో)

ఏమి! జామదగ్న్య! ఇట్టిమాత్రముగఁ బ్రసంగింపుచు సన్యస్త శస్త్రులమైనను మమ్ము మఱలవింటిని గ్రహింపఁజేయుచుంటివి!

పర—(రోషముతో) ఓరీ! విదేహకులకలంకా!

చ॥ ఎడమదియెంతొ లేదు పరికింప దినేశుఁడె నీకునొక్క వే
ల్పిడిచినమౌఞ్జి, తాపసివి, వృద్ధతరుండవునంచు సైచితిన్
విడువక వింటివేర్పడివి వీరనృపాలకపాలిఁనోలి వే
ల్చెడి భయదాధ్వరంబునకు శేషమవైతిక సైతునే? నినున్ ॥ 40

(తెఱలో)

భార్గవా! భార్గవా! చ్యవనుఁడు మున్నగు పెద్దలపలుకులందలి గౌరవమున నాయుద్ధప్రసంగమును గట్టిపెట్టి యెంతయుఁ బారమార్థికవృత్తితోఁ జరించుచున్న నీకు మరల బుద్ధి పెడఁబడునేమి? వలదు, వలదుడుగుము! అక్కటకటా! పామరునింబలె నిన్నీ యాయుధపుదయ్యమింతకాలమీలాగున నాడించుచుండును?

పర—(నవ్వి) అన్నా! యాజ్యకులమందలి ప్రేమ యాశతానందు నెంతయు నాకులపెట్టుచున్నది. కానిమ్ము ఈతనిని గొంచె

శ్లో॥ నృపస్తే పాల్యోయం మమ పశు పురోడాశరసికః
పృథివ్యా మవ్యాజోద్భటభుజభృత స్సంతి రఘవః
అమీషా ముత్సిక్తం కిమపి కులముత్కృత్య లవశో
విధాతా తత్సర్వం యదభిరుచితం తే భృగుపతిః ॥ 39

(నేపథ్యే) ఆః పాప ! క్షత్రియపుత్ర ! క్షత్రియభ్రూణహత్యా మహాపాతకిన్ ! నిసర్గనిష్ప్రాణాంహి ప్రహారణమిక్ష్వాకూణాం బ్రాహ్మణేషు తైర్యాదృశస్తాదృశో వాసోఢవ్యోసి కథ మేవమతిక్రామ న్నస్మాకమపి బ్రహ్మవర్చసాన్నబిభేషి ॥

పర—(సరోషహాసం) అరే ! బ్రహ్మబంధో ! బాంధకినేయ ! గౌతమగోత్రపాంసన !

శ్లో॥ కుర్యు శ్శస్త్రకథా మమీ యది మనో ర్వంశే మనుష్యాంకురాః
స్యా చ్చేద్బ్రహ్మగణోయ మాకృతిగణ స్తత్రైష్యతే చే ద్భవాన్
సమ్రాజాం సమిధాం చ సాధకతమం ధత్తే భిదాకారణం
ధిక్ష్మార్వీ కుశకర్షణోల్బణ కిణగ్రంథి ర్మమాయం కరః ॥ 40

మోదార్చి చూతును. (అతనివైపుగా) ఆంగిరసా !

చ॥ అగును సహింప నీనృపతి నధ్వరలోలతఁబూని యున్నవాఁ
డగుటను, ధాత్రి వ్యాజరహితాతి వినిర్గళదోర్బలాఢ్యులై
తగు రఘువుల్గలారెకద ! తద్భుజగర్వము సర్వమూడ్చి యీ
భృగుపతి నీవుకోరినటులే ఘటియించును లెమ్ము పిమ్మటన్॥ 39

ఓరీ ! పాపాత్ముఁడా ! జాతిసంకరా ! క్షత్రియభ్రూణహత్యా మహాదోషకారీ ! యిక్ష్వాకువంశ్యులగు నీవీరులు బ్రాహ్మణులయం దు శరమును విడుచు స్వభావముకలవారుకారు. గావున నీవెట్టివాఁడ వైనను వారికి సహింప నర్హుఁడవె పొమ్ము ! మాబ్రాహ్మవర్చసము నుండికూడఁ జెడియక యడిసిపడెదవేమి ?

పర—(రోష హాసములతో) ఓరీ ! బ్రహ్మబంధూ ! బాంధకినేయ !
గౌతమకులకలంకా !

సీ॥ మనుజన్ములైన యీమానిసినిసువులే
శస్త్రప్రశంసఁ దేఁజాలిరేని
యీబ్రాహ్మవర్గ మాకృతిగణంబగునేని
యదియ నీమది కిష్టమగునయేని
యనయమా మార్వీసమాకర్షణములను
దర్భసందళన సందర్భములను
గడు వ్రణంబులు వడికాయలఁబల్గాచి
కఱకైన యీ నాదుకరమునందు
తే॥ గీ॥ ననయ మొనరుచు ననయమత్రారిరాడ్గ
ణముతలలఁ ద్రెంచ, హోమేంధనములు దుంచ
నేకసాధనతమమయి యేపుసూపు
గండ్రగొడ్డలి యిదియేల ? కాల్పనాక్కా ! ॥ 40

(నేపథ్యే) భార్గవ !

శ్లో॥ త్వం వేదవానసి వసిష్ఠగురో స్సనాభి
స్స్వాయంభువ స్స భగవాన్ ప్రభవో గురుస్తే
తేనాత్రమాత్రి మసృణాం హృదయాం మదీయ
మద్యాపి న త్రుటతి శామ్యతు తే కుదృష్టిః ॥ 41

పర—(ఉచ్చైర్హాసం) కిమాత్థ! రే! దశరథ! నాద్యాపి హృద యం త్రుటతీతి! కథం వా త్రుట్యతు య దేష నవ్యా ప్రియతే పరశుః ॥

(నేపథ్యే)

ఆః! జామదగ్న్య! గురూనధిక్షిపసి!

శ్లో॥ పురో జన్మా నాద్యప్రభృతి మమ రామస్స్వయ మహం
న పుత్రైః పౌత్రై ర్వా రఘుకులభువాం చ క్షితిభుజాం
అధీరం ధీరం వా కలయతు జనో మా మయ మయం
మయా బద్ధో దుష్టద్విజదమనదీక్షాపరికరః ॥ 42

(తెఱలో) భార్గవా!

సీ॥ ఆలింపుమిట్లు నీ వఖిల వేదంబులు
నంచితంబుగఁ బఠియించితనియు
నీతండ్రియగు భృగు నియమిపుంగవుఁడును
మఱియు వసిష్ఠసన్మౌనివరుఁడు
నిరువురునుం గూడ నరయనప్పర మేష్ఠి
మానసపుత్రులే గాన నందు
మా కులగురువయి మాకు మాన్యుండైన
యల వశిష్ఠుని జ్ఞానివైతివనియు

తే॥ గీ॥ నెంచి దానింతదనుక సహించి, నాదు
మృదులతమమగు హృదయంబు విరిదలకుండెఁ
గాని వేఱొండుగాదేల! మానుమాను!
మింకనైనను నీదు దుర్వృత్తిచాలు!॥ 41

పర—(పకపక నవ్వి) ఏమంటివోరీ! దశరథా! "యింకను నాదు హృదయంబు విరిదలకున్న" దనియా? అపునపునది నాదొడ్డదియగు గొడ్డటిదెబ్బ యబ్బకరము యెట్లు విరియులుసు?

(తెఱలో)

ఏమీ! ఓరీ! దురాత్మా! జామదగ్న్య! మాతండ్రిగారినే యట్లధిక్షేపించుచుంటివా?

సీ॥ ఇదె యాదిగా చూడుఁడేను శ్రీరామున
కనుజన్ముఁడనుగాను వినుఁడు మనుని
ఘనవంశ్యులైన రాఘవరాజవరులకేఁ
బుత్త్రకుఁడనుగాను, పౌత్రికుఁడను

పర—(సావజ్ఞం రామంప్రతి) ఆరే! కిమయం లక్ష్మణో భవంతం పురోజన్మానం అపదిశతి॥

రామ—(సవైలక్ష్యస్మితం) ప్రసీద! భగవన్! సపవాయం యావ నాదర్వాచీనే నిరపరాధ మధురవయసి వర్తమానో యాని కానిచిదక్షరాణి ప్రలపతి॥

పర—(సస్మితం) కథ మేతావత్యపి మా మమృష్యమాణం శంకసే తదనువర్తి ఖల్వయం త్వా మేవాస్తమయ మాన మన్వస్త మయిష్యతే నిర్వాంతం హి సవితారం తరణిమణిరప్యను నిర్వాతి (నేపథ్యం ప్రతి)

సాధు! రే! లక్ష్మణ సాధు! కనిష్ఠతరోపి వరం భవాన్ నపునరయం వృథాజ్యేష్ఠస్తే!

శ్లో॥ ప్రాగుచ్చైశ్శిరసంస్ఫురప్రనఖరైః క్రౌంచాద్రి దంతావళం భిత్వా హాంసమయాని మౌక్తికఫలా న్యాకీర్య పర్యాపితాం

గాను పరిపాతుఁడంచుఁ గానింక నెవ్వండుఁ
గాను నన్నిఁ బెద్దలైనజనులు
ధీరుండనననిమ్ము ధీరుఁడనననిమ్ము
జ్ఞానికిసందియంబు గానినిట్లు
తే॥ గీ॥ మామగంటిమి యెఱుఁగియు మానసీయు
మజ్జనకు హద్దుదప్పిన మాటలాడి
పోతరముఁజూపు నధమద్విజాతరూపు
పొగరుడుపనోపు తూపిదె! పూనినాఁడ! ॥ 42

పర—(సహేళనముగా రామునితో) యేమిరా! ఓరీ! రామా! నీతమ్ముఁడీ లక్ష్మణుఁ డన్నవగు నిన్నును మన్ననసేయకు న్నవాఁడు?

రామ—(చిరునగవుతో) ఆర్యా! అనుగ్రహింపుము! యీకుఱ్ఱ యెన్నఁడును నపరాధమెన్నఁబడని పిన్నవయసున నున్నకతన నోటులేక నోటికివచ్చినట్లు వదరుచున్నాఁడు.

పర—(నవ్వుచు) ఏమి! యింతవఱకుపచ్చినను నింకను వీని ననుగ్రహింతునని యెట్లనుకొంటివి? కానిమ్ము! వీఁడు నిన్ననుసరించువాఁడే కావున నీతోడన యస్తమింపఁగలఁడు. సూర్యాస్తమయముతోడనేకదా! సూర్యకాంతమున స్తమించును! (తెలవైపుజూచి) బాగురా! లక్ష్మణ! బాగురా! పిన్నవయ్యు నీవృథాజ్యేష్టునికన్న నీవే మిన్నవైతివి!

చ॥ ఉరుశిరమొప్పు క్రౌంచకరి నుగ్రమయూఖనఖాళిఁజీల్చి య
బ్బురముగ రాజహంసలనుమూత్తెములక్ వెడలించినట్టి శే

సైంహీంవృత్తి మధిషి తేపి హి మయి క్షాత్రేణ కల్పేన తే
దిష్ట్యా కౌతుకమాభిగామికమసి త్వం కోపి వీరాంకురః ॥ 43
(నేపథ్యే)

భార్గవ ! దుర్విజ్ఞాన మిదమురార్వాక్ఫలనిష్పత్తేరాభిగామికం సాంగ్రామికం వేతి ॥

రామ—(సరోషం నేపథ్యాభిముఖం) ఆః ! కోయం వత్స ! అద్యాపి నస్తే దుర్వినయ ప్రరోహః యద్గురూనపి క్షేతీకరోషి !

(నేపథ్యే)

ఆర్య ! తూష్ణీమస్మి ! క్షమస్వ ! జామదగ్న్య ! నియంత్రితోహ మార్యేణ ॥

జామ—(విహస్య) అరే ! రామ ! కథం వాచమేవ సూనృతామ స్మదభియోగ ప్రశమనీం సమర్థయసే ! కవచధరఃఖల్వసి ! శస్త్రైరేవ ప్రతిక్రియంతాం శస్త్రాణి కించ రే !

శ్లో॥ రాజన్యేభ్యోజన్మ వై వస్య తేభ్య
శ్చ క్రేచాపాచార్యకం కౌశికశ్చ
క్షాత్రించర్యామేవ ముష్ణంచతస్తే
గోత్రాక్షేపీ వజ్రలేపః కళంకః ॥ 44

రామ—(సగర్వస్మితం) భగవన్ ! సత్యమేతత్ ॥

శ్లో॥ జాత స్సోహం దినకరకుల క్షత్రియశ్రోత్రియేభ్యో
విశ్వామిత్రా దపి భగవతో దృష్టదివ్యాస్త్రపారః
అస్మి న్వంశే కథయతు జనో దుర్యశో వా యశో వా
విప్రేశస్త్రగ్రహణగురుణ స్సాహసిక్యా ద్బిభేమి ॥ 45

సరి నను క్షాత్రిపంతమున జెంక కెదిర్పఁగనైనఁ జాలితే
గురుతరమౌ ప్రమోదమొనగూడె శబాసుర ! వీరడింభకా !॥43

(తెఱలో)

భార్గవా ! భార్గవా ! క్రియ తేలెడువఱకును నిది యెదిర్పునం
తటిదో, యుద్ధముఁగూడ నొసర్పునంతటిదో నిశ్చయింపరాదుగదా !

రామ—(తెఱవైపు కోపముతోఁ జూచి) ఓరీ ! కుఱ్ఱా ! యేమి !
మొన్నఁడును లేని క్రొత్త యడిసిపాటుచేఁ బెద్దలనుగూడ నిట్ల
ధిక్షేపింపఁజొచ్చితివి ?

(తెఱలో)

ఆర్య ! ఇదె యూరకున్నాను. భార్గవా ! క్షమింపుము ! అన్న
గారు వారించుచున్నారు.

పర—ఔరా ! రామా ! యీనక్క వినయములు నేనెఱుంగనివి కావు.
ఇది యీ వట్టి పయిపయి మాటలవలనఁ దీఱునట్టిదికాదు;
యువకుఁడవుగదా ! కానిమ్ము. శస్త్రములకు శస్త్రములచే
తనే పనులు గావలయును. ఇంతియగాక

తే॥ గీ॥ భానువంశపురాజులవలనఁ బుట్టి
కౌశికునికడ విలువట్టి క్షాత్రిమిట్టు
గోల్పడితివన్ననిందనీకులము నిట్టి
తారుఁబలెఁబట్టు; వదలింపఁ దరముగాక ॥ 44

రామ—(సగర్వమగు మందహాసముతో) అయ్యా !

చ॥ అవును, జనించియుంటి మిహిరాన్వయమందలి రాజవిప్రిలం,
దవును గ్రహించికంటి కుశికాత్మజునొద్దనె యస్త్రసార, మా
నవు, యశమో కళంకమొ మదన్వయమున్, దయినం గడున్భయాం
బవు మఱియందు, విప్రునెడనస్త్రముఁబట్టఁగ సాహసింపఁగాఁ॥45

పర—(సక్రోధమ్) ఆః ! పాప ! దుర్ముఖ ! వసిష్ఠఇవ విశ్వామిత్ర ఇవ స్వస్తివాచనికో బ్రాహ్మణస్తే పరశురామః ! ధిక్ కష్టం ఏవముచ్చావచావాచః క్షత్రియామ్రాయుంతే ॥

(క్రోధాతిశయంనాటయన్) అయమహాంభోః ॥

శ్లో॥ సహదశరథమద్యోత్కృత్య పుత్రైశ్చతుర్భి
ర్జనకకులకబంధస్కంధనిర్గత్వరీభిః
నవ రుధిర సటాభిః క్లృప్తలీలాపతాకాం
రణభువమతిరౌద్రీం రుద్రశిష్యః కరోమి ॥ 46

రామ—(సరోషం) ఆః ! జామదగ్న్య ! కేయంవాగ్విభీషికా ? దూరమతిక్రామతి ప్రసంగే కదాచిదిక్ష్వాకవోపి దుర్మనాయంతే॥

పర—(సభ్రుకుటిభంగం) తతః కిం ?

రామ—(సావష్టంభం) తతశ్చ ॥

శ్లో॥ త్రైస్రోతస్యప్రభవరేవ రాజవిజయైర్యత్తే భుజస్తంభయోః
కృత్వాతోరణమాలికాం పునరముం ద్వావింశమారిప్సతే
దర్పిష్యామి త్వయి వర్తమానమధునా తచ్చాపవిద్యామ్నృతాం
శంభోస్తస్య హి కేవలేన ధనుషా కృష్టేన తుష్టిర్న మే॥ 47

పర—(ససంరంభం) కిమాత్థ ! రే ! దర్పిష్యామి త్వయి వర్తమాన (మితి త్రిఃపఠిత్వా సవ్యథం) అహో ! సర్వత స్సమిధ్యమాన దారుణ రోషజాతవేదసో ర్వైదేహ దిలీపయోః కులం నామ కతిభవిష్యం త్యాహుతయః (ఉచ్చైః) భోభో సప్తద్వీపకుల

పర—ఓరీ! వదరుఁబోతా! వసిష్ఠునిబలెను విశ్వామిత్రునిబలెను నీకీపరశురాముఁడుఁగూడ నొక స్వస్తివాచనిక బ్రాహ్మణుడే నా? అన్నా! యెంతకష్టము! యిట్టి రాచవాఁడ్రచే నెట్టెట్టి తప్పుడుమాటలు వినఁబడుచున్నవి? (పట్టరాని క్రోధముతో) ఇదిగో! ఇతఁడే! యోరీ! రాఘవా!

చ॥ తనయచతుష్కబంధుసహితంబుగఁ బంక్తిరథుం దివిం గనం
బనిచి, విదేహరాట్కులకబంధగణాంసనవోర్ధ్వనిమ్నత
ద్ఘనరుధిరచ్ఛటాపటుపతాక యుతంబుగఁజేసి, యుద్ధధా
త్రిని నవరుద్రధాత్రి నొనరించు! నెఱుంగవు! రుద్రశిష్యునిన్!॥ 46

రామ—(అతి రోషముతో) ఏమి! జామదగ్న్య! చూడ జూడ నతిమాత్ర ప్రసంగముచే, వాగ్విభీషదూరమునకు బోవుచున్నది! దీనివలన నిక్ష్వాకులకుగూడ మనసు నొవ్వగలదు.

పర—(కోపముతో, గనుబొమలు ముళ్లువడ) నొచ్చిన?

రాము—(సగర్వముగా) నొచ్చినచో!

చ॥ ఇరువదియొక్కమాఱుపలనెల్లజయించి యశమ్మునించి క్ష్మ
మ్మఱ నొకమాఱుఁగోరు గరిమం దగి నీయెడనిప్పుడొప్పు నా
హరువిలువిద్య చొప్పెనఁగు నప్పెనుసారముఁగాంతు; గాంచితిన్
సరగున నెక్కువెట్టి విలుసారము; కూరిమి దీఱ దంతతోన్॥ 47

పర—(సంరంభముతో) ఓరీ! యేమని ప్రేలుచున్నావు? అప్పెను సారము గాంతువా? (ముమ్మాఱిట్లని వ్యథతో) హంత! యెంతయు బ్రజ్వరిల్లుచు ఎల్లవైపులకుం బ్రాకుచున్నరోషానలమున కీదలీప విదేహకులద్వయము మాత్రమున నగు

పర్వతవర్తినో ! రాజానః ! చేతయధ్వం ! చేతయధ్వం !

శ్లో॥ యేన స్వాం వినిహత్య మాతర మపి క్షత్రా[?]న్నియద్యాసన
స్వాదాభిజ్ఞ పర్శ్వధేన విదధే నిఃక్షత్రియా మేదినీ
యద్బాణవ్రణవర్త్మనా శిఖరిణః క్రౌంచస్య హంసచ్ఛలా
దద్యా ప్యస్థికణాః పతంతి సపునః క్రుద్ధో ముని ర్భార్గవః ॥ 48

రామ—(సహాసం)

శ్లో॥ నృపానప్రత్యక్షా న్క్రమపవదసే నన్వయమహం
శిశుక్రీడాభగ్నత్రిపురహరధన్వా తవపునః
అహంకారక్రూరార్జునభుజవనీవ్రశ్చనకలా
నిసృష్టార్థో బాహుః కథయ కతరస్తే ప్రహరతు ॥ 49

పర—ఆః ! పాపవికర్తనకులకళంక ! పునస్త్వరాం త దేవ పార్వతీ ద
యితకోదండదళన ముద్భావయసి ! అహహ ! క్షత్రియోపి
భార్గవస్య కార్తవీర్యవిజయినం భుజదండమన్విష్యతి అహో !
గరీయాన్కాలః ! యదశ్రుతచరమపి శ్రావయతి ! యదదృష్ట
చరమపి దర్శయతి ! అపిచ రే ! రే ! రాజన్యకీట !

శ్లో॥ జానాస్యేవ యథా పితుః పరిభవ త్ప్రహోమార్జునీ మర్జునో
మత్కోదండ మనేక రాజక వధస్వాధ్యాయమధ్యాపి తత్
తేనైవాస్త్రు భవత్సు యద్యపి మమ క్రోధోయమాత్మన్నర్గళ
స్తత్సంప్రత్యుపసర్జనం గురుధనుర్భంగా దయం హేతుమాన్ ॥50

నాహుతులేమి చాలును ? ఓ యోయి ! సప్తద్వీపకుల పర్వ
తవర్తులరగు రాజులారా ! లెండు ! సంసిద్ధులరుగండు !

మ॥ క్షితి నేశూరుఁడు క్షత్త్రహీనగనొనర్చెన్ ఘోరమార్గోద్ధతిన్,
పితృనాజ్ఞన్ దనతల్లినే దునుమనోపెన్ వే యొకం, డేని బా
ణాతతింగల్గిన తూంట్లనుండి యిపుడున్ హంసమ్ములన్వేర న 48
స్థితతిన్ రాల్చునొ క్రౌంచ; మాభృంగుజుఁడెంతేనగ్గెఁడాఁగ్రమ్మఱన్

రాము—(నవ్వుచు)

ఉ॥ ఇచ్చుటలేనిభూపతుల నేటికిదూఱెదు, బాలకేళికా
నిచ్చ బురారివిల్లుసమి యే నిదె మోఁపిలనైయుంటి నేఁడి ? నీ
వచ్చటులాయతార్జునభుజాటవిఁ దున్మిన దే కఠారఁ ? బే
ర్చెచ్చుముదాన దాననగు నేపెదొ నాపయిఁజూపు మోపికన్! 49

పర—(కోపోద్రేకముతో) ఔరా! ఓరీ పాపాత్ముఁడా! రవికుల
కళంకా! యింకను మరల మరల సర్వోర్వీరమణ కోదండ
ఖండనంబుననె పఠించుచుంటివి! అన్నా! క్షత్త్రియడింభకుం
డయ్యును కార్తవీర్యార్జున విజేతయగు భార్గవుని కరదండము
నె వెదకుచున్నాఁడు! యేమి! కాలవైపరీత్యము ? ఎన్నఁడు
ను వినవిదానిని వినిపించుచు, కననిదానినైనఁ గనఁజేయు
చున్నది! ఓరోరి! రాజకీటమా!

చ॥ ఎఱుఁగుదువీవు, మత్పితకునెగ్గుగ నర్జునుఁడధ్వరార్జునీ
హరణమొనర్చి క్షత్త్రియవధాగమ మీవిలునేర్వఁజేసె, న
య్యురురుష మీయెడఁ గలిగియుండె, నదే గొనరయ్యెనిప్డునీ
గురుగురుచాప ఖండనము గూర్చు నఖండనవాగ్రహోక్తికిన్॥ 50

రామ—జామదగ్న్య! పటచ్చరీభూతా ఖల్వియం పురాతనీ క్షత్రప్రతాకా నన్విదానీమేవ ద్రష్టవ్యం (నేపథ్యాభిముఖం) వత్స! లక్ష్మణ! ధనుర్ధనుః॥

పర—అరే! అనాత్మజ్ఞ క్షత్రియవటో!

శ్లో॥ తచ్చాపమీశకరపీడనవీతసారం
ప్రాగప్యభజ్యత భవాంస్తు నిమిత్తమాత్రం
రాజన్యకప్రధనసాధన మస్మదీయ
మాకర్ష కార్ముకమిదం గరుడధ్వజస్య॥ 51

ఆకృష్టేన పునరమునైవ ధనుషా కిలాస్మానభియోక్ష్యసే క్షత్రవధసత్రదీక్షితానాం చిరస్య హాతా పరశు రస్మాకమస్త్యేవ
(ఇతిరామస్యహస్తే ధనురర్పయతి)

రామ—(గృహీత్వా) భార్గవ! సముత్తాదుత్థాతినీ భూమిరియం తదేహి! విమర్దక్షమప్రదేశమశతరావః॥

పర—(సరోషంపరిక్రామన్) భో! భో క్షాత్రేణ బ్రాహ్మేణ చ తేజసా వికత్థమానాః॥

శ్లో॥ భవతు శరణదోవా శస్త్రసర్వాభిసారః
ప్రతివిదధతు వాస్మిన్నాశిషో వై జయిక్యః
అదశరథ మరామం నిర్విదేహేంద్రముర్వీ
వలయమిహ విధత్తే రోషణో రైణుకేయః॥ 52
(ఇతి నిష్క్రాంతౌ).

రాము—భార్గవా! యిప్పుడు నీ చెప్పిన యాకీర్తిపతాక శిథిలీభూత మైనదికదా! ఇదిగో, ఇప్పుడు చూడనగుట (తెలనంకఁజూచి) లక్ష్మణా! ధనువు! ధనువు!

పర—(తిరస్కరింపుచు) నిజసత్త్వమింతుకయు నెఱుఁగని యో రాచకుఱ్ఱా!

చ॥ హరకరపీడనంబున నె యవ్విలు సారమువాసి, స్రుక్క ము
న్వఱిగి మెయుండనోపునట నీవు నిమిత్తమవైతిపొమ్ము, దు
ష్కరతర రాజక ప్రథనసాధన మై యిదె నాకరంబునన్
దరుదుగనొప్పు నీహరిశరాసనమెక్కిడి చూపు మప్పుడన్। 51

అట్టులెక్కిడఁ జాలుదు వేని సుమ్మా వింటితోడనె యెదుర్కొనఁగలవు క్షత్రియసంహారాధ్వరమందు దీక్షఁ బూనియున్న మాకీ చిరకాల హోతయగు గండ్రగొడ్డలి చాలును (విల్లు రామున కిచ్చును).

రాము—(సంతోషముతో నందికొని) సరియే. యుత్తమైన నిచ్చోటు మెరకపల్లములతోఁ గూడియున్నది. కావున యుద్ధమున కనుకూలమగు ప్రదేశమునకుఁ బోవుదము! రమ్ము!

పర—(రోషముతో, వికటముగా మఱలి) క్షాత్రతేజముల నెంచుకొని విఱ్ఱవీగుచుండు వో యో గర్వితులారా!

చ॥ ఘనమగు శత్రుసౌర మధికంబగు రక్షణ మింగఁడంగుఁగా
కనయము వీరికిన్విజయమూనను దీవనలడ్డువచ్చుఁగా
కనుపమరోషభీషత నందిఘటించిమెతీరు రేణుకా
తనయుఁడరామ నిర్దశరథప్రభు నిర్మిథిలేంద్రఁగా భువిన్ 52

(అని వెళ్లుదురు).

(నేపథ్యే)

భోభో పౌరజానపదాః ! ప్రవర్త్యతాం మాంగళిక మాతోద్యం ! ప్రసజ్యతా మయం వైదేహీ వివాహోత్సవో జామదగ్న్య విజయోత్సవేన !

శ్లో॥ కన్యా కాచిదిహాపి కర్మణి పణస్త్ర్యదిత్యసూయావల
త్సీతా పాంగమయూఖమాంసళముఖజ్యోత్స్నాన్వలిప్తాం దివం
కుర్వాణేన రఘూద్వహేన చకృషే నారాయణీయం ధను
స్సంధాయాథ శరశ్చ భార్గవగతిచ్ఛేదా దమోఘీ కృతః ॥ 53

(తతః ప్రవిశతః రామజామదగ్న్యౌ)

రామ—భగవన్ ! భార్గవ !

శ్లో॥ పరై రాహూతానాం విహితమపి శస్త్రం భవతు నః
పరిక్రుత్యా విప్రేభ్యః పున రకృతశిల్పా రఘుభువః
చిరాద్వాండీరేణ త్వయి తదపి రామేణ గుణితం
తపోవిద్యావీరవ్రతమయ ! మయిక్షామ్యతు భవాన్ ॥ 54

పర—కథ మపరాద్ధ మస్మా సువత్సేన ?

శ్లో॥ యదర్థ మస్మాభి రపి ప్రతీక్షిత
స్తదద్య దృష్ట్వా తవ ధామవైష్ణవం
విశీర్ణ సర్వా మయ మస్మదంతరం
చిరస్య కించి ల్లఘిమాన మశ్నుతే ॥ 55

రామ—ఇతో ! ఇతో ! భగవన్ !

పర—(చుబుక మున్నమయ్య) అప్రశస్తః ఖల్వారణ్యకానాం జనపదేషు చిరప్రచారః తత్కృపాపున రస్మాన్నేష్యసి !

(తెఱలో)

ఓ పౌరజానపదులారా! వేణువీణాద తూర్యరావములను గావింపుఁడు! ఈ సీతాకల్యాణ మహోత్సవంబుతో భార్గవవిజయ మంగళోత్సవమునుగూడ జేతపట్టుఁడు!

ఉ॥ ఇందును గన్యయోర్తు పణమే యనునీసున సీత, పైకిఁ జూ
డం దివినిల్లఁ దర్ఘనకటాక్ష రుచిస్ఫుట వక్త్ర చంద్రిక
ల్పొందఁగ శౌరి విల్ రఘుకులీనుఁడు సజ్యముఁజేసి సార్థత
న్జెందఁగఁజేసె నమ్మ భృగుసేతకు గర్వవరోధకమ్ముగాన్ ॥ 53

(తరువాత శ్రీరామ పరశురాములు ప్రవేశించుచున్నారు.)

రాము—మహాత్మా! భార్గవా!

చ॥ అనికనుచున్నరుల్ పిలువ నస్త్రముపట్టుట నైజమైన మా
యినకులజుల్ ద్విజాళియెడ నెన్నఁడునున్గరిసేయ రస్త్రమై
నను శిశువాట రాఘవుఁడొనర్చెను దానదిచూచి చూచి,యో
వినుతతపోవిహార! భృగువీర! ప్రశాంతిరహి న్సహింపుమా! 54

పర—(నవ్వి) వత్సా! నీవిప్పుడు మాఁకొడలఁజేసిన యపరాధ మేమున్నది?

ఉ॥ దేవి నెఱుంగఁగోరి నిను దీవ్రరుషన్గనఁ జేసినాఁడ న
మ్మానిత విష్ణుతేజమును మానము మానగ్రహింప నయ్యెనా
మానస మిప్డు లోఁగల సమ స్వవిధామయబాధలెంతయున్
మానుటఁజేసి కొంతలఘిమన్గనె నిక్కము పెక్కునాళ్లకున్ ॥ 55

రాము—ఆర్యా! యిటు! యిటు!

పర—(చిరునవ్వుతో నతనిగెడ్డము మీఁది కెత్తి) వానప్రస్థులకు జనపదములందుఁ దడవుగానుంట యంత ప్రశస్తము గాదుగదా! యింకను నన్నెక్కడికి రమ్మనెదవు?

పర—భగవన్ ! యాజ్ఞవల్క్య ముపేత్యా వలోకయితుం తస్యావస థేకృతాతిథేయ సంవిధానౌ తాత జనకౌ భవంతమనుపాల యతః ॥

శ్లో॥ ఏహి విష్టరపాద్యార్ఘ్యై
మధుపర్కై రుపస్థితాన్
ఇక్ష్వాకూంశ్చ విదేహాంశ్చ
పునీహి భగవ న్నమూన్ ॥ 56

పర—వత్స ! అపరిహార్య మాతిథ్యం రాజన్యక్షత్రియాణాం కింతు పునరేవం విధవైఖానసోచితాచార స్ఖలిత విలక్షో నశక్నోమి ధర్మాచార్యం యాజ్ఞవల్క్య ముపేత్యావలోకయితుం ఆచా రస్తు దూరాదేవ కృతోపి కృత స్స్యాత్ ॥

(కించిదుచ్చైః నేపథ్యాభిముఖం)

శ్లో॥ యస్య స్మృతిం ప్రతీక్షంతే
చతుర్వర్గే మనీషిణః
నమో భగవతే తస్మై
యాజ్ఞవల్క్యాయ యోగినే ॥ 57

(నేపథ్యే)

శ్లో॥ గాయత్రీ త్రిపదా దేవీ
పాప్మాన మపహంతు తే
పునంతు పావమాన్య స్త్వా
మృధ్నోతు బ్రహ్మతేపరం ॥ 58

పర—అపత్రపమాణో న భగవంతం ద్రష్టుముత్సహే తదనుమన్యస్వ మా మరణ్య గమనాయ ॥

రాము—పూజ్యులైన యాజ్ఞవల్క్యునింట దమ్ము సత్కరించుటకై నా జనకుడును, నా జనకుండును భవదాగమనమున కెదురు జూచుచున్నారు.

తే॥ గీ॥ ఆస నాసనపాద్యాదికార్ఘ్యవస్తు
వితతితోఁగూడి మిమ్ము సేవింపనుండి
రార్య! యిక్ష్వాకులును విదేహాప్రజేలును;
రమ్ము! చేని వారి జని సార్థకమ్మొనర్ప॥ 56

పర—రాజన్యశ్రోత్రియుల యాతిథ్యము పరిహార్యమె. ఐన నిప్పుడు నే నీవిధముగ వైఖానసాచార్య విరహితుడనై యుండి సర్వ ధర్మజ్ఞుడగు నా యాజ్ఞవల్క్యుని యెదుటకు వచ్చుటకు సందేహించుచున్నాడను. వారిమెడల జేయదగినది దూరము నుండి చేసినను చేసినదియేకదా!

(తెలివంకజూచి యుచ్చైస్స్వరంబుతో)

తే॥ గీ॥ సతతమేమునిపతికృత స్మృతిని విబుధ
జనులు ధర్మార్థకామమోక్షముల యెడల
నెంతో గురిమీఱ శిరసావహింతు రట్టి
యాజ్ఞవల్క్యునికిదె! నతు లాచరింతు!॥ 57

(తెలిరో)

తే॥ గీ॥ త్రిపద గాయత్రి యడచుఁతివృజి నవృద్ధి
యవలనల పావమానులైనట్టి బుక్కు-
లలరఁ జేయుత నీయంతరాత్మశుద్ధి!
పగుఁ గావృతనటఁ బరబ్రహ్మసిద్ధి!॥ 58

పర—మహాత్మా! సిగ్గుచేఁ దమ్ము దర్శింప నుద్యమింపకుంటిఁ గాన నన్నరణ్యమునకు బోఁ ననుమతింపుడు.

(నేపథ్యే)

శ్లో॥ శివా స్తే పంథానో వ్రజనిజగృహేభ్యో నిజగృహాన్
కి మన్య త్సర్వేషాం గుణమయశిరోమాల్యమసి నః
త్రిలోకీనిర్మాణస్థితివిలయబంధో ర్మధుభిదో
భవా న్మూర్తి ష్షష్ఠీ భృగుకుల మధిష్ఠాయ రమతే ॥ 59

పర—వత్స! రామభద్ర!

రామః—ఆజ్ఞాపయ! భార్గవ!

పర—నివర్తస్వ! నూన మిదానీం కృతకౌతుక మంగళోపహారః శ్వశురలోక స్త్వాంప్రతీక్షతే (ఇతిపరిక్రమ్య నిష్క్రాంతః)

రామ—(సోద్వేగం) కథంగతో భగవాన్ తదహమపి తాతసమీప మేవగచ్ఛామి (మితిపరిక్రామన్ పురోవలోక్య) కథం తాతశ్చ జనకశ్చ ఇత ఏవాభివర్తేతే (ఇత్యుపసర్పతి)

(తతః ప్రవిశతో జనకదశరథౌ)
(రాజానావన్యోన్యం పరిష్వజ్య)

జన—

శ్లో॥ సుచరితమిద మైతిహాసికానాం
న హృది విరంస్యతియత్తవైష వత్సః
భృగుసుతపరశూదరాద్విరాజ
త్సహజవిజిత్వర మాచకర్ష తేజః ॥ 60

దశ—(పురోవలోక్య) కథమాగతఏవ వత్సో రామభద్రః ॥

జన—సఖే! దశరథ! పశ్య! పశ్య!

(తెఱలో)

మ॥ చనునీవే శ్మ్రమునుండి నీసదనమే సంధించుమేల్నిన్ ఫథం
బున మా మస్తకపాళికిన్ గుణమయమూల్యంపు మాల్యాంబవై
తనఘా ! పెక్కులికేల ! లోకజననాద్యాపాదియా విష్ణుదే
వునిడా నారవమూర్తివై భృగుకులంబుంబొంది దీపింతునాన్ ॥59

పర — బాలక ! రామభద్ర !

రాము — ఆర్య ! ఏమి జెలవు !

పర — నీవు వెళ్లుము ! నీకై శ్వశురలోకము కల్యాణమంటపమున మంగళోపచార పరికరములతో నెదురు జూచుచుందురు.

(అని మఱలి వెళ్లుచున్నారు.)

రాము — (ఉద్వేగముతో) అయ్యో ! పూజ్యుడగు భార్గవుడు వెళ్లినాడా ? ఇక నేనును తండ్రిగారికడకు బోవుదును. (ఈలాగున మఱలి యెదుటజూచి) ఏమి ! జనకజనకు లిర్వురును నిక్కడనే యున్నవారు ! (అని సమీపించును).

(తఱువాత జనక దశరథులు ప్రవేశింతురు.)

(రాజు లిర్వురును రెుండొరులను గౌగలించుకొందురు.)

జన —

చ॥ సహజ విజిత్వరంబయి యెసంగుచు భార్గవుగండ్రగొడ్డటన్
విహరణమొందు తేజము నీతనయుండు హరించె ! నింకిదే
యహరహమున్ స్మరించుకొను చాత్మల బొంగుదురై తిహాసముల్ ;
బహుళతరపూర్వపుణ్య పరిపాకము మాకిదియంచు నెంచుచున్ ॥60

దశ — (ఎదుటజూచి) ఏమి ! వత్సా ! రామభద్రుడు వచ్చినాడా !

జన — మిత్రమా ! దశరథా ! చూడుము !

శ్లో॥ చిరాత్త్రాత్రిం తేజస్త్రిజగదుపజీవ్యం జనయితా
విధాతా సర్వేషా ముపరి సవితారం కులభృతాం
వినేతా వర్ణానాం భృగుపతిభుజాదర్పనికషో
మహావీర శ్శ్రీమా నయ మమృతమార్ణో ర్వికిరతి ॥ (1

దశ—(నిర్వర్ణ్యసస్నేహం) సఖే! రఘురాజధర్మాధికార సర్వధురీణ శ్శిరసిసర్వేషాంవతోఽయం తదస్మిన్ జరసా దుర్వహాం వర్ణాశ్ర మభార మారోప్య క్వాపి తపోవనే దిలీపకులోచితేనవిధినా శేషమాయు రుపభోక్ష్యామహే ॥

జన—సఖే! దశరథ! సాధుతేహృదయం క్రమాదేవమనుష్ఠాతవ్యం

రామ—(ఉపసృత్యాభివాదయతె)

జన—ఏహ్యేహి! వత్స! (ఇతిసహర్ష మాలింగతి)

దశ—(రామమాలింగ్య) సఖే! జనక! రామభద్రమభిషేక్తుం జామ దగ్న్య విజయప్రీతి రేవ శ్రేయానవసరః కాలక్షేపేపునః కో హేతుః ॥

లక్ష్మ—(పరివిశ్య) ఇయమార్యాయాః మంథరోపనీతా మధ్యమాం బాయాః పత్రికా ॥

(రాజానావన్యోన్యం సవితర్కంపశ్యతః)

మ॥ స్థిరమైనేటికి శౌత్రధామ త్రిజగచ్ఛ్రీయంబిడన్ వంశ భృ
ద్వరులన్ దద్దయుఁబెద్ద పొద్దయితగన్ వర్ణంబులర్థాస్థితిన్
బరగన్ భార్గవదర్పసన్నికమమై భాసిల్లు శ్రీమంతు డీ
పరవీరుండు సుధారసంబు కనులన్వర్షించు చుండెంగడున్ ॥ 61

దశ—(స్నేహపూర్వకముగా నిర్వర్ణించి) మిత్రా! జనకా! మన రామభద్రుఁడు పిన్నయయ్యును, ధర్మాధికారమున రఘు రాజులనెల్లర నతిశయించి యలరుచున్నవాఁడు. గావున, ము దిమిచే నాకు నిర్వహింప గష్టముగానున్న యీ వర్ణాశ్రమ భారము నీతని యందుంచి యెందేని వనంబున దిలీపకులో చితమగు విధానమున శేషకాలము గడుపుదును

జన—నెచ్చెలీ! పంక్తిరథా! బాగుగా దలంచితివి! క్రమమున నట్లు చేయదగినదియే.

రాము—(సమీపించి నమస్కరించుచున్నాఁడు.)

జన—వత్సా! రమ్ము! రమ్ము! (అనుచు సంతసముతోఁ గౌఁగలిం చుకొనును.)

దశ—నాయనా! రమ్ము! (అని ప్రేమపూర్వకముగా రాముని కౌగలించుకొనును. జనకునితో) సఖా! సీరధ్వజా! ఈపర శురామ విజయోత్సవ సందర్భమున నిప్పుడే మన రామభ ద్రు నభిషేకించుట యుక్తమని తలచెదను. యిఁకఁజాలమేల.

లక్ష్మ—(ప్రవేశించి) మాపినతల్లి కైకేయి మంథరచేత బంపిన లేఖ యిదిగో!

దశ—జన—(వితర్కించుకొనుచు నొండొరుల మోములను జూచు కొనుచున్నారు).

రామ—(సహర్షం) వత్స! లక్ష్మణ! అపి సపరివారాయాః కుశల
మంబాయాః కథయత్యార్యా మంథరా ?

లక్ష్మ—అథకిం ?

రామ—నూన మస్మత్ప్రవాస దార్త్రమస్యమంబాం పీడయిష్యతి ॥

జన—(లక్ష్మణహస్తాత్పత్రికాం గృహీత్వా వాచయతి)
" స్వస్తిమహారాజ! దశరథం కైకేయీ విజ్ఞాపయతి "

శ్లో॥ " తస్మే వరద్వితయ మాశుప్రతిపూర్వమేవ
యాచే బిభర్తుభరత స్తవ రాజ్యలక్ష్మీం
వర్షాణి తిష్ఠతు చతుర్దశ దండకాయాం
సౌమిత్రిమైథిలసుతాసహితశ్చ రామః ॥ " 62

(ఇతిరాజా సా మూర్ఛతః)

రామ—(పటాంతేన వీజయతి శిరసి పత్రికాం గృహీత్వా) వత్స!
లక్ష్మణ! అయోనిజా మస్మదారాధన సహాధ్యాయినీం ప్ర
జావతీ మాదాయ పురస్తాద్గచ్ఛ !॥

(లక్ష్మణో నిష్క్రాంతః)

రామ—తాత! సమాశ్వసితం! సమాశ్వసితం!

జన—(సమాశ్వస్య) అహహ !

శ్లో॥ పాణిర్గృహీతో రఘుపుంగవేన
దేవః పురాణ శ్శ్వశురో వివస్వాన్
పితాస్వయం కేకయచక్రవర్తీ
కస్మాదమేతాదృశ మాః కిమేతత్ ! ॥ 63

(ఇతిమూర్ఛతి)

రాము—తమ్ముఁడా! లక్ష్మణా! అమ్మగారు సపరివారముగ సేమముగ నున్నారమని మంథర చెప్పుచున్నదా?

లక్ష్మ—అవును.

రాము—ఎట్లయిన మనయెడబాటు తల్లిగారికెంతయు సంతాపకరముగా నుండకమానదు.

జన-(లక్ష్మణునిచేతిపత్రికనందుకొని చదువుచున్నాడు,) "క్షేమము దశరథ మహారాజునకు కైకేయిచేయు విన్నపము"

చ॥ "వరయుగమిచ్చి యుండిరి కృపామతి నలనాడు మీరు; త
ద్వరముల నిప్డు కోరుదును; దాన యయోధ్యకు రాజుగావలె
న్భరతుఁడు; రాఘవుండు పదునాలుగు వత్సరముల్ స్థిరంబుగా
ధరణిజతోడ లక్ష్మణయుతంబుగ దండక నుండ గావలెన్!॥" 62

(రాజులిర్వురును మూర్ఛిల్లుదురు.)

రాము—బట్టకొంగుతో విసరుచున్నాఁడు. (పత్రికను శిరసునందిడుకొని) వత్స! లక్ష్మణ! నీవువెళ్లి మావదినె జానకిని వెంటబెట్టుకొని యరుగుటకు సిద్ధముగనుండుము!

(లక్ష్మణుఁడు వెళ్లును)

రాము—జనకులారా! ఊఱడిల్లుఁ డూఱడిల్లుఁడు!

జన—(ఊఱడిల్లి) అకటా!

ఉ॥ కేకయసార్వభౌమునకుఁ గేవలపుత్రికయై విశుద్ధకీ
ర్త్యాకరుడైన యీదశరథావనినాథుని కూర్మిరాణియై
యాకలుషాపహారి రవి యాదిముఁడౌ కులమందె కోడలై 63
కైకయి దా నొనర్చెనిటు! కర్మముదాఁటవశంబె! యింతకున్॥

(అని మూర్ఛిల్లును)

రామః—(తద్దైవపటాంతేనవీజయతి)

దశ—(ఆశ్వస్య)

శ్లో॥ కోప్యేష వాఙ్మనసయోరతివృత్తవర్త్మా
భావో హలాహలమయశ్చ తమోమయశ్చ
భోక్తృత్వ మాత్రిమిహ మే పునరీదృశం మాం
హా! వత్స! రామ! కథముత్సహసే! విధాతుం॥ 64

(విమృశ్య) హా! వత్సే! జానకి! నిశాచరాణామాతిథేయా
భవితుం దశరథగృహం ప్రవిష్టాసి!

(ఇతిమూర్ఛతి)

రామః—తాతో సమాశ్వసితం! సమాశ్వసితం!

జన—(ఆశ్వస్య) ఆకాశే లక్ష్యంబధ్వా) సాధు! సఖి! కైకేయి!
సాధుయదస్యా విశ్వభరాదుహితుర్మే వత్సాయాః పత్యు
రనువృత్తిరేవ ప్రసాదీకృతా (విమృశ్య సవ్యథం).

శ్లో॥ ధనుష్మంతౌ వత్సౌ దశముఖభుజైరూష్మళతమాః
ప్రదేశాస్తే వత్సా శిశురశివవృత్తా వనభువః
ప్రియో రాజా ముక్తైరసుభిరపమార్ష్టి స్వమయశ
శ్చరిత్రివ్యత్యాస స్సఖి కథ మయం కేకయకులే॥ 65

రాము—(చేలచెఱఁగుతో వీచును)

దశ—(ఉపశమించి)

ఉ॥ వాక్కునకున్ మనంబునకుఁ బల్క గ్రహింప నతీతవృత్తియై 64
యక్కట ! యుజ్జ్వలానల మయంబును గాఢతమోమయంబునై
నెక్కొను యాతనన్ సయిపనేరక మిక్కిలి పొక్కుచుండఁగా
నిక్కరణిన్ ననున్ విడచి యేఁగఁగడంగెదె ! రామభద్రుఁడా ! ॥

(అరసి) అయ్యయ్యో ! బాలా ! జానకీ ! ఘోరరాక్షసాతిథి సత్కారమునకా ! దశరథునిల్లు సొచ్చితివి ?

(అని మఱల మూర్ఛిల్లును).

రాము—అయ్యలారా ! ఉపశమింపుఁ డుపశమింపుఁడు !

జన—(విమర్శించుకొని ఆకసమువంకఁజూచి) పోనిమ్ము ! తల్లీ ! కైకేయీ ! నాపుత్త్రికకు భర్తననుసరించియుండుటయే విధించితివి. యింతే చాలును. (వితర్కించి, విషాదముతో)

సీ॥ కోదండధారులౌ కుఱ్ఱలు, దశముఖు
నలఘుబాహాబలోష్మలతమమ్ము
లాప్రదేశమ్ము, లీయవనీతనూజాత
సీత నోఁడెఱుఁగని శిశువు మఱియు
నెల్లకాలమును శివేతరవృత్తమ్ము
లై యుండునీయరణ్యాను లెల్ల
బహుదుస్సహం బీయపఖ్యాతి దానెట్టి
దశకుఁదెచ్చెడి నో యీ దశరథేశు

కష్టంచ వయమపి కథమనేనజనపదేషు బహుళీభవిష్యతా భరతయౌవరాజ్య లక్ష్మీకర్ణపూరతమాలపల్లవేన కైకేయీదుర్యశసా మూర్ధాన మున్నమయ్యలోకస్య ముఖంద్రక్ష్యామః ?

రామః—(ఉత్థాయ) తాత! జనక! యథాస్వస్థం తాతంశృణోమి।

(ఇతి నిష్క్రాంతః)

దశ—(ఆశ్వస్యోత్థాయచ) వత్స! రామభద్ర! ప్రతిపాలయ! మాం

(ఇతి జనకేన ధార్యమాణో నిష్క్రాంతః)

(ఇతి నిష్క్రాంతాః సర్వే)

ఇత్యనర్ఘరాఘవే - చతుర్థోంకః.

— సంపూర్ణః —

గీ॥ నయ్యయో ! తల్లి ! కైకేయి ! యగ్రగణ్య
మైన కేకయ సద్వంశమందు నిట్టి
కట్టడిచరిత్రమెట్టులు పుట్టెనమ్మ !
తెలుపఁగదవమ్మ ! యేయమ్మ దెల్పెనమ్మ ! ॥ 65

అక్కటా ! నీవు తెచ్చిపెట్టిన యీయపశయము భరతుని యువరాజ్యలక్ష్మియొక్క చెవికిఁ దమాలపుఁ జివురయి మొల్లెడల నల్లనిఁకఁ దలయెత్తికొని ప్రజల మొగము లెట్లుచూతుము ?

రాము—(లేచిజనకనృపునితో) ఆర్య ! తండ్రిగారి స్వస్థతను వినఁ దలఁతును. (అని వెళ్లును.)

దశ—(ఊఁటాడిల్లి లేచి) వత్స ! రామభద్ర ! నన్నుఁబ్రతిపాలింపుము.

(ఇట్లు జనకునిచే వహింపఁబడి వెళ్ళును)

(ఇట్లందఱును వెళ్ళుదురు.)

ఇది చతుర్థాంకము.

—♦ సంపూర్ణము. ♦—

అనర్ఘరాఘవము.

పంచమాం

శ్రీరస్తు.

భట్టమురారిప్రణీతే-అనర్ఘరాఘవే.

పంచమోఙ్కః.

(తతః ప్రవిశతః శ్రమణా జాంబవంతౌ.)

జా—తత స్తతః.

శ్ర—తతో మిథిలాయా నిష్క్రమ్య మంథరాశరీరమవకీర్య మారుతి ప్రత్యవేక్షితం స్వశరీర మధిష్ఠాయ గంగాయాం శృఙ్గబేరం నామ పురమాగత్య ప్రూశాస్మి.

జా—తత స్తతః.

శ్ర—తతశ్చానుపదమేవ తస్మిన్నిమౌ రామలక్ష్మణౌ ఇయం సీతేతి సర్వతః శబ్దో మహానభూత్.

జా—(సహర్షం) తత స్తతః.

శ్ర—తతశ్చ కావేతౌ రామలక్ష్మణావితి కర్ణధారాధిపతినా గుహేనాహమనుయుక్తా నివేదితవత్యస్మి.

శ్రీరస్తు.

అనర్ఘరాఘవము.

పంచమాంకము.

(తరువాత శ్రమణయు జాంబవంతుఁడుఁ బ్రవేశింతురు.)

జా—తరువాతఁ దరువాత.

శ్ర—తరువాత మిథిలనుండి వచ్చి మంథరకళేబరమును విడిచి, హనుమంతుఁడు కాపాడుచున్న నాశరీరమునఁ జొచ్చి గంగానదియొడ్డున నున్న 'శృంగబేర' మను నిషాదపురమును జేరి పవిత్రనై యున్నదానను.

జా—తరువాతఁ దరువాత.

శ్ర—పిమ్మట నేనట్లు వచ్చినతోడనే యాశబరాలయమునందంతటను 'వీరు రామలక్ష్మణులు, ఈమె సీత' యను శబ్దమెక్కుడుగ వినవచ్చెను.

జా—(సంతసముతో) తరువాతఁ దరువాత.

శ్ర—తరువాత 'ఈరామలక్ష్మణులన నెవ్వర'ని నావికాధిపతి యగు గుహుఁడడిగిన నేనిట్లు తెలిపితిని.

శ్లో. పుత్రీయతా దశరథేన మునిప్రసాదా
త్ప్రాప్తాః పురాణపురుషస్య కలా స్చతస్రః
తాసామయం గుణమయః ప్రథమః కుమారో
ధీరోద్ధతః పునరసావసరస్తృతీయః. 1

జా—శ్రమణే! సాధూక్తం. తతస్తతః.

శ్ర— తతశ్ఛేదకాన్తనివర్తితానుయాత్రికబన్ధువర్గః ససంభ్ర
మోపనతేన గుహేనోపనీతాం నావ మధిరుహ్య

శ్లో. తీర్త్వా భూతేశమౌళిస్రజ మమరధునీ మాత్మనాసౌ తృతీయ
స్తైస్సౌమిత్రిమైత్రీమయ ముపకృతవా నాతర న్నావికాయ
వ్యామగ్రాహ్యాస్తనీభి శ్శబరయువతిభిః కౌతుకోదంచ దక్షం
కృచ్ఛ్రాదన్వీయమానః క్షణ మచల మసౌ చిత్రకూటం ప్రతస్థే.

జా—హన్త సకరుణం !

శ్ర—ఆర్య! కరుణభయాదేవ తస్మిన్నింగుదీతరుమూలదేశే కుమార
యో ర్జటాగ్రగ్రథనవృత్తాన్త మంతరితవత్యస్మి.

జా—శ్రమణే! సర్వమేతత్కల్యాణోదర్కం భవిష్యతి. తతస్తతః.

శ్ర—అహంతు నిషాదపతిప్రీతయే తత్రైవాతిష్ఠమ్ అతీతేచ గణ
రాత్రే సప్రకృతిజానపదః పితృస్వర్గాధిరోహణ [illegible]భి
ధాయీ దాశరథిద్వితీయో రామభద్రమయోధ్యా మానేతుం
తేనైవ పథా చిత్రకూట ముపాగతః.

మ॥ ఇనవంశోద్భవుఁడైన యాదశరథాధీశుండు పుత్రార్థియై
మునివర్యుండగు ఋష్యశృంగుకృప నంభోజాక్షు నంశంబులన్
గనియెం బుత్రచతుష్క మందు సుగుణాకారుండు ధీరోద్ధతుం
డును శ్రీరాముఁడు లక్ష్మణుం, డితఁ డితండున్ భ్రాతృతీయాం
శజుల్॥ 1

జా—శ్రమణా! చక్కఁగాఁ జెప్పితివి. తరువాతఁ దరువాత.

శ్ర—పిదప నుదకాంతమువఱకె కూడ వచ్చిన బంధువర్గము నట
విడిచి, గుహుఁ డెంతయు సంభ్రమమునఁ గొనివచ్చిన నావ నెక్కి—

మ. అనుజోర్వీజలఁ గూడి లక్ష్మణుని పొందా నావ కేవై గుహు
న్దనియింపన్ హరమౌళిసంగయగు గఙ్గన్దాటి, వ్యాధాంగనల్
ఘనవక్షోజభరాలసల్ వెఱగుతోఁ గన్పట్ట తోఁ గొంత రా
జీవిరెన్ రాముఁడు చిత్రకూటమునకున్ సంతోన మొప్పన్ ద్రుటిన్

జా—అన్నా! యెంతయు జాలిగా నున్నది

శ్ర—అట్టి జాలిచేఁ జూడలేకే కాదా నేనా రాకుమారులొకఇంగువ
చెట్టు మొదల జటవల్కలములు వహించుకొనుచుండఁ
జాటుగా నేగియుంటిని.

జా—శ్రమణా! యెట్లయిన నిదియంతయు నెంతయుశుభోదర్కమే
కాఁగలదు. తరువాతఁ దరువాత.

శ్ర—తరువాత నే నాశబరనాథుని కోరికచే నక్కడనే యుండఁ
గొన్ని రాత్రులు కడచినపిమ్మట నొక్కనాఁడు తండ్రిగారి
స్వర్గగమన వృత్తాంతమును దెల్పి రామభద్రు నయోధ్యకుఁ

జా—(సాశంకం) తత స్తతః.

శ్ర—తతశ్చ తస్మి న్నార్యలోకేషు కేకయానా మకీర్తి స్తంభమాకల్ప న్నిఖనతా కేనాపిఫలితః తాతః. ప్రతిగృహాణ రఘూణాం ధుర' మితి పునఃపునరనుబంధీ రామేణ స్వశరీరస్పృష్టికయా ప్రత్యాదిష్టః కృతజటాపరిగ్రహో భరత శ్శరభంగముని ప్రేషితా మస్య పాదుకాం భద్రాసనమారోప్య ప్రజానా మాభ్యుదయికీం ధురమవేక్ష్యమాణ స్తదైవ నందిగ్రామం గతః.

జా—(సహర్షం) హంత ఫలిత మస్మ ద్వ్యవసాయశ్రవణ పరిశ్రమాభ్యాం తత స్తతః.

శ్ర—తతశ్చ శావమాశౌచ మాస్థితస్య క్షత్రియస్య ప్రతిషిద్ధ మస్త్రగ్రహణమితి ఛిద్రాన్వేషిభి ర్జనస్థానవా స్తవ్యైః ఖర దూషణప్రభృతిభి స్తత్ర విరాధో నామ రాక్షస స్తీక్ష్ణః ప్రహితః.

జా—(విహస్య) ధిఙ్మూర్ఖా, అతిపాతకే కార్యే రాజ్ఞాంసద్యోవిశుద్ధిః తతస్తతః.

దోడ్కొని పోవుటకుఁగా నద్దశరథుని రెండవకుమారుఁడగు భరతుఁడు మంత్రిపురోహితాది సర్వజానపదానుగతుఁడై యామార్గముననే చిత్రకూటమునకు వచ్చినాఁడు.

జా—(సందియముతో) తరువాతఁ దరువాత.

శ్ర—పిమ్మట నాభరతుఁడు మిగుల వినయముతో 'నార్యా! కేకయ కుటుంబములకెల్ల నెల్లకాలమును సుస్థిరమైయుండు నపయశ స్తంభమును నాటిన కొండొక విధివశమునఁ దండ్రిగారు వంచితులైనారు. కావునఁ దద్రాజ్యభారమును వహింపుఁడ'ని కడుంగడుఁ బ్రార్థించిన నన్నగారందులకంగీకరింపకయతని మేనమామయొద్దకు బెట్టి యనునయింపఁ దానును జటావల్కలములనె పూని, పూజ్యుఁడగు శరభంగముని యిప్పించిన యన్నగారి పాదుకయందాధారమునుంచి ప్రజలసేవ మరయుచుంట కొప్పుకొనియప్పుడె యప్పాదుకం గొని నందిగ్రామమునకు వెళ్లినాఁడు.

జా—(సంతోషముతో) ఆహా! మాచేయుయత్నమును శ్రమణ చేయు పరిశ్రమమును గూడ ఫలించినవి. తరువాతఁ దరువాత.

శ్ర—పిదప నట్టు లాశోచమునందియుండు క్షత్రియునకు నస్త్రమును బట్టరాదనుసందును గనిపెట్టి జనస్థానవాసులగు ఖర దూషణప్రముఖులు విరాధుఁడను నొకనిమొఱకురక్కసు నక్కడకుఁ బంపినారు.

జా—(నవ్వి) అయ్యో! ఎంత మూఢులు! అత్యవసరమగు కార్యమునందు రాజులకు వెంటనే శుద్ధియగుఁగదా! తరువాతఁ దరువాత.

శ్ర—తతశ్చ విరాధవధాక్షణాక్షిప్త హృదయో దుస్సహశోకదీర్ఘా హ్నా మౌర్ధ్వదైహికీం పితుః క్రియా మతివాహ్య భగవతా చతుస్సముద్ర ముష్టింధయేన వింధ్యాచల చాపలారంభ విస్రంభఘాతినా వాతాపిదానవదీర్ఘనిద్రామంగళకలశేన కలశయోనినా సనాధీకృతా మరణ్యవీథిం ప్రవిష్టమాత్రే దాశరథౌ పథి ధారాధరో నామ వాయస స్సహ సైవ వైదేహీ ముపాద్రవత్.

జా—(స్వ) ఇదం తావ దపశకునం నామ (ప్ర) తత స్తతః.

శ్ర—తతశ్చ.

శ్లో. రక్షోభిచారచరుభాండ మివ స్తనం యో
దేవ్యా విదేహదుహితు ర్వ్యదదార కాకః
ఐషీకమస్త్ర మభిమంత్ర్య తదాతమక్ష్ణా
కాణీచకార చతురో రఘురాజసూనుః. 3

శ్ర—తతః.

జా—తతస్తతః.

శ్లో. క్రమేణైవ సుతీక్ష్ణాదీ
నుపస్థాయ మహామునీన్
అగస్త్యశాసనా దాస్తే
పంచవట్యాం రఘూద్వహః. 4

శ్రీ—పిమ్మట విరాధవధచే నగు నుత్సవమున నలరుచున్న యమ్మహా రాజపుత్రుఁడు సహింపరాని దుఃఖముచే నతిదీర్ఘములగు పితృకర్మదినములను యథావిధిగఁ గడపి, నలుసంద్రముల నీళులు నొక్కగ్రుక్కగఁ బుడిసిటం బట్టి పీల్చి, యుద్ధతుఁ డగు వింధ్యభూధరము గరువ మడంచి, పోతరమునందిన వాతాపిదైత్యుని రూపుమాపి పూజ్యుఁడగు నగస్త్యముని యాశ్రమపుఁ దెరువున నరుగుచుండ నందు ధారాధరుఁ డను నొక్క రక్కసుఁడు కాకరూపమునఁ జేరి సీతను ముక్కుతో గీరి పాఱిపోయెను.

జా—(తనలో) ఇది యుపశకునము గదా! (ప్రకాశముగా) తరువాతఁ దరువాత.

శ్రీ—అటుపిమ్మట.

తే. గీ. అసురసంహారకంబగు నధ్వరమునఁ
జరుకలశఁబోలు సిబ్బెపుఁ జంటఁ గీఱు
కాకిరక్కసు నొకకంటఁ గాణుఁజేసె
రవికులాగ్రణి దర్భ సత్త్రముగఁ బఱపి. 3.

జా—తరువాతఁ దరువాత.

శ్రీ—పిమ్మట.

